
శ్రీ గోవింద రామాయణము





సుందర రాముడు




కృతికర్త

"కరకపుష్ప"


శ్రీ గోవిందాచార్యులు

1976

శ్రీ గోవింద కావ్యత్రయము



సుందర కావ్యము



కృతికర్త
"కవిప్రపూజ్య"
శ్రీ గోవిందాచార్యులు

1973

గోవింద రామాయణము

సుందరకాండము

రచన

కళాప్రపూర్ణ

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు

Publisher

వెల రు 15-00

M/S. N. V. SWAMY & CO.,

35, జవహర్‌నగర్

1-8-76, PRENDERGHAST ROAD,

SECUNDERABAD-3.

గోవింద రామాయణము – అభిప్రాయములు.

శతావధాని - శ్రీ వేలూరి శివరామ శాస్త్రి

ఈ గోవింద రామాయణం చదివిన తరువాత వేరు వేరు రామాయణాలు చదువనక్కరలేదు. అలాగే వేరు వేరు వ్యాఖ్యలు పరిశీలించే పనిలేదు.

శ్రీ బూర్గుల రామకృష్ణ రావు

శ్రీయుత్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు భారత స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యులకి చెందినవారు. త్యాగమయ జీవితమును గడిపిన మానవులు. అనాసక్తియోగము నవలంబించిన కర్మయోగులు.

కవి సమ్రాట్ - శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఆచార్యులవారి శైలి ప్రసన్నమై మధురమై సర్వజన సుబోధకముగా నున్నది

కళాప్రపూర్ణ శ్రీ నిడుదవోలు వేంకటరావు

"అందరూ ఒక యెత్తు! అగస్త్యుఁ డొక్కఁడు ఒకయెత్తు"–అన్నట్లుగా తెలుగు భాషలో నింతవరకు వెలువడిన రామాయణము లొక యెత్తు – గోవింద రామాయణమొక యెత్తు–అని ఘంటాపథముగా చెప్పవచ్చును.

శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు

శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యుల వారు సుప్రసిద్ధ ఆంధ్రనాయకులు. అనన్య ప్రతిభాశాలి. అఖండ త్యాగధనుడు. ప్రాణము కోల్పోవుట కైనను సిద్ధపడి స్వాతంత్ర్యపోరాటములో పెక్కుసార్లు కారాగృహమునకు చని వచ్చినవారు. ఇప్పుడు గోవింద రామాయణము వారిసి ఆంధ్రభాషకు అఖండ సేవ చేసినారు.

మాడపాటి హనుమంత రావు

పద్యములు సులభశైలిలో రసపరిప్లుతములు

శ్రీ కాటూరి వేంకటేశ్వర రావు

సరళ సుందరమైన వాల్మీకి రచనమందలి సౌలభ్యాన్ని పుణికి పుచ్చుకున్నది గోవింద రామాయణం.

అంకితము

శ్రీ

సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః

ఉ. శ్రీరఘురామచంద్రహృదిఁ
జేరిచినీదుపదాబ్జసీమ, సా
ధారణచై త్రశుద్ధమున
ధాత్రిని, బుట్టిననాటికాన్కగా
గారవమొప్పషట్కృతిని
గైకొనుమంకితమీవ, గౌతమీ
తీరనివాసభద్రగిరి
దేవ! కృపాపర జానకీవరా!

తొలిపలుకు.

ఆచార్య
శ్రీ డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారు
ఎమ్. ఎ. పి. హెచ్. డి
ఆంధ్ర శాఖాధ్యక్షులు: ఉస్మానియా విశ్వవిద్యాలయం

శ్రీమద్రామాయణ తారహారమునఁ దరళ స్ఫూర్తి విడంబించునది సుందర కాండము. ఇది యాది నుండి తుదిదాఁక హనుమంతుని వీర విక్రమ విహార సౌందర్యమును ప్రదర్శించును. సుందరుఁడైన హనుమంతుఁడు నాయకుఁడుగా నొప్పిన కాండమగుటచే దీనికిఁ బేరు కలిగినది. అతఁడు సముద్రమును దాఁటి యశోకవనమున సీతను గాంచి యామె శోకమును, సీతా క్షేమవార్తను నెఱింగించి రాముని శోకమును దొలఁగించిన వృత్తాంతమును వర్ణించుట చేఁ గూడ దీనికిఁ నామము సార్థకమగుచున్నది. గాయత్రీ మంత్ర బీజాక్షర సమన్వితమైన శ్రీమద్రామాయణమున మంత్ర మధ్య మాక్షరము త్రిజటాస్వప్న వృత్తాంత మునఁ బడినదనియు. దత్స్వప్న దృష్ట విశేషములకును గాయత్రీ మంత్రార్థమునకును సన్నిహిత సంబంధమున్నదనియు నభిజ్ఞులు చెప్పుదురు. అదియును వాల్మీకి కవితా సమధిక రామణీయకమును గూడ నీ కాండముయొక్క సౌందర్యమునకు కారణములై యుండవచ్చును.

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యుల వారింత వఱకైదు కాండములను మహాకవిత్వ దీక్షా విధినొంది సరస ప్రసన్నమైన శైలిలో సంతరించి యుండిరి. వారి హృదయమున శ్రీరామచంద్రుని పాదార విందములపై గాఢముగా నాటు కొని యున్న భక్తియే అనారోగ్య స్థితిలోఁ గూడ వారిచే నీ మహాకార్యమును జేయించినది. "భక్తిః కిం న కరోతి" యనికదా యాచార్య స్వాములవారి వాక్యము: ఈ రచనలో ప్రతి సన్నివేశము నందును శ్రీమదాచార్యులవారి నిర్మల భక్తి సంపద ప్రత్యక్షమగుచుండును. అందును ఆశ్వాసాంతములందు వారాత్మాశ్రయ ప్రధానములుగా వ్రాయుచుండు పద్యము లన వద్యమైన వారి భక్తికి నిధానములై ఆత్యంత హృద్యములుగా నుండును.

లోకమున శ్రీసుందరకాండ పారాయణము చేయువారు తొలుత గావింపుచుండు హనుమత్స్తోత్రములో గోచరించు విశేషణము లన్నిటికిని లక్ష్యభూతమైనది, సుందరకాండమే. అతడు గోష్పదీకృత వారాశి, మశకీకృత రాక్షసుడు, రామాయణ మహామాలా రత్నము. అనిలాత్మజుడు, మనోజవుడు మారుత తుల్య వేగుడు, జితేంద్రియుడు, బుద్ధిమద్వరిష్ఠుడు, వానర యూథ ముఖ్యుడు, శ్రీరామదూత, శోకనాశనుడు, ఆక్షహంత, లంకాభయంకరుడు, ఈ విశేషణముల నొక్కొక్కదానినే ప్రపంచించుకొని పోయినచో సుందరకాండము సందలి కథావస్తువును వివరించినట్లగును. శ్రీమాన్ ఆచార్యులవారి వాల్మీకి మహాకవి వలెనే యీ కాండమున నా యా ఘట్టము లందు హనుమంతుని గుణగణములను, స్వరూపస్వభావములను జక్కగా వివరించి యున్నారు.

శ్రీమాన్ ఆచార్యుల వారీ కాండమును తరణము, ప్రయత్నము, దర్శనము, ఉపదేశము, ప్రమదము అను సార్థకములైన నామములతో గూడిన మైదాఖ్యములుగా విభజించి యున్నారు. వీనిలో నడిమిదైన దర్శనాఖ్యము దీర్ఘమైనదే కాక ప్రధానమైనది కూడను. సుందరకాండమున కది ఆయువుపట్టు. సీతా నిమజ్జనము, సీతా రావణుల సంభాషణము, త్రిజటాస్వప్నము, రామాయణ కథా కథనము, రాముగుణాభి వర్ణనము, చూడామణి గ్రహణము మున్నగు భాగములను శ్రీమాన్ ఆచార్యుల వారిందు కవితా పారవశ్యముతో రచించి యున్నారు. ఉపదేశాఖ్యానమునందలి విభీషణుని ఉపదేశమును, ప్రమదాఖ్యానము నందలి మధువన సీతా దర్శన కథన వృత్తాంతములును, ప్రయత్నాఖ్యానము నందలి అన్వేషణ వృత్తాంతమును వారు రచించిన తీరు కడుంగడు ప్రశంసార్హమై యొప్పారుచున్నది.

రావణుడు సీతతో రాముని గూర్చి చెప్పునప్పుడు 'కింకరిష్య సిరామేవ' ఇత్యాది శ్లోకమున రెండర్థములు స్ఫురించునట్లుగా వాల్మీకి వ్రాసియుండెను. శ్రీమాన్ ఆచార్యులవారుకూడ నీ సందర్భమున 'రూపసిః శుభుడ' అను పద్యమునుగూర్చి అర్థద్వయమును ప్రకటించి యుండిరి. ఇట్లే "సర్వలోక మనోహారి వాఙ్మయము" (65–96) అను పద్యమునగూడ వారు మూలము నందలి సాధ్రాయ పదములను విడువకుండ ప్రవేశపెట్టి యున్నారు. ప్రయత్నా

వ్యాస మందలి కర్కటి రాక సందర్భమున వారు బ్రహ్మదేవుడు హనుమంతుని యిరువదేడు నామములను వినిపించినట్లు వర్ణించియుండిరి. ఈ నామములు పరాశర సంహిత నుండి గ్రహింపఁబడినట్లు సూచింపఁబడినది. లంకాదహనమును గాంచి రావణుడు సంతాపమొందిన వృత్తాంతమును వారు యాజ్ఞవల్క్య రామాయణము నుండి గ్రహించిరి. రామాయణమును రచించు సందర్భమున వారు వాల్మీకి రామాయణమునే కాక మఱెన్ని గ్రంథములను బరిశీలించి యుండిరో వీనివలనఁ దెలియనగును.

ఈ సుందరకాండమును జదువఁగా వయసుతోఁ గూడ శ్రీమాన్ ఆచార్యులవారి హృదయ మందలి భక్తియు, కవితా శక్తియుఁ గూడ నుత్తరోత్తర పరిపక్వ తరములై యలరారినవని నాకుఁదోఁచినది. ఇందలి పద్యములలో నెక్కడను ధారాశుద్ధి కుంటువడి యుండలేదు: భావములు బలహీనములు కాలేదు; వ్యక్తీకరణము శక్తిని గోల్పోయియుండలేదు. శైలి నివాతస్థిమిత కాసారో పరితలము వలె నిర్మలమును, సర్వప్రసన్నమును, సరసమును, మనోహరమునై యొప్పారుచున్నది. వారి జీవితమున వలెనే యిందలి రచనలోఁ గూడ నెక్కడను ఆడంబరము కాని, వక్రత కాని, క్లిష్టత కాని గోచరింపదు, ఇందలి పద్యములను సత్వరముగా చదువుకొని పోవుచుండ మకరంద ప్రవాహమున నోలలాడినట్లు, మలయ మారుతమున విహరించిన భంగి, మధుర మంజుల వంశీగానము నాలకించినరీతి హృదయమున నాహ్లాదమావహిల్లినది. అందు కాచార్యులవారి రచనయందలి సారళ్య సౌందర్యములవలెనే హనుమద్దేవుని వృత్తాంతము నందలి చారుత్వౌదాత్యములును సమానముగా కారణములు. శ్రీమాన్ ఆచార్యుల వారిందు సామాన్య వృత్తములను జాత్యుప జాతులను మాత్రమే కాక యెడ నెడ మానిని, దోదకము, సుగంధి మున్నగు వింత వృత్తములను గూడ వాడి యుండిరి. ఇతర కాండములందు వలె నిందును కథాకథనమునకు ద్విపదలను ప్రయోగించియుండిరి, ప్రమదాశ్వాసమున హనుమంతుఁడు జాంబవదాదులకుఁ దాను లంకకుఁ బోయి వచ్చిన వృత్తాంత మెఱిఁగించు సందర్భమున దీర్ఘమైన దండకము వ్రాయఁబడినది. నిజమున కిందలి విషయమంతయు వర్ణికపూర్వమైనట్టిదే అందుచే పౌనరుక్త్య శ్రవణము వలనఁ గలుగు విసువును దొలగించుట కై ద్రుతగతియైన యీ దండకముపయోగపడుచున్నది. దండకములు సాధారణముగా స్తుతిభక్తి ప్రధానములై యుండును. ఇటీవల

నెవరో రామాయణము నంతను దండక రామాయణ మను పేరుతో బృహత్తర మైన దండకముగా రచించియుండిరి. దాని వలెనే యీ సుందరకాండము నందలి యందమైన దండకమును గథా కథనముతో గూడి యెంతో రమణీయముగా నున్నది.

శ్రీమాన్ ఆచార్యులవారు సంకల్పసిద్ధులు. సంకల్ప బలమే వారిచే రామాయణమును రచింపజేసినది. వారి యుద్ధకాండము కూడ నచిరకాలమునసే ప్రకటింపబడ నున్నదని వింటిని. శ్రీమద్రామాయణమును రచించిన వారెవ్వరును యశస్సం పన్నులు కాకుండబోలేదు. ఆ మహత్త్వము రామాయణ కథ యందున్నది. మహాకవులు రామాయణమును వ్రాయగోరుదురు. రామాయణము రచయితలను మహాకవి పుంగవులుగా నొనరించును. శ్రీమాన్ ఆచార్యులవారు రామాయణమును నిష్కామబుద్ధితో రచించిరి. వారి కొక్కటే కామ మనిపించుకోవి కోరిక యున్నది. సీతారాములకు స్వయముగా పట్టాభిషేకము చేసి లోక మోహన మూర్తులైన యాజాయాపతులను కవగానుండ జూడవలెనని, వారి కుపాస్యదేవతయైన శ్రీ త్రిపురసుందరి వారి కా సౌ భా గ్య ము ను తప్పక కలిగించుగాక.

హైదరాబాదు
7-6-71

దివాకర్ల వేంకటావధాని

సమీక్ష

పరిశోధనా పరమేశ్వర-విద్యారత్న
ఆచార్య శ్రీ నిడదవోలు వేంకటరావుగారు ఎమ్. ఎ.
ఆంధ్ర శాఖా మాజీ అధ్యక్షులు: మదరాసు విశ్వవిద్యాలయము

"రాశబ్దోచ్చారణో జాతే వక్త్రాత్ పాపంవిగచ్ఛతి
మకారశ్రవణేజాతే భస్మభావంగమిష్యతి
(ఉమాసంహిత)

రాయను నక్షరంబు ముఖరంగ తటిన్నటి యించినంతనే
పాయునఘంబు మాయన కవాట గతింజొరనీ దభేద్యమై
ఆయఘహారి తారక మహత్తర మంత్రము సంస్మరించిరా
మాయనమో యటంచుఁగు సుమాంజలిఁ గూర్చియుప క్రమించెదన్.

శ్రీమద్రామాయణమును ననవద్య పద్యహ్వ్యమగు రీతిని నాంధ్ర భాషలో రచియింప ప్రారంభించి, శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులవారు, స్వనామాంకితముగ నిప్పటికైదు కాండములను ప్రకటించి యున్నారు.

'ధార్మిక రాముడు' అను పేరబరగుచున్న కిష్కింధా కాండాంతమున ఆచార్యులవారిట్లు సుందరకాండమును గూర్చి వ్రాసియున్నారు.

"సుందర యుద్ధకాండములు సొంపుగ వ్రాయఁగఁజేయు మింక నా
నందకరమ్ముగా బుధజనంబులు మెచ్చఁగ నీకృపాకణం
బందిలయింప జన్మలిక భాసుర దివ్యగుణ ప్రదీప్తమౌ
విందొనఁగూడి భక్తతతి పెంపెసలారఁగ నీదుసంస్మృతిన్"

బాలాత్రిపుర సుందరీ కృపాకటాక్షము చేతను, శ్రీరామానుగ్రహము వలనను, నేడు సుందర కాండమును సుందరరాముఁడు[1] అనుపేర సంపూర్తి

---

1. గోవింద రామాయణమున-కాండములకు ప్రత్యేక నామములుగలవు. 1. ఉత్తరకాండము. 2. సీతారామము (బాలకాండము) 3. పాదుకాపట్టాభిషేకము (అయోధ్యా కాండము) 4. రక్షకరాముఁడు (అరణ్య కాండము) ధార్మిక రాముఁడు (కిష్కింధా కాండము)

గావించి ఆచార్యుల వారాంధ్రలోకమున కందిచ్చినారు. వారు సుందర కాండ వ్రాయవలెనన్న కోర్కె-సఫలమగుటయే గాక, మనకు సుందరకాండ రచనలలో నొక "సుందరతమమగు సుందరకాండ" లభించినది. వారీ కృత్యాదిలో నీసుందర కాండ నిట్లు సుందరముగా రచింతునని ప్రారంభించినారు.

సుందరుఁడారఘూద్వహుఁడు-సుందరిభూమిజ ఆంజనేయుఁడున్
సుందరుఁడాది కావ్యమున సుందరకాండము సుందరంబు నా
నందకరంబు నిత్యపఠనంబునఁ గామితదాయకఁబునున్
సుందరి వీవుభక్తుఁగృపఁజూడుము వ్రాయఁగ సుందరంబుగన్ (2ప)

అందుసిద్ధహస్తులైనారు.

రామాయణములో సుందర కాండకు తక్కిన కాండలకన్న నధిక ప్రాముఖ్యముగలదు. ఆది పారాయణ గ్రంథము. ఆపత్సమయము లందును, శరీరము, రోగపీడితమగు నప్పుడును, సుందరకాండ పారాయణము చేసినను లేక పారాయణము చేయుచుండ వినినను, వారి కాయావిషత్తులు తొలగి, యారోగ్యవంతులై యుందురు.[1] ఇది యీనాటి వారికి కొంత విడ్డూరముగా తోచవచ్చును. కాని యిది వాస్తవము. దీనికి ప్రత్యక్ష ప్రమాణము మన గోవిందాచార్యులవారే.

వారి సుందర కాండము త్సాహముతో వ్రాయప్రారంభింపగా నడుమ వారికి 'ఉద్దండముగ రోగము' వచ్చినది. కాని రామ కృపవలన నాగండము తప్పి కాండము పూర్తియైనది. వారేదీనినిట్లు కాండాంతమున దెలిపినారు.

ఉ. అండగఁజూచి రామవిభునాతని దాసునిరోగి నయ్యునీ
కాండము వ్రాయఁబూనితి నఖండ ముదంబునఁగాని మధ్యను
ద్దండగతిన్ రుజంగనితి దాఁటగ గండము ప్రేమమీఱ రా
మాండెధరాత్మజా ప్రియుఁడె పూర్తిగ వ్రాయఁగఁజేసె సత్కృపన్.

---

1. ఈ హేతువుచేతనే చాలకాలము నుండి రామాయణమున సుందర కాండ వేఱుపఱుపబడి, ముద్రితమై వ్యాప్తిలో నున్నది. పారాయణానుకూలముగనే గాక, అర్థము తెలిసికొనుట కనువుగ తెలుగు తాత్పర్యముతో, సంస్కృత మూలముతో ముద్రితమైనది.

కేవలము పారాయణచేతనే యారోగ్యముగలిగి కోరికలు సిద్ధించునపుడు సుందరకాండను స్వంతముగా, కవితలో కూర్చినపుడు ఆచార్యులవారి కారోగ్య మబ్బుటలో నాశ్చర్యములేదు ఆసుందరకాండ మహిమ యట్టిది. శ్రీరామ చంద్రుని నిరవధిక కృపా విశేషముచే నాచార్యుల వారాయుష్మంతులై, యుద్ధ కాండమును గూడ పూర్తిచేసి తమజన్మ సార్థకముచేసి కొందురు గాక! ఈ కాండాంతమునవారు.

"నాకనారోగ్యముం బాపి సాకుమీవ
నీకుపట్టాభిషేకంబునే నొనర్చ
సీతకవఁగూడి పట్టాభిషక్తరాము
కనుల విందుగ నినుఁజూడ గలుగనిమ్ము"

అని శ్రీరాముని ప్రార్థించినారు. శ్రీరామ కటాక్షమువలన, శ్రీరామ పట్టాభిషేకమునే-గాక-ఆచార్యులవారి కవితా పట్టాభిషేకమును, ఆంధ్రలోక మవలోకించును గాక.

'సుందర రాముఁడు'

సుందర కాండమునకీ పేరెంతయు సార్థకమై యున్నది. సుందర కాండమున-కథానాయకుడు హనుమంతుడు-ఈ కాండముననే-సుందర హనుమన్మంత్రము-దాని శక్తి విశేషములు-బ్రహ్మచే, నుపదేశింపబడినవి. ఇందువలననే నీకాండమునకు సుందర కాండయని పేరు వచ్చినది.

ఈ సుందర హనుమన్మంత్ర కథ యీ కృతియందుదక్కయే యితర సుందర కాండములందునులేదు. అందుచే మొదట దానిని తెలుపుచున్నాను.

హనుమంతుడు లంక ప్రవేశించి, సింహద్వారమున లంకిణిని జయించిన వెనుక, ఆమె సోదరి కర్కటి విభూచి భయంకర రూపముతో నొక వక్రదండము ధరించి, యాతని కడ్డెను. ఆంజనేయుడు వెంటనే, నామె దండమును లాగి, దానితో నామెను మోది భూమిపై త్రెళ్ళనేసెను-అంత.

"అదికని బ్రహ్మదేవుఁడట కప్పుడవచ్చి సమీర సూతికిన్
విదితమొనర్చె వాయుజుఁ బవిత్ర మహోత్తమమంత్రరాజమి
య్యదికడు సుందరంబనుఁ బావని నామము లిర్వదేడునున్
హృదఁడలఁపన్ విభూచి మొదలేరుజయం గన వెవ్వరీభువిన్"

"అనుచును నిరువది యేడగు
హనుమచ్ఛబనామ పతన మందలి శక్తిన్
వినిపించుచు నాసుందర
హనుమన్మంత్రంబుఁ దెలిపి యాతండేగెన్"

ఆచార్యులవారి మంత్రమున గల మారుతి యిరువదేడు నామములను గూడ నిచ్చి యున్నారు. (పుట 26,27)

ఈ హన్మత్ సుందర మంత్ర సహితమగుటచే-నాచార్యులవారు హనుమంతుని సుందరుడని వ్యవహరించినారు. ఇందుపలన-రామాయణ కథా నాయకుడగు శ్రీరాముడు సుందర రాముడైనాడు.

రచనా విశిష్టత

ఇట్లు పేరు చేతనేగాక, యింపలి కవితా రచనయు సుందరమైనదే. అది తెలుపుటకు ముందు గ్రంథ వివరము తెలుపుట యావశ్యకము.

వాల్మీకి మూలమున-68 సర్గలును 2808 శ్లోకములు గల యీ కాండను, ఆచార్యులవారు 1475 పద్యములలో రచించిరి. ఇందైదాశ్వాసములున్నవి. ప్రతి యాశ్వాసమునకు కథా సందర్భము ననుసరించి ప్రత్యేక నామములున్నవి.

1.	తరణాశ్వాసము	119 పద్యములు
2.	ప్రయత్నాశ్వాసము	210 ,,
3.	దర్శనాశ్వాసము	665 ,,
4.	ఉపదేశాశ్వాసము	321 ,,
5.	ప్రమదాశ్వాసము	158 ,,

---

1. ఇప్పటి కిరువదేండ్ల క్రిందటనేను తంజావూరి పుస్తక భాండాగారము పక్షమున కట్టా వరదరాజు ద్విపద రామాయణమును నాలుగు సంపుటములుగా ప్రకటించి, అందు సుందరకాండ పీఠికలో నిట్లు వ్రాసినాను.

'హనుమన్మంత్రములో సుందర హనుమన్మంత్రముగలదు' ఆమంత్రము హనుమన్మంత్రములలో ప్రధానము. ఆమంత్రము నుపాసించుచుఁ దత్పౌరుష చిహ్నమగు సుందర కాండమును పారాయణము చేసినచో శీఘ్రఫల ప్రదమని ప్రాజ్ఞులైన పెద్దల యభిప్రాయము (పుట 8) నేను పై గ్రంథము ప్రకటించు నాటికి మంత్ర విశేషముల నెఱుగను. ఈనాడు శ్రీ గోవిందాచార్యులవారి గ్రంథ మూలమున నీమంత్ర విశేషములను తెలిసికొంటిని గాన వారికి నాకృతజ్ఞత తెలుపుకొన్నాను.

సుందరకాండలో ముఖ్యఘట్టము–హనుమంతుడు సీతను దర్శించుట ప్రధానముగాన, నిందీఘట్టము విపులముగానున్నది. ఇది గ్రంథములో సగము భాగమని చెప్పనొప్పును.

ఈ కృతియందంతట హనుమంతుని మూర్తిమత్వము, ప్రభావము చక్కగా విశదీకరింపబడినవి

తరణార్ణవమున సముద్రము లంఘించుటకు ముందిపై బాఱునపుడు, మారుతిసహస్రారమును భేదించుయోగితో పోల్పబడినవాడు.

"కుండలిని పరాశక్తిని గూడనున్న
యోగిచందాన మారుతి యొప్పెనపుడు
లంకయను కుండలికిఁజేరి లలిత శక్తి
సీతఁగననుండె నా యన చెలఁగుచుండె. (24 ప)

ఇడయుఁ బింగళయు సుషుమ్నలేకమగుచు
జన సహస్రారమునఁ బరాశక్తిఁ గనగ
వెడలుయోగి విధంబున వెడలె హనుమ
జానకీనిలయంకఁ జూడంగఁ జదలవెంట
31వ పద్యమును యోగవిషయమే తెలుపును. (25 ప)

పై మూడు పద్యములును ఆచార్యులవారి యోగశాస్త్ర పరిజ్ఞానమేగాక, యోగాంజనేయమూర్తి మనకు ప్రత్యక్షమగుచున్నాడు.

యోగాంజనేయమూర్తినేగాక పంచముఖాంజనేయ మూర్తిని మనకాచార్యుల వారు దర్శింపజేసినారు.

హనుమ పెనుగోళ్ళచేతుల సంతసాచి
పర్వతాకారుఁడై మింటఁ బాఱుచుండ
అద్రిలోనుండి వెడలెడు యెదుతలల
పాములనదోచె మారుతి బాహాయుగము. (27 ప)

తరణార్ణవాంతమున–హనుమంతుని.

"పంచముఖముల భాసిల్లు పండితుండ"

అని సంబోధించినారు.

సురసయడ్డగించునపుడు, పవనజుడంగుష్ఠ మాత్రుడై యామె నోటిలో నుండి వెడలెను. ఈసందర్భమువలన నాంజనేయుని కణిమాద్యష్ట సిద్ధులుగలవని మనము గ్రహింపవచ్చును. ఈ విషయము.

అంతనంతలోన నంగుష్ఠమాత్రుడై
హనుమ దానినోటి యందుదూరి
యవలబడుచు నిలిచి యణిమాది సిద్ధుడు (78 ప)
సురసగాంచి పలికె సరసగతిని.

అన్న పద్యము తెలుపుచున్నది.

ప్రయత్నాశ్వాసమున-లంకలో సీతను పలుప్రదేశములలో వెదకుచున్నప్పుడు. ద్విపదలు ప్రయోగించుటయందు కృత్తైచిత్యముగలదు-ఆంజనేయుడు తనరెండు పాదములతో నతిత్వరితగతిని నాయా ప్రదేశములను వెదకుట యది సూచించును.

దర్శనాశ్వాసమున-రావణుడు సీతతో తన యభిప్రాయము వ్యక్తపఱచు సందర్భమున-దేవియని సంబోధించునపు డాచార్యులవారు మూలపదములనే ప్రయోగించి, సీత వరముగను దేవీపరముగను రెండర్థములను సాధించుట హృద్యమైయున్నది.

"సర్వలోక మనోహర చాలుభయము
నలదు సర్వాంగగుణమూర్తి భయము నిన్న
హోవిశాలాక్షి కామించియున్నవాడ
దేవి కృపజూడుమీ నీవదీనుననన్ను. 3-96.
సర్వలోక మనోహర దేవి మాత్రమే
సర్వాంగగుణ సంపన్న దేవి మాత్రమే
విశాలాక్షి ఈపేరు గలదేవి.

ఈ ఘట్టమున నాచార్యులవారు త్రిపురసుందరి భక్తులుగాన- 'దేవి: త్రిపురసుందరి భక్తురాలిచ్చుమింక. 3-101.
లలితమూర్తి 3-103.
త్రిలోకసుందరి 3-100
అనియు, సుందరి' అనియు సీతను సంబోధించినారు.

భార్యయనగా—కాంతిచే పూజింపదగినది యను. వ్యుత్పత్తి హృద్యము.

గడువులోపల భార్యవై గ్రాలకున్న
గడువుదీరిన మఱునాఁడె కాంత నిన్ను
ప్రాతరాశార్థమై చంపి వంటయింట
వండినంజుగా నిడువారు వంటవారు 3—169.

దీనికి—మూలమునగల శ్లోకము నుదాహరించి, దానికి మాహేశ్వర వ్యాఖ్యతో, టీకతోగూడ చూపుటచేత గ్రంథకర్తలు మూలమునెంత తల స్పర్శిగా పరిశీలించి తామీ గ్రంథము వ్రాసినో వెల్లడి యగుచున్నది.

సీతమాటాడుట—గీతమాలికగా గూర్చుట—సార్థకము—ఏలననగ, ఆమె మనోనిశ్చయము దెలుపునపుడు మాటలను సూటిగా నాడునేగాని—మధ్య మధ్య నాగదు.

వేయికండ్లవాని వేల్పుల జేనిని
గూడియుండు శచిగగూడియుండు
రామునాదుభర్త రాజీవలోచను
ధీనుఁడైన రాజ్యహీనుఁడైన. 3—199.

అనియామె తన దృఢాభిప్రాయము ప్రకటించినది.

ఇందు సీతపాత్రమహోదాత్తముగ జిత్రింపబడినది ఆంజనేయునిపాత్ర యతిలోకోత్తరముగ వర్ణితమైనది.

ఇందే—హనుమంతుడు సీతతో శ్రీరాముని గుణగణముల వర్ణించు నపుడాతడు దాసాంజనేయుడుగా మనకు ప్రత్యక్షమగుచున్నాడు.

అశోకవనధ్వంసము-చైత్ర ప్రాసాద ధ్వంసము జంబుమాలి, మంత్రి పుత్రులు—అక్ష కుమారులవధ కథాఘట్టములలో వీరాంజనేయ మూర్తి మూర్తీభవించుచున్నాడు. ప్రమదావాసమున హనుమంతుడు, తన ప్రయాణ వృత్తాంతము దండకములో చెప్పుటయందౌచిత్యము చాలగలదు. దండయనగా, పూస లొక దానితో నొకటి దగ్గరగా చెప్పుట. దీనినే పూసగ్రుచ్చినట్లు అనియందురు. ఇచ్చట దండకములో నాంజనేయుడు వివరించుటచే నొక్క—విషయము విడువ కుండ పూసగ్రుచ్చినట్లు వినిపించినాడని స్వారస్యము. ఇట్లేన్నేని స్వారస్యము లీకాండమునుండి చూపవచ్చును. గ్రంథవిస్తర భీతిచే విరమించితిని.

పదప్రయోగము శైలి

ఆచార్యులవారి శైలి, సహజ మధురము, సులభ సుందరము నైనది. అరంటి వండొలిచి చేతికి నిచ్చిన రీతి, ఆబాలగోపాలము చదువుకొని యానందింపదగిన ప్రసాదరచనగలది. వారి పదప్రయోగ నైపుణ్యము కొనియాడదగినదే–శిపారసు–అపురూపము మున్నగునవి. వ్యావహారికములై రసస్ఫూర్తి గల్గించుచున్నవి.

ఆచార్యులవారు (1–17) లంకాశబ్దమును లంకయని ప్రయోగించినారు. ఇట్లే–జానకీశబ్దము. జానకియని వసుంధరాశబ్దము, వసుంధరయని ప్రయోగించిరి. ఇందులకు అధోజ్ఞాపికలో నిట్లు సమర్థనము వ్రాసినారు. కాళిదాసు–రేవతి పుత్రుడు కాశికుడుక్షేత్ర గయాప్రయాగములు, అజఖీరము, అనురీతి ప్రయోగములుగ నిరూపించిరి. లంకశబ్దమునకు గూడనిట్టి యుదాహరణము గలదు. కట్టావరదరాజు (క్రీ.శ. 1650) తన ద్విపద రామాయణమున 'లంక'యని వాడి యున్నాడు. ఈప్రయోగములు, పూర్వకవిసమ్మతములే.

దర్శనాశ్వాసమున–ప. 359 లో–

లోకాశ్రితుండు ముల్లోకనుతుడు. అని ప్రయోగముగలదు. ఇది బాల వ్యాకరణము ప్రకారము సాధ్యముగాదు. చిన్నయసూరికి ముందు క్రీ.శ. 1430 ప్రాంతములో అనంతుడిట్టి సమాసములను నిషేధించినాడు (3–50)

అనగా ముల్లోకములు అనిమాత్రమే సమాసముండును కాని ముల్లోకనుతుడు అను సమాసముండదు. కాని అనంతునికిముందే, శివకవులో ప్రధమగణ్యుడైన పాల్కురికి సోమనాథుడు బసవపురాణమున నీపదమునే ప్రయోగించినాడు.

ద్వి. మొన్న బిల్కించిన ముల్లోకనుతుడు

బస. 2 ఆ. 90 పంక్తి.

ఇట్లే, ముల్లోక విభుండు, ముల్లోక వంద్యుడు మొదలగు సమాసములు శివకవులో ప్రయుక్తములైనవి కావున ఆచార్యులవారి ప్రయోగము సరియైనది పూర్వకవి ప్రయోగానుసారముగ నున్నది. ఇట్టి పదప్రయోగవైచిత్రియే గాక సూక్తులు నిందుగలవు.

పరకాంతలఁ జూడరాదు	2_152
వినాశకాలే విపరీతబుద్ధి	2_154
స్వీయకృతకర్మఁ బట్టియే సిద్ధిగలుగు	2_159
లేకునతోడ బూనిన కర్మలఁ బొందనౌసిద్ధి	2_160
కార్యసిద్ధికి యత్నింపఁ గడగవలయు	2_193
ప్రార్థింపఁగలుగు నపుడె యత్నకార్యంబులందు జయంబుగలుగు	2_210
దురతిక్రమణమంబగు కాలమేరికిన్	3_43
కర్మఫలమా యను బుక్తికి రాఁతప్పునే	9_200

ఇట్టి సూక్తులతో సుందర రచనతో కాండమంతయు భక్తిరస సుందరమై యున్నది.

కావ్యాంతమున నాచార్యులవారు తమకు యుద్ధకాండ వ్రాయుశక్తిని ప్రసాదింపుమని శ్రీరాముని ప్రార్థించుచు నిట్లు విన్నవించినారు

ఆయువొసంగి రామకథయంతయుఁ బూర్తిగ వ్రాయఁజేయఁడే
ప్రేయసిఁ గూడి రాజ్యరమఁ బ్రీతి వహించెడి యుద్ధకాండమా
ప్యాయయుతోడ వ్రాయఁగల పాటవముంగృపసేయు, వాఁడెరా
మాయనమో' యటంచు సతమాత్మదలంచెడివాని కండయై. 5_154

శ్రీరామాను గ్రహమున. వారి యిష్టదేవత బాలా "త్రిపురసుందరి కవితను దిద్దితీర్చగా." ఆచార్యులవారు. యుద్ధకాండమును వ్రాసి గోవింద రామాయణమును సంపూర్ణముగా నాంధ్రసాహిత్య ప్రపంచమున కర్పించి కృతార్థులగుదురు గాత.

2_2_1137/5
లక్ష్మీకాంత నిలయము
న్యూ నల్లకుంట, (సరస్వతీనగరము)
హైదరాబాదు_44
30_5_1971

నిడుదవోలు వెంకటరావు.



పీఠిక

ఆచార్య
డాక్టరు శ్రీ పాటిబండ మాధవశర్మగారు
ఎమ్. ఎ. పి. హెచ్. డి
ఆంధ్రశాఖ: ఉస్మానియా విశ్వవిద్యాలయము

"చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరం
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనం"

శ్రీరామచంద్రుని చరిత్ర పరమపవిత్రమైనది. అది సహృదయులకు సుందరమైనది శరణాగతులకు శివమైనది. శ్రద్ధాళువులకు సత్యమైనది. శతకోటి శ్లోకపరిమితమైన రఘునాథుని చరితమును ఒక్కొక్క యక్షరము నుచ్చారణ మాత్రమున మహాపాతకములను సైతము నాశము చేయగలిగియుండును. ప్రపంచమున శ్రీరామునికథవలె విశ్వజనీనమైనది వేరొండు లేదు. భారతదేశ మందే కాక సర్వప్రపంచమునందును శ్రీరాముని కథను అంతో ఇంతో అభివర్ణింపని భాష లేవనురు. భారతీయ భాషలన్నింటను రామకథ యనంతరూపముల నవతరించి పఠితులను, శ్రోతలను తరింపజేయుచున్నది.

సంస్కృత భాషయం దవతరించిన తొలి రామాయణ కావ్యము, ఆదికవి వాల్మీకి కృతము. ఆది గాయత్రీ మంత్రాక్షర సంఖ్యను పురస్కరించుకొని ఇరువది నాలుగువేల శ్లోకములలో రచింపబడి యున్నది. వర్తమాన వైవస్వత మన్వంతరమున వాల్మీకి రామాయణము తొలి రామాయణము. దీని ననుసరించి పుట్టిన రామాయణములు సంస్కృత భాషయందే లెక్కలేనన్ని కలవు. ఇప్పుడు మనకు లభ్యమగుచున్న వాల్మీకి రామాయణమాదిరామాయణము కాదట. తత్కర్తయైన వాల్మీకియు ఆదివాల్మీకి కాడట. యోగవాసిష్ఠమున ఇప్పటి రామాయణము వాల్మీకి యను జీవునిచే పండ్రెండవ పర్యాయము రచింపబడిన రామాయణమని చెప్పబడినది ఇప్పటి వ్యాసభారతముకూడ వ్యాసనామక జీవునిచే ఏడవసారి రచింపబడినదట.

ఈ విధముగా మన్వంతర యుగాంతములందు ప్రవర్తిల్లిన శ్రీరామ చరితము ముఖాంశములందేకరూపమే యయ్యు సూక్ష్మవివరములందించుక భేదిల్లియుండునట. ఈ సర్వయుగ రామాయణములను మూలభూతమైన యొక మహారామాయణమునుండి యవతరించిన యంశములట. ఆ మూలరామాయణము శతకోటి శ్లోకపరిమితము. ఆదివాల్మీకి రూపము ధరించి బ్రహ్మ నిర్మించెను.

"వాల్మీకి రభవద్బ్రహ్మా చాణీవాక్త స్వరూపిణీ
చకార రామచరితం శతకోటి ప్రవిస్తరం"

అని స్కాందము చెప్పుచున్నది శతకోటి ప్రవిస్తరమైన బృహద్రామాయణము బ్రహ్మ విష్ణు మహేశ్వరుల, లోకములందు మాత్రమే ఉన్నదని బ్రహ్మాండ పురాణమున శివునిపలుకు—

"శతకోటి సువిస్తీర్ణ మేతద్రామాయణంమహత్
మల్లోకే విష్ణులోకేచ సత్యలోకే పరంతప"

ఈ బృహద్రామాయణమే ఆయా లోకములందలి జీవుల యాయుఃపరిమాణమునకు అనువగు తీరున సంక్షేపింపబడి ప్రకటింపబడి యున్నట్లును బ్రహ్మాండ పురాణము చెప్పుచున్నది.

ధ్రువలోకమున	50 కోట్లశ్లోకములు
గోలోకమున	10 కోట్లశ్లోకములు
ఇంద్రలోకమున	1 కోటి శ్లోకములు
భూలోకమున	24 వేల శ్లోకములు

మహాపాతకనాశన సమర్థములయిన యక్షరములుగల శతకోటి ప్రవిస్తర రామాయణమును పఠించి తరించుటకు మర్త్యలోకవాసుల యాయుఃపరిమితి చాలదు గనుక బ్రహ్మదేవుడు వాల్మీకిగా అవతరించి భూలోకవాసులైన సర్వ వర్ణములవారికిని తాపత్రయవిమోచనము కలిగించు తలంపుతో చతుర్వింశతి శ్లోక పరిమితమగు రామాయణమును రచించెను. శ్రీమన్నారాయణుడు శ్రీరామ చంద్రుడుగా అవతరించిన యనంతరమే వాల్మీకి శ్రీమద్రామాయణమహాకావ్యము రచించెను. నేటి వాల్మీకి రామాయణము శ్రీరామావతారమునకు పూర్వమే యుగాంతర రామ కథాసారము వాల్మీకి రచించినది కాదు. పరాశరోప పురాణమిట్లనుచున్నది.

"వేదవేద్యోపరే పుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేత సాదాసీత్ సాక్షాద్రామాయణాత్మనా"

వేదవేద్యుడైన పరమపురుషుడు శ్రీమన్నారాయణుడు ఆయన దశరథాత్మజుడైన శ్రీరామచంద్రుడుగా అవతరించినంత వేదమే వాల్మీకి ముఖమున శ్రీమద్రామాయణముగా అవతరించెను. భారతము పంచము వేదమందురు. కాని రామాయణము సాక్షాద్వేదమే ఐనను స్త్రీ శూద్ర బాలాదులు సైతము చదివి విని యానందింపదగినది.

శతకోటి రామాయణ సారభూతమైన వాల్మీకి రామాయణము కూడ మహాపాతక నాశనమే యనవలెను. కావ్య మాత్రమునకు "శివేతరక్షతి" ప్రయోజనముగా అలంకారికులు వక్కాణించి యుండగా, మాయా మానుష విగ్రహుడైన శ్రీరామచంద్రుని కల్యాణ గుణములను కీర్తించు సాక్షాద్వేదమైన రామాయణము మహాపాతక నాశనమనుటలో ఆశ్చర్యములేదు. దీనుకనే ఆత్మ సంతరణార్థము, లోక సంతరణార్థము పలువురచే రామకథ వర్ణింపబడినది.

"1 యోగవాసిష్ఠము 2 ఆధ్యాత్మరామాయణము 3 హనుమద్రామాయణము 4 నారద రామాయణము 5 లఘురామాయణము 6 బృహద్రామాయణము 7 అగస్త్య రామాయణము 8 సారరామాయణము 9 దేహరామాయణము 10 వృత్తరామాయణము 11 బ్రహ్మరామాయణము 12 భారద్వాజ రామాయణము 13 శివరామాయణము 14 క్రౌంచీ రామాయణము 15 భరతరామాయణము 16 జైమిని రామాయణము 17 ఆత్మధర్మ రామాయణము 18 శ్వేతకేతు రామాయణము 19 జటాయు రామాయణము. 20 రవిరామాయణము 21 పులస్త్య రామాయణము 22 దేవీ రామాయణము 23 గుహ్యకరామాయణము 24 మంగళ రామాయణము 25 విశ్వామిత్ర రామాయణము 26 సుతీక్ష్ణరామాయణము 27 సుగ్రీవరామాయణము 28 విభీషణ రామాయణము 29 ఆనందరామాయణము మున్నగునవి. ఆనందరామాయణమున పేర్కొనబడి యున్నవి. ఇవికాక కూర్మ మత్స్య పద్మ, స్కాంద, వరాహ, బ్రహ్మాండాది పురాణము లందు, భారతమున చెప్పబడిన రామాయణములు కలవు.

పై పట్టికను బట్టి చూచినచో రామాయణ మందలి ప్రధాన పురుషులందరును రామాయణములు రచించినట్లు తెలియుచున్నది. శ్రీరాముని సర్వదేవ

తాత్మకునిగా భావించి రచింపబడిన రామాయణము లున్నట్లును తెలియుచున్నది. సంస్కృతమునందే రచింపబడిన యీ నా నా విధములైన రామాయణముల ప్రభావము వలన దేశభాషలందు రచింపబడిన రామాయణముల పోకడ లెన్ని వింత తెగుల నుండగలవో ఊహింపవచ్చును.

దేశ భాషలందు రామాయణము పుట్టు నాటికే శ్రీరామచంద్రుడు శ్రీమన్నా రాయణుడుగా, పరబ్రహ్మముగా భావింపబడినాడు. పైన పేర్కొనబడిన నా నా విధ సంస్కృత రామాయణములను పరిశీలించినచో రామచంద్రుని నరత్వము, నారాయణత్వముగా పరబ్రహ్మత్వముగా పరిణమించిన తెరగు గుర్తింపనగును.

వాల్మీకి "కోన్వస్మిన్ సాంప్రతంలోకే" ఇత్యాదిగా నారదుని అడిగిన ప్రశ్నమున జిజ్ఞాసా విషయము నరుడే. విష్ణ్వాది దేవతలతో తుల్యుడైన నరుడు. "మానుషం రూపమాస్థాయ రావణం జహి సంయుగే" అను బాలకాండ వాక్యము వల్లను. ఎడ నెడ గల మరికొన్ని వాక్యముల వల్లను విష్ణువే. దశరథాత్మజు డైన రాముడుగా నరరూపమున నవతరించినట్లు వ్యక్తమగుచున్నది. అనంతర రామాయణము లందు ఈ యంశమునకు ప్రాధాన్యమువచ్చినది. నరలోకమున ధర్మము ప్రతిష్ఠింపగోరుట వల్లనే విష్ణువు నరరూపము ధరించి నరునివలె చరింపవలసి వచ్చినది.

"నృణాంహి సదృశం రామచరితం వర్ణితం తతః"

శ్రీరామచంద్రుడు కూడ—

"ఆత్మానం మానుషం మన్యేరామందశరథాత్మజం" అని తన్ను మానవునిగానే భావించి చరించెను. కనుకనే వాల్మీకి కృతమైన శ్రీ మద్రామాయణము ఇతిహాసమనబడినది. ఇతిహాసత్వము మరుగున యోగధర్మ మోక్షాది శాస్త్రత్వమునుదాచి, కావ్యత్వమునే మెఱుగుపెట్టి వాల్మీకి శ్రీ మద్రామాయణమును బహుళార్థ సాధుమైన మహా ప్రబంధముగా చూపొందించెను.

శ్రీరాముడు విష్ణుని యవతారము గనుక వైష్ణవులకు రామాయణము వేదముకంటె ప్రామాణ్యమైన గ్రంథము. భక్తిమార్గము తుదిమెట్టు శరణాగతి. రామాయణమునందది బహుధా నిరూపింపబడినది. కనుకనే రామాయణమును వైష్ణవులు దీర్ఘశరణాగతి అందురు. నిరంతర రామాయణ పఠన శ్రవణ మననాదుల వల్ల రామభక్తియలవడి శ్రీరామ శ్శరణంమమ అను శరణాగతి పక్వమై

పరమపదము సిద్ధించును. ముక్తిప్రదమగుటచే రామాయణము ఒక మహా మంత్రము అన్న విశ్వాసము ఏర్పడినది. అర్థమైనను కాకున్నను చిత్తశుద్ధితో రామాయణమును పారాయణ మొనర్చినచో సర్వాభీష్టములు సిద్ధించునన్న నమ్మిక కము వ్యాపించి యున్నది. అంత వరకు అక్కరలేదు. 'రామ' అను అక్షరద్వయ ఉచ్చరించిన చాలును సంసార దుఃఖమును తరింపవచ్చును. గనుక రామ నామము తారక నామముగా నెన్నబడినది. దేనియందు యోగులు రమింతురో అది రామము-అనగా పరబ్రహ్మము. నారాయణాష్టాక్షరికిని, శివ పంచాక్షరికిని ప్రాణభూతములైన రా,మ యనునక్షరములు కలిసి రామశబ్దము ఏర్పడినది గనుక రామనామము తారక నామము. శివుడు రామనామజప పరాయణుడైన రామభక్తుడు. శ్రీరాముడు తాను మరల శివభక్తుడు. శివరాములభిన్నులనుట దీని తాత్పర్యము.

శ్రీరామముని చరితము విస్తరిల్లిన కొలందియా శ్రీరాముని తత్వమును విస్తరిల్లినది.

"బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ త్వమేవ రఘునందన" అని పాద్మ పురాణము శ్రీరాముని మూర్తి త్రయాత్మకత్వము ప్రతిపాదింపగా ఆధ్యాత్మ రామాయణము "భ్రాతర స్త్రైయోరామ బ్రహ్మవిష్ణురహంతథా త్వత్తో నిర్గతాహ్యేతే త్వయ్యేవ విలయంగతాః త్వమేవ పరమంగుహ్యం త్వమేవ పరమంపదం త్వమేవ పరమం బ్రహ్మ త్వమేవ శరణంహినః" అని శివుని ముఖమున శ్రీరామచంద్రుని పరబ్రహ్మ త్వమును వెల్లడించినది. ఈ విధముగా శ్రీరాముని తత్వము వివృతమగు చుండగా దానివెంట సీతా తత్వమును వివృతము కాజొచ్చినది.

''త్వంవిష్ణురానకీ లక్ష్మీఃశివ స్త్వం జానకీ శివా
బ్రహ్మాత్వం జానకీ వాణీ సూర్యస్త్వం జానకీ ప్రభా'' అని యధ్యాత్మ రామాయణము సీతాతత్వమును తెలిపినది. సీతా తత్వము, శ్రీరామ తత్వము భిన్నములుకావు. పరతత్వమునకు రెండు ముఖములు-ఒకముఖము పురుషుడు, రెండవది స్త్రీ.

''రామంత్రినేత్రం సోమార్ధధారిణం శూలినంపరం
భస్మోద్ధూశిత సర్వాంగం కపర్దిన ముపాస్మహే"

అని రామ రహస్యోపనిషత్తున శ్రీరామచంద్ర ధ్యానము.

"రామాభిరామాం సౌందర్యసీమాం సోమావతంసకాం
పాశాంకుశధనుర్బాణ ధరాం ధ్యాయేత్ త్రిలోచనాం"

అని బృహన్నారదీయమున సీతాధ్యానము. ఈ రెండింటికిని భేదమేమున్నది? సీత శివాభిన్న శ్రీరాముడు శివాభిన్నుడు. సీతారాములభిన్నులు. కనుక దేవీ మంత్ర రహస్యమున-

"శ్రీకృష్ణ శ్యామలాదేవీ శ్రీరామోలలితాంబికా"

అని స్పష్టము చేయబడినది. శ్రీరాముడు పరమాత్మ. పరాశక్తి. రామకథా ప్రపంచమునకిది ఏకవాక్యత.

శ్రీమాన్ గోవిందాచార్యులవారు శ్రీరామ భక్తులు. త్రిపురసుందరీ భక్తులు, శ్రీ విద్యోపాసకులు నగుటకు ఈ పరమతత్త్వావగాహనమే కారణము. నానావిధమ్మలైన రామాయణములను, రామాయణ వ్యాఖ్యలను అన్నింటిని గాకున్న కొన్నింటినేని ఆచార్యులవారు పరిశీలించియుందురు. బహుముఖములైన రామాయణ వ్యాఖ్యల తాత్పర్యమును ఆయన జీర్ణించుకొని యుందురు. ఆయన దృష్టిలో శ్రీరాముడు పరమాత్మ. ఆయన రామకథా రచనయందు దీనికి దావరి కములేదు, ఆయన రామాయణము శరణాగత్యుపనిషత్తు.

ఇది సుందరకాండము. దీనిలో సప్తకోటి మహామంత్రములున్నవని ప్రతీతి. బహుశః శతకోటి ప్రవిస్తరమైన మూల రామాయణ మందలి సుందర కాండమునందవి యుండినవి కాబోలు. వైవస్వతమన్వంతర మందలి చతుర్వింశతితమ త్రేతాయుగమున నవతరించిన శ్రీరాముని చరిత్రమును నిబంధించు, ఇప్పటి వాల్మీకి రామాయణ మందలి సుందరకాండము నుండి మంత్రముల నెవ్వరు ఉద్ధరించిన దాదకనబడదు. మూల సుందరకాండ మందలి మంత్రముల శక్తి మాత్రము వర్తమాన సుందర కాండమున నున్నట్లు ఆస్తికులు విశ్వసింతురు.

సుందరమైన కాండము గనుక నిది సుందర కాండము. ఇది ఏల సుందరము? విముక్తులైన సీతారాములు పునస్సంయుక్తులగుటకు మార్గమేర్పడినది గనుక ఇది సుందరము అనవచ్చును. శ్రీమాన్ ఆచార్యులవారు దీనికి సుందర రాముడు అని పేరుపెట్టిరి. శ్రీరాముడు సుందరుడు. సీత త్రిపుర సుందరి.

ఆయిరువురి నడుమ దౌత్యముచేసిన హనుమంతుడు సుందరుడు. ఈ కాండమున ప్రధాన వ్యక్తులైన ముప్పురును సుందర శబ్దవాచ్యులగునుక ఇది సుందర కాండ మనదగునని యాచార్యులవారి భావనగా నగపడుచున్నది.

సుందరుడా రఘూద్వహుడు సుందరి భూమిజ, ఆంజనేయుడున్
సుందరుడు, డాదికావ్యమున సుందర కాండము సుందరంబు, నా
సుందకరంబు నిత్యపఠనంబునఁ గామితదాయ కంబుషున్
సుందరి వీవభక్తు గృపజూడుము వ్రాయగ సుందరంబుగన్.

అని యాచార్యులవారు ఈ కాండము ఏల సుందర కాండమయ్యెనో వివ రించి యున్నారు.

"సుందరాకార చేతన సూరివరుడ" అని హనుమను ఆచార్యులవారు సంబోధించిరి. ఆతడు లంకలో త్రిపుర సుందరినిగన బోవుచున్నాడు. సీతను త్రిలోక సుందరి, త్రిపుర సుందరి, సుందరి, లలిత, విశాలమున్నగు పదము లతో ఆచార్యులవారు వ్యవహరించి యున్నారు.

సుందర కాండమును యోగ శాస్త్రపరముగా వ్యాఖ్యానించినవారును గలరు. ఆచార్యులవారు అట్టి వ్యాఖ్యానమునకు ప్రాధాన్యమిచ్చుచు ఈ కాండమును రచించిరి.

ఈ కాండమనందై దాశ్వాసములు గలవు. తరజాశ్వాసము, ప్రయత్నా శ్వాసము, దర్శనాశ్వాసము, ఉపదేశాశ్వాసము, ప్రమదాశ్వాసము అనునామ ములు సుందర కాండ కథాంశములను వెల్లడించుటే కాక కుండలినీ యోగాంశ ములను గూడ సూచించుచున్నవి.

"తతోరావణ నీతాయాఃసీతాయాఃశత్రుకర్శనః
ఇయేష పదమన్వేష్టుం చారణాచరితేపథి"

అన్న సుందర కాండ ప్రారంభ శ్లోకమునందే కుండలినీ యోగ సూచన గలదు. రావణుడు స్థూల సూక్ష్మ కారణము లనబడు త్రివిధ శరీరములందు అభిమానముగల జీవుడు. త్రైలోక్య భోగములు తనయధీనమందున్నవి గనుక తానే సర్వేశ్వరుడననియు, త్రిపుర సుందరియగు సీత తనది కావలెననియు వాని

భావన. పరాశక్తి పరమేశ్వరుని యర్ధాంగి. ఆమెయన్యుని దెన్నడును కాజాలదు. రావణుడామెను అపహరించి లంకలో బంధించెను. లంకయే మూలాధార చక్రము. అచ్చట బంధింపబడి శోకించుచున్న కుండలినీ శక్తిని ఉత్తాపనచేసి సహస్రారమునకు గొనిపోయి పరమాత్మతో సంయోగపరను యోగి హనుమ. అతడు శత్రుకర్శనుడు. జితేంద్రియుడైన బ్రహ్మచారి, మహాయోగి. హనుమ శివానుచరుడైననంది. హనుమను చూచి "కిమేష భగవాన్ నంది" అని రావణుడు గుర్తించెను.

రావణుడు శివభక్తుడు. పరాశక్తిని సంపాదించుటే వాని భక్తికి పరమ లక్ష్యము. శివుడు వాని భక్తికి మెచ్చి పార్వతిని వానికిచ్చెను. కాని ఆమె వాని కేల దక్కును? ఇప్పుడా పరమేశ్వరుడు శ్రీరాముడు, ఆపరాశక్తియే సీత, ఆనందీశ్వరుడే హనుమ. శివశక్తుల తత్వమెఱింగిన యోగీశ్వరుడు.

శ్రీమాన్ ఆచార్యులవారు కావ్యారంభమునందే.

"శ్రీరమ గనయోగంచున
గూరుకుదాకుండ నూర్ధ్వకుండలిఁ జేఁన్
తీరుగనణి మాదులుచే
కూరవె నఁలార్థ సిద్ధిజెలఁగఁగ రామా"

అని పరమాత్మమైన శ్రీరాముని స్తుతించి సుందర కాండమునందలి కథాంశమును సూచించుచే కాక అది కుండలినీ యోగమనియు వ్యక్తము చేసిరి.

"కుండలిని పరాశక్తిని గూడనున్న
యోగివఁదాన మారుతి యొప్పెనపుడు
లంయగు కుండలికిఁ జేరి లలితశక్తి
సీ గనముంచెనా; యనచెలఁగుముంచె"

ఆమూలకమైన యీవిర్ణన వాల్మీకి రామాయణమునకు వ్యాఖ్యానము—హృదయావిష్కరణము. లంకయందున్న సీత ఊర్ధ్వకుండలిని. హనుమ సుషుమ్నా మార్గమున ఏకీభవించుటయే షట్చక్ర మార్గమున పరాశక్తినిగొని పచ్చి సహస్రారమందున పరమాత్మను చేర్చవలెను. తరణాశ్వాసమందలి

పెక్కు పద్యములందు ఆచార్యులవారీ యోగలక్షణమును వెల్లడించుచు హనుమంతుని మాత్రమభివర్ణించిరి.

యోగసిద్ధికి పురుషప్రయత్నముతోపాటు ఈశ్వర కృపయు అవసరము. ప్రయత్నాశ్వాస ప్రారంభమున ఆచార్యుల వారు.

"శ్రీకరనిను గనదలచెడి
ప్రాకట విజ్ఞానియోర్పు వహియించుచు నా
లోకన మొనరింపవలయు
నీకు కృపజనించుదాక నిర్మల భక్తిన్"

అని యీయంశమును సూచించినారు. ఆశ్వాసాంతమున.

"శ్రీయుతుపై దా భారము
వేయుటకు న్మందు కర్మస్వీయ కృషిందా
జేయగవలె పురుషుడురా
మాయ నమోయను తలంపు మానకభక్తిన్.

హనుమయిట్లే రామునిపై భారమువైచి కృషిచేసి ప్రయత్నసిద్ధి పొందెను. విఘ్నములన్నియు తరించి లంకను ప్రవేశించెను.

"నైజశత్రువులను గెల్చి రాజయోగి
లంకలో రాజవీధుల జంకులేక
తిరిగి ముత్యాలతోరణాల్ తేజుతోడ
రధ్యలనుగాంచి విస్మయరాశియయ్యె.

అని యాచార్యులవారు రాజయోగియైన హనుమ మూలాధార చక్రమైన లంక పరాశక్తి సన్నిధానమువల్ల ఆశ్చర్యకర వైభవముతో వెలుగుచున్నట్లు వర్ణించినారు. హనుమకు 'అణిమాదులు సిద్ధించినవి. కాని రావణునివలె అవియే యోగమునకు పరమలక్ష్యములని భావించు అజ్ఞానికాడు హనుమ లంకలో.

"అందపునారుల అందెలు గజ్జెల్
సందడి సల్పుచు జక్కగ త్రోవన్

వించొన గూర్చుము వేచనువారిన్
సుందరుడెల్లెడఁ జూచుచునుండెన్."

యోగమార్గమునందిది యొకదశ. ఈ భోగములందు చిత్తము లగ్నము చేసిన యోగిభ్రష్టుడగును. హనుమ వీనిని ఆశ్చర్యముతో చూచెనే కాని యందు రావణునివలె ఆసక్తుడు కాలేదు ఈ పద్యమున సుందరుడవగా హనుమ. లంక యందు సీత నన్వేషించుచు హనుమ కాంచిన వైభవమంతయు రావణుడు యోగశక్తిచే సాధించినదే. రావణుని కదియే పరమార్థము. హనుమకది యధమము.

రావణాంతఃపురమున వెదకుచున్న హనుమకు మండోదరియగపడెను. "సీతయను బుద్ధిజనింపగజేయు దాని మండోదరి సుందరాంగినిగనుంగపి వర్యుడు" మండోదరి యింద్రియ భోగములకు ప్రతీక. అతీంద్రియ భోగము వలెనగపడి భ్రమకొల్పునది యోగాభ్యాస దశయందుయోగికి కొన్ని భోగములు సిద్ధించి అదియే యోగచరమ సిద్ధియని భ్రమకొల్పును హనుమకీస్థితి తటస్థించెను గాని అతడాభ్రమకు లోబడలేదు.

"యోగియణి మాఁదిసిద్ధుల యో..సిద్ధి
యనుచు భ్రమసెందు రీతిగా హనుమ గూడ
కనుచు మండోదరిని సీతగాగ దలచి
యంతలో భ్రమదొలగి సత్యంబు నెంచె."

ఇదియమూలకము. సుందరకాండ తత్వము నావిష్కరించు తలంపున ఆచార్యులవారు స్వయముగా చేసినది.

విజ్ఞానాశ్వాసము అన్నింటికంటె పెద్దది ఇందు హనుమంతుడు సీతను దర్శించును. రావణుడును సీతను దర్శించును. హనుమకు ఆమెతల్లి. రావణునకు భోగశక్తి. హనుమ సీతను గుర్తించుట స్వభావ సుందరముగా ఆచార్యుల వారు లిఖించినారు రావణుడు సీతతోచేసిన సంభాషణము మూలార్థములను ప్రకాశింపజేయు చిఱుటీక వ్యాఖ్యానము.

తెలుగునందిప్పటికే పెక్కు రామాయణములు వెలసియున్నవి. ఐనను గోవిందాచార్యుల వారి రామాయణమునకు అవసరము ఉండనేయున్నది. భక్తి

యుక్తమైన యోగముయొక్క ప్రాధాన్యమును నిరూపించును రామాయణము యొక్క శరణాగతితత్వ లక్షణము సువ్యక్తమగుతీరున రామాయణము నితఃపూర్వము ఎవ్వరును చెప్పలేదు. ఆచార్యులవారా పనిచేసిరి ఈసుందరకాండము హనుమంతుని శరణాగతియని యకుంఠదృష్టిని వ్యక్తమగుచున్నది

''శ్రీరామశ్శరణం'' అని హనుమ యబ్ధిలంఘనమునకు బూనెను. నడుమ నడుమ పెక్కు పర్యాయములు శ్రీరాముని శరణువేడి విఘ్నములు తరించి సీతను దర్శించి తిరిగివచ్చెను.

'మా నిషాద, చేతమడ నీకృప లభింపజేయఁ జాలనట్టిపని యేచియుండునో యవనినాథ' అని శ్రీరామ పాదములను జేరినాడు.

ఆచార్యులవారు పోతన, త్యాగయ్య, రామదాసుల కోవలోనివారు. రామాయణమును మహాకావ్యముగా రచించి కవియశస్సు నార్జింపవలచినవారు కారు. రాముడు తారకరాముడు. రామాయణము మహామంత్రము ఆచార్యులవారు రామభక్తులు ఈ రామాయణ రచనవారి శరణాగతి. రామకథ వ్రాసి తానుతరించి లోకులను తరింపజేయుటయే ఈ రామాయణ రచనా పరమార్థము.

ఆచార్యులవారు దీర్ఘరోగి. దీర్ఘశరణాగతియైన శ్రీమద్రామాయణమే ఆరోగమునకు దివ్యౌషధము. అది పనిచేసినది. ఆయన జీవితలక్ష్యమైన రామకథా రచనము పూర్తియైనది

''నాకనారోగ్యముంబాపి సాకుమీవ
నీకు పట్టాభిషేకంబునే నొనర్ప
సీతకవగూడి పట్టాభిషిక్తు రాము
కనులవిందుగనను జూడగలుగనిమ్ము''

అన్న ఆచార్యులవారి మొర శ్రీరాము డాలకించెను. ఆయన కారోగ్యము, ఆయువు ప్రసాదించి తనకథ పూర్తిచేయించుకొనెను. ఆచార్యులవారు ధన్యజీవులైనారు.

''యోగులరాజయోగ హరయోగము లెంచ గృహస్థ ధర్మముం
ద్యాగమొనర్పకుండఁ బరమాత్మను జేర్చవు, సన్యసించియే
యోగవిధానమూనవలె, నొప్పునె లోకుల కాచరింపగా
సాగునె? భక్తియోగమున సర్వజనంబు దరింపవీలగున్''

ఆచార్యులవారు గృహస్థాశ్రమ మందుండియు సర్వకర్మలను, బంధము లను శ్రీరామార్పణముగా సన్యసించినవారు. కనుకనే వారి భక్తియోగము ఫలించినది. కోరుటనే తడవుగా ముక్తికాంత వారిని వరింప సిద్ధముగా నున్నది.

శ్రీమద్రామాయణ రచనమువారి యోగమునందొక భాగము. జరాభార రుజాభారములెన్ని యవరోధమును కల్పించినను లలితాంబికారూపుడైనశ్రీరాముని లీలా కృపచే వానిని తరించి ఆచార్యులవారు పరాశక్తియైన సీతను పరమాత్మ యైన శ్రీరాముతోకలిపి పట్టాభిషేక మొనర్చి సాహిత్యయోగ సిద్ధులైనారు.

శ్రీరామ శరణాగతులైన రామాయణ వ్యక్తులందరి యందును ఆచార్యుల వారు ఆత్మచిత్రణముగావించు కొన్నారు.

ఆశ్వాసాంత పద్యములందు ఆత్మీయభక్తి భావమును సుధాస్రవంతిగా వెల్లి విరియించినారు. రామకథా జ్ఞానమాత్రమునకు ఏరామాయణమునైన చదువ వచ్చును. శ్రీరామతత్త్వావగాహనమునకు గోవిందరామాయణము చదివి తీర వలయును. శ్రీరామలీలా కృపాబ్ధికి గోవిందరామాయణ మందలి యాశ్వా సాంత పద్యములు చదువుట అత్యంత సులభమార్గము. ఆ పద్యములెంత మహిమాన్వితములో ఆచార్యులవారి జీవితమే నిరూపించుచున్నది. వాల్మీకి రామాయణమునకు, సుందరకాండమునకుగల మంత్రశక్తి గోవిందరామాయణ మునకు కలదో లేదో కాని ఆచార్యులవారి ఆశ్వాసాంత పద్యములకు మాత్రము అద్భుతమైన శక్తియున్నది.

ఈరామాయణ రచనమున ఆచార్యులవారు నిమిత్తమాత్రులు. చోదనా శక్తి శ్రీరాముడు, క్రియాశక్తి శ్రీలలితాంబిక, అయత్నసిద్ధమైన యీసర్గ సుందరశైలి దేవీప్రసాదమే కాని యన్యము కాదు.

"తేలికమాటల మృదువగు
శైలిని మధురార్థయుక్తి సకలులు మెచ్చం
బాలించుచునా కలమును
బాలాంచియింపఁ జేయఁ బ్రార్థింతు నినున్"

అని బాలా శరణాగతులై ఆచార్యులవారు రామాయణము రచించినారు. దీనిని శ్రీరామార్పణము గావించినారు. ఇది కర్మ సన్యాసయోగము. ముక్తి ప్రదమైన ఉత్తమయోగము.

జరా రుజాభార పీడితులయిన ఆచార్యుల వారికి సుందర యుద్ధకాండము లను వ్రాసి ముగించుటయే గగనమైనది. ముద్రణకు అనువగుతీరున ప్రతులను సిద్ధముచేయుటకు, ముద్రణము చేయించుటకు వారు ఇతరులపై ఆధారపడక తప్పలేదు. ఫలితముగా ముద్రిత గ్రంథము సాఖలిత్యబహుళముకాక తప్పలేదు. సర్వకల్మష హరమైన శ్రీరామచంద్రుని పావన చరిత్రమున నీ సాఖలిత్యము కరిగిపోవునని యాశింతముగాక.

ఈ కాండమునగల 1466 పద్యములలో ఆచార్యులవారు వివిధములయిన వృత్తములను వాడియున్నారు. వాల్మీకి రామాయణమువలె దీనిని నిర్గద్యముగా రచించుట ఆచార్యులనారి సంకల్పము కాబోలు. పేర్కొనదగిన తెలుగు రామాయణములలో ఇదియే నిర్గద్యమనవచ్చును. ద్విపదలు ధారాళముగా వాడబడినవి. ద్విపదరచనలో ఆచార్యులవారు ప్రాసయతి వాడుట విశేషము. లంకలో సీతను దర్శించివచ్చి తన యనుభవములను హనుమంతుడు శ్రీరామచంద్రునకు నివేదించు సందర్భమున ఆచార్యులవారు దండకము నుపయోగించినారు. సుందర కాండ సారమంతయు ఈదండకములో వర్ణింపబడినది సామాన్యులీసంక్షిప్త దండక సుందరకాండమును పఠించి తరింపవచ్చును.

1940 ప్రాంతములందే ఆచార్యులవారు ఉత్తర కాండమును రచించి ప్రకటించి యుండిరి. వీరి రామాయణరచనము ఉత్తర కాండముతోడనే ప్రారంభమైన రామకథా రచనమును శ్రీ సీతారాముల పట్టాభిషేకముతో మంగళాంతముగా ముగించుట ఆచార్యులవారి సంకల్పము కాబోలు. ఇది విచిత్రమైన సత్సంకల్పము. ఆచార్యులవారు కావ్యమును ఆశ్వాసములుగా విభజించి వానికి నామకరణము చేయుట యందును అపూర్వత ప్రదర్శించినారు. ఆనందరామాయణమునందలి కాండములకు, రాజ్యకాండ, మనోహరకాండ, యాత్రాకాండ, పూర్ణకాండ ఇత్యాదిగా క్రొత్త పేరులు పెట్టబడినవి. ఆచార్యుల వారును ఇతర కాండములందువలె ఈ సుందరకాండమునందును ఆశ్వాసములకు కథాక్రమ

సాఖలిత్యములు తప్పుఒప్పుల పట్టికలో సవరింపబడినవి.

పరిణామ సూచకములుగా తరణాఖ్యాసము, ప్రయత్నాఖ్యాసము, దర్శనాఖ్యాసము. ఉపదేశాఖ్యాసము, ప్రమదాఖ్యాసము అని నామకరణముచేసిరి ఈనామకరణము యోగశాస్త్రదృష్టిచే కూడ సమంజసముగా నున్నది.

శ్రీమాన్ గోవిందాచార్యుల వారికి నాపట్ల అన్యాజమైన ప్రేమకలదు. ఈసుందరకాండమునకు పీఠిక వ్రాయుమని వారు నన్నాదేశించుటకు ఆప్రేమయే కారణము. ఈపీఠిక వ్రాయుటకు నాకెట్టి యధికారమును లేదు. ఆచార్యులవారి పట్ల నాకుగల యపారమైన గౌరవముచేతనే వారి యాదేశమును దిరస్కరించు శక్తి లేక యీనాల్గు వాక్యములు వ్రాయుటకు బూనుకొంటిని. చిత్త సమాధిలేని సమయమున నీపని చేయవలసి వచ్చినది. ఏమి వ్రాసినను నది శ్రీమదాచార్యుల వారి శ్రీరామ కైంకర్యమున కొక యుపాంగము కాగలదు గదా. ఈ సదవకాశమును నాకు కల్పించిన ఆచార్యులవారికి కృతజ్ఞత నివేదింతును.

మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
వేదవేదాంత వేద్యాయ మేఘశ్యామల మూర్తయే
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్.

ఇతిశివమ్

మనవి

దరరాముఁడను నీ కావ్యము (సుందరకాండము) సాధారణ సంవ
నవమి (శ్రీరామనవమి) నాటికే అచ్చుకావలసియున్నది. విరోధి
శ్రీరామనవమి గూడ దాటు వఱకు ముద్రింపఁ జాలనైతిని. నా
యిందులకు మూలకారణము.

ధన్యవాదములు

డాక్టరు శ్రీ బెండపూడి పేరరాజుగారు.
ఎమ్. బి. బి: యస్. విశాఖపట్టణము.

ప్రసిద్ధ వైద్యనిపుణులు. వీరు నిరంతరము సుందరకాండ
నరించువారు. సాహిత్య పోషకులు, కవి పండితాభిమానులు,
కు గడచిన నలుబది ఏండ్లనుండియు పరమ మిత్రులు, మా
భిలాషులు. శ్రీ సీతారామాంజనేయ భక్తులు, శ్రీ సీతా రామాంజ
యుగ నీ సుందరకాండము నచ్చువేయించిరి. వీరికి నా ధన్య
మునుత్ సమేత, శ్రీ సీతా రామచంద్రుడు వీరికి, ఆయురారోగ్య
వసాదించుగాత.

వైద్యులు

య శ్రీ కస్తూరి నారాయణమూర్తిగారు. ఎం. డి.

ని రుగ్మతతో దీని వ్రాయునపుడును, గత 10 వత్సరములనుండియు
శ్రేయోభిలాషులును నగు డాక్టరు కస్తూరి నారాయణమూర్తిగారు
వ్యసహాయ మొసంగిరి. జీవిత పర్యంతము వీరి సహాయమునకే
జ్ఞుడను.

వైద్యరత్న శ్రీ రంగం సుబ్బారావుగారు, సికిందరాబాదు.

రమౌషధ మొసంగుచు గత 10 వత్సరముల నుండియు కంటికి
న్ గాపాడుచుండిన. ఆయుర్వేద వైద్యరత్న శ్రీ శ్రీ రంగం

సుబ్బారావుగారి. తోడ్పాటు నిత్య స్మరణీయము. ఈ పరమ మిత్రుని, అవ్యాజ ప్రేమకు నా ధన్యవాదములు. కృతజ్ఞుడను.

కృ త జ్ఞ త :—

ఎడతెగని పనితొందరలో తీరిక జేసికొని, డాక్టరు శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు దయతో తొలిపలుకు వ్రాసిరి. వృద్ధులయ్యును శ్రమయనక, సమీక్షను శ్రీ నిడదవోలు వేంకటావుగారు వ్రాసిరి. తీరనిపని తొందరలో, ఎట్లో తీరిక జేసికొని డాక్టరు శ్రీ పాటిబండ మాధవశర్మగారు పీఠిక వ్రాసిరి. ఈ మిత్రులు మువ్వురకును నేనెంతయుఁ గృతజ్ఞుడను.

కా వ్య స్వ రూ ప ము :—

ఇది వాల్మీకము ననుసరించియే వ్రాయబడినది. వాల్మీకి సుందరకాండ మునకు తర్జుమా మాత్రము కాదు. ఇతర రామాయణములనుండి కొలదిగ మాత్రమే గ్రహింపఁబడినది.

పాఠక మహాశయులకు :—

ఇందు స్థాలిత్యములు కొన్ని గలవు. అవి. తప్పు, ఒప్పుల పట్టికలో సవరింపబడినవి. ఈ స్థాలిత్యములు, అర్థ, భావ, రస గ్రహణములకు ప్రతిబంధకములు గావు ముద్రణ కాలమున, నా అనారోగ్యమే యీ స్థాలిత్యములకు కారణము

కొన్ని ప్రయోగములు :—

(1) ఇందు 'ముల్లోక మతుడు' అను ప్రయోగము కలదు

(2) ద్విపదలలో ప్రాసయతియు వాడబడినది.

"ముల్లోకమతుఁడు" అను ప్రయోగము, పాల్కురికి సోమనాథుఁడు గావించినాడు. ఈకవి కాలము 1295-1329. తదుపరి శివకవు లిట్టి ప్రయోగముల నెన్నియో గావించినారు. ఈ ప్రయోగములను తదుపరి వ్యాకరణ కర్తలు దోషములనిరి.

వ్యాకరణము-ప్రయోగ శరణ్యము కదా! తదుపరి శతాబ్దములవారు 13 వ శతాబ్దపు, సోమనాథుని ప్రయోగము. దోషమనినను,

పూర్వకవి ప్రయోగములే గ్రాహ్యములని, నేను, వాని ననుసరించితిని. ఇట్లే ద్విపదకు,, ప్రాస యతిని గూడ విప్పల విడిగ సోమనాధుడుపయోగించినాడు. ఈ సాంప్రదాయము 1430 ప్రాంతము వఱకు వచ్చినది. నేనీ మరుగు పడిన పూర్వకవి సాంప్రదాయమును పునరుద్ధరింపదలచి ద్విపదలలో. ప్రాస యతిని గూడ వాడినాను. దీనిని, పండితులు గ్రహింతురుగాక.

తు ది మా ట :-

మ. హరినామస్తుతిఁజేయుకావ్యము సువర్ణాంభోజహంసావళీ
సురుచిక్రాజిత మైనమానససర స్సూర్తిన్ వెలుంగొందు శ్రీ
హరినామస్తుతిలేనికావ్యము వివిత్రార్థాన్వితంబయ్యు శ్రీ
కరమైయుండదయోగ్యదుర్మలినవ త్కాకోల గర్తాకృతిన్.

మ. అపశబ్దంబుఁగూడియున్ హరిచరి త్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగముసేయు గావునహరిన్ భావించుచున్ బాడుచున్
జపమున్ సేయుచు వీనులన్ వినుచు నత్రాంతంబుగీర్తించుచున్
దపసుల్ సాధులుధన్యులౌదురుగదా తత్త్వజ్ఞచింతింపుమా.

ఇట్లు
భక్త భక్తుఁడు
ఆత్మహరి గోవిందాచార్యులు
1971-జూలై.

మకాం 6-1-911/4
శ్రీ సీతారామ నిలయం
ఖయిరతాబాదు పోస్టు
హైదరాబాదు-4



224 వ పేజీ తరువాయి

తప్పు—ఒప్పుల పట్టిక

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
6	18	1	తే గీ.	ఆ వె.
9	43	1చివర	బలే	బల్
13	71	2	దైత్యనాధుడు	దైత్యనాథుండు
23	23	1	నీకోటలోన	రదిన్నగరగోట
30	66	1	గ్రాలు	నలరు
31	70	3	బరిభూ	బరిభూ
33	83	8చివర	గాంచుచున్	గాంచుచునున్
37	109	4	గదిని	గది
38	113	8(2)	సంపుల్లలతవంటి	సంపుల్లలతలను
40	135	3	సుందరాంగిరని	సుందరాంగిని
42	153	2	కాననుసీత	కానసీత
51	1	2	చిత్తమునందే	ధార్మికయంచే
53	23	3	నరహ	నర్హా
56	36	1	తే.గీ.	ఆ.వె
66	98	2	లేకయే	లేకయె
77	165	3	బతివ్రతనుబాముల	బతివ్రతనెయూవ్యధ
80	181	4	(నాలుగవపంక్తికి బదులుగ)	గతిరగనవేలసీతరొ సుఖంబునకై యసు రేశుధార్యవై
80	181	3	విజయు డు	విజయుండు
83	200	6	నేమి	నేమాయె
87	225	1	మపుడె త్రాగి	మిపుడె త్రాగి
93	275	1	లనము	లనఘు
103	353	2	దలంచు	దలంచు
103	356	4	గనునేమో	గనునోగద
104	358	3	తోడనె	తోనె

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
125	540	4	హరి చిన	హరించిన
127	557	1	దలఁయచున్	దలఁచుచున్
129	570	1	తే.గీ.	ఆ.వె.
132	587	1	వేసుమా	వెసుమా
141	655	2	బూనియ	బూనియంతన
144	3	3	జయియింసదైత్య	విజయంబుఁగాంచ
145	3	4	సంగ్రహించిన	సంగ్రహించి
147	21	3	చందంబు	తత్వంబు
147	25	3	పఁపగావచ్చె	పంపవచ్చె
152	54	1	రామలక్షనుండు	రామలక్ష్మణుండు
153	566	3	జేరుచు	గేరుచు
154	154	3	శరమ్ము ల	శరముల, పది
157	91	2	లేదు	లేడు
157	95	2	జేయునపకృతియె	గనునపకారమె
166	149	2	వుదురొకొ	వుదురొకొ
167	167	2	మహాస్త్రయేది	మహాస్త్రమేది
169	166	3	చాప	బాప
171	183	2	పచ్చితిని	వచ్చితి
172	187	1	జామతరాంగిని	రాంగిఁ
174	200	4	భుక్తి	భుక్తికి
182	259	2	నశయంప	నశియింప
192	2	1	ఆరఘురాము	శ్రీరఘురాము
206	65	1	గొట్టధాత్రి	గొట్ట
208	80	3	వనిం	వనిన్
208	80	4	జేరరు	నీచులె
213	115	2	యామెశిరోమణి	యామెమణిని
220	157	3	పట్టాభిషిక్తుగ	పట్టాభిషిక్తు
2	7	2	బట్టితి	ఁబట్టితి
2	7	4	జేయు	ఁజేయు
3	1	4	జేలఁగఁగ	ఁజెలఁగఁగ
4	5	1	గొండంతగా	ఁగొండంతగా
4	7	2	జూతు	ఁజూతు
5	16	2	కర్మనుండు	కర్మసుండు
6	20	1	వంత	వంతఁ

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
6	20	3	బడి	ఁబడి
7	25	4	లంక	లంకఁ
7	28	1	గూడ	గూడఁ
8	30	3	వెడల	వెడలఁ
8	38	4	దా	దాఁ
9	42	2	గనంబడు	ఁగనంబడు
10	47	2	జేక	ఁజేక
10	52	2	ప్రవిభాస	ప్రతిభాస
10	52	4	గొంత	ఁగొంత
11	58	1	లాత్మఁజూడె	లాత్మజుఁడాడె
11	58	4	గావలయు	ఁగావలయు
12	63	2	లంకకు	లంకకుఁ
12	63	3	నిరాడంబరుడై	నిరాడంబరుఁడై
78	169	2	శపించితేని	శపింపనెంచ
11	11	11	బూడిదవయ్యెద వీవు	బూడిదగావొకొ
79	173	4	బిట్టాడుచున్నావొకా	చేపట్టలేకుంటివా
91	254	1	నింకసేయగల	నింకఁజేయఁగల
94	282	3	పరాజయంబుగూడ	పరాజయమునుగూడ
95	284	2	బలుక	పలుక
96	290	3	గనుపించె	కనిపించె
97	302	2	యాడాము	ఆరాము
98	314	2	ఖరములూచ్చి	ఖరములూని
99	324	1	తెల్లనివస్త్రధారు నిన్ (పాఠాంతరము)	శ్వేతదుకూలధారునిన్
101	339	2	నురి	యురి
105	365	1	చెపుదు-రాఘవు నకు	చెప్పువాడనింక సీతి సుతసీత
105	370	1	రాఘపుని కధా లోలయై	రాఘవకధావిలోలఆ
107	389	2	రాక్షసవిభుండు	రాక్షసవిభుండంత
109	411	1	నమోస్తుయనుచు	నమోస్తుటంచు
110	412	4	శిరస్సు	శిరసు
113	445	2	సాంతము	సాంగము

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
113	446	1	తే.గీ.	ఆ.వె.
115	459	సీ. 4	ముల్లోకనుతుఁడు	పాల్కురికి సోమనాధుని ప్రయోగము
144	3	3	జయియింపదైత్యు	విజయింపదైత్యు
145	9	3	వానరుఁడనగు	వానరునగు
213	115	2	శిరోమణి	మణివి
218	146	1	జెందరు	కష్టమేఅందరు
220	157	1	షికుగ	షికస్తు
19	109	1	ఁగాంచినట్టి	రాజీలంగ
55	30	3-4పాదము	రక్కసులనడు లకుబదు మనుస్రుక్కు లుగనీపాద ముల	గాంచియామెసీతగాగ దాని నెంచు

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
61	67	2	యింతి	పొలతి
61	71	4	నందవిహీనలె	నంగవిహీనలె
61	72	2	ఎనుబోతుముఖులలో	ఎనుపోతుసరివారి
64	86	2	సుందరీయుతి పచ్చు	సుందరులయుతుండు
65	96	4	యధీనునన్ను	వ;దీనునన్ను
77	165	3	బాములు	నీవ్యధ
162	124	4	కార్మిక	కార్మ్మక
61	72	3	గజనాసముల	గజనాసికల

విషయసూచిక

విషయము	పుటసంఖ్య
అంకితము	i
తొలిపలుకు	iii
సమీక్ష	ix
పీఠిక	xix
మనవి	xxxiii
తప్పు ఒప్పుల పట్టిక	
ఇష్టదేవతా ప్రార్థనము	1
కృత్యాది మంగళము	2
తరఙ్గాశ్వాసము	
హనుమ ప్రయాణము	3
హనుమ లంఘనము	5
మారుతి—మైనాకుడు	8
సురస—హనుమ	13
సింహిక—హనుమ	15
హనుమ—లంకగనుట	16
ఆశ్వాసాంత పద్యములు	17
2. యత్నాశ్వాసము	
హనుమ—స్వగతము	20
లంకాప్రవేశము-లంకిణి	23
లంక-రాక్షసనాశనంబుచెప్పుట	25
కర్కటిరాక	26
ఆసురక్రౌంచ-హనుమ	27
కోటలోఁ బ్రవేశించుట	30
విమానమును వెదకుట	34
హనుమంతుని నితంబాహము	42
ఆశ్వాసాంత పద్యములు	50

3. సందర్శనాశ్వాసము

మారుతి అశోకవనప్రవేశము	51
మారుతి సీతనుజూచుట	54
మారుతి, సీతగాంచి దుఃఖించుట	57
రావణుని రాక	62
సీత సమాధానము	69
రావణుడు క్రుద్ధుడగుట	74
సీత కఠినవాక్కులు	77
సీత మారాడుట	82
రాక్షసస్త్రీల విజృంభణము	84
త్రిజటస్వప్నము	
సీత ఉరిబోసుకొను యత్నము	89
త్రిజటస్వప్నము	94
హనుమంతుని స్వగతము	103
రామాయణముఁ జెప్పుట	106
సీత కంగారుపడుట	108
సీత–స్వీయగాథఁజెప్పుట	111
హనుమంతుఁడు–రామాభివర్ణనము	116
మైత్రి విధానము	120
హనుమ–సీతను మూపుపై నెక్కి రమ్మనుట	129
సీత సమాధానము	131
సీత నిరాకరణము	131
హనుమ గుఱుతుఁగోరుట	133
సీత ఎల్లరక్షేమమడుగుట	136
జనకజశంక	139
హనుమ శంకనివారించుట	140
హనుమవెడల సీత అనుమతి	141
ఆశ్వాసాంత పద్యములు	142

4. హితోపదేశాస్వాసము

అశోకవన ధ్వంసము	144
ఒక్కొసలు-సీత	147
హనుమ-కింకరులు	149
హనుమంతుని ప్రకటనము	150
చైత్రప్రాసాదధ్వంసము	151
జంబుమాలి రాక	153
మంత్రిపుత్రుల రాక	155
సైన్యాధిపతుల రాక	157
అక్షకుమారుని రాక	159
ఇంద్రజిత్తు రాక	162
హనుమంతుఁడు పట్టుబడుట	166
రావణునకు హనుమ హితోపదేశము	167
విభీషణుఁడు-హితోపదేశము	177
హనుమ తలంపు	178
సీతాశపథము	180
లంకా-దహనము	183
రావణ సంతాపము	184
సన్మార్గుల తలంపు	185
హనుమంతుని సంతాపము	186
ఆశ్వాసాంత వర్ణనము	191

5. ప్రమదాశ్వాసము

హనుమ పోక	192
మైనాకుడు-దండకము	195_1
సురస	195_2
సింహిక	195_3
ఒడ్డుఁజేరుట	195_4
లంకాపురి-లంకిణి	195_4

సీత			195_6
రావణుని రాక			195_7
రక్కసులు			195_8
త్రిజటస్వప్నము	195_9	త్రిజటహితము	195_10
హనుమ-మాటాడుట			195_11
సీతా సందేశము			195_12
హనుమ యుద్ధము			195_13
హనుమతోకడ గాల్చుట			195_14
లంకగాల్చుట			195_15
సీతను మరలఁ జూచుట			195_16
ప్లవగముల సమాలోచనము			203
సుగ్రీవుడు-శుభమువచించుట			208
హనుమ-రాముని కిడకేగుట			209
సీత నుడువులు			214
హనుమ సమాధానపఱచుట			215
ఫలశ్రుతి			217
ఆశ్వాసాంతపద్యములు			218
సమాప్తము గద్య			220

మంగళమహశ్రీ

శ్రీ రామాయనమః

శ్రీ బాలా త్రిపుర సుందర్యైనమః.

శ్రీ గోవింద రామాయణము

సుందర రాముఁడు

ఇష్ట దేవతా ప్రార్థనము

శ్రీనిధియై యనాదిచిద చిన్మయదివ్య శుభంకరాంబయై
భానుసహస్రమండల విభాప్రతిభాసితమూర్తిఁ గల్గియున్
జ్ఞానగు మోమునన్మధుర శాంతమృదూక్తులఁ బల్కు-బాల నా
మానసమందు నిల్చి యభిమానముతో సుకవిత్వమిచ్చుతన్ 1

సుందరుఁడా రఘూద్వహుఁడు సుందరిభూమిజ, ఆంజనేయుఁడున్
సుందరుఁడాదికావ్యమున సుందరకాండము సుందరంబు, నా
నందకరంబు నిత్యపఠనంబునఁ గామితదాయకంబునున్
సుందరివీవభక్తు గృప ఁజూడుము వ్రాయఁగ సుందరంబుగన్ 2

తేలిక మాటల మృదువగు
శైలిని మధురార్థయుక్తి సకలులు మెచ్చం
బాలించుచు నాకలమును
బాలాఁ రచియింపఁజేయఁ బ్రార్థింతు నినున్ 3

ఏయేశబ్దము లెత్తఁ జి
వ్రాయన్‌రసభావభంగి వరలఁ గ గావ్యం
బాయాశబ్దంబులనే
ఆయాతావులలిఖింపు మమ్మరొ నీవే 4

కం. మును వ్రాసినరీతిగ, ని
ష్టను భక్తిరసంబుదనరఁ బూర్ణంబుగ బా
వని, పావనసీతారా
ముని కథ వ్రాయింపు దేవి! మ్రొక్కెద నీకున్ 5


ఉ. రాముని సంస్మరించి జలరాశి, దరింబివసుంధరాసుతా
క్షేమ మెఱింగి రాఘవునిక్షేమము నెప్పి యొసంగియుంగరం
బామెశిరోమణిన్ దశరథాత్మజుఁ జేర్చిన వాయుపుత్రకుం
డోము స్వకీయకాండము మహోత్తమ మంత్రవిరాజమానమున్ 6

తే॥గీ.ఆది కవివర్య! దాసోహ మనుచు నీకు
కలము బట్టితి సుందరకాండ వ్రాయ
మధురతరమైన సుందరీ మహితగాథ
భక్తజనతతి తరియింప వ్రాయ జేయు 7

కం. వ్రాయందలకొంటిని "రా
మాయనమో"యని సతంబు మానక, కలముం
బాయక వ్రాయింపవె, ఓ
ధ్యేయా! రాఘవ! రమా సతీప్రియరామా! 8

(కృత్యాదిమంగళము)

ఉ. మంగళమావిమూర్తికి రమావతికిన్ క్షితిపుత్రిభర్తకున్
మంగళ మావిమాతకును మంగళ మాజనకాత్మజాతకున్
మంగళమర్క సూనునకు మంగళ మాప్లవగాధినేతకున్
మంగళమాంజనేయునకు మంగళమయ్యెడి భక్తకోటికిన్ 9



శ్రీ రామాయనమః

శ్రీ గోవింద రామాయణము

సుందర రాముఁడు

కథా ప్రారంభము

తరణా శ్వాసము

కం. శ్రీరమ గనయోగంబున
గూరుకురాకుండ నూర్ధ్వ కుండలిఁజేరన్
తీరుగనణిమాదులుచే
కూరవె సకలార్థసిద్ధి జెలఁగఁగ రామా? 1

హనుమ-ప్రయాణము

మ. తమ మెల్ల ంజనలోకబాంధవుడు భూతశ్రేణికిందోచు,త
త్సమయంబందని లాత్మజుండవనిజాతం గాంచ సన్నద్ధుఁడై
తమిమైయోగిగ జారణుల్ జనుపథిన్ చాటంగసంద్రంబు గా
యముఁబెంచెన్గిరివోలె భీషణముగా నాయద్రిపై నిల్చుచున్ 2

సీ. కార్యాదిఁబెద్దలఁ గనిమ్రొక్కు-విధిభాను
విద్యాగురునిజూచి వినతిఁజేసి
బాల్యమందునరవిఁ బట్టఁబో గొట్టిన
అలశక్తిమంతు జంభారిమ్రొక్కి-
కారణజస్మంబుఁ గలిగించి యుండిన
వాయుదేవునకంతఁ బ్రణతిసల్పి
వరమిచ్చితప్పదు బ్రహ్మాస్త్రిబంధన
మనినవిధాతృ నమస్కరించి

తే.గీ.భూతతతికెల్ల మ్రొక్కి-ప్రభూతభక్తి
తండ్రికిఁ బ్రణామమూని సీతార్థమంత
దక్షిణాభిముఖుండు వాతాత్మజుండు
వాయుమార్గప్రయాణంబుఁ బట్టనుండె 3

ఆ.వె.హృదయమందు ధ్రాణ మేర్పఁడఁబట్టుము
దూరమార్గము,గను దూరదృష్టిఁ
గాంచు నూర్ధ్వ దృష్టిఁ గగనతలంబును
జెక్కులమూసి కాళ్ల చెనకియుండ

ఆ.వె.అంత గొలతలేని యటుగ గొంతంతగా
నగ్నిపోలె తనువు నవుడెబెంచి
దక్షిణాభిముఖుఁడు తరలసిద్ధుండయ్యె
ఆమహేంద్రపర్వతాగ్రమందు

తే.గీ.రామబాణంబురీతి నప్రతిహతంబు
గాగ వాయువేగంబునఁ గదలిదాటి
రావణునిలంకకేగి వే రాఁగలాడ
ననుచు జాంబవంతుఁడువిన ననియెహనుమ

ఉ. కానఁగలేనిచోనటను క్ష్మాజనుస్వర్గము గూడఁబోయి,యా
జానకిదాన జూతు,నట స్వర్గమునం గనకున్న,నేగిలం
కానగరమ్ము,నేమఱుల గట్టుచు రావణుఁబట్టితెత్తు, కా
దేని నిశాచరేశ్వరుని నేపెకలించుకఁదెత్తువానితో

తే.గీ అనుచుపీరుఁడుభీకర మైనరీతి
స్వీయబలము పీర్కము తేజు స్వీకరించి
యుగ్రికంపింపమర్దించె హస్తపాద
యుగళి వాయు మార్గానఁబో నుత్సహించి

తే.గీ.ఆమహేంద్రాద్రి మర్దించు నంతనచటి
పుష్పితతరుంతాచయ పుష్పవితతి
జలజలనిరాకె హనుమపై సకలశుభము
లొదవఁగ,వసంతుఁడాశ్ర్మ లొసఁగినటుగ

తే.గీ కొండయంతయునొక పూలకొండగాఁగ
సహజముగనున్న నెలయేళ్ల చలనమొంది
యొక్కుదుగఁదారసాగెఁదెం పెక్కియున్న
మదమిళములు వీడినవను మాదిరిగను

తే గీ.అర్ధచంద్రాకృతినిరేఖ లలరఁదలలఁ
బడగలనువిప్పి నడయాడి పాములెన్నో
బుస్సుబుస్సుమనుచువేయి ముక్కులగను
గొండబండలఁగఱచెను గోపమూని 11

ఆ,వె.పామువిషము దీయ పరమౌషధావళి
కొండయంతనిండి యుండికూడ
ననుపయోగమయ్యె నత్తఱి,విషమున
వేయి ముక్కులగుచు విఱుగబండ 12

తే.గీ.అచలమయ్యును జలియించె నద్రియంత
రెండుగంటల కాలంబు కొండగదల
వెండిబంగారు నీలంపు బండరాళ్లు
పగిలివాని రేఖలు బయ ల్పడినవపుడు 13

తే.గీ.హనుమమర్దింపఁగా మహేంద్రాద్రికదలి
యందుఁగల భూతతతియెల్ల నతిభయంబుఁ
దగిలివికృత స్వరంబున దైన్యమొందెఁ
బరిసరంబులు నిండినా భయదరవము 14

తే.గీ.కొండగూలు నాయనురీతిఁ బండలన్ని
పగిలి ధాతుసంచయమెల్లఁ బయలు వడుట
రంగురంగుల కాంతుల రాణ,నవ్వి
యందమొనగూర్చినవి,మహేంద్రాద్రికపుడు 15

హనుమ-లంఘనము

కా. శ్రీరామశ్మరణమ్మటంచని హృదిన్ సీతా పదంబారయన్
వారాశిన్దిపు కర్మనుండు తరియింపంబూని,కుంభించి,లం
కారాజ్యంబున, వాయుమార్గగతుఁడై కాల్మోప, మైబెంచి పెం
పారం గొండగ నిశ్చితాత్మఁ డయిహో వన్లంఘనోద్యోగియౌ 16

మ. అరిషడ్వర్గ విజేత దివ్యపటుయోగాభ్యాససిద్ధాత్ముఁడా
సురు.లంకన్మును సొచ్చియున్ మనసుతో జొప్పింపగాదేహమున్
బరమార్ధంబుగ యోగి కుండలికి బోవంజూచురీతిన్, వసుం
ధరపుత్రిన్ మహితాత్మ, లంక²గన సంధానించెమేనంతయున్ 17

తే.గీ. మొగముముందు సాచి భుజములు మెడయును
బిగియ బట్టి పాదయుగళి ముడిచి
హస్తయుగము దొక్కు లంటంగ స్తంభించి
గాలి బీల్చియూర్ధ్వ గతిని బట్టి 18

ఆ.వె. పెద్ద మొయిలురీతిఁ దెనుభూతమోయన
హనుమ గగనసీమ కంతనెగురఁ
బ్రభవమైన యా, ప్రభంజనగతి చేత
వృక్షచయము లేచి వెడలెఁబైకి 19

ఆ వె. పెడలికొంత దప్పి కడలిఁ గూలినవంత
గడలి చదలు రెండుఁ గలిసినటుగఁ
బెల్ల హూంగములు సింహపుకో బడి
చుక్కలనఁగనొప్పె నుండరముగ 20

ఆ.వె. మాయరాక్షసుండు మైదెంచి పోవుట
గమనగతిని పెద్ద గాంచివీవ
పనధి జంతుభీతి భయమొంది చెలరేఁగి
నీటిపైకి వచ్చి నిలిచె నంత 21

తే.గీ. మూఁడు పదులయోజనముల పొడవు గలిగి
పెరిగి, దశయోజనమ్ముల విస్తరించి
కపటి దాఁచెది,హనుమంతు నాపలనీవ
పనిధి ప్రతిబింబిరించియు మరెనంత 22

---

1. రాక్షసుఁడు - రేపుపుట్టుము, రాయుటక్షేత్ర గమ్యాప్రయాగములు-అజక్షీ
2. అఁట = ఆటము-అంతానిగమ్ము.

తే.గీ.వాయువేగంబునం బోవు వాయుసుతుని
యూరుపుల గాలిపెట్టున నుబికికడలిఁ
బెద్ద తరగలగమి వీను వీథియందు
శారదాభ్రములని యెడి సరణి నొప్పె 23

తే.గీ.కుండలిని పరాశక్తిని గూడనున్న
యోగిచందాన మారుతి యొప్పెనపుడు
లంకయను కుండలికిఁజేరి లలితశక్తి
సీతఁగననుండె నాయన చెలఁగుచుండె 24

తే.గీ.ఇళయుఁబింగళయు సుషుమ్న లేకమగుచు
జనసహస్రారమున బరాశక్తిఁ గనగ
వెడలు యోగివిధంబుగ వెడలె హనుమ
జానకిని లంకజూడంగఁ జదలవెంట 25

ఆ వె.వెన్నుఁబట్టి, పైకి వెడల శిరంబునఁ
జుట్టగాఁ దోకఁజుట్టియుంట
భాస్కరుండు పొందు పరివేషమన నొప్పె
చక్రగతిగఁ నద్ది, చదల బార 26

తే.గీ.హనుమ పెనుగోళ్లఁజేతుల నంతసాచి
పర్వతాకారుఁడై మింటఁ బారుచుండ
అద్రిలోనుండి వెడలిన యెద్దు తలల
పాములనఁదోచె మారుతి బాహుయుగము 27

తే.గీ.చంద్ర సూర్యులిర్వురుఁగూడ జదల నొకట
నుదయమైనట్టి రీతిగా నుండె, దీప్తి
మంతములగు హనుమ కండ్లు మహిజఁ గనఁ గ
వాయువేగాన మింటిపై బాఱుచుండ 28

తే.గీ.నాసికయు మొగంబును నెఱ్ఱ నై వెలుంగ
నాతని ముఖమండలమపు ఁదరుణకాంతి
సూర్యుఁడస్తాద్రి కేగెడి సొంపునింపు
సాంధ్యకాలరాగోదయ సమయమగుట 29

తే.గీ.అద్రి చలియింప విహరించు యక్షులాది
సురలువిడి కొండ, మింటికిఁ జొచ్చి, హనుమ
భీకరాబ్ధిని దాఁటుచు వెడల, గాంచి
రామకార్యార్థమని మునిరాజికనిరి 30

తే.గీ.ఇళయు బింగళయు సుషుమ్న నేకమగుచు
గుండలికిఁ బోవుగతివాయు వుండెనపుడు
హనుమ వెంటాడిచనియు త్తరానిలంబు
దక్షిణపథానిలంబుతోఁ దారసిలుట 31

ఆ.వె.తోక, నిక్కి-బెట్టి తోయధిఁదాఁటుచు
హనుమ దక్షిణదిశ కరుగునపుడు
లంక కేదో కీడు రానున్న గతిఁదోపఁ
దోకచుక్క-వోలెఁ దోచెతోఁక 32

మారుతి-మైనాకుఁడు

ద్వి. ఈగతిఁ జదలందు నేగెడివాని
సాగరము దరింప సాగినవాని 33

ద్వి. సురలు దేవతలంతఁ జూచిముదమున
విరులను జల్లిరి వీరునిపైన 34

ద్వి. సూర్యుఁడు వేడిమిఁ జూపుట మానె
ధైర్యముతోఁ జను దనయుని వెంట 35

ద్వి. వాయువు తోడ్పడ వరలుచు నుండె
ధ్యేయుఁడు రాముని దీపని యగుట 36

ద్వి. మునులును యోగులు మోదంబు తోడ
హనుమకు దీవన లందిచ్చినారు 37

మ. తనులంఘించెడివాని, సాగరుఁడు మోదంబూని వీక్షించుచున్
మును తా సాగర నామమూనఁ గలపెం పుంబ్రాపుఁగావించి యుం
డిన నిక్ష్వాకులలోని రాఘవునివాఁడేవీడు, లంఘింపడ
స్సిన గార్యార్థమెవీగునంచు మదిలోఁ జింతించు దాఁదోడ్పడన్ 38

తే.గీ.పరుల యుపకృతి మరువఁజాలరుకృతజ్ఞు
లరయ, సగరుసం,తతి,గద యబ్ధిద్రవ్వి
వృద్ధి దనకిచ్చి యుండుట వేగిరపడెఁ
బ్రత్యుపకృతి సల్పఁగ వారి వంశజునకు 39

ఉ. ఱెక్కల తోడఁ బై కెగిరి రివ్వున, లోకభయంకరంబులై
దిక్కులకేగు నాగిరుల దేవవిభుండు నిజాయుధంబునన్
ఱెక్కలు గొట్టియుండిన త ఱిన్భయమొంది మహోబ్ధినాశ్రయం
బొక్కమహీధరంబుగొని యుండుటసాగరుఁ డెంచియంతటన్ 40

మ. మనుచున్నాఁడు తదాదినాకడుపులో మైనాకుఁ డాతండు రా
ముని కార్యార్థికిఁ దోడ్పడంగలుగు నేపున్నట్టివాడంచు, నా
తని కాసాగరుఁడంత బల్కగనుమీ ధాత్రీశుఁ డౌరాముపం
పున లంకంజొరనన్నుదాఱెడి మహా పూతాత్మునిన్ మారుతిన్ 41

ఉ. నాకుపకారకుల్ సగర నందను లేమును, పెంపొసంగుటన్
నాకిటు సాగరాఖ్య యుగనంబడు తత్సగరాన్వయుండు ని
క్ష్వాకు కులోద్భవుండు రఘువర్యుఁడు, మారుతి వానిదూత, లో
కైకవిభుండు రాఘవున కిప్పుడు ప్రత్యుపకారమూననౌ 42

ఉ. పంపినవాడు రాఘవుఁడు వచ్చినవాడును వాయుజుండు, బలే
తెంపు గలట్టివీరుఁ డును ధీరుఁడుయోజనముల్శతంబు గు
ప్పింప దలంచె, నీజలధి వేదవిదుండు, నిజారివర్గముం
జంపినయోగసిద్ధుఁడును జానకిఁగాంచఁగనున్న పూజ్యుఁడున్ 43

తే.గీ.పెద్దపెట్టునవాయువు వీచి నాడు
కడలిఁబడవేసి, యింద్రుని కత్తిదెబ్బ
నీదుపక్షంబులందెగ నీయకుంటఁ
గాచియుండఁడె హనుమంతుఁ గన్నతండ్రి 44

ఉ. మారుతిపోహూటాహూటిని, మార్గమునందెటగాని డస్సినన్
శ్రీరఘురామకార్యము విశీర్ణమగుంగద, నేదదీర శృం
గారరుచి ప్రదీప్తములు గా, భవదీయములై నశృంగముల్
సీరమువీడి దారినవి నిల్పుము మారుతి విశ్రమింపఁగన్ 45

కం. చేయుము, ప్రత్యుపకారము
వాయువునకు ఋణము దీర్చుపట్టిదెసుమ్మా
వాయుసుతుఁడు రక్షితుఁడై
పోయిననసుదాఁటి, శుభము పొందును జగమున్ 46

తే.గీ.హనుమబూజింప రామునకదియ జెందు
రామునకు జేరనిక్ష్వాకు రాజుల కది
యందు ; ప్రత్యుపకారమి ట్లాచరింప
ధన్యతములమగామె యిద్దఱుఁగూడ 47

కం. లేనియెడంగడు దిట్టెడిఁ
బూని కృతఘ్నునిగ, నన్నెపుడు ముజ్జగముల్
జానకిఁ గనఁ బోయెడి, యి
వ్వానికినాతిథ్యమిచ్చి వరలుటమేలా 48

తే.గీ.చక్రనులమూకభూమికి రాకయుండఁ
గదలి బాతాళమునకద్దు గాగ నునిచె
సురపతి, నిన్నటిమొద్దుఁ బరమమైత్రి
హనుమకాతిథ్యమివ్వైర మంతరించు 49

ఉ. లోకమునెప్డు సాగును, నిరూఢమనంబెదనెంచుచున్వడిన్
నాకమునంయ దోప్ప, నలినాక్షునిదూతకు నేదదీర మై
నాకుమి స్వర్ణ శృంగముల నాకమునంటఁ గ బెంచిదారిలో
బోకునడ్డుగానిలిపెఁ బూజ్యుఁడు మారుతివాని గాంచుచున్ 50

తే.గీ.ఎక్రనిలంమాయయౌనిది లంకకరుగ
నిద్దమయమండె నీయద్రి యనితలంచి
శృంగభంగంబుగావించి చెలఁగె హనుమ
రసమువెనవయురంబునఁ దాకిదాని 51

గా. ఆమైనాకుఁడు శృంగభంగమున కావంతేనిచింతింపఁడా
సోమార్కప్రవిధానమానుగని దాసోహమ్మనున్ భక్తిమై
రామార్థంబుగఁదోప్ప నిద్దుణుఁడు మార్గాయాసముంబాపగా
నీమార్గంబననుండి గొంతతడవేన్ నిల్వంగనౌ నాపయిన్ 52

తే.గీ.ఇందుగల స్వర్ణశృంగార శృంగములను
వివిధ ఫలపుష్పశోభిత విపినసీమఁ
గొంతతడవుండి, లంఘింప నెంతొసుఖము
పండ్లభక్షింపు మతిథివై పవనసుతుఁడ 53

తే.గీ.సగరవంశస్థుఁ డౌ రామచంద్రమూర్తి
దూతవౌటసాగరుఁడు సంప్రీతిమీరఁ
బంపెననుస్వాగతంబీయ వాయుజుండ
మున్ననీతండ్రిరక్షణ మొసగె నాకు 54

ఆ,వె.ఎఱుకలేనియట్టి పెఱవాఁడె యతిథియై
వచ్చియున్న గూడ వాఁడు గూడ
నమితతృప్తి గనగ నాతిథ్యమిచ్చుట
పరమధర్మమనుచుఁ బ్రాజ్ఞులనుడి 55

తే.గీ.హనుమనీవంటి యతిథిలభ్యమ్ముగాడు
సాగరుని నన్ను మన్నించి స్వాగతంబు
గొనుము. మాకృతజ్ఞతఁజూప మనసుగలిగి
చేయునుపకృతి గొనుమోయి వాయుపుత్ర 56

తే.గీ.నేనుమైనాకుఁడ హిమాద్రి సూనుఁడనుమ
జలమునందుండివచ్చితి జలధిపైకి
రాక్షసులమాయగాదు నా రాకహనుమ
స్వాగతంబిదె, అతిథివై వరలుమయ్య 57

చ. అనవినిస్వాగతంబు, నని లాత్మఁజు డాడె ను మార్గమందు ని
ల్వనని యె కాయెకిన్ జలధి లంఘనమూన ప్రతిజ్ఞజేసినాఁ
డను, రవిపశ్చిమాద్రినిబడన్ జనుచుండెనుగాన నంతకున్
మున్నుదరిఁజేర గావలయుఁ బూనవిలంబనమెచ్చఁబెనియున్ 58

కం. సాగరుఁడునునీవొసగిన
స్వాగతమేతృప్తినిచ్చెఁ జాలిదిమారం
బేగఁగవలె వేరువిధము
గాగఁ దలపకుడుముదంబుఁ గాంచితినింతన్ 59

ద్వి. అనుచుమైనాకునిఁ దనచేతనిమిరి
హనుమంతు నాకాశ మునముందుకరుగు 60

ద్వి. హనుమకు స్వాగతం బనుటనుమెచ్చి
కనినాకమునందుఁ కనకశృంగముల 61

ద్వి. గిరిరాజుసుతునకు సురరాజు గూర్మి
వరమిచ్చె దియగాదభయమునువీడి 62

సురస-హనుమ

ఉ. అంబుధినూరుయోజనము లాతగపుత్రుఁడుదాటనోపునా?
అంబరమందు బోయెడి మహాగతి లంకకు జేరునా? నిరా
డంబరు డైనవాఁడని సురల్మునికోటియు సంశయించిడెం
డంబుల, వానిశక్తి గనఁ దక్షణమే తలపోసిరెల్లరున్ 63

ఆ.వె. హనుమశక్తియుక్తి నంత పరీక్షింప
సురసఁజేరి వాయు సూనుశక్తి
మూచిమూచ గోరఁ బోయజాక్షియునంత
వెక్కుతరూపమూని పెంచె దనువు 64

సీ. భీకరాకృతితోడ బెనుపీధినింటుము
గగనభాగంబెల్లఁ గప్పినిలిచె
పెద్దముక్కెనువిప్పి పెనునెళ్ళు గోజల
నక్కెమూపుము దారి కడ్డునిలిచె
మిడిగ్రుడ్లఁ ద్రిప్పుము మీదుమీదకువచ్చి
హుంకరించుచుమ్రింగ నుండి నిలిచె
అటునిటు బోకుండ నెటు దారిలేకుండఁ
బననోటిలో మూరు మనుచు బలికె

తే.గీ. అహహా నేఁటికిఁజిక్కెనా హారమింక
నన్నుమీఱుఁగ బోయెడి లెన్ను నున్న
సారగుమిచె నోటఁదనఁబడి చూతువేల
నిన్ను దిగమ్రింగఁజంపిరి నిర్జరతతి 65

మ. అనుచున్ భీకరవేష రూపమునఁదా నడ్డున్న,యారాక్షసిం
గనుచుం బోరొనరింపఁగా దలపఁ డా కార్యార్థివీరుండెయ
య్యనుశీఘ్రంబుగ ముందు బో దలఁచి చే యుంప్రార్థనంబంత,రా
మునికార్యార్థినిసీత గాంచ జనునన్ బోనిమ్ముకై మోడ్చెదన్ 66

ఉ. రాముఁడు సర్వలోకనుతరాముఁడు రాజ్యమువీడువీడి, సీ
తామహితాత్మభార్యయును దమ్మునిలక్ష్మణుఁగూడుచున్వనీ
ధామనివాసియౌచు వసుధాసుత నొంటిగవీడిపోవనా
కాముకుఁ డైనరావణుఁడు క్ష్మిజనుదొంగిలి చేరె లంకకున్ 67

ఉ. ఏమనుకొంటివో, నృపవరేణుని దూతనులంకయందు సీ:
తామణిఁగాంచియాశుభము దాశరథింగనితెల్ప గావలెన్
వ్యోమతలంబునందిటుగఁ బోయెడి దారికినడ్డునిల్చెదో
ఏమిఫలంబురాఘవున కిట్ల పకారముఁబూనరాక్షసీ 68

తే.గీ.రామకార్యంబువంటి కార్యంబులేదు
పతితపావనరాముని పనినొనర్ప
దోడ్పడుమునీవుఁగూడ సంతోషమూని
రాఘవునిరాజ్యమందీవు బ్రతుకుచుంట 69

ఉ. కాదనియందుపేని రఘుకాంతునకున్ శుభవార్త దెల్పియా
మీదనువచ్చు వాడసను మ్రింగగనీకడకేను, నమ్మ, న
మ్మోదముతోడహారముగఁ బొందుమునత్యము చెప్పుచుంటినీ
పాదసమాశ్రితుండనయి ప్రార్థనఁజేయుచునుంటి వీడుమీ 70

శా. అమ్మా! నేరఘురాముదూతను సుమా! ఆవాయుసూనుండ నీ
తమ్మున్రాఘవుపత్నినిన్ సుగుణపూతన్ దైత్యనాథు డుస్వీ
యమ్మోలంకకుఁజేర్చెనామె గననే నాలంకకుంబోయెదన్
వమ్మోరామని కార్యమిప్పుడుననున్ భక్షించితేనీవిటన్ 71

ద్వి. వాయుసూనునిమాటఁ బాటింపదామె
వేయదువెనుకంజ భీకరాకృతిని 72

ద్వి. మారాడఁజూతు నా మాటకునీవు
నోరిదేదీనిలో దూరుమీవింక 73

ద్వి. వరమొందియుంటినే వ్వారునుగాని
దరిఁజేరినవారి దాటఁగా జేరు 74

ఆ.వె.అంతనంతలోన నంగుష్ఠమాత్రుఁడై
హనుమదానినోటి యందుదూరి
యవల బడుచునిలిచి యజీమాదిసిద్ధుఁడు
సురసఁగాంచిపలికె నరసగతిని 75

తే.గీ.సురసఁ దక్ష ప్రజాపతి సుతవు నీవు
వందనమ్మిదె నీనోటఁ బడకఁబప్ప
దేరికినిగాని,యనుచు నీ వెంచుదాన
బ్రహ్మయిడియుండెనేఁ కిట్టి వరముమున్ను 76

ఆ.వె.వరముదీరె, నింక వదలుమీనన్నిపు
సీతయున్నచోటు జేరవలయు
ననఁగహనుమ,సురస యారూపువిడనాడి
స్వస్వరూపయగుచుఁ బలికెనంత 77

తే.గీ.హరివరా యేగుమీవింక నద్భిదాటి
కార్యసిద్ధినిబొందఁగాఁగలపునీవు
సీత గని మహాత్ముఁడు రాము ఁజేర్చుమనుచు
నయముమీరంగ దీవించె నాగమాత 78

తే.గీ.ఉదధిలంఘించుచుండుట మొదటి పూన్కి-
అంచ గొనుచుండ బోవుట రెండవయది
సురసనోటనుబడియుటే మరలికాక
మూఁడవయదియుఁబరికింప వీఁడెఘనుఁడు 79

ద్వి. అనిసురక్ష్ములును హనుమనుబొగడి
ఘనమగుదీవనల్ ఘటియించినారు 80

ద్వి. విజయుఁబు,గనునింక వీనికార్యంబు
విజయుఁడై మఱలునీ వీరుఁడు, నిజము 81

తే.గీ.అనెడివారల యాశీస్సు లందుకొనుచు
దాఁటిమైనాకు. సురసను దాఁటివేగ
జలధిలంఘించు నాకాశ లలితవీధి
దేవతలుపోవుమార్గాన దేవిఁగనఁగ 82

సింహిక-హనుమ

ఆ.వె.రాహుముఖము నుండి గ్రహణ విముక్తుడై
జదలవెలుఁగుచుండు చంద్రుమాడ్కి-
జుక్క-గములదారి శూరుండుమారుతి
చనుచునుండెలంకఁ గనగ వేగ 83

చం. అటునటు కొంతదవ్వరుగు నంతగుభాలునదారికడ్డమై
పటుతరశక్తిసింహిక యపారభయంకరరూపనిల్చె నే
డిటఁతిరుగాడుఁబెద్దమెక మేదియొ,యఁచనిసీడఁబట్టుచుం
దటుకునఁమింగగాఁదలఁచి చారసిలెన్హనుమంతునంతటన్ 84

ఆ.వె.నీడ బట్టిలాగి నేర్పుమైమ్రింగఁగ
నడ్డువచ్చి హనుమ దొడ్డమేనుఁ
బట్టనోరుఁబెంచెఁ బాతాళపర్యంత
మబ్ధినుండికొండ కంటునటుగ 85

ఆ.వె.హనుమ, పయనమైన యపుడు సుగ్రీవుండు
తనకుఁదెలిపినట్టి దైత్యయీమె
యంచుఁదెఱచియున్న యాపెనోటినిగనె
జీవమర్మములను జింతనేసి 86

తే.గీ.వజ్రమును బోలుకాయంబు బ్లవగవరుఁడు
మిక్కిలిగఁజిన్నదిగఁజేసి యొక్క- పట్టు
దైత్యపెనునోటఁజొరబడి త్వరిత గతిని
జీవమర్మంబులనుగోళ్ల జీల్చివైచె 87

ఆ.వె.ఆమెనోరుమూయు నంతకు బూర్వమే
వెలికివచ్చిమఱలఁ బెంచెమేను
సింహికయునుగుండెఁ జీల్చినయంతనె
చచ్చి కడలి దేలె శవముగాఁగ 88

హనుమ-లంకఁగనుట

ఉ. ఘోరనిశాచరిం దునిమి కొందను ముందుకు బోవుమారుతిన్
భూరిపరాక్రమాన్వితుని భూకములన్నియుఁగాంచిమెచ్చి యా
ధీరుఁ డుకార్యసిద్ధి గన దీవనలిచ్చిరి, పూజసల్పి రా
శూరుఁడు పన్నగాశనుని జొప్పునరివ్వనదాటి వార్నిధిన్ 89

సుగంధి!-

చుక్కలుండుదారివెంటఁ జొచ్చుచుండియే, కనెన్
బిక్కజేనిరీతివేగ బాఱుచున్ వనావళిన్
బెక్కువృక్షపుష్పరాజి వెల్లులంక. నల్దిపై
నొక్కపెట్టుదూకితీర మొప్పుగాగఁజేరుచున్ 90

కం. మలయాద్రిని లంకనుగని
సలిలంబులతీరమందు జక్కగఁజేరెన్
లలితాంగిఁ సీతనుగను
తలపునముందు గలకార్యతంత్రముదలఁచెన్ 91

ఉ. నాప్తుఁడురూపవేగముల నన్నికదై త్యులుజూడఁగల్గుచో
నాయి గన్నువేనెవప నన్నికవీడరుకార్యహానియౌ
సీపుమెల్లరోయవకె నింజునిధానన జూడసూక్ష్మమౌ
రూపవహింతునంచు నెద లో హనుమంతుడు పూనెయోజనన్ 92

తే.గీ.యోగసిద్ధుండు లలితాంబి యుండు చోటుఁ
జేరఁగలఁ బతం త్రకీడాదిసిద్ధుఁడగుట
సరమవిజ్ఞానిదేహంబు వడసి కుదుకు
సూక్ష్మరూపాన బరమాత్మఁజొచ్చునట్లు 93

ఆ.వె.బలిని సంహరింప విలయమూర్తిగనయ్యెఁ
బడనెఁదొంటిరూపు వామనుండు
హనుమగూడనల్లె యద్రిరూపము వీడి
సహజరూపమూనె సంచరింప

తే.గీ.లంబపర్వతశిఖరాన వ్రాలి యాతఁ
డా త్రికూటాద్రిఁ గల లంక నంత గనుచు
రహిని నమరావతీనగరంబుమాడ్కిఁ
బొలుపుమీఱుచునుండి న పురముగనుచు

శా. నానాసూన వితానవాసనలచే నల్దిక్కులన్నింపుచుం
గానల్ గొంతలు జుట్టుముట్టిగల లంకాపట్టణంబున్‌గనెన్
ధానుండ స్తమయంబు గాంచుటకు బూర్వంబే కుతిన్ శాఖలన్
మేనెల్లన్ విదళించుచున్ విడిసె సంప్రీతింగృతార్థుండుగా

తరణాశ్వాసము - సంపూర్ణము

ఆశ్వాసాంత పద్యములు:-

తే.గీ.తరణిసుత సువర్చల నిజదార గాగ
బ్రహ్మచర్యంబు నెఱపెడి బ్రహ్మచారి
లంకఁ ద్రిపురసుందరిఁ గను రహిఁజెలంగు
వజ్రకాయుండ! యోగిదేవా! నమామి

తే.గీ.లంకఁద్రిపురసుందరిఁ గనజంకులేక
చేతను నికడ్డమైవచ్చు చిక్కులు డిపి
శత్రుకర్మనమూనుచు జలధిదాటు
అఖిల, నిగమవేద్యా! మహోత్మానమామి

తే.గీ.నిఖిలరోగార్తివారణ, నిర్జితారి,
రామభక్తశిరోమణి, లంకయందు
వ్యోమమార్గానఁ జనికనఁ బూనియున్న
అతిప రాక్రమ ధుర్యవీరా? నమామి

ఉ. కారణజన్ముఁడైన రఘుకాంతుని దివ్యపదారవింద సే
వారతిమగ్నయోగివరుఁ వారిధిదాఁటుటలెక్కయొక్కొ? నీ
తారమ గాంచుదీవనుట తథ్యము, దానన, నుంగరంబు నా
భూరమణుండొసంగె గురుపుంగవుఁ చేతనకోటిరక్షకా 100

తే.గీ.పంచముఖముల భాసిల్లు పండితుండ
రామదాసుండ భక్తసంరక్షకుండ
భయనివారణమంత్ర విభాసితుండ
ఇష్టకామ్యార్థములనిచ్చు నిష్ఠవాడ 101

తే.గీ.ఆయురారోగ్యవిద్యాప్రదాయకుండ
సుందరాకారచేతన సూరివరుఁడ
చేతనావనదీక్షావిశిష్టమూర్తి
సర్వసకలార్థవిద్యావిహారదుండ 102

ద్వి. మనసునఁదనువున మలినంబులేక
"హనుమాన్పటం" చు సప్తాక్షరినినిను 103

ద్వి. మొదట"ఓం",కారంబుఁ బదిని"స్వాహా"యు
గదిగూర్చిజపియించి కొల్వంగనిన్ను 104

ద్వి. ఇహపరసుఖముల నీయవేనీవు
రహి నీకు ధ్యేయుండు రామయ్యవోలె 105

ద్వి. అన్యుల గొల్వక నారాముగొల్చు
ధన్యుండ నీకిదె దాసోహమండు 106

ఉ. తారకమంత్రరాజమున దాటుచునుండిరి భక్తకోటి సం
సారసముద్రముం బరమ సద్గుణయోగి త్వదీయభక్తు డీ
నీరధిదాఁటునెంతపని? నీక్ష్మగాంచినవానికే దిలన్
భారమగున్ శుభంబెగను వాయుసుతుండనురామభక్తిమై 107

ఆ.వె.కుదురుసుచియార్ద్ర కుండలి జిత్తంబు
లోఁ దదేకదృష్టి లోలుఁడగుచు

యోగిచూడ జూడ యుగములుగ్రుంకును
గనఁబరాత్మదివ్య కాంతిమేన 108

తే.గీ.యోగసిద్ధిరామునిఁగను యోగియయ్యు
దివ్యమంగళవిగ్రహ దీప్తి గనుల
బాహ్యదృష్టిని గన గల్గు భాగ్యమేరి
కబ్బెఁహనుమనీ,కబ్బెఁ తుభ్యంనమోస్తు 109

తే.గీ.రామకార్యార్థమైజన్మఁ గాంచినట్టి
వాయుసూనఁకృతార్థుఁడ వైతివీవు
భక్తజనకోటిసంత్రాణ! భయవిదూర
మానవాచార్య,దేవ నమోనమోస్తు 110

తరణాశ్వాసము-సంపూర్ణము

శ్రీ గోవింద రామాయణమున, సుందరరామ కావ్యంబున
తరణాశ్వాసము సంపూర్ణము.

శ్రీ రామాయణమః

సుందరరాముఁడు

ప్రయత్నాశ్వాసము

కం. శ్రీకరుఁనిసుఁ గనుఁ గలఁచెడి
ప్రాకటవిజ్ఞానియొప్పు వహియించుచు నా
లోకనమొనరించువలయు
నీకు కృపఁనించుమాఁ నిర్మలభక్తిన్

హనుమ - స్వగతము

ఉ. శ్రీమహితుండురాఘవుని చిత్తముసం చలపోయునాకు నూ
రామడ,చాటలెక్కయొకొ: అమనకెన్నియొదాఁటువాఁడ, వి
శ్రామమదేలయంచు హృది సంశయమందుచు వాయుసూనుఁ డా
భూమిజఁ గాంచలన్బడినె యిష్టచయంబులు రాల మేనిపై

సీ. బంగారుపూఁతతోఁ ప్రాకారమొప్పుచుఁ
గొండనుఁ జెక్కిన కోటగోడ
కోటగోడనుజుట్టి చాటనశక్యమౌ
కలువపూఁపులుగల కందకంబు
కందకంబునుజుట్టి కఠినమహీలా
విపులతాసుమ వృక్షవరతులు
వృక్షతతులనుండి వినసొంపుగాఁగూయు
పలురంగులీనెడి పక్ష్యగములు

తే.గీ.పక్ష్యగములకాశ్రయములై వనులు,వనుల
హంసకారండకాది ఖగాళిపొప్పు
పెద్దనదదావులును జాల వీపులుంటి
హనుమగాంచెమవిస్మయ మందుచుండె

ప్రయత్నాశ్వాసము-హనుమ-స్వగతము

ఉ. తీరుగ విశ్వకర్మజలధిన్గిరియగ్రమునందు గట్టఁబ్రా
కారపరీవృతంబుఁబరిఖావృతమున్బురుజుల్గలట్టిదై
వైరికభేద్యమౌచు భటవర్గముకాపలగాయుచుండిరీ
ద్వారములంబ్రవేశమెటు పట్టణమున్ గెలువంగనేనొకో?

తే.గీ.కొండకొన గట్టియుండుట గొండఁదాకి
డీకొనఁగఁ బోవుచున్నవా? లోకనాథు
ననఁగఁజంద్రశుక్రులకాంతిఁ దనరుసౌధ
రాజివిపులరథ్యల నలరారు లంక

తే.గీ.ధరణిజాపతిలంకపై దాడివచ్చు
ననెడిభీతిమై సాయుధ హస్తులగుచుఁ
బురమునెల్లయు గాయుచుఁ దిరుగువీర
భటచయంబులగాంచెడి వాయుసుతుఁడు

ఉ. వానరు లెట్లుదాట గలవారలు,వారిధిదాట నీలుఁడున్
నేనునునంగదుండు గపినేతయు మాత్రమెయోపువాఁడమై
పూనఁగనొనె సంగరము భూరిబలాఢ్యుఁడురాక్షసేశుతోన్
జానకినాథుడండయయి సాగరమందరియించివచ్చినన్

సీ. బలమదోద్ధతితోడ బరనారిహరియించె
సామవిధానంబు సాగఁబోదు
వెండిబంగారముల్ విరివిగాఁగలవిట
దానవిధానంబుఁ దలఁపరాదు
పూర్వమైత్రియొకింత పొసఁగనిదైత్యుల
భేదవిధానంబుఁ బెట్టరాదు
ఉద్దండబాహుబలోపేతు, లసురులు
దండనోపాయంబుఁ దగునెతగదు

తే.గీ.వరబలాన్వితుఁడైన రావణునితోడ
ననిజయాపజయంబుల నరయవశమె?
సీతఁగాంచినమాటనే చెప్పునంత
దాశరథి నిర్ణయించుక ర్తవ్యమవుదు

ఉ. ఇంతకుస్వస్థయైబ్రతికి యేయిటనుండెనొలేదొసీత వృ
త్తాంతమెఱింగియామెనుడి దాశరథింగనివిన్నవింపనొ
నంతకుముందుఁగాఁదలఁపనొనె జయాపజయంబులంబురిన్
సాంతముగాగరోయనగు నందులకేగతిఁజొత్తు గోటలోన్ 9

ఆ.వె.కోఁతిరూపుతోడఁ గోటలోఁజొరఁబడఁ
బట్టువడనెతోడ వైరికపుడు
పెద్దమేనుగూడి వెడలుటచెడుగాను
చిక్కువాడ వైరి చేతికంత 10

తే.గీ.రాక్షసస్వరూపంబున లంకఁదూర
నౌనెఁయొండొరుల్ లంకలో నసురవీర
మెఱిఁగియుండుట గుఱుతింప రే,ననుఁబెఱ
వానిగాఁగార్యహాని నావలనఁగాదె 11

తే.గీ.దూతనేర్పరియైనచో దొలఁగివిఘ్న
తతులు,కార్యసాఫల్యమే తదనుగుణము
గాఁబ్రవర్తిలయోజించి కడఁగవలయుఁ
గానియెడ రామకార్యవిఘ్నంబెయగును 12

ఆ.వె.పవలెయిపుడెవనఁగ వైరులుపట్టరే
బ్రొద్దుగ్రుంకినతఱిఁ బోవఁదగును
పిల్లివోలె చిన్నపిల్లగరూపొంది
యేరుఁగానకుండ నేగఁదగును 13

మ. అనుచున్మారుతి,రామలక్ష్మణుల సీతాఁబన్హృదిన్నిల్పుచున్
మననంబూనుచునిశ్చితాత్ముఁడయి సంభావించెమార్గంబు,లం
కనుదూరన్విడిశంకలన్జనకజా కళ్యాణినింగాంచనొ
ననుసంతోషమునన్గిరిన్విడిచి దివ్యామోఘశక్తుండుగా 14

ఆ.వె.కుముదమైంద,ఋక్ష కుశపర్వులను,గేతు
మాలి,ద్విద,సుషేణ మహితులిటకు

రాగలారు రామ లక్ష్మణయుతులయి
వీరులౌటఁదుదకు విజయమబ్బు 15

ఆ.వె.అనిప్రదోషకాల మాసన్నమగుతఱిఁ
బిల్లకోఁతివోలె పిన్నరూపుఁ
దాల్చి మెల్లమెల్ల దారిలోనెగురుచు
రామకార్యమెంచి రాత్రిబడుట 16

తోదకము.తోఁటలగుట్టలఁ దొందరతోడన్
దాఁటుచుగుట్టుగ దైత్యులలంకన్
గోటకుఁజేరెను గుడ్యముచెంతన్
వాటముజూచుచు వాయుజుఁడుండెన్ 17

లంకాప్రవేశము - లంకిణి

ద్వి. రామకార్యార్థమై లంకలోఁజొచ్చు
నామారుతికి సహాయంబుగాననఁగ 18

ద్వి. మిన్నున,శశివెల్గి మేదినినంత
వెన్నెలనింపెను వేడుకమీఱ 19

ద్వి. తిన్నఁగ బురిఁ గాయు దేవతలంక
పిన్నకోఁతినిఁగని భీకరాకృతిని 20

ద్వి. ఎవఁడవునీవిటు లీపురిఁజేర
జవమునవచ్చితి చంపెదనిన్ను 21

ద్వి. ఎవరికలవియేను నీకోటఁజేరఁ
బవలురేలును నేను ప్రజ్ఞమై కాయ 22

ద్వి. నన్నుజయింపక నీకోటలోన
వెన్నుఁడుఁగూడఁ బ్రవేశింపలేడు 23

ద్వి. తెలుపుమీనీకథఁ దేటతెల్ల ముగ
పలుకుమీ,యేపనిఁ బట్టివచ్చితివి 24

ద్వి. అనుచుహాహాకారమును జేసి నిలిచె
హనుమకట్టెదుట,లయాకారయగుచు 25

కం. చెప్పెదకాంతా!నాకథ
నిప్పుడె,ముందువిననెంతు నీవెవ్వతెవో
యిప్పురివాకిటనీవిటు
గొప్పగనడ్డుపడ నాకు కోపముతోడన్ 26

కం. వినుచున్‌హనుమనురాక్షసి
కనుమోయీ నేనె లంక కాపగులంకన్
గనుఱెప్పలవాల్చకయే
మనుచుండినదాననీవు మనజాలవిటన్ 27

ఉ. రావణరాజు పాలకుఁడు రాక్షసవీరులజేనికింకరిన్
ధీవరులున్బలాన్వితులు దేవతలై నను లంకలోనికిం
బోవఁగలారెనన్నిటనుఁ బోరిజయింపకఁగోతివీవహా!
ఈవెటుజొత్తువీపురము నేనె నిను న్నిగ్రమింగివేయనే 28

చం. అనిపలుకాడునట్టి యసురాంగన గాంచుచుమేనుగొండగా
బెనిచివనీలతాకుసుమ వీధులసౌధచయంబు గాంచుని
చ్చనుజనుదెంచినాఁడఁగని చయ్యనవచ్చినదారిఁబట్టెదన్
వినుమనిపల్కెనాహనుమ వెంటనెయడ్డుఁదొలంగఁగోరుచున్ 29

ద్వి. హనుమంతుమాట కా యసుర కోపించి
కనులెఱ్ఱఁజేయుచుఁ గంఠంబునెత్తి 30

ద్వి. వినుపీఫమట్టంగఁ బెద్దగానఱచి
తనువెల్ల వికసించి దర్పంబుమీఱ 31

ద్వి. కనుమోయినాదెబ్బఁ గనుమిదేయనుచు
హనుమజొమ్మునుగొట్టి నఱచేతితోడ 32

ఉ. జొమ్మునఁగొట్టినాయసురరూపను,స్త్రీనివధింపరాదటం
చమ్మొయినెంచిమారుతి తదంగనగ్రుద్దెనుముష్టి,వామహ

స్తమ్ముబిగించియంతట,నిశాచరిలంకవడింబడెన్ భువిన్
వమ్మయిగర్వమెల్ల రజన, వాయుసుతుంగనిపల్కెదీనమై 33

ఉ. ఈవు మహోపరాక్రముడ వీవె జయించితిన్నుబల్మియై
నీవహో!వీరవర్యుడవు, నే,వనితన్,దునుమాడనెంతువే
ఈవువనీచరో త్తముడవేనొకరక్కసియాడుదాననుం
జావగ గొట్టుదే కనుము జాలి,ననుంగృపజూడుమింతతో 34

లంక రాక్షసనాశనంబు దెల్పుట

చం. హరివరచెప్పుదాన విను నానృతమైనయుదంతమొండు,మున్
వరమిడిబ్రహ్మపల్కె, గపి బాహుబలాఢ్యుడొకండువచ్చి నా
గరువమువాపుచున్ జయము గాంచెడివాడని, నాటనుండి, ఆ
సురులకు ముప్పుగల్గుననుచున్,విధివాక్కునకడ్డముండునే 35

ద్వి. సీతనుహరియించి నీ:రావణుండు
పాతకంబొనరించె బాడగువాడు 36

ద్వి. దాపరించెనుజేటు దైత్యులందఱకు
ఆపాపమేలంక నంతయుగాల్చు 37

ద్వి. నందికేశ్వరుశాప మందిన లంక
పొందును నాశంబు రొమ్మింక జూడ 38

శా. ఆసాంకేతికమైన రోజిదియగా, నావీరవర్యుండ వీ
వే, సాంతంబుగనన్ను గెల్చితివి,నీవే,లంకలోజానకీ
వ్యాసంగంబునన్వేచ్ఛమై దిరుగుమీ వాతాత్మజా,చూతు వీ
వాసీతన్ జయమొంది రాక్షసకులం బంతంబుగా నాందివై 39

ఉ. నేనొక ధన్యురాలను వనీచరపూజ్యు గనంగనోచితిన్
జానకిజాతజూడరఘుచంద్రునిపంపున వచ్చియున్నని
న్నూనిరఘూద్వహుండలచు పుణ్యమొకింతలభించెగాదె, న
వ్వానిస్మరింపగాగలుగు భాగ్యము నాకివుడేలభించెగా 40

కర్కటిరాక

తే.గీ.అనుచువిహ్వలయౌచును నవనిఁబడియె
గ్రుద్దుఁదినినచోటనె లంకఁ గూలిపడిన
సోదరిని, మూడులోకాల స్రుక్కఁజేయు
కర్కటివిభూచి రూపవేగముగఁగాంచి[1] 41

తే.గీ.భీకరార్భటి హనుమంతు డాకవచ్చె
వరముఁబొందితిమున్నేను బ్రహ్మవలన
దానవిక్రమమానెద గాలికొడుక!
క్షణములోనిన్నుఁద్రుంతునా శక్తి గనుము 42

తే.గీ.అనుచుఁగర్జించులోకసంహార్త్రినెఱిఁగి
వాయుసుతుఁడామెచేఁగల వక్రదండ
మంతలాగియద్దాననే యామె చావ
మోదిపడవై చె నటనె యా భూమిమీద 43

చం. అదికనిబ్రహ్మదేవుఁడట కప్పుడెవచ్చిసమీరసూతికిన్
విదితమొనర్చెవాయుజుఁడవిక్రమహోత్తమ మంత్రరాజమి
య్యదికడుసుందరంబనుచు ఁభావనినామము లిర్వదేడునున్
హృదిఁదలఁపన్ విభూచిమొద లేరుజయుంగనరెవ్వరీభువిన్ 44

కం. అనుచును నిరువది యేడగు
హనుమచ్ఛ*తనామపఠన మందలిశక్తిన్
వినిపించుచు నాసుందర
హనుమన్మంత్రంబుఁదెలిపి యాతండేగెన్ 45

(1,2,3,4,5. పరాశరసంహిత. 38)

*హనుమంతుని, ఇరువది యేడు నామములు.

1. హనుమా 2. నంజనాసూను 3. వ్యాయుపుత్రో 4. మహాబలః। 5. కపీంద్రః 6. పింగళాక్షశ్చ 7. లంకావ్యాపభయంకరః॥ 8. ప్రభం జనసుతో 9. వీర 10. స్వీతాశోకవినాశకః। 11. అక్షహంతా 12. రామసఖో 13. రామకార్యధురంధరః॥ 14. మహౌషధిగిరేర్హారీ

ఆ.వె.కామరూపలంక నామెసోదరిఁగెల్చి
హనుమ ముదముగాంచి యపుడెకోట
గోడ ఁదూకె సీతజాడఁ గనఁగనెంచి
వీథి తెఱువువీడి వీరుఁడగుట 46

ద్వి. వైరినిర్జింపంగఁ బరపురిఁజొచ్చు
వీరుండుద్వారాన వెడలంగరాదు 47

ద్వి. అనునీతినెఱిఁగిన యాంజనేయుండు
సనెగోడదూకి నిశాచరపురికి 48

ద్వి. పగతురతల మీఁద ఁబాదంబువెట్టు
పగిదిలంకహనుమ పాదంబుఁబెట్టె 49

సుగంధి.

వామపాదముంచెముందు వైరిపట్టణంబునన్
భీమహుండుశాస్త్రరీతి ధీరనీతిచొప్పునన్
సోమువెల్గునందు జూచుచుండె గోతిపిల్ల,ఆ
వ్యోమమంటుసౌధరాజిఁ బోవుదారిప్రక్కగా 50

తే.గీ.ఆ పరాశక్తిఁగననెంచు నతులయోగి
దేహముజయింపవలెనన్న తీరుగాగ
లంకనుజయించిమారుతి లంకఁజొచ్చె
జంకుకొంకునువీడుచు సంచరింప 51

ఆసుర క్రౌంచ - హనుమ

ఉ. అంతట లంకలోనఁగల యాసురిక్రౌంచ సమీరసూను నా
వంతయుభీతిలేనికపిఁ జయ్యన గాలును బట్టియాడ్చెనీ 52

---

15. వానరప్రాణదాయకః 16. వాగీశతారకశ్చైవ 17. మైనాకగిరి భంజనః 18. విరంజనో 19. జితక్రోధో 20. కదళీవనసంవృతః 21. ఊర్ధ్వరేతా 22. మహాసత్త్వ 23. స్సర్వమంత్రప్రవర్తకః 24. మహాలింగప్రతిష్ఠాతా 25. బాష్పకృజ్జపతాంవరః 26. శివధ్యాన పరోనిత్యం 27. శివపూజాపరాయణః. (పరాశరసంహిత 26 పటలం. ఉమా. సం. 11 అధ్యా)

వెంతటిసాహసుండవిట తేపనివచ్చితినిన్నుఁ బ్రిమింగినీ
యంతముసూతు లంకనగరాంతరముం బరిరక్ష నాయదే

కం. అనుచున్భీకరనాదం
బునహనుమంగనిపలుకఁగ మోదెనునాక్రాం
చనువడిఁజచ్చెడిరీతిగ
మునుసింహికగతినిబోవ ముందునకరిగెన్ 53

తే.గీ.లంకవెలుపలలోపల రక్షనేయు
గ్రామదేవతలగువారి గర్వముడిపి
[1]మువురరాక్షసనారుల మోదిగెలిచి
రథ్యవెంబడిన్వేచ్ఛమై లంకజొచ్చు 54

తే.గీ.[2]నై జశత్రువులనుగెల్చి రాజయోగి
లంకలోరాజవీథుల జంకులేక
దిరిగి,ముత్యాలతోరణాల్ఁ దేజుతోడ
రథ్యలనుగాంచివిస్మయ రాశియయ్యె 55

మాలిని, తీరిచిద్దినసౌధగృహంబుల తీరునుజూచిముదావహుఁడౌ
మారుతివీథులపెన్‌రవమొప్పఁగ మాటలనాడెడిరక్కసులన్
దోరముగామధుపానమునంగడుఁ దుష్టినిద్రుళ్ళుచులేచుచునం
చారమొనర్చెడిదైత్యలఁగాంచెడిఁ జంద్రునివెన్నెలలోఁ
జనుచున్ 56

ద్వి. రాణివాసస్త్రీల లలితగీతాలు
వీణాస్వరంబున వినునింపునింప 57

దోదకము. చక్కనిపాటల శ్రావ్యముగాగన్
దిక్కులనంజెడి దివ్యనినాదం

(1, 2 శ వ రా.)

1. (మువురరాక్షసనాటలు చారేషణ-ధనేషణ, పుత్రేషణ-ఈషణ త్రయముల గెలిచి)
2. (అరిషడ్వర్గములు)

బెక్కువగావిని యేగెడిరథ్యన్
జుక్కలతేజుసఁ బొచ్చుచు లంకన్ 58

ద్రోదకము. అందపునారుల అందెలుగజ్జల్
సందడిసల్పుచుఁ జక్కగఁద్రోవన్
విందొనగూర్చుచు వేచనువారిన్
[1]సుందరుఁడెల్లెడఁ జూచుచునుండెన్ 59

తే.గీ.రాజవీథుల రాత్రుల రక్షనేయు
నాయుధంబుల ధరియించి యచ్చటచట
నిలిచియుండినన్నై నిక నివహములను
గనికపి,కిశోరమేగెడిఁ గానరాక 60

ద్వి. కనిగూఢచారుల కనుకట్టురీతి
హనుమయేగెడివారి కనులఁగప్పుచును 61

తే.గీ.వేణువీణలగాత్రాల వివిధరీతి
చెవులకింపుగ బాడెడి స్త్రీలపాట
విమలనుస్వరయుక్తమౌ వేదఘోష
వినుచుఁజనుచుండె రథ్యను వీరహనుమ 62

తే.గీ.వేదమంత్రాలజపియింప వెడలుఘోష
పెద్దగొంతెత్తితమఱేని విహితరీతి
స్తవమొనర్చెడి రాక్షసస్వనమునొకట
వినుచుముందునకేగెడి వీరహనుమ 63

తే.గీ.క్రిక్కిఱిసియున్నరథ్యల గీశవరుఁడు
పెన్నినాదంబుసల్పుచు వెడలువారి
సుందరులనుగురూపులఁ జూచుచుండి
ముందునకుసాగునీతమ్మ మూర్తి గనఁగ 64

సీ. మిడిగ్రుడ్లువంకర మేనులుకోఱలు
పాఱపండ్లును గలవారినొకట

---

1. సుందరుఁడు—హనుమంతుఁడు.

కాలుచేతులుపొట్టి గాగలకుబ్జల
బహుదీర్ఘవక్త్రిరా వారినొకట
లంబోదరులభీకరాకృతిభయమునై
పకపకనవ్వెడి వారినొకట
మధుపానమత్తలై మగవారిభుజములఁ
బట్టుచునాడెడి వారినొకట

తే.గీ.గార్దభస్వనంబులఁ బాడి గంతులిడుచు
రథ్యలందునఁదిరుగాడు రక్కసులను
గాంచునేకానిసీతమ్మఁ గమలనేత్రఁ
గనఁగఁజాలమి చింతించు హనుమయంత 65

తే.గీ.హనుమ ముండితశిరములఁ గ్రాలువారి
దీక్షితులజటాధారణ దీక్షవారి
ఎద్దుతోలుఁగట్టినవారి హద్దుమఱచి
చనుదిగంబరులౌవారిఁ గనుచుఁజనును 66

తే.గీ,అంత నభిచారకక్రియ నరులఁజంపు
మంత్రముల హోమముల్ సేయు మాంత్రికులను
దర్భలే యాయుధములుగఁ దనరఁజేయు
దర్భముష్టులుగలవారి; దారిఁగనుచు 67

తే.గీ.ఆనిశాచరపురి నెవరేనిఁగాని
గుఱుతుఁబట్టగఁజూడరు గొల్లమనుచు
వారివారలకగురీతి దారులందు
మేళతాళాలఁజొక్కుచు మెలఁగువారు 68

కోటలోఁబ్రవేశించుట

సీ. పద్మములనఁబడు బహుసుందరాకృతి
వెలయుగృహంబుల వీధి గనుచు
వర్ధమానంబని వరలు ధనప్రద
రాజసౌధావళి రథ్య గనుచు

స్వస్తికంబననొప్పు సంతానసంపద
తుందిలవాసముల్ త్రోవఁగనుచు
ఐరావతములన నలరారువజ్రాస్త
ధవళనిలయరాజి దారి గనుచు

తే.గీ.సిరియుసంపదఁదులఁదూఁగు నరిపురంబుఁ
గనుచుసంతోషమొందుచు హనుమవెడలు
రక్షకశ్రేణిఁజూచుచు రాజవీథిఁ
బరులుచనుఁ జూడని,విధానఁ బ్రక్కలందు 69

చం. అటునటుపోయి రావణగృహాంగణమున్శిఖరాగ్రమందునన్
దిటమగుకోటగోడగల దివ్యతమోరువిలాసవంతమున్
జటులసువర్ణతోరణవిభాసురమున్, బరిపూర్ణమున్
బటుతరశక్తియుక్తుఁడగు వాయుసుతుండుగనెన్ముదంబునన్ 70

ద్వి. అందాలచందాల నలరారుకోట
చేందురువెన్నెలఁ జక్కగానుండె 71

ద్వి. నడినెత్తిశశియుండి యిడుచుండఁగాంతి
వడివడి, యిల్లిల్లుఁ బనివడిచొచ్చి 72

ద్వి. గబగబవెదకుచుఁ గాంచలేడాయె
నబలను సీతమ్మ నందెందుఁగాని 73

ద్వి. భర్తలతోఁగూడ బవళించుమంచి
వర్తనగలయట్టి భార్యల గాంచు 74

ద్వి. లేదులేదీయిండ్ల లేదులేదనుచు
కాదుకాదీయిల్లు కమలాక్షీయునికి 75

ద్వి. అనియెంచివెదకుచు హనుమంతుఁడంత
వనములగృహములఁ గను సీతఁజూచి 76

తే.గీ.కానరామికిఁజింతించి కడకుఁజొచ్చి
కుంభకర్ణునియింటిలో గూడ, గాఢ

నిద్రమ త్తిల్లి గిరివోలె నెగచువానిఁ
గాంచి, మరలి విభీషణు గదపనెక్కి– 77

ఆ.వె.హరినిసంస్మరించి యాచాఫనమునల్పు
విష్ణుభక్తుఁ డావిభీషణుఁగని
వెదకికింద్రజిత్తు వీడును, ముఖ్యులౌ
వారిగృహములన్ని వరుసగాగ 78

కం. మయని.ర్మితమా యని, వి
స్మయమునుగలిగించురాక్షసప్రభుగృహమున్
స్వయముగసుందరమగుప్ర
క్రియతోమనువిశ్వకర్మ కృతముంగాంచెన్ 79

తే.గీ.దైత్యకులపతిమందిరాంతరముఁజొచ్చి
యచటఁగలవస్తుసంచయ మంతఁజూచి
విస్మితుండయినీతమ్మ వెదకఁబూని
పలుతెఱంగులస్త్రీల నవ్వాడఁగాంచె 80

మానిని.కొందఱుజేనిసమీపమునందునఁ
గూర్చునుజెందిరిగాఢముగా
కొందఱుకాపలగాయుచుఁజేతులఁ
గూర్చిరికూలము, ముద్గరముల్
కొందఱు, శక్తిని, తోమరముంగొని
కూరిమిరక్షణనుండిరి, వా
రందఱు స్త్రీలహ! వారలమారుతి
యాఁడసిజానకిలేదనుచున్ 81

కం. అంతటవావణుఁడుండుగృ
హాంతరముంజొచ్చికాంచె హనుమంతుఁడటన్
వింతగలోకంబుల గల
సంతోషప్రదమవస్తు సంతతినెల్లన్ 82

మానిని.ఎచ్చటఁజూచినఁగరువస్తువు
లేకలవచ్చటఁగావలివా

రచ్చపు మేలిమియాభరణంబుల
నందముగా ధరియించిరి వా
రిచ్చమెయిన్: రిపుసంహరణంబొన
రింపఁగలట్టి మదేభములన్
మెచ్చగురక్తహయంబుల వేలుగ
మేడల మిద్దెలఁ గాంచుచున్ 83

తే.గీ.చిన్నవియుఁబెద్దవియు గదు లెన్నికఁ గను
సావిడులు గూడియొప్పు నిశాచరేంద్రు
భవనమందున మధుపాన బహుళపాత్ర
ములు, విచిత్రవస్తుతతి సంకులముగనుచు. 84

ద్వి. చక్క-నిచుక్క-ల సౌందర్యవతుల
పెక్కు-ఱఁ గనెనందు వీరుండుహనుమ 85

ద్వి. అటునిటు నడిచెడి యాస్త్రీలకాళ్ల
తటుకుతటుకున మృదంగంబురీతి 86

ద్వి అందెలుగజ్జెలు హాయిఁగమ్రోయ
సుందరులందఱఁ జూచుచుఁజూచి 87

ద్వి. కనుఱెప్పవేయకే గాంచుచువారి
జనకజ లేదాయె ననియెంచి యెంచి 88

ద్వి. లలితలతాగృహరాజిని జొచ్చి
వెలుపలలోపల వెదకుజానకిని 89

ద్వి. అటుమిద్దెమేడల యందెల్లఁదిరిగి
పటుతరోత్తమ రాజభవనంబుజొచ్చె 90

సీ. వరకాంతిమంతమౌ వైడూర్యరత్నాల
స్థగితంబులౌగవాక్షనిచయములు
క్రీడార్థముగఁగిటికీలయం దుంచిన
పలురంగులీనెడి పక్కి-గములు

బంగారుపాన్పులు స్వర్ణపీఠంబులు
దారునిర్మిత పర్వతాగ్రవనము
ప్రకృతిసౌందర్య విహాటికంబులు కను
లీలగాఁగల చిత్రలేఖనములు

తే.గీ.అందమందాలఁవనరారు నాముదాండ్రు
వన్నెచిన్నెలమెఱసెడి పడుచువారు
వేనవేలుగ నుండిన వివిధ మంది
రాంతఃపుర్మిళ హారి కిశోరంబుదిరుగు. 91

చం. తిరిగి నమీపనందనుఁడు తీవ్రగతి స్థవనంబులన్ని, యే
యమరలేకసుందరుల సంగనలంగని యేరియందునన్
ధరణీసురా విలక్షణవిధాన మొకింతయుఁగానలేమి యా
దరిఁగలపెన్విమానమున ధాత్రిజఁగాంచగఁబోచ్చేఁజయ్యనన్ 92

విమానమును వెదకుట

ఉ. మున్నుకుబేరు గెల్చి యనిఁ బొంచిన దివ్యవిమానరాజముం
గన్నుల విందుసేయు గనకప్రతిభానికసుందరంబునున్
మిన్నున, గాలి యానము;నమేయముదప్రదమౌచు నొప్పగాఁ
దిన్నగనెంతదవ్వయిన దేలికగాఁజను పుష్పకంబునున్ 93

ఆ.వె.ఎంతమందినైన నెక్కించుకొనిపోవు
శక్తిమంతమును విశాలమునయి
దివ్యభవన మనగఁ దేజరిల్లెడు పుష్ప
కమువిమానమెక్కి గపివరుండు 94

చం. అతులిత చిత్రలేఖనమునందు, లతా తరు, గుల్మ పుష్ప సం
తతి మృగపక్షులున్ బహువిధానముగా బలురంగులందు సం
గతమయి సుందరంబగుచు గానఁగనైన విమాన మెక్కి మా
రుతి యట నాల్గుదిక్కులను రోయుచు రామునతేనిమిత్తమై 95

ఉ. అందము చిందులాడు మణిహర్మ్యములు సుందరమోహనాంగులం
దెందఱినో విలాసినుల నేర్పడఁ జూచునుగాని సీతనా
యిందిరలక్షణాన్వితను నెందును గానక రాక్షసేంద్రుఁడా
గ్యేందిరమాత్రమే పురిని గానఁగనౌటను విహ్వలాత్ముఁడై 96

ఉ. ఇంతటి భాగ్యయోగ్యము లహీనముగా గలవాఁడునయ్య వే
దాంతమెఱింగి వేదముల నధ్యయనం బొనరించుచుండియున్
సంతత మంత్ర హోమ జప సద్విధి జాయనివాఁడునయ్య,వీ
డెంతటి ఘోరకృత్య మిటు లేగతిఁ జేసె! హరించె భూమిజన్ 97

సీ. వేదవేదాంగాది విద్యాప్రవీణులు
యజ్ఞయాగాది కర్మానుచరులు
నిత్యాగ్నిహోత్రాది నియమ పవిష్ఠులు
మంత్ర తపోధ్యాన మహితవరులు
ధర్మాచరణదక్ష ధార్మికమూర్తులు
పరశక్తి గొల్చెడి పరమవిదులు
పుణ్యాత్ము లగువారు పూతాత్ము లగువారు
తపను సిద్ధించిన ధన్యతములు

తే.గీ.పలువు రున్నార లీమహాపట్టణమున
కాని శుచియై శూన్యంబు లంకాపురాన
రక్త మాంస కండర మద్యనక్తమైన
యిట సిరి యెట్లు నిలిచెనో! యెఱుకగాదు! 98

ద్వి. అని లోనఁ దలపోసి నసురుల నెంచి
గనుచుండె యందందు గల యందములను 99

తే.గీ.కనక, రజత రత్నమయాశ్వ గజములాది
జంతుసంతతి ప్రతిమలు చాల గలవు
రంగురంగుల శృంగారరాశియనఁగ
నా విమానమందున వాని హనుమ గనుచు 100

తే.గీ.ప్రకృతిసౌందర్యరాశినిఁ బట్టితెచ్చి
యావిమానమునం దుంచినట్టిరీతిఁ
జిత్రపటములు గలపు, విచిత్రగతుల
నొప్పువాని గని హనుమ తెప్పరిలఁడు 101

ద్వి. నిజమగు లక్ష్మియే నిలిచియున్నటుగ
గజలక్ష్మిచిత్రంబు గలదాని గనుచు 102

ఉ.: మానితమౌ విమానమున మారుతి చిత్రవిచిత్రదృశ్యముల్
గానఁగనయ్యె మోదమును గాంచఁడు, మేల్భవనం బనందగున్
దాని, గలట్టి రావణునిచర్చము భాగ్యము జూటు చోటులన్
జానకి నెంతయో వెదుక జాడ లభింపమి ఖేదమూ ర్తియై 103

తే.గీ.ఎంత దిరిగిన రావణుం డేడ గలఁడో
చూడఁజాలమి సీతమ్మ జాడఁ గనమి
ఆవిమానాగ్ర మెక్కి యందంత పీల్చు
మంచివాసనఁ బ్రసరించు మారుతంబు 104

ఉ. వండిన పిండివంటల సువాసనలం గొని గంధవాహనుం
డుండుటచే, సమీపమున నొప్పుగ నుండగవచ్చు, రావణుం
డుండెడి మందిరంబనెడి యూహ జనింపఁగజేయు బంధువై
యండగ వాయుదేవ జవ జవ్వని వీచుట, వాయు
సూనుఁడున్ 105

తే.గీ.ఎన్నియో సౌధములు గల్గి తెన్నుఁ గనని
యటుగనరయామడ వెడల్పు నామన నిడు
పైన రావణేశ్వరు మహాభవన మంత
మరల వెదకుచు గలయంగ తిరిగితిరిగి 106

తే.గీ.సీత గనఁజాలమిని చాల చింతఁ దుదకు
రాక్షసేశ్వరు నంతఃపురంబుఁ జేరి
బలిమి దెచ్చిన కన్యలు ధార్మికుఁ గల
యట్టి యననొప్పు నద్దాని నరయఁడు గాంచె 107

తే.గీ.లచ్చియిల్లనఁ దోచు నారాజగృహము
సుందరాకారమునఁనొప్పు మందిరంబు
నతులసుఖదంబుఁ బంచేంద్రియంబుల కగు
దాని రాక్షసేశ్వరుఁ డుండుదాని గాంచె 108

ఆ,వె.అమరవిభునివాస మమరావతి యనంగ
బ్రహ్మలోక మనఁగఁ బఱఁగుదాని
దీపకాంతి, దైత్య తేజుభూషణముల
వెలుఁగును గలిసె గదిని జ్వలనరీతి 109

తే.గీ.మమత రతి దేలి, మధుపానమత్త లగుచు
నొడలు మరుపొంది నిదురించుచున్నవారి 110
కలువకన్నుల జవరాండ్రఁ గంజముఖుల
వేయిమందిని గనె, నాంజనేయుఁ డచట

తే.గీ.పలురకంబుల కోకలు పైడినగలు
గలిగి నిశ్శబ్దముగఁ జిత్ర కంబళమునఁ
బవ్వళించి, భ్రమరహంసవారము గల
కమలవనమన దోపించుఁ గంజముఖులు 111

తే.గీ.గగనమున దారలంగూడి క్రాలు శశిగఁ
బుడమిఁ బడినట్టి చుక్కల వోలు స్త్రీలఁ
గూడి యొప్పు నా రావణుఁ జూడగలిగి
యచటఁ గల సుందరాంగుల నరయు హనుమ 112

సీ. పూలమాలలు మెడఁ బొలుపుగా నుండక
స్థానచలనమైన జివ్వనులను
తిలకంబు, మాసి,యందెలు గడుఁ జెదిరి మో
కాళ్ళనంటుచుఁగల కామినులను
వస్త్రముల్ విడఁగ నాభరణంబు లిటునటు
పడ నిద్రఁ బొర్లాడు భామినులను

గజఘట్టనమువల్ల ఁ గదలి నేలకు డుల్లు
సంపుల్ల లతవంటి శశిముఖులను

తే.గీ.ఒండొరులతొడ ఱొమ్మును దిండుగాగఁ
గొనుచు గాఢనిద్రను గను వనితల గను
సర్వలక్షణసంపన్న జనకసుతను
మాత్ర మవ్వారి గనఁడాయె మారుతి యట 113

తే.గీ.కామవశలైన రాజర్షికన్యకలను
దైత్యవనితల, బితృదేవతల సుతలను
వలచి రావణుఁ బ్రేమించి వచ్చియున్న
వారి గంధర్వభామల మారుతిగను 114

తే.గీ.అనికి మొనగాఁడు తానౌట నపహరించి
బలిమిఁ దెచ్చిన కన్యలు వారు, రాజి
నేంద్రు మోహించియుండిన యింతులే యటఁ
గలరు పరులభార్యలు లేరు గాయటఁ గన 115

చం. సురుచిర రూపసంపదల శోభను రావణుభార్యలందఱుం
బరమసుఖంబునం దనరు వారలఁ గాంచునె కాని జానకిన్
వరగుణసీత రాఘవునిభార్యను గాంచఁడు వాయుసూనుఁ డా
సురు,భవనంబునందు వగచుం బృథివీజ దలంచి నెమ్మదిన్ 116

మ. తన యిల్లాండ్రను గూడి రావణుఁడు నిత్యానందుడై యుండెఁగా
తనరీతిన్ సుఖమొంద రామునకు సీతాదేవినర్పించుచో
గననౌ రావణుఁడున్ సుఖంబె; యని యాకాంక్షించు సద్బుద్ధిమై
హనుమంతుం డెద, నంగనావృతుని దైత్యాధీశ్వరుం
జూచుచున్ 117

ఉ. రావణురీతినే యతని రామల పత్నుల దొంగిలింప సు
గ్రీవునకే సుఖంబె, యసురేశ్వరుఁ జప్పు డెఱుంగనౌను సీ
తావసుధాసుతన్ స్పృశిమి దా, హరియించిన దుష్కులంబుగా
పావని సాధుబుద్ధి నిటు భావన జేయుచు చూచు రావణున్ 118

చం. ఇటఁ గల భార్యలందఱను నేగతిఁ జూచుచు నున్నవాడొ, తా
నటు గనె సీత నెంచునెడ నా సురనేతకు మంగళంబెఁఆ
చటులసువర్ణ,కాంతమగు జానకి దివ్యపతివ్రతామణిం
బటుతర బాహుశక్తి మెయి బల్మిని దెచ్చుటయే తలంపునో! 119

ఉ. చూచితి రాక్షసేశ్వరుని సుందరభార్యల, నిట్లె చూడఁగా
నోచితినేని జానకిని నోము ఫలించెడి నాకు, శిష్ట,కా
ణాచి సమస్తసద్గుణ గణంబుల కామె, విశిష్టమూర్తి, యీ
యోచన యేలఁ గాంచ నిట నుర్విజ, రాఘవుధర్మపత్నినిన్ 120

ఆ.వె.ఇచటి స్త్రీలకంటె నెన్నికఁ గన్నది
సీత వీరిగూడి చెలఁగునొక్కొ!
ఎట్టిదానిఁ దెచ్చెఁ బట్టి రావణుఁ డహ!
పేల దుష్కృతంబు నిటుగఁజేసెఁ 121

తే.గీ.అనుచుఁ జింతించి మారుతి యందునిండుఁ
గనుచు శయనగృహంబును గాంచి రక్క
సుల విభునిమందిరంబునఁ జెలఁగునొక్క
స్ఫటికరత్నమణిమయంబు శయ్యఁ గాంచె 122

తే.గీ.మంచిముత్యాలమాల, లమర్చియున్న
చెంద్రురీతిని దెల్లనౌ ఛత్రముఁగను
శయ్యతలవైపు సుందరచామరముల
నందక త్తెలు వీచుచు నచట నిలువ 123

ద్వి. ఆపాన్పుపై మందిరాంతరమందుఁ
జూపట్టె నల్లని యేపైన తనువు 124

ద్వి. ఎఱుపగు కన్నులు నెఱ్ఱచందనము
మెఱుపుల మొయిలన మే నున్నవాని 125

ద్వి. మేరుపర్వతరీతి మేఘవర్ణాను
చారుకుండలధారి శయనించియుండె 126

ద్వి. పొడువైన చేతులు మోకాళ్ళవఱకుఁ
దొడలఁ దాటుచునుండఁ దోరంపు నగల 127

ద్వి. కామరూపుండగు కాంతిమంతుండు
కామిసీప్రియుఁడయి క్రాలెడివాని 128

ద్వి. రాక్షసకన్యల రంజింపఁజేయు
దక్షుఁడౌ రావణ దైత్యపాలకుని 129

ద్వి. ప్రమదంబు నిడు ధూపపరిమళములను
సుమవాసనలు మందిరము గుబాళింప 130

ద్వి. నిదురించు భామునా నిట్టూర్పువిడుచు
విదితుండు రావణువీరుని గాంచి 131

ద్వి. హనుమంతు డేగె నాతనిచెంత కంతఁ
గనునేమొ యను భీతి గదలి వేమఱలి 132

ద్వి. వేరొక్కతావున వీరుండు నిలిచి
దూఁకుచుండఁడీ దైత్యుల పతిఁ జూచు 133

ద్వి. పాదమూలంబున భార్యలం జూచు
మోదాన నుపచారములు జేయువారి 134

ఉ. ఆదరి పవ్వళించిన మహాలలితాంగులు స్త్రీలయందు స
మ్మోదముగూర్చి సీతయను బుద్ధి జనింపఁగఁ జేయుదానిమం
దోదరి సుందరాంగిఁని గనుం గపివర్యుఁడు, రూపరేఖలం
దేదియు లోటులేని చదియేయగు సీత యటంచు నెంచెడున్ 135

తే.గీ.సీతయే యామెయని సంతసించె దొలుత
కాని వికలాత్మ విడి యంతలోన హనుమ
వేరువిధమునఁ దలపోసె విమలసీత
యెటుగ నిట నుండునంచని యెంచఁగఁగఁగె 136

ద్వి. ఈమూకలో సీత యెటు లుండునొక్కొ
ఏమూలనో దాచె యీరక్కసుండు 137

తే.గీ.యోగి యణిమాదిసిద్ధుల యోగసిద్ధి
యనుచు భ్రమ సెందురీతిగా హనుమగూడఁ
గనుచు మండోదరిని సీతఁ గాఁగఁ దలఁచి
యంతలో భ్రమ దొలఁగి సత్యంబునెంచె 138

ఉ. రాముని బాసి సీత నిదురం గనఁజాలునె భూషణంబులి
ట్లేమని దాల్చు? వీ డశనమున్, సురపానముఁ జేయఁబూనునే
కాముకురాలు గాదు సురకాంతునినై నఁ బరు న్వరింప దీ
భామిని సీత కాదనుచుఁ బావని నిశ్చితబుద్ధిమంతుఁడై 139

ఆ.వె.వెదకివెదకి నిశిని వేసారి మారుతి
పానశాలఁ జేరి పాఱజూచు
నొళ్ళు తెలియకుండ నూగుచుఁ ద్రుళ్ళుచుఁ
బడుచు లేచు రూపవతులఁ గనుచు 140

ద్వి. మధువుతో నిండిన మహితపాత్రంబు
లధికంబుగాఁ గల యా పానశాల 141

ద్వి. వెండిబంగరు గిన్నె లుండిన వచట
పిండివంటలు గల వెన్నియో రుచుల 142

ద్వి. మృగ పక్షి మాంసంబు లెన్నెన్నో గలవు
యిగురులు రసములు తగురీతిఁ గలవు 143

ద్వి. పాయసంబులు బహు ఫలసంచయంబు
కాయలు గూరలు గల పానశాల 144

ద్వి. పాడుచు నాడుచుఁ బలుకాడువారు
చేడియ లుండిరి వీడుచు సిగ్గు 145

ద్వి. అందాలచందాల హాసంబువారి
సుందరీమణులను జూచునేగాని 146

ద్వి. కనఁజాలఁ డాయె భూతనయ నిచ్చోట
గనుచుండి పరనారులను మాత్ర మచట 147

ద్వి. ఆపానశాలయం దంత ద్రిమ్మరుచుఁ
గోపాన దుఃఖానఁ గ్రుంగుచు హనుమ 149

ఆ.వె.బ్రహ్మచారినగుచుఁ బరకామినుల గాంచి
కలుష మిపుడు మాటఁ గట్టికొంటి
పాప మొందితి నని భావించి భావించి
కాదు లేదని నెమ్మదిఁ గాంచు శాంతి 150

తే.గీ.కర్మకంటెను ముఖ్య మాకర్మ నేయు
భావముకదఁ! నాహృది పాపభావ మేది
లేదు, పరకామినుల జూడలేదు దుష్ట
బుద్ధి; నద్దాన దురితంబు పొసగునొక్కొ! 151

తే.గీ.ఇదియు రోయగాఁ దగునెల వింతగాక
పీడనుండును నిది స్త్రీలవాడగాన
దాశరథిధార్య వెదుకంగఁ దలఁచినాఁడ
గాని పరకామినుల జూడఁ గాదురాక 152

హనుమంతుని నిరుత్సాహము

తే.గీ.ధైర్యము వహించి, దేవ గంధర్వ నాగ
కన్యల వెదకి, వేసారి కానను సీత
ననుపుఁ జింతించి పానశాలను పిడి చని
యితర శయనగృహంబుల నెల్ల వెదకి 153

ఉ. హూవిలుకాని గెల్చు బలముం బసుముం గలవాఁడె వీఁడు తే
జోవిభవంబుగా, నిటు వసుంధరనాథుని సుందరాంగిపైఁ
దా వలపూని దెచ్చి యెట దాచెనొ: సీత నహో! వినాశకా
రే విపరీతబుద్ధిని, జరింతురు ప్రాజ్ఞులుగూడ నిట్టులే 154

తే.గీ.ఆమె నెవ్వఁడు దాచెనో యసురవిభుఁడు
బ్రతికియున్నదియో లేదొ: రాముభార్య
కంపియుండఁడుగద నామె జనకసుతను
ఆపతివ్రత రావణు నంఘ్రి గనమి 155

తే.గీ.చెవులు చేటలవలె నుండు చెనటులఁ గని
వికృతరూప వేషంబుల వెలదులఁ గని
రావణుని భార్య లందుండి రాఘవుసతి
క్షితిఁ జెందుచుఁ బ్రాణంబు వీడెనే మొ! 156

ఉ. అంతిపురంబునందు గల యా సురనాథుని భార్యలందఱిన్
గాంతల నెల్ల వారిఁ గని, కాంచనుగా జనకాత్మజాత, నే
కాంతపు వాడలన్ని దిరుగాడితి ద్రిమ్మరినావ వీథులన్
శాంతిని గానలే తి రఘువంద్రునిభార్యను గాననై తిగా. 157

ఉ. సీతను జూచివచ్చెదను శీఘ్రముగానని చెప్పినాఁడ. నా
నేతకు, రామమూర్తికి వనీచరముఖ్యులకెల్ల, లంక నా
పూతను జూచకే మఱలిపోవుచు వారిముఖంబు లెట్లు నే
జూతు గృతార్థకం గనక జూచెద నింకను నెల్ల వాడలన్ 158

తే.గీ.ఆయనిర్వేదమే మూల మరయసిరికి
ఆయనిర్వేదమే సౌఖ్య మరయనిచ్చు
ఆయనిర్వేదమే సకలార్థకరము
స్వీయకృతకర్మఁ బట్టియే సిద్ధిగలుగు 159

ద్వి. దీనత్వమును వీడి తేఁకువతోఁ
బూనిన కర్మలఁ బొందనౌ సిద్ధి 160

ద్వి. అని యిటునటుఁ జొచ్చి యనిలసూనుండు
కనఁజాలనట్టి భూగర్భమందున్న 161

ద్వి. మందిరంబులఁ జొచ్చి మహిజకై వెచకు
అందెందునుంగాని యామెను గనక 162

ద్వి. మున్ను వెదుకనట్టి ముంగిళులన్ని
తెన్ను గానియట్టి తెఱవుల నన్ని 163

ద్వి. కుప్పించి దూకుచు గొమ్మవైన చోట్లఁ
జప్పుడు గాకుండ నొప్పుగా వెదకి 164

ద్వి. ఎగుఱుచు, దాటుచు నెక్కుచు దిగుచు
మిగిలిన తావుల మేలుగా వెదకి 165

ద్వి. తలుపుల కిటికీలఁ దా నంత దెఱచి
వెలుపల నిలుచుచు వీక్షించుచుండి 166

ద్వి. రావణాంతఃపుర రాజి నెల్లెడలఁ
ద్రోవల గదులను దొట్టికట్టలను 167

ద్వి. బెత్తెడు తావైన రిత్తవోకుండ
చిత్తంబు శమియింప సీతమ్మవెదకె 168

సీ. విద్యాధరస్త్రీల వీక్షించెనేకాని
రాఘవేంద్రుని ప్రియురాలు లేదు
అల నాగకన్యల నటఁ జూచునేకాని
సింగంపు నడుమొప్పు సీత లేదు
దేవతానారులఁ దేరిచూచెను కాని
వైదేహి జనకునిపట్టి లేదు
అందక త్తెలఁ జూచు నెందఱో కాని
కమలాక్షి సుందరి కనఁగలేదు

ఆ.వె. ఎందుఁ జూతు నింక నింకెందు వెదకుదు
వనచరాధిపుకృషి వ్యర్థమాయె
జలధిలంఘనంబు సలిపిన నా శ్రమ
కడలిఁ గలిసె సీతఁ గానవైతి 169

కం. అనుచున్ దుఃఖితుఁడై యా
హనుమంతుఁడు కోటగోడ కంతట నెగిరెన్
గని యిటునటు సీతమ్మను
గనజాలమి చిత్తమందుఁ గలవరపడుచున్ 170

ము. మును సంపాతి, వసుంధరాసుతను గొంపోయెన్‌సుమా రావణుం
డని చెప్పెంగద, కాని లంక నెట నా యమ్మం గనంజాలనే

జనియించెంగద సీతయౌచు జనక క్ష్మానాథసత్పుత్రియై
మనుచున్ రామునిభార్యయై యెటుగ దుర్మార్గంబునంచుండెడిన్ 171

తే.గీ.కామవశునకు బిక్కియుఁ గామవశత
లోకకంటకుఁ గోర్కెకు లోబడునొకొ!
రామబాణభయంబున రక్కసుండు
వేగముగ బాఱి, భువి బడి వీడెనొ మెయి! 172

ద్వి. ఆకాశమార్గాన యాసురుం డామె
నేకాకినిం దెచ్చె నేడ్చెడిదాని 173

ద్వి. దారిలో జలనిధి దాటుచు భీతి
జారెనా నీటిలో జావంగ నెంచి 174

తే.గీ.రావణుఁడు భుజంబులక్రింద రాముసతిని
బలము,తో బట్టి వేగ రా నలిగినలిగి
ప్రాణముల బానెనాఁ లేక రాక్షసుండు
నిజపతివ్రతాధర్మమ్ము నిలుపుకొనెడి 175

తే.గీ.ఆమె భక్షించియుండెనాఁ అది సహజము
లేక రాక్షసేశ్వరుభార్యలే, దురూహఁ
జేసి, దుష్టలై యామె భ క్షించియైన
నుండవలయు సీ.తమ్మ దా నుండ దిలను 176

కా. హారామాఁ రఘురామఁ లక్ష్మణఁ అయోధ్యా యంచువై దేహి ఆ
త్మారామున్ సుగుణాభిరాము, సఖు భర్తం జిత్తమం దెంచుచున్
శారీరంబుఁ ద్యజించెనేమొ! జనకక్ష్మాభర్తకుం బుత్రియై
వైరాగ్యంబున ముగ్గితేలెడి మహావైదుష్యముం గల్గియున్ 177

ఆ.వె.కానిపట్ల దైత్యకాంతుని యింట నే
పంజరంబునందుఁ బడినశారి
కవలె రోదనాగ్నిఁ గనలుచుండినదేమొ!
యనుచు నార్తిఁ బడుచు హనుమ దలఁచు 178

చం. జనకుని కూతురై ధరణి జాతయునై, కమలాయతాక్షియై
యినకుల రామచంద్రుని యేగతి లోఁ బడునొక్కొ దైత్యరా
జునకుఁ గరాత్మజన్ నుగుణ శుద్ధ, నధోముఖనంబునందు డా
చెనొ: బడెనో సముద్రమునఁ జీవము వానెనొ సీత
యక్కటా 179

ఉ. ఏమనువాఁడ రాఘవున కేమ వసించెడి సీతయన్న, నీ
తామహితాత్మఁ జూచు నుక్కరంబు లభించదు నా కటంచు నా
రామునకున్ హితోపకరాత్మునకుం దెలుపంగ దోషమే
స్వామికిఁ దెల్పకుండినను సంధవ మోగద దోష
మప్పుడున్ 180

ఉ. చెప్పిన సీతగాధ మఱి చెప్పకయున్నను దోషమే యగున్
గొప్ప ఘటింప దేమియు నిగూఢముగా నిక దాఁచెట్లు రా
మప్పకు విన్నవింపకయె బొగన కాఁగలయట్టి కార్య, మే
చొప్పుననైన, నం. చనిలజుం దెద నెంచెదు వ్యర్థజీవిగా 181

ఉ. ఏమి ప్రయోజనంబు కలదే నిటునుండి పురంబుఁ జేర, నూ
ఱామడ యబ్ధిలంఘనము లంకకుఁ జేయుట రాక్షసాళికో
సీమముతోఁ జరించుటయు నేరుకఁ జేసిన వ్యర్థయత్నమౌ
రామసతీమణిం గనక రాఘవ సూర్యసుతుం గనం జుమీ: 182

శా. నామెంటం బడియున్న వానరు లహో నన్నెట్లు భావింతురో
దీవింపందగు సూర్యనందనుఁడు కృష్ణేక్షుండు దూషించఁడే
లావున్ మెచ్చుచు నాదుకాక శుభవార్తాసక్తులై యుండు, వా
రా వీరుల్ రఘురామలక్ష్మణులు శోకాక్రాంతులై మ్రగ్గరే 183

ఆ.వె. సీత కానరాని చెడుమాట వినునంత
రాఘవప్రభు విల రాలఁ దొక్కి'
పరుష దారుణమగు పలుకాఁడ జెల్లునే
విన్న రాముఁ గపుడె వీడు బ్రతుకు 184

ఉ. రాముఁడు ప్రాణముల్ విడిన లక్ష్మణుఁ డప్పుడె కూలు నేలపై
నీమిషచే నయోధ్యఁ గల యిద్దరు తమ్ములు ముప్పు రమ్ములున్
భూమిని వీడిపోవ రొకొ పోయిన వంశవినాశమౌకదా!
కాముకులై నవారు కడగంట్లను గూర్పరె యెట్టివారికేన్ 185

తే.గీ.దైత్యుఁ డెంతటి ఘోరకృత్యంబు సలిపె
సీత గనఁజాలనని నేను చెప్పునంత
రాము డస్తమించు, నిజకులంబె మాయు
నేమిసేయుదు నే నిపు డెట్లుగ మనుదు 186

ఆ.వె.మేలు మఱుచరాని మేటియే కపిరాజు
రాము ననుసరించు రాజ్యము విడి
భార్య రమయు! జచ్చు భర్తను వెంటాడి
యంగదుండు దార యనుసరింప 187

తే.గీ.భక్తివిశ్వాసములు గల వానరులను
తోనివెనువెంట జావక మాన రపుడు
వానరక్షయంబగు నిజవంశమె చను
సీతఁ గానక గిష్కింధఁ జేరరాదు 188

ఉ. వచ్చును సీత గాంచి శుభవార్తను దెచ్చునటంచు వేచు నా
సచ్చరితుండు రాఘవుఁడు జానకిపై గల కూర్మిచేత, నే
పొచ్చెము రాదు నే మరికి బోవకయుండిన వానరేశుఁడున్
హెచ్చగు నాశతో బ్రతుకు నే నిలు నేరకయున్న నిప్పుడే 189

తే.గీ.జానకిని జూడనేరమి చావొ బ్రతుకొ
నేనె గనువాఁడ రాఘవుని, గపిరాజుఁ
గనగఁ గిష్కింధకేగను క్ష్మాజ గనెడి
వఱకు రావణులంకనే వదల వదల 190

కం. వానప్రస్థునిగతి నే నీ
కాననముల దిరిగి కూరగాయల దినుచున్

జానకిఁ గనగా రోయుట
మానక గాలంబు గడుపు మాన్యముగాదే 191

ఉ. కానగలేనిచో జనక కన్యను నేఁ బితిఁ బేర్చికొంచు నం
దైనఁ బడం దలంచెద మహోర్విని దూకుచుఁ జచ్చువాడ, గా
దేనీ త్యజించి భోజనము నీ తనువున్ విడజేతు జీవమున్;
మేను భుజింప గాకులు, సమీరుఁడు యోగులు మెచ్చు
రీతిగా 192

తే.గీ.చచ్చి చేసెడి పని యేమి చావకుండ
బ్రతికియుండియె బాముల బడుచునై నఁ
గార్యసిద్ధికి యత్నింప గడఁగవలయు
నీ నిశాకాలమంతయు నేగె వృథగ 193

తే.గీ.పురుషకారంబునం బనిఁ బూనవలయు
ఫలితము నపేక్ష జేసియు బడయకున్నఁ
జచ్చి చేసెడి పని యేమి చావకుండ
నది వివేకంబు,ని తలంతు రాత్మవిదులు 194

మ. ఎట నున్నన్ సరె సీత, రావణునినే నే జంపెదన్ లేక నా
పటుబాహాబలశక్తి నీడ్చుకొని పోవంజూతు యజ్ఞార్థమై
యెటుగన్ హోమమొనర్పగా బలువు నెం దే పట్టి తో డ్తెత్తురో
యటుగన్ దెబ్బకుదెబ్బయౌనది మనం బంతం బ్రశాంతిం
గనున్ 195

ఉ. ఏమని యంగుళీయకము నిచ్చితి వీవు దయాపరుండవై
భూమిజ నేనె గాంతునను బుద్ధిని గాదొకొ! నీయదీవనల్
స్వామి నిరర్థకంబుగుచు వమ్మగునా! కృపఁజూపి రాఘవా
నీమహితాత్మ జూపు మిక నే విశనాడితి స్వీయయత్నమున్ 196

కం. శ్రీయుతుపైఁ దా భారము
వేయుటకు న్మందుకర్మ స్వీయకృషిం దాఁ
జేయగవలె పురుషుఁడు రా
మాయనమో యను దలఁపు మానక భక్తిన్ 197

మ. అని యేమో దలపోయుచున్ హనుమ దుఃఖాబ్ధింబడుందేలుచుం
గనుచుం బ్రక్క- నశోకవృక్షవనమున్ గానంగదా దీని మ
న్ననిలో నెంచి, యటన్ వసింపఁదగుగా నాయమ్మ సీతమ్మ దై
త్యనివాసంబుగ నున్న దియ్యదియు, రోయం జెల్లునం చెంచెడిన్ 197

ఉ. పోయెవ నీ వని న్వెదకఁబూనెద, నా ర్తిని వీడువాఁడనై
యాయమ సీతఁ గాంచి వసు ధాపతి రామున కిచ్చువాఁడ నన్
వాయువు నగ్ని యా శశియు భానుఁడు రుద్ర సమస్తదేవతల్
బాయకఁ బ్రోవ మ్రొక్కు- లిడు వాఁడ నశోకవనిన్
జయార్థినై 198

తే.గీ.పరమపూజ్యఁ శ్రీరామ తుభ్యంనమో స్తు
అతులసౌమిత్రిఁ ధీర తుభ్యంనమో స్తు
వరపతివ్రత? సీత తుభ్యంనమో స్తు
కపివరాఁ రవిసూనఁ తుభ్యం నమో స్తు 199

ద్వి. అని యంజలి ఘటించి తనుఁ బ్రోచువారి
మనసం బొనర్చు హనుమంతుఁ డపుడు 200

ఉ. ఎన్నఁడు జూతునో విమల నీప్సితసిద్ధి మఱెన్నఁడౌనొ రా
మన్న వచించినట్టి సతి నార్య శుచిస్మిత, పద్మనేత్ర, నా
కన్నులపండువై యెపుడు గాంతునొ? దుష్టుఁడు రాక్షసేశుఁ డే
తెన్నున దాచెనో బలిమిఁ దెచ్చిన రామునిభార్య జానకిన్ 201

ద్వి. అని లోదలంచి యా హనుమ కుప్పించి
వనిగోడ పైకెక్కి- వస మెల్లఁ గాంచు 202

ఆ.వె.రాక్షసేశు గృహపు ప్రాకారకుడ్యంబు
వీడి యొక్కగంతు వేసి చేరె
నా యశోకవనము నావృతంబగు గోడఁ
గపికిశోర మేరికంటఁ బడక 203

ద్వితీయాశ్వాసము సమాప్తము
ఆశ్వాసాంత పద్యములు.

తే.గీ.సర్వధర్మమ్ములను వీడి శరణమంచు
"అన్యథా శరణం నా స్తి" యనుచు, హృదిని
నిన్నె నిల్పువాడునుగూడఁ దెన్నుఁ గనఁడొ!
పొందుచు వికారంబు విజయ మందఁ డొక్కొ! 204

తే.గీ.అర్హతానర్హతలఁ గన నంతులేదొ!
నీపరీక్షకు రాఘవా! నీవె యెపుడొ
ప్రోతువని సంచితార్థంబు పోవువఱకు
వేచియుండుటయే జీవి విహితగతియొ! 205

తే.గీ.జన్మజన్మము లిట్లెన్ని జరుగవలెనొ
నీ కృపాలేశముం గన నీరజాక్ష
సద్గురూపదేశంబు నీ సన్నిధిఁ గన
చారిఁజూపునె దేహికి దశరథసుత 206

ద్వి. కనఁగ నాచార్యుండు తనయంతఁడానె
పనిఁ బూనునె, తరింపవలెనంచు జీవిఁ 297

ద్వి. నీవె పంపెద వొక్కొ జీవులఁ ద్రోవ
దేవఁ ఆచార్యుని దేహాలకడకు 208

తే.గీ.ఎందులకు నెప్పు డీవు కృ పేచ్ఛ గనెదొ
ఊహ కందని సత్యంబు నూహఁజేయఁ
గాలమును వ్యర్థ మొనరింపఁ గడఁగుచేలఁ
నిన్నె కైమోడ్చి తలఁపనొ నిరతభక్తి 209

తే.గీ.స్వప్రయత్నంబు విఫలమై కౌరితలఁపు
నెమ్మదిం గని సర్వంబు నీవెయంచుఁ
గరములను జేర్చి ప్రార్థింపఁగలిగినపుడె
యత్నకార్యంబులందు జయంబు గలుగు. 210

శ్రీ గోవింద రామాయణ. సుందర రామకావ్యంబున ప్రయాత్నాశ్వాసము
స ం పూ ర్ణ ము

శ్రీ గోవిందరామాయణము

దర్శనాశ్వాసము

క. శ్రీరఘురామా యని సీ
తారమణీహృద్విలాస చిత్తమునం దే
వారలు నిన్నెంతురో, అ
వ్వారల పని నీవె దీర్ప వా సఫలముగాన్ 1

మారుతి-అశోకవన ప్రవేశము

ఉ. శ్రీకరమై యశోకవని చెల్వుగ నొప్పు వసంతవేళ, శో
భాకర పుష్పసంకలిత భాసురశాఖల వి స్తరిల్లి, వృ
క్షికులమై యనేక ఖగసంకులమై వివిధస్వనోద్ధతిన్
బ్రాకటవై భవంబు గల రమ్యవనిం గని హృష్టచిత్తుఁడై 2

ఉ. శ్రీరఘురామచంద్రు సతి సీతను గాంచి కృతార్థుఁడౌట, కా
హోర విహార నీమముల నాసురలంకనె యుండ నిశ్చితుం
డై రవిసూనుమంత్రి, నికటంబున నున్న యశోకవాటికం
జేర, దటాలునం దుమికెఁ జిందరవందరగాగ వృక్షముల్ 3

చం. కనుచు మహోనికుంజతరు కాండ,లతాయుత వన్యవాటికన్
హనుమ హుటాహుటిం బఱఁగి యా నగశాఖల సంచరించుచున్
వనివెదుకంగ సాగె రఘువర్యుని సీతను, గాఢనిద్రఁ జొ
క్కిన విహగాళి మేల్కొనియె కేశవరుండు చరించు నవ్వడిన్ 4

ద్వి. ఖగసంచయంబెల్ల నెగయంగసాగె
మృగతతిభయమొంది మేల్కొని పాఱు 5

ద్వి. పూలప్డు జలజలఁ బుడమిని రాలె
గాలియు రివ్వునఁ గదలంగ సాగె 6

ద్వి. ఫలములు కాయలు పడినవి క్రింద
వెళవెళ్ళఁ బోవఁగ వృక్షములన్ని 7

ఆ.వె.పూలు మీదఁ బడఁగఁ బూవుల గిరి వోలె
ఆ యశోకవనిని హనుమ దోప
చెట్టు చెట్టు నెక్కి మట్టుచు నావనిఁ
దిరుగుచుండెఁ గోతి, దేవిఁ గనఁగ 8

తే.గీ.నియమితాహారము విహార నియతితోడ
నిరతమా సీకనే హృది నిలిపియుంచి
యోగ మూనిన వానిగ యోగసిద్ధి
గనఁగ నెంచెడి సీతాంబ యునికిఁ గాంచి 9

ఆ.వె.కొండలటనటఁ గని కోనేఱు నెలయేఱు
దిగుడుబావులఁ గని దేవి యటకు
నీటికొఱకుగాదె నేఁడొ రేపో యని
వచ్చునంత, జూడ వచ్చుననుచు 10

తే.గీ.స్వర్ణ వేదిక లెన్నియో వరలుచుండి
పగడములమెట్లుఁ గైలాసపర్వతగతి
వెల్లనై కొండ కంటుచు వేయికంబ
ముల చెలయు సౌధరాజ మనిలజుఁడుఁగని 11

ద్వి. ఇందుఁడునా యసితేక్షణ సీత
నందెకాలమునందు సహజంబు రాక 12

ద్వి. చక్కఁగ మిన్నంటు సౌధమియ్యదియ
యక్కడ నుండనొ యింతి సీతమ్మ 13

ద్వి. అనుచు లో నెంచుచు నచ్చోటఁ గనియె
మునితతి కానంద మొనగూర్చు నదిని 14

తే.గీ.ఆ విలాసార్థమైయున్న యద్రినుండి
స్వచ్ఛపరిశుద్ధజలములఁ బాఱు నదిని
ముత్తెముల నైకతంబుల ముద్దు లొలుక
స్నానమాడఁగఁ దగియున్నదానిఁ గాంచె 15

చం. జనకజ స్నానమాడుటకు సంధ్యను వందనమాచరింప, వా
హిని దరిఁజేరు, బుష్పవని యిద్ది! యిటన్ విహరింప నెంచు రా
మునిసతి, హారహీనయయి పొక్కుచుఁ జిక్కిన దేహవల్లి తో
దనపతినిన్ స్మరించుచు నితాంతము ప్రాణముతోడ నున్నచో 16

ద్వి. కలుముల జవరాలు కలికి నానొప్పు
లలితస్వరూపను లావణ్యవతిని 17

ద్వి. తులలేని సౌందర్య విలసిత యైన
కలువకన్నులసీతఁ గనెద నే నిచట 18

ద్వి. అని తలపోయుచుఁ దనముందె యున్న
పెను నశోకనగముఁ గనుచుండి తోడ 19

ఆ.వె.దిగుడుబావియొద్దఁ దీరుగా పెరిగిన
పెద్ద శింశుపారవృక్ష మెక్కి
నిక్కి నిలిచి చుట్టుప్రక్కలఁ గనుచుండి
వేచియుండెఁ గాంచఁ బృథివిజాత 20

తే.గీ.బొగడచెట్లను చందన భూమిజములఁ
తీయమామిడి తరువులఁ దీగె గముల
లేఁ జిగుళ్ళను మొగ్గల లీలఁ గనుచు
దట్టముగ నున్న యాకులఁ దాఁగియుండె 21

ఉ. పూలును బూలదోట మృగముల్ ఖగముల్ రుతముల్ మహాలతా
జ్ఞాల నికుంజవాహినులు సంతత మోఁమయంబు లీ వనీ
లీలలు కంటికింపెనఁగు రీతిగనుండె వసుంధరాసుతా
హేలకు నొప్పు నీవనమె యిచ్చట నా లలితాంగి యుండనౌ 22

చం. జనకనృపాలు కూఁతురు విశాంపతి రాఘవు ధర్మపత్నియై
యనుదిన సౌఖ్యసంపద లహర్నిశలుంగని, యున్న సీత, యీ
వని మన నరహా, సద్గుణ విభాసురమూర్తికి నిద్దియున్కియై
తనరిన, సీతయీవనికి ధాత్రిజ కీవని,యే తగుంగదా! 23

తే.గీ.కమలవాసినిగల, వాడఁ గ్రాలు కొంతి
వివిధపుష్పచయంబుల వెలుఁగుచున్న
యాయశోకవనమున సీతమ్మఁ గాంచఁ
బట్టు విడువకఁ జూచెడి వాయుసుతుఁడు

ఆ,వె.దూరదృష్టిఁ బఱపి పాఱఁజూచుచుఁ జెట్లఁ
గనఁగఁజాలడాయె జనకసుతను
యోజనమొనరించు చుండెనెటయని
ముఖముపంచికనుల మూసితెఱచి

మారుతి సీతను జూచుట

తే.గీ.అంతఁ దనచెట్టుక్రిందనే యసురవనిత
లుండుటయు, వారి,నడుమనే యొక్క సుంద
రాంగినిఁ గనుచు మారుతి రాము సతియ
యీమె యని లోన శంకించి యామెఁ జూచు

సీ. ఉపవాసములుఁజేసి కపియించుచుండుట
సన్నగిల్లినమేన నున్నదాని
మాసిన కోకతో మలినదేహంబునఁ
జెన్నఱి రూపఱి యున్నదాని
పెనిమిటిదరిలేని పెనుబాధతోఁ బ్రస
న్నతలేనిశశివదనంబు దాని
నేలపై గూర్చుండి నిట్టూర్పుల విడుచు
పెన్నెఱి వ్రేలాడు చున్నదాని

తే.గీ.తనదు గుంపునుండి చెదరఁ దఱుముచున్న
శ్వానభీతి నొందు కురంగ కాబక గతి
ఆసురీకురూపల మధ్య నలయు దానిఁ
గాంచి యామెయే సీతమ్మ గాఁగ నెంచు

ఆ.వె.మున్ను చూచియున్న మూర్తిగఁదోపించు
నలసియున్న సుందరాంగినొకతె
దైత్యభీమరూపలమధ్యఁ దనరుదానిఁ
గాంచి యాయమ్మయే సీతగాగనెంచు 28

తే.గీ.మొయిలు గప్పిన శశివోలు మోహనాంగి
దీనయైముఖపద్మ దీధితితొలంగి
యానిశాచరతతిమధ్య నలియు దానిఁ
గాంచియాయమ్మయే సీత గాగ నెంచు 29

ఆ.వె.నివురు గప్పియున్న నిప్పు చందంబున
శోకమూర్తియయ్యు శోభచెడక
ఆసురలమధ్యదుఃఖాన నఱగుదానిఁ
గాంచియాయమ్మయే సీత గాగ నెంచు 30

తే.గీ.విడివడి పతిని నగలను వీడెనేమొ!
చెట్టుకొమ్మనువ్రేలాడు నట్టివెగద
మున్నురాముండుగుఱుతించి యున్ననగలు
ఈమెయే రామచంద్రుని రామ నిజము 31

ఉ. రక్కసి జేఁడు వెంటఁగొని లంకకు నేగెడి మార్గమందు ము
న్నొక్క లతాంగి వే నగల నుంచిన మూటను నేల వైచుచున్
గ్రక్కున నేడ్చుచున్న గనఁ గల్గిన యామెయె యీమెగా మనం
బొక్కగతిం దలంచెడి మహోత్తమరాఘవు భార్యయీమెయే 32

తే.గీ.చెవులకుండలములు రెండు చెవులకొక్క
రీతిగనేయుండు మునుతన నాతివియని
రాఘవుఁడుగుఱుతించిన రమణికుండ
లమ్ము కొమ్మనుగల కుండలమ్ముబోలు 33

తే.గీ.హస్తమునఁదాల్చుమణివిద్రు మాభరణము
లగుఱుతులవియె; వానితుల్యములుగుఱుతుఁ
బట్టినయవియు;రాఘవుం డెట్టిగుఱుతు
లనుడివె నవియె;యీమెలోఁ గనఁగనయ్యె 34

ఆ.వె.నగలమూటనుగల నాటి వస్త్రపు రీతి
వస్త్రమే ధరించి వరలుచుండె
మలినమగుట రంగు మారెను గొలఁదిగ
సంశయింపనేల? జనకసుతయె 35

సీ. ఆపత్తునందున్న యబలను గనలేమి
కారుణ్యవశత నేకాంతఁ దలఁచు
తన్నాశ్రయించిన తన్విరక్షణమెంచి
సానుతాపమున నేసాధ్విఁదలఁచు
సహధర్మచారిణి సతినిసర్దాంగిని
వీడినచింత నే వెలఁదిఁదలఁచు
ప్రేయసినెడబాసి రేయిబవళ్ళను
మన్మథబాధ, నే మగువఁదలఁచు

తే.గీ.అపహరింపఁబడుట నగపడకుండియు,
ధ్యేయయగుటసతము దేనిగనునొ
మనసుచేత,రామ మహితాత్ముఁడాదేవి
పూతరాముభార్య సీతయామె 36

తే.గీ.అంగసౌష్ఠవరూపంబు లందు నిరువు
రొక్క- విధముగ విలసిల్లు చున్న వార
లగుట నీమెపద్మాక్షి రామయ్యకె తగుఁ
గానసీతమ్మ యీమెయే కాంచినాఁడ 37

ఉ. ఎంతటి రాతిగుండెగల దీ రఘురామున, కీమె నిట్టుగన్
వంతలపాలుసేసె నిటువంటి సతీతిలకంబుఁ బాసియున్
గాంతుఁడు పొందునట్టి వెతఁ గాంచఁక జీవముతోడనుండె ర
వ్వంతయుఁ బ్రేముడిం గనినవాఁ డిటులుండుట
సాధ్యమౌనొకో! 38

ఉ. ఎంతటి గట్టిగుండెగల దీ రఘువంద్రున కిట్టిసుందరిన్
వింతగవీడియే బ్రతుకుఁ బ్రేముడిచే విలపించుచుండి, వా

డెంతటిధీరుఁడో తగును నెంతటికార్యమునైన నఁ జేయఁగా
సుంతయు శంక లే, దిపుడె చూచితి రాఘవుధర్మపత్నినిన్ 39

ద్వి. ప్రేమాతిశయులయ్యు విడివడియుండి
భూమిపై నిందాక భూజయుఁ బతియు 40

ద్వి. మనములం దొండొరుఁ గనఁగల్గుచుండి
మనఁగల్గినారలు మహితాత్ములగుట 41

కం. అనుచున్ మారుతి రామ
య్యను గొనియాడుచుఁ దనవిభు సర్కసుతుమదం
బున లోనెంచుచు సీతాం
బను గనుచున్ నతినిసల్పుఁ బ్రబలినభక్తిన్ 42

మారుతి, సీతఁ గాంచి దుఃఖింపఁట

ఉ. రాము గుణాభిరాము సకలక్షితిరాము నిటుల్ స్తుతించి యా
భూమిజ సంస్తుతించుచునె పొక్కుఁగసాగెఁ దృటిన్
హృదిన్ వెసన్
రామపదాశ్రితవ్రత విలక్షణలక్ష్మణపూజ కర్హ, యీ
ధీమతి గూడనార్త, దురతిక్రమణంబగుఁ గాల మేరికేన్ 43

ద్వి. ఈమె సుభార్యయై బాములఁ గుందు
రామునిభార్యయై రావణువనిని 44

ఉ. రామపరాక్రమక్రమము లక్ష్మణుధీయుతు విక్రమంబు సీ
తామహితాత్మకుం దెలియు దానవుశాత్రవుఁ ద్రెళ్ళఁజేసి, వా
రామెను గైకొనంగల రటంచని క్షోభకుఁ బాలుగాదుగా
భూమిని గంగ, వర్షజలముంగని భీతి వహించుచుండునే 45

ఉ. శీలమునన్ వయస్సునను సీతయు రాముఁడుఁ దుల్యులౌటభూ
పాలకవంశసంభవుఁడె వంశమునన్ సరిపోవువాఁడు సీ
తాలలితాంగికిన్, సుగుణధామకు, సద్గుణధుర్యుఁ డెంచ, సీ
తాలలితస్వరూపయును దాశరథీశుఁడు మంచి దంపతుల్ 46

శా. శ్రీరామామణితుల్యమై జగతికిన్ శ్రేయస్కరంబైన, ఆ
శ్రీరామున్, సతిఁ గాంచుచున్ హనుమ లోఁజింతింపఁగాసాగె, నీ
నారీరత్నమె హేతు వౌటనుగదా నా డాన్యపున్ వాలినిన్
ఘీషన్ రాక్షసునిం గబంధునిని, ధాత్రింగూల్చె రాముండహో 47

తే.గీ.శంబరాసుర నింద్రుండు జంపినగతి
రాక్షసుని భీమబలుని విరాధుఁ జంపెఁ
గాననంబున దైత్యతో గదన మూని
రాఘవుం డహో! జనకజారామకొఱకె 48

ఉ. యానమునం జతుర్దశ సహస్రనిశాచరవీరులన్ జన
స్థానమునందు గాల్చె నిజ శాత మహోవిశిఖాగ్నిహోత్ర సం
ధానమునన్ రఘూత్తముఁడు దారుణ కర్మ్మల నట్లు జంపె, నీ
జానకి హేతువౌటగదా సల్పెను బంచవటిన్ రణం బహో! 49

తే.గీ.ఖరుని మాషణుఁ ద్రిశిరుని గర్వ మడఁచి
మడియఁజేసెను రాఘవ మహితుఁ డపుడు
జానకీనిమిత్తముగాది దానవతతి
నట జనస్థానమంత లయంబొనర్చె 50

తే.గీ.సుగ్రసిద్ధుండు వీరుండు శూరవరుఁడు
వాలి వధియింపఁబడి రాజ్యపాలనంబు
కలిమి సుగ్రీవు డొందఁగ గారణంబ
ఈమెయే వికరకన్నుష యీమె సీత 51

మ్ర్ప. నిలయోడనంబుల సాగర మేను
హిలమతి లంఘించి యిటకు వచ్చుటకు 52

మ్ర్ప. ఏ సీత హేతువో యాసీత యీమె
వాసియు వాదయు వాసిన దీమె 53

మం. ఎటుల వసించుచున్నదియొ! యీ సుకుమారి సురారికానలో
నటులరక్తిమంతుఁడగు భర్తను వీడి సజీవ యౌచునే

కటకట! జీవితేశుని నొకప్పటికైన ను జూచునాశనే
యిటుగ సజీవగా మనెడి యీ సతి రాఘవులావు నెంచుచున్ 54

ద్వి. భూషణంబులఁగంటె బొల్పారుచుండు
భూషణంబగు పతి పుడమిపై సతికి 55

ద్వి. పతిసన్నిధిని లేని పావన సీత
యతిరూపవతి యయ్యు నటుగాగ లేదు 56

ద్వి. రాముఁడు సౌమిత్రి రక్షించుచున్న
రామ కురూపల రక్షలోఁ బడియె 57

ద్వి. అంతఃపురంబుల నలరారు సీత
కాంతినిఁ బాసి యీ కాసలో నుండె 58

ఉ. ఈమెను జూడనంతవఱ కీబిడఁజూడఁ దపించినాడ, ని
ట్లీమెను దుఃఖమూర్తిఁగని యేనె భరింపఁగఁ జాలనైతి నా
రాముఁడు నీమెఁ జూడఁ బడ రాని వ్యధంబడి ప్రమ్గిపోవఁడే
యేమనఁజెల్లు? గాలగతి నెవ్వరు దాటఁగలార లీశువిన్ 59

మ. అని, లోలో, దలపోయుచున్ హనుమ చింతాక్రాంతుఁడై
యుండి సీ
తను గాంచున్ రఘురామునెంచు ద్రుమమం దాసీనుఁడై
మైథిలిన్
గనితిన్ సీతయె యీమె, యౌను, జనక క్ష్మాపాలుపెంపొందియుం
డిన సీతాసతి రాముభార్యయను రూఢిన్ నిశ్చితాత్ముండునై 60

ఉ. వాసియు వన్నె గన్న రఘు వర్యుఁడు సింధుపరీవృతావనిం
గాసిలునట్లొనర్చిన, జగంబు సమస్తము రూపుమాయఁగాఁ
జేసిన, యుక్తమేయగును సీతకుగా, జనకాత్మజాతకై
యీ సుగుణాలవాలయె మహీపతిపత్నియె పొందె రాములన్ 61

తే.గీ. ఈ త్రిలోకాధిపత్యంబు హెచ్చొ? లేక
సీత జానకియే హెచ్చొ సీతకుఁ గల

కళల నన్నింటి యందొక్క- కళకుఁగూడ
సరిపడునె త్రిలోక రాజ్యంబ యేనిఁ 62

చం. జనకనృపాలు పెంపును విశాంపతి రాముఁడు భర్త
యౌటయున్
జననమునుండి పొందినది సౌఖ్యమె, హారవిహారలీలలన్
గనుచు సుఖంబె, కారడవి కావిడవచ్చె త్యజించి సౌఖ్యముం
బెనిమిటి వెంటనంటిన పవిత్ర పతివ్రత సీత యీమెయే 63

తే.గీ.చూచి భరియింపఁ జాలని శోకగరిమ
పలుకఁగా, నశక్యమయిన వ్యథనుగూడి
యాత్మ మోహింపఁ జాలని యార్తిఁ గనెడి
యీమె దురవస్థ నెంచఁగ నేరితరము! 64

సీ. సౌధరాజములందు చరియించు రాట్సుత
నివసించునీచెట్టు నీడయందు
షడ్రసోపేత భోజనమొందు రాట్సతి
యుపవాసముల స్రుక్కు- చున్నదిటను
రాజకన్యలఁగూడి రహినుండు రాణియే
భీతావహస్త్రీల భీతి మెలఁగు
ధర్మపత్నిగ భర్త దరి నుండు భార్యయే
భర్తకు దూరమై బ్రతుక నయ్యె

తే.గీ.కాంచన దుకూలములఁ దాల్చు కాంత యిటుగ
మలిన వస్త్రంబు ధరియించి మనఁగ నయ్యె
కనిమిని తలంపఁగా లేని గతిగ నీమె
యార్త! కాలంబు మీరఁగా నేర్తురెవరు 65

కం. వనచరుఁడను నేనే యీ
వనజాక్షిని గాంచి దుఃఖ భరితుఁడ నైతిన్
వనసతి గతిఁగని దీనా
వనుఁడా దాశరథి యెంత వంతం బడునో! 66

తే.గీ.సింధుమధ్యఁ దుపానునఁ జిక్కు-నోడ
వోలె నలజడి పాలై న యింతి యామె
యాఁడ ఏనుగ తానొండె నడవి సింహా
మునకు జిక్కి-నగతి భీతి మునిఁగె నీమె 67

కం. అని తనలో చింతించుచు
హనుమంతుఁడు వృక్షశాఖ న్యాసుండై
గనుచుండగ్నతమ్మను
వినువీధిన్ రేవెలుంగు వెలుఁగుచునుండెన్ 68

ద్వి. రేయిచాలగడిచె రేఁజేఁడు వెల్గుఁ
బాయకఁ బుడమిపై ఁ బ్రసరించుచుండె 69

తే.గీ.వాయుసుతునకుఁ దోడ్పడ వచ్చియున్న
విధముగ శశిమింటి నడుమ వెలుగుచుండఁ
జెట్టు నీడను సీతమ్మ చుట్టునున్న
రాక్షసులఁ గాంచు హనుమ యా రాత్రియందు 70

ఉ. కొందఱు కరాకృతులు కుబ్జలు కొందఱు దీర్ఘదేహులున్
గొందఱు భీతిగొల్పు మిడిగ్రుడ్డులవారలు నంగహీనులున్
గొందఱు ఘోరసూకరము ఖుల్ ఖరవక్త్రిలు కొందఱందు వీ
రందఱు నందఱందఱును నంద విహీనలె సీతచుట్టునున్ 71

సీ. ఒకకాలు నొకచేయి నొకకన్ను నొకచెవి
గలవారి మధ్యలోఁ గలదు సీత
ఇనుపశూలముఁ దాల్చు నెనుబోతు ముఖులలో
నడుమ నున్నది నళి నాక్షిసీత
ఖరకర్ణములవారు గజనాసముల వారు
చుట్టుముట్టఁగ నుండె సుదతి సీత
రక్తమాంసములందు రహిఁదోగుచుండిన
మాంస భుక్కుల యందు మనెడిసీత
లంబోదరులు బహు లంబస్తనులు నావృ
తంబుగనుండె నీ తన్వి సీత

తే.గీ.వినఁగఁ గటువైనఁ బలుకుల వినుచు నుండె
గన నసహ్య దుర్దేహులఁ గనుచు నుండె
శుకపికారావముల సొంపు ఁజూచి, వినుచు
సోదరాజంబులందుండు సాధ్వి యామె 72

తే.గీ.గగనమున నుండి పడిన నక్షత్రమనఁగ
బూవురాలిన, తీగెనుఁ బోలు నీమె
ఆర్తి, యారూపముంబొంది యవతరించి
నటుగ నున్నది రాము నర్ధాంగి సీత 73

తే.గీ.ఓర్పు నందీమె భూమిగా నొప్పుచుండె
సహజసౌందర్యరాశియౌ చక్కదనము
మలిన కనువయ్యి రవ్వంత మాపుఁ గనదు
కంటిఁ గనుగొంటి రాముని కమలనేత్ర 74

ఉ. కంటిని గంటి సీత నిక గర్మఫలించె, ముదావహుండనై
యింటికిఁ బోవవచ్చుఁ బృథివీశుఁడు రామున కీసువార్త, నే
నెంటనె చెప్పఁగా వలయు వెళ్లుటకు న్మును రాము క్షేమ మే
నొంటరిఁ గాగ సీతఁగని యొప్పుగఁ దెల్పఁగ సాధ్యమౌనొకో? 75

కం. అనుచున్ మది నెంచుచు రా
ముని సౌమిత్రిని దలంచి మ్రొక్కుచు ధైర్యుల్
గనఁ జాలని రీతిగ, నా
హనుమంతుఁడు దాగె నాకు లలమిన శాఖన్ 76

రావణుని రాక

ఆ.వె.చేయి కొలఁది మిగిలె వాయుసూనుండిటు
కొమ్మఁ జేర రాము కొమ్మఁ గనఁగ
నిత్యకృత్యగ నల్వ నిగమాధ్యయనమున్న
రమ్మి వినఁగ నయ్యె లంకయందు 77

తే.గీ.అపరరాత్రంబు మిగిలె రవ్వంత నంత
నాషడంగవేదవిదులు యాగపరులు
బ్రహ్మరాక్షసతతి సుస్వరంబు తోడ
వేదమధ్యయన మొనర్ప వినఁగనయ్యె 78

ద్వి. మంగళధ్వని విని మదభూర్ణితుండు
చంగున మేల్కొ-ని జానకిఁ దలఁచె 79

ద్వి. వేకువ వేళను విధులను దీర్చి
సోఁకులు వేదముఁ సుస్వరయు క్తి 80

ద్వి. గానము నేయఁగఁ దానిని వినుచు
దానవనాథుఁడుఁ తక్షణమందు 81

శా. సింగారించుచుమేను దత్తరమునన్ సీతాపరుండౌచు వే
హంగుంగూర్చి యశోకవాటికకు భార్యల్ వెంటరా,వచ్చె స
ర్వాంగంబుల్మదనోద్ధతిన్ వ్యసనబా ధాక్రాంతమై బర్వినన్
భంగం బొందని యాత్మతో నసురభూపాలుండు ప్రేమార్ధియై 82

ఉ. చక్క-నిచుక్క-,లచ్చరలు చారణు లాదిగ వందమంది, న
ల్దిక్కు-లఁ బర్వియుండ సుదతీతతి వెంబడి రాగ డంబుమై
నిక్కు-చు నీల్గుచున్ వనజ నేత్రలఁ గూడి యశోకవాటికన్
రక్క-సిజేడు సొచ్చెఁ గన రాఘవురామఁ ద్రిలోకసుందరిన్ 83

మాలిని

కొందఱు కాంచనదీపికలన్ మఱి కొందఱు చామరముల్ గొనిరా
కొందఱు వీవనలన్ జలపాత్రలఁ గూడుచు రావణు ముందునరా
కొందఱు కత్తుల నాసనముల్ గొని కూర్మిని జేనికివెన్క-నురా
అందెల గజ్జల భ్రోఁతల సుందరులందఱతో వనిఁజేరెనుగా 84

తే.గీ.దీపికల కాంతి వనమెల్లఁ దేజరిల్ల
గజ్జ లందెల సవ్వడి కడలుకొనఁగ
వాయుసూనుండు ద్వారంబు వంకఁబాఱఁ
జూచు భూజాగ్రశాఖపై వేచి యుండి 85

తే.గీ.అంత< బరికించి గుఱుతించి యసురవిభుని
రాక, సుందరీయుతి వచ్చు రావణుండు
వీ<డె, శయనగృహాంబున నే<డె గన్న
యలపుల స్త్యసూనుఁడు నప హ ర్త వీ<డె

కం. అని మది< దలపోయుచు నా
హనుమంతుఁడు దిగువకొమ్మ కంతటఁజేరెన్
ఏన నౌనని యాకని నుడి<
గన నెంచుచు నాతని విధి< గర్మతెఱంగున్

తే.గీ.రావణుని రాక< బసిఁగట్టి< రమణి సీత
తొడల గడుపును జేతులతోడ దొమ్మి<
గప్పికొని దీనయై వణ కంగ సాఁగె
గాలి తాకున< గదలెడి కదళి వోలె

చం. కడలిని మున్గు యోడగతి ఖండితమౌ తరుశాఖవోలెఁ దా<
బుడమిని గూరుచుండి కడుఁ జొక్కెడిదానిని, మంత్రశ క్తి
తొడరెడి పన్నగేంద్రుని వధూగతి నుండినదాని, భూవరే
ణుఁడు పతియైనదానిఁ గనె సోఁకులఱేఁడు కృతార్థతంగనన్

తే.గీ.అతులసంకల్పహాయముల నమరి నట్టి
హృదయరథమెక్కి పతిచెంత కేగు దాని
ధ్యాన మనన పరత విదితాత్ము రాము
సన్నిధానముసందె తా నున్నదాని

తే.గీ.మబ్బు గప్పిన చంద్రుని మాడ్కి దాని
హారమును వీడి తుప్పొంచి యడరు దాని
అమలరాఘవానువ్రత యైనదానిఁ
బుడమిఁ జూచుచుఁ దలవంచి పొక్కు దాని

తే.గీ సత్కులీనను దుష్కులజాతున కిడి
కాంతగాఁ జేయ శోకించు కన్య వోలె
గ్రహణమందున బూర్ణిమా కాంతి వోలె
కట్ట తెగిన నిర్జల తటాకంబు వోలె

తే.గీ రావణుఁ బరాభవింపఁగా రాఘవుండు
రాగ, నిష్టదేవత నెంచి రామచంద్రు
నెన్ని ఁబ్రాంజలి నుండెనా యన్న దానిఁ
గనుచు మంచిమాటలఁ బలుఁకాడఁ గడఁగె 93

తే.గీ.ఆ పతివ్రత దీనను నతఁడుగాంచి
యా నిరానందతపసిని నతఁడు చూచి
మృదువు మధురంబుసగు మాట విదితరీతిఁ
బలుకరింపంగ సాఁగె నా పడఁతి మిన్న 94

చం. భయము వడంగ నేల? యిటు భాసురదేహము కాలుచేతులన్
రయమునఁ గప్పికొంటివి వి లాసిని? నేఁ గనఁజాలకుండ, నన్
బ్రియమునఁ జూడుమీ, వదనబింబమునెత్తి విశాలనేత్ర నే
బ్రియుఁడను వేరులేరు నిను భీతికిఁ బాల్పడఁ జేయ సుందరీ! 95

తే.గీ.[1]సర్వలోకమనోహర? చాలు భయము
వలదు [2]సర్వాంగగుణమూ ర్తి భయము, నిన్న
హో [3]విశాలాక్షి కామించి యున్న వాఁడ
దేవి? కృపఁజూడుమీ నీ, యధీను నన్ను 96

ఉ. నేల బరుండనేల? మఱి నీవిటు మాసిన నొక్క చీరనే
యేల ధరించుచుంటివి? మహీజ? ముదఁబున నుండనొప్పు నీ
వేలకొ యేక వేణివయి యీవిధి నుంటివి శోకలాలసా?
కాల మెఱుంగలేనిగతి గా, నుపవాసములేల సుందరీ? 97

---

1. (సర్వలోకమనోహర = సర్వలోకములకుమనోహరముగ నుండఁగలిగినది దేవి మాత్రమే.

2. సర్వాంగగుణ (సంపన్న) మూ ర్తి = ఇట్లుండి గలిగినదియు నాదేవిమాత్రమే.

3. విశాలాక్షి = విశాలమగునేత్రములు గలదాన యనిశబ్దార్థము. కాని 'విశాలాక్షి'యను పేరుగల దేవి ధ్వనించుచున్నది- (ఇవి మూలమందలి శబ్దములు)

చం. భయము స్వభావమొక్కొ! పర భామల బొంద, హరింప వారి సం
శయ మొకయింతలేక,యే, నిశాచరధర్మము స్వీయధర్మమున్
లయమొనరింప కుండగ, ఫలప్రదమౌగతిఁ బోవ దోషమా?
అయిననుగూర్మిలేని,నిను నంటుదలంపహితంబుజానకీ 98

ద్వి. ప్రేమ విహీనను బ్రేమింపఁ జాల
గామంబు మదియందె క్షామంబు నొందు 99

ఉ. పోయిన యౌవనంబు మఱి పొందఁగఁ జాలము యౌవనస్థితిం
బాయకముందె దార్ఢ్యమున భాసిలు నప్పుడె సర్వసౌఖ్యసం
ధాయకకర్మఁ బూనఁదగుఁ ధాత్రిజ! దాన ననుజ్ఞనిమ్ము నిన్
ధ్యేయగఁ జేసి సౌఖ్యగతిఁ దేవి తరింపఁ త్రిలోకసుందరీ! 100

తే.గీ.నీదు సుందరతమతనూ స్నిగ్ధకాంతి
మరులు గొంటినిఁ బూజింపఁ బ్రార్థన మిదె
Iభార్యగా నన్నుఁబొందుచు వరలుమింక
దేవి! త్రిపురసుందరి భక్తుఁదేల్చు మింక 101

చం. పరపురుషుండు వీడనెడి భావము మోహము వీడగా దగుం,
బరు లెవరమ్మనీకు నిను బ్రహ్మ సృజించి యపూర్వరూపఁ గా
విరమణమూనె సృష్టి, యని పించుచునున్నది, నీసమాన లె
వ్వరు భువిలేరు, మోహమునె బ్రహ్మయు నిన్గను
లోకసుందరీ! 102

తే.గీ.నిన్ను జూచిన కొలఁది నీ సన్నుతాంగ
ములను దేనిఁగనిన నందె పొందుఁ బొంది
లగ్నమగుచుండె నాహృది లలితమూర్తి
దాని మఱవింపఁ జాల సుందరి! నిజమ్ము 103

తే.గీ.పెక్కు రుత్తమ స్త్రీలు నా పెంట గలరు
ఎక్కు డెక్కుడ నుండియో యేరి తెచ్చి

I భార్య = కాంతచేపూజింపదగినది,

యుంటి నవ్వారి యందెల్ల నుండు మీవ
అగ్రమహిషగ భార్యవై యలరుచుండి 104

ఉ. తెచ్చితిఁ బెక్కుమంది సుదతీమణులన్ బహుసుందరాంగులన్
హెచ్చిన కూర్మి వారలకు ధ్యేయగఁ బట్టపు రాణి వీవయై
యచ్చపు భక్తినిచ్చు కుసు మాంజలులం గొనిచుండి నాకడం
బిచ్చుము దేవి! నీతనువుఁ బొందుచు సౌఖ్యమె యెప్డు
సుందరీ 105

శా. నానారాజ్యచరుండనై విజయినై నానామణుల్‌గొంటి న
వ్వానిన్ సర్వము నీకొసంగితిని నన్ భావింపు నీవాని గా
నే నీ దాసుఁడ రాజ్యమెల్ల యును నీదేసుమ్ము నా[1]భార్యవై
పూనుంజెల్లు సమస్తసౌఖ్యతతులం బూబోడిరో సుందరీ 106

ఆ.వె.నీదు తండ్రికిత్తు నీనిమిత్తంబుగాఁ
బుడమినెల్ల గెలిచి భూమిపుత్రి!
కదనమందు నన్ను గవ్వించి గెలిచెడి
వాఁడు పుట్టలేదు లేఁడు పుడమి 107

తే.గీ.అసురవారము దేవత లాది బలులు
నపజయంబునె కాంచి రాహవ మొనర్చి
నిలువఁ జాలక, వారలు నలుదెసలకుఁ
బారిపోవఁగ నితరులఁ బల్క నేల? 108

ఉ. విజిగిన వాహనంబులను వీడుచు నాయుధముల్ త్యజించుచున్
బఱువిడినారు దేవతలభాగ్యులు, రాజసు లాది వైరులెం
దఱొ మును నన్నెదిర్చి రని దానవనాథుని నన్జయింపగా
దరమొకొ యేరికైనను ద్రిధామములందుఁ ద్రిలోకసుందరీ 109

శా. గారాబంబున జూతుమీ ననుభవ త్కైంకర్యముం జేతు శా
రీరంబెల్ల సలంకరించుకొనుమీ స్త్రీలోక దివ్యాంబవై

---

1 భార్య = కాంతిచే పూజింపనర్హురాలు

నీరోచిస్సును గాచఁ గాముకుఁడ, సుందేహిం బఁ గానేల
కారంబౌ భవదాజ్ఞమై నడువ నాకాంక్షించు భృత్యుండగా 110

ఉ. చూడుము నాయశస్సు, సిరి జూడుము నాదు సమస్తసంపదల్
బూడిదపాలు నేయకుముఁ భూరిగుణాన్వితరూపరేఖలన్
జేడియ నన్నుఁ బూని విలసిల్లుచు నుండిన నీదుబాంధవుల్
వేడుక నంతసించెదరు వేడెద నంగపఁజూడు సుందరీ! 111

మ. ధనరాజ్యాది సమస్తసంపద భవత్పాదాబ్జమందుంచితిన్
దఁ బొందంగ యదేచ్ఛమై నొసఁగుమీ దానిన్ మఱెవ్వారికేన్
వినియోగింపుము నాదు సర్వమును, నివే నాకు సర్వంబహో!
వనితారత్నమఁ సత్యమే బలికితిన్ వాత్సల్యముం జూపుమీ 112

తే.గీ. 1రూపసిఁ శుభుఁడఁ చీరధ రుండు వాఁడు
2అతఁడు నిక్షి ప్తవిజయుండు 3గత శ్ముండు
4అతఁడు వనగోచరుండును నతఁడు 5స్థండి
ల శయనుండును రాముఁ దలంతు వేల? 113

(మూలము = కింకరిష్యసిసామేఙ, శుభగేచీరవాససా నిక్షిప్తవిజయోరామోగతశ్రీ, ర్వన గోచరఃఁ)

1. నానచీరలు గట్టువాఁడు. 2. గెలుపు లేనివాఁడు. సంపద లేనివాఁడు. 4. అడవులలోను, నీటియందున దిరుగాఁడు వాఁడు. 5. నేలమీద పరుండువాడు. అని రాముని పరముగా సామాన్యార్థము, ఈశ్లోకము విశేషార్థమును గూడ ధ్వనించుచున్నది-

1. శుభగేచీరవాససా - అనుచోట, శుభగే + అచీరవాససా, అనుసదవిభాగమున నారచీరలు లేనివాఁడు, అనవిశాంజరధ్వనము.

2. నిక్షిప్తవిజయ = విజయమేగలవాఁడు, సహజ విజయవంతుఁడు.

3. గతశ్రీ = పొందఁబడిన లక్ష్మి గలవాఁడు

4. వనగోచరఃఁ = వీటిలో జరించువాఁడు. అనఁగా నారాయణుఁడు

5. స్థండిలశాయి = యజ్ఞభూమి యందుండువాఁడు లేక పరుండువాఁడు నారాయణుఁడు

పై పదమ్ము మొదటి పాదము, శుభుఁడుచీరధరుండు, అని ఒక అర్థము. శుభుఁడు + అచీరధరుండు = శుభుఁడుచీరధరుండు = నారాయణ పరముగా నర్థము గ్రహింపఁదగును-

ఉ. రాముఁడుగీముఁడంచన ద లంపఁబ్రయోజనమేమిఁ జీవియై
భూమి గలండొఁ లేఁడొ ఁతల పోయుబయెట్లుఁ సజీవియైయేయనన్
భూమిజఁ జూడఁ జాలఁడు సముద్రము దాటఁగలాఁడె దాఁటినన్
నా మమకారమూ ర్తి నెటు నాదఁటినుండి గ్రహింపఁ గల్గెడిన్ 114

ఉ. సుందరమందహాసమును సొంపగు నీపనుకట్టు తీరు నీ
యిందు నిభాననంబు వనజేక్షణముల్ హృదయాపహారముల్
కందఱుపాటునం జిలువఁ గాళ్ల గ్రహించు సుపర్ణరీతి నీ
యందము నామసంబు నటు లాగ్రహణంబొనరించె సుందరీ! 115

ఉ. కట్టిన పట్టుబట్ట నల గం, దనువెల్లఁ గృశించి యుండియున్
నెట్టి విభూషలన్ మనెడి నిన్నిటు గాంచియు, భార్యలందు ని
ప్పట్టునఁ గూడ నేరతిని బాసితి సర్వసుఖంబు లొందఁ జే
బట్టఁగఁ గోరుచుంటి నిను భార్యల కెల్లర కగ్రభార్యగా 116

ఉ. చక్కని చుక్కలైన నిజ చారువిలోచనభార్యలందు నీ
వెక్కువగాగ ధ్యేయవయి యింతిరొ యుండు మదగ్రభార్యవై
నెక్కొనను భక్తి గొల్తు రను నిత్యము నాచగు భార్యలెవ్వ, రెం
పెక్కిన కూర్మి, నప్సరస లిందిరఁ బూజ లొనర్చు
మాడ్కిగా 117

తే.గీ.రత్నరాసులు రాజ్యసర్వస్వము గొను
నన్నుఁ జేఁపట్టి సుఖియింపు సన్నుతాంగి!
బలము దపసు బరాక్రమంబులు గనంగ
రాము డెటుసాటియే నాకు రమణి గనుము 118

చం. భయముఁ ద్యజించి భూషణవిభాసురమూ ర్తివిగా సుమావృతం
బయి; తనరారు కొమ్మలవిహారము సల్పెడిభృంగవాటికన్
మెయి శ్రమదీర నబ్ధితటి మేదుఁపుష్పవనాంతరంబునన్
లయ మొనరించి దుఃఖము విలాసముగా మనుమగ్రభార్యవై 119

సీతసమాధానము

చం. అసురుఁడు రావణుం డతిభయంకరమూ ర్తి ధరాత్మజాతతో
వినవినఁ బల్కఁగాఁ బ్రియము వెల్లువలై ప్రవహించురీతి నా

రసి భయకంపితాంగియయి వాల్చిన నెమ్మొగ మెత్తకుండ, రా
క్షసపతి కాడె శాంతముగ సాధ్వి తృణం బొక టుంచి మధ్యగా 120

ఆ.వె.గడ్డిపఱకవంటి దొడ్డవాడవుసుమ
ఈవ యనుచు దెలుపనెంచియేమొ!
కనుచుఁ దృణము సీత గద్గదికంబునఁ
బలుకసాగె దైత్యపతికి మాఱు 121

ఆ.వె.పరునితోడ మాటఁ బలుక బతివ్రత
యిష్టపడమి తృణము నెంచి దానిఁ
గాంచి దీనగాగ గతినత విసనాడి
మాఱు,వలికె నసురుమాట కంత 122

తే.గీ.దుఃఖమున నార్త యయ్యును దుడుకులేక
నిజ శుచిస్మితముఖమున నీరజాక్షి
ఆతపస్విని, తృణ మెంచి యనఁగడంగెఁ
జూచువారికి గడు జాలి దోచుగతిని 123

తే.గీ.కాము,కుఁడు పశు,ప్రాయుఁడు గాన వాని
కీయఁదగినది గడ్డిగా నెంచి తృణమె
నిడుచు నాతని పశుత్వ మెఱుకనేయ
నెంచి, గడ్డిపఱక నొండు నెంచి పలికె 124

తే.గీ.అతిథిమర్యాదరీతిగా నవనిజాత
యసురరాజ్యాధిపతి కిడు నాసనంబు
గా నతనిముందు దృణ మిడు కారణంబొ!
యదియ తనయొద్దనుండిన దగుటవలన 125

ఉ. మానుము నా పం యిందలఁపు మళ్ళగఁజేయుము నీదుబుద్ధి నీ
మానితలౌ సతీమణుల మానసవర్తివి గమ్ము పాపుఁడా
వానికి మోక్ష మబ్బునొకొ; వాఁడుతదర్థము ప్రాకులాడినన్
దానవనాథ! నే నటుగ దక్కను నీకు, ద్యజింపు మా మతిన్ 126

ఉ. పుట్టితి బూజ్యవంశమున బొందితి నేమహనీయవంశమున్
బుట్టిన మెట్టినట్టి కులముల్ ఘనముల్గద; నే పతివ్రతన్
నెట్టుచు గీర్తినంతయును నిందితకార్యము నేయఁబూన నే
పట్టునఁగాని యంచని గుభాలున మేనును ద్రిప్పి వెక్కసన్ 127

కం. అన్యుని భార్యనుగదఁ ని
న్నన్యుని వరియింపఁదగునె? ఆర్యేతరసా
మాన్యముఁ గూడను గా దిది
వన్యమృగంబులు చరించు పద్ధతి కాదే 128

ఉ. చక్కని ధర్మమార్గమున సాధుజనంబు చరించురీతి బెం
పెక్కిన గూర్మి నీదుసతు లెల్ల రఁగూడి సుఖింపనొప్పు; వా
రొక్కెడ నన్యసంగమము నొందిన నీ వెటు లా ర్తిఁగుందెదో?
అక్కరణిం దలంపనగు నన్యులభార్యలగూర్చి రావణా? 129

ద్వి. తనభార్యలం గూడి తని వొందలేని
మనుజు నాయువు సిరి మాయమై పోవు 130

ద్వి. పరభార్యలం గూడు పాపుండు చెడును
వరగుణహీనుఁడై సిరి యెల్లఁ దొలఁగి 131

ఉ. వినయము మంచిచెడ్డల వివేకము దెల్పఁగలట్టివారలే
రును గనరారొ? నీజనము లో?వినవో యల విజ్ఞులాడు మం
చిని గన ధర్మమార్గము రుచింపక,వారల ధిక్కరించుటన్
నిను విడనాడిరో? విడిరొ నీగతి నీదని చెప్పినారలో 132

ఉ. వినయనటుండవీ వనుచు విజ్ఞు లెఱుంగక ధర్మమార్గమున్
వినుమని నీకుఁ జెప్పినను వీనులఁ బెట్టక, దైత్యవంశ, నా
శనమగురీతిఁ బూనితె నిశాచరవంశవినాశ మూలమే
యని మదిఁ దోచకున్నదికదా? అసురా? చెడె దీవు నమ్ముమీ 133

తే.గీ.దుష్టుఁ డజ్ఞాని, రాజైనదోషమునను
సకల సంపద్యుతమ్మయ్య సమసిపోవు

నతనిరాజ్యంబు సర్వంబు నతనిముందె
నగరములుఁ బట్టణంబులు నాశమగును 134

తే.గీ.సర్వసంప త్తియుత రత్నసంకులంబు
సకలసుఖదంబు రాజ్యంబు సమసిపోవు
భూపుఁ డొనరించు నపచారమున నిజంబు
శీఘ్రగతి నీదు లంకయు జెడును సుమ్ము 135

తే.గీ.ప్రాణికోటి సంతసిలెడి పాపి, దూర
దృష్టిహీనుండయి స్వకర్మనే,నశింప
నీవు మనుజేసియుండిన నేరములనె
త్రుళ్ళ,లోకవారంబు సంతోషమొందు 136

ఉ. పొండదు సీత లోభమును బొండదు మోదము నీదుభార్య లా
నందముతోడ గొల్చినను నాపతి రాఘవుఁదప్ప నన్య నే
డెందమునం దలంప భ్రమ లేదు రవంతయు దేనిపైన, నే
నుందు సతంబు, నెండ రవి నొప్పుగఁ బాయనిరీతి రాముతో 137

తే.గీ.వేదముల సాంగముగ నేర్చి విజ్ఞుఁ డగుచు
సాధుసంగతి, శీలంబు సత్యనిరతి
తో మనగఁజెల్లు రామభద్రునకె తగిన
భార్యనైన నే, నిను ముట్ట భ్రాంతి వీడు 138

తే.గీ.రాఘవుని లోకనాథుని రాగ మొంది
వాని కొఁగిట జేరిన,దాన నేను
వేరొకని ముట్టనొల్ల దీ విదుషి సీత
రాముఁ డా వసుధాపతిరమణి నేను 139

తే.గీ.వీడి,రాఘవభర్తను విపిననీమ
దుఃఖితను నన్ను గూర్చు, నాపతి కింక
శుభమె యగు నీకు బొంద వశుభమునేమి
రావణా! విను నామాట రాముమాట 140

ఉ. లంక సుఖింపనెంతువె, దురాగతము న్వీడి రామమూ
ర్తితోఁ
గొంకక స్నేహమున్ సలుపగోరుము దండధరుండు రాకమున్
బంకము వీడి; రాఘవుఁడు వత్సలతం గృపఁ జూచు నిన్నుభ
క్త్యంకురముల్ గ్రహించి, శరణాగతవత్సలుఁ డౌట
గూర్మిమై 141

ఉ. పొందుము రాముమైత్రి నను బొల్పుగ రామున కప్పగించి,యా
నందము నొంది యంత శరణాగతవత్సలుఁడౌట, నాతఁడున్
నింద దలంపకుండ నిను నెయ్యమునం గనఁజాలు, నేనునున్
వందన మాచరించుచు గృప న్నిను గావఁగ రాము వేడెదన్ 142

చం. శరణము సొచ్చి నీవు రఘుచంద్రుని వేడుము చిత్తశుద్ధితో
నరమర వీడి నేనును మదాత్మ విభుంగని చెప్పుచాన ని
ష్ఠురుణమెయిన్ క్షమించి, మఱిఁ గావఁగ నా పురుషోత్తముండునా
పరహితవర్తనుండు నిను భక్తుని నంతటఁ బోవకుండునా? 143

చం. శరణము వేడు నంత రఘుచంద్రుఁడు ధర్మవిచక్షణుండువే
పరమహితంబుఁ జూపెడి కృపామతి, లేనియెడ న్రోసునన్ననున్
దురమున నిన్నుఁ జంపి, కుపితుండగు రాముఁడు వీడ
డెప్పుడున్
దురితుల, ధర్మరక్షణమునే విదితాత్ముఁడు గాఁచు రావణా 144

చం. సురపతి యాయుధంబునను, స్రుక్కకయుండెదవేమొ! ధర్మరాట్
శరమును గెల్తువేమొ! రఘుశస్త్రముమాత్రము, వీడఁబోదు నిన్
ద్వరితగతిన్, రఘూత్తముని ధార్మిక శాంకృతి విందులంక, భీ
కర నినదంబు నిండుచు దిగంతములందుఁ బ్రతిధ్వనించెడిన్ 145

ఉ. రాముని బాణసంచయము లక్ష్మణుతూపులు లంక నిండుచున్
వ్యోమతలంబుదాకఁ జని యుద్ధమునం దుదముట్టఁజేయు నిన్
రాముఁడు, వైనతేయుగతి రావణసర్పము బట్టిచంపుఁ గా
నేమనియెంచుచుంటివొ నడేళుఁడు రాఘవతామశక్తినిన్ 146

చం. విడువఁగఁజేసె నాసురుని విష్ణువు మున్నలరాజ్యలక్ష్మి, మూఁ
డడుగుల నేలతో నటుగ నాసురరాజు మదీయభర్త, రా
ముఁడరుగుదెంచి, స్వీయరమఁ బూనుచు గర్వమునెందు
నిన్నహో
విడివఁజేయుఁ భూమి, నరివీరభయంకరుఁ డాతఁ డెంచుమీ 147

ఉ. కానవొ నీదుబాంధవులఁ గార్ముకవీరుఁడు రాముఁ,డాజన
స్థానమునన్ సమూలముగఁ జంపుట, దొంగిలినావు, రామరా
మానుజు లుండనట్టితఱి నావని నొంటిగ నన్నుఁ గాంచి;ఏ
మైనది నీబలంబు రఘుమాన్యులు వచ్చెడిదాఁక నిల్వవే 148

చం. తొలుతనె రామలక్ష్మణులతో నని సల్పఁగలేనిభీతి, దొం
గిలికొని తెచ్చి తీవు నను గీడ్పడకుందువె, పోరుసల్ప, వా
రలిరువురున్ రణంబుననె రావణ ని న్వధియించువారు, ము
న్నుల సురరాజు వృత్రరిపు నాలమునం దునుమాడినట్లుగా 149

చం. ధనమునిజేరెదో? వరుణు దగ్గర కేగెదొ; దాగ నెంచి, రా
మునిగుఱి దాటుదే? పిడుగు భూజమునం బడ దగ్ధమౌగతిన్
గనెవ వసంశయంబుసుమ కాలహతుండవు కావె కానిచో
నను గొనితెత్తువే యిటకు నా కిటు పల్కెదొ చెడ్డమాటలన్ 150

రావణుడు క్రుద్ధుడగుట

ఉ. సీతమ్మదూతులన్ హితము నెప్పగ గర్ణకఠోరమై సురా
రాతియు, గ్రుద్ధుడై వలపు రాజమదిం, దిగమ్రింగుచున్ ధరా
సూనుని జూచుచుం, త్రిపురసుందరి మోహవశంవదుండుఁగాఁ
ప్రీతిని, భీతినిం గొలుచుఁ ప్రేరణ నేయుచుఁ బల్కెనంతటన్ 151

తే.గీ.పురుషు డెంతెంత, రమణిని బుజ్జగించు
నంతగా వారిస్వాధీనుఁ డౌను వాడు
ఎంతఁగాఁ ప్రేమ జూపునో యంతకంత
చానిని ధిరస్కరింతురు వనిత లెపుడు 152

తే.గీ.ప్రేమపాశంబులం బట్టి కాపు మణఁచి
వ ర్తిలుచునుఁటి, నినుఁ జంప వదలినాడ
కానియెడ నీదు మాటొక్క-టేని చాలు
నిన్ను వధియింప క్రోధంబు తెన్నుఁబట్టి 153

తే.గీ.దారి దప్పిన రథమును సారథివలెఁ
గళ్ళెముల బట్టి హయములఁ గదలనిచ్చు
గతిగ నాకామసంగతిఁ గట్టిగాగఁ
బట్టి, క్రోధంబు దిగ్రమ్మింగు వాఁడ నైతి 154

ఆ.వె.కామ మెల్లవారు కాదనదగినదే
కాని దానివెంటఁ గరుణ మైత్రి
యంటి యుండుచు దోషసంహార మొదవు
దాన నిన్నిప్డు చంపఁగాఁ బూనినైతి 155

తే.గీ.కపటసన్యాసి రామునికాంక్ష దగిలి
నన్నె యవమాస మొనరించి యున్న నీవు
చంపఁదగినదా,నవె యయ్యుఁ జంప బూన
నతివఁ నీమీద మోహంబె యమితమగుట 156

తే.గీ.కోరుచున్నాఁడ భార్యగాఁ గోప మేల?
పరమహితమున గని నన్ను భార్యగాఁగఁ
బూజనీయవుగా సీత పొందు సుఖము
నాదు సర్వమ్ము నీయదే నమ్ము మబల! 157

తే.గీ.[1]ఎంత వేడిన నీదయ సుంతయేనిఁ
గాంచఁజాలను నీమెడఁ గరుణ యేల?
అయిననే నిచ్చియుండిన యవధిదాక
వేచియుండెద నీకు వివేక మొదవ 158

ద్వామాసా రక్షితవ్యా, యేయోవధిస్తేమయోక్తః తతశ్శయిన మూరోహ మమత్వం భరవర్షిని 22 స్వ 8 శ్లో.

తే.గీ.మున్ను, గడు విడినాడగా సన్నుతాంగి
రెండు మాసంబు లాగడు వుండె నింక
గడువులోపల నన్నీవు గణనఁ జేసి
గడువు గడిచినయంత నన్గలియవలయు 159

తే.గీ.*గడువులోపల భార్యవై గ్రాలకున్న
గడువుదీరిన మఱునాడె కాంత నిన్ను
ప్రాతరాశార్థమై, చంపి వంటయింట
వండి నంజుగా నిడువారు వంటవారు 160

సీ. త్రిపురసుందరిరూప తేజంబు ధ్యేయమై
భూషణంబుల మేన భూనఁగోరె
ఇంపఱి మాసిన యేకవస్త్రము వీడి
కనకాంబరంబునఁ గ్రాలఁగోరె
నేలను విడనాడి నెమ్మిమై యందమౌ
తనసౌధరాజినిఁ దనరఁగోరె
తాను భక్షించెడి పానీయమాంసముల్
గడు వేగఁ గైకొని గడఁగఁగోరె

---

*(ఊర్ధ్వం ద్వాభ్యాం తు మాసాభ్యాం భర్తారం మా మనిచ్ఛతీం, మమ త్వాం ప్రాతరాశార్థమాలభం తే మహానసే" మూలము 22 సర్గ. శ్లో.9)

దీనికి మహేశ్వర. వ్యాఖ్య. 8 9 శ్లో ములకు.

"హేమే ఓలక్ష్మీ సీతా మయా నాచేత, యః = ఏ, అవధి = గడువు: కృతః చేయబడినదో, (పన్నెండు నెలలు గడువుగా నిచ్చి యుంటినో, అందు రెండు మాసములు మాత్రమే రక్షింపబడియున్నవి. ఈ రెండు మాసములు గడచిన పిమ్మట, తే = నీయొక్క, భర్తనంగీకరింపక మమ = నన్ను, అనగా నారాజ్యలక్ష్మిని; ప్రాప్స్యసిపొందగలవు. నినుఁ బ్రార్థించుచున్నాను. మమ = నాయొక్క; మహానసే = వంటయింటియందు; ప్రాతరాశార్థం = ప్రాతఃకాలభోజనమునకు; ఆలభన్తే (ప్రశువులను) చంపుచున్నారు. వానిని భుజింపుమని అర్థము శయనమారోహ = హాయిగాబరుండుము. అని అర్థము)

తే.గీ.పూలమాలల ధరియించి పూజ్య గాగఁ
గోరె, ఆరాధన మొనర్చు కోర్కెఁ దెలిపె
[1]భార్యగానొప్పి సుఖశయ్య వరలు మనియె
అంత్యసందేశముగరావణాసురుండు 161

తే.గీ.రావణుం డిట్లనినయంత రాక్షసేంద్రు
తోడ వచ్చిన దేవతాతోయజాక్షు
లందఱు విస్మితలై కను లరుణము లవ
నీరు గార్చుచు దుఃఖించినార లపుడు 162

సీతకఠినవాక్కులు

మ. కుటిలభ్రూకుటి రక్తనేత్రములతో గోపంబు రూపొందగా
బటు బాహాబలగర్వితుండవయి సంభాషించితే రావణా
చటులాస్త్రప్రథితుండు రాఘవుఁడు రాచావున్ నివారింపనీ
వెట దాఁగం జనినన్ నినున్ విడువ కాత్మేశుండు గూల్చున్
భువిన్ 163

ఉ. నోటికి వచ్చినట్లు హృది నొవ్వగఁ బల్కితె దుష్టబుద్ధి, నా
బోటి పతివ్రతా ఘనతపోబలశక్తి గ్రహింపలేక, ఆ
రాట మదేల? నిన్వలచి రాముని వీడుచు భార్య నౌదునే?
పాటిఁ దొలంగి నన్నెవరు భార్యగఁ గోరరుగా జగత్త్రయిన్ 164

చం. కటకట! యొక్కరేని యిట గాలమువేసిన గూడలేరె! ప్రా
కట నిజధర్మముం దెలుపఁగాఁ గలవారలు నీకు రావణా?
యిటుల ననుం బతివ్రతను బాములపాలొనరించఁబూనెదో
పటుతర దివ్యబాహుబలవంతుఁడు రాముఁడటంచు నెంచుమీ 165

తే.గీ.మదపుటేనుఁగ కుండేలుమాదిరి యగు
రాముతో నీవు పోరుట రావణుండ
మత్తగజ మేడ? శశమేడ? రిత్తకోర్కె-
వీడి మనఁదగు, దైత్య వివేక మూని 166

---

1. పూజ్యురాలిగా.

ఉ. సిగ్గొక యింత లేకఁ గడుఁ జెడ్డతలంపున బింకమో, నుడుల్
బిగ్గర గాగ వాకొనెదు బీరములాడెదు రామలక్ష్మణుల్
దగ్గర లేనివేళనుగదా హరియించితి వీవు నన్ను నిన్
బుగ్గి యొనర్పరే కనులముందిటు. నన్ హరియింపబూనినన్ 167

తే.గీ. ననుఁ బతివ్రత, దుర్బుద్ధిఁ గనెడి కండ్లు
భూమిపై రాలకున్నవే యేమికతమొ!
అనఁగ రానట్టిమాటల నాడు నాల్క-
తెగి పడదో యేలనో జన్మ తెగుటకేమొ 168

ఉ. నేను పతివ్రతామహిత నిశ్చల శక్తి గలట్టిదాన, నే
బూని శపించితేనిఁ దృటి బూడిదవయ్యెద వీవు, కాని, భూ
జాని యనుజ్ఞ లేక నిను శాపమొనంగుచుఁ జంప నొల్ల, న
ద్దాన బతివ్రతావిహిత ధర్మతపంబులు తగ్గిపోవుగా 169

ఉ. రాముఁడె నిన్వధించుటకు రాఁగలవాడు, శపించి చంపుచో
నామహితాత్ముకీర్తి చెడు నానురు సీతయె చంపెనంచునున్
రాముని దూరమంపుటయు రామను నన్నొని వచ్చు బుద్ధియున్
నీమరణంబె హేతువయి నిర్ణయమాయె విధిప్రయుక్తమై 170

చం. దురితులు చావ శాప మిడుతుంచుడుకుం గలదాన గాను బ్రే
మరహిత గాను, బాపి, ననమానదయన్ క్షమియించుదానని
న్నురమర వీడి భస్మముగ నంతమొనర్చు పతివ్రతా ప్రభా
గరిమ గలట్టిదాన నగు గాక క్షమింతును నిన్ను రావణా! 171

ఉ. సీత యెఱింగి రావణుని చిత్తవిశుద్ధత, ప్రేమమూర్తి యై
ఆతని మందలించె నపహారము నేసిన దుష్టబుద్ధికై
పూతచరిత్ర లోకగతిఁ బుక్కిలిఁబట్టుచు గోపతాపముల్
మాతగ లోకరీతియగు మాటల గాఁగలదాని దెల్పుచున్ 172

శా. పాతివ్రత్య తపోబలాతిశయ గర్వాయత్తచిత్తన్ ధరా
జాతం గాంచుచుఁ గ్రుద్ధుఁడై యసురరాజన్యుండు పల్కాడెగా

సీతా? చెప్పిన మాటలం బెడచెవిం జేర్పంగ నుంకించితేఁ
సీతార్థున్ వనవాసి నిన్ వలచియే బిట్టాడుచున్నా వొకో? 173

మ. అనుచున్ రోషపరీతచిత్తుఁడయి, రక్తాక్షుల్ వెలిం గ్రక్కఁగా
ననలంబున్ బుసకొట్టు సర్పమనఁగా నాసీత, వీక్షించుచున్
దన రాకాసులఁ గాంచి యీధరణిజాతన్నన్నుఁ జేపట్టఁగా
బని బూనుండనె సామ దాన చతురోపాయంబులం దోడనే 174

రావణు డ-(దైన్యమాలిని) మందోదరి

ఉ. మించిన కోపతాపముల మేన్ విదళించుచు రావణుండు గాం
ద్రించుచు వ్యాఘ్రురీతి నదరించుచుసీతను మాటిమాటికిన్
గాంచుచు రాక్షసీజనముఁ గాలము మీఅక, సీత, తన్ను, మో
హించెడి చొప్పు నేపగిది నేని, యెనర్పఁగ నాన తిచ్చెడిన్ 175

ఆ.వె.కామమోహమయుని గాంద్రించు తనభర్తఁ
గాంచి ధాన్యమాలి కడపటి సతి
తన్ను ఁగూడి సుఖము దనివొందఁ బొందఁగా
వేడె నాతఁడు పశమింప ఁబ్రేమమీఱ 176

తే.గీ.సకలరాక్షసరాజా? ఓ చక్రవర్తి
మానుషాంగన నీకేల? మహితరాజ్య
వైభవ మనుభవింప నీ మనుజభామ
బ్రహ్మ లిఖియింప లేదు నీ భార్యగాగ 177

తే.గీ.తన్ను వరియింపఁ జాలని తన్వి పొందు
సుఖమొసంగునె! దేహంబు స్రుక్కుఁ గాని
ఇచ్ఛలదాని నేనుండ స్వేచ్ఛతోడ
ననుభవింపుము సుఖముల ననురాజా? 178

చం. తన సతి ధాన్యమాలి నుడి దైత్యకులాధిపుఁ డాలకించి, నీ
తనువిడి, దద్దరిల్ల వను ధాష్టలి భీకరపాదఘట్టనన్

జనియే, నిజాశ్రితాంగనలు జవ్వనులౌ సురనాగదేవతా
వనితలు, వండిమాగధులు భార్యలు, రా నిజసౌధరాజికిన్ 179

సీతఁ-రాక్షసస్త్రీలు

ఉ. రావణుఁ డాగతిన్ వెడల రాక్షసభామలు భీతరూప లా
దేవిని ముట్టడించుచుఁ బదేపది పల్కి-రి ఘోరవాక్కులన్
దేవవిరోధి రాజ్యరమ దివ్యకులంబుఁ బరాక్రమ బులన్
ధీ విభవంబునున్ వినుత తేజము నాయమకిచ్చపుట్టగన్ 180

చం. అతఁడు పులస్త్యవంశజుఁడు నల్ల ప్రజాపతి కోవవాఁడు గా
అతఁడు ఘనుండు విశ్రవసు నాత్మజుఁడున్ విజయుండు సర్వదా
అతఁడు మహాబలుం డరిభయంకరుఁడున్ దశకంఠుఁడుంగదా
వరలదగుంగదా యతని భార్యగ సంతతసౌఖ్యసిద్ధికై 181

తే.గీ.ఏకజట యిట్లుపల్కెఁడి నెఱ్ఱకనుల
పిల్లికన్నులహరిజట పిల్లి గ్రుడ్ల
దిప్పుచు భయంబు గలుగ పృథ్వీజ డాసి
గట్టిగా పలికెడి దశ కంఠుఁగూర్చ 182

తే.గీ.ముప్పదియు మూడు కోటుల నొప్పు సురల
రాజుఁ గెల్చి కీర్తిని గన్న రాక్షసేంద్రుఁ
దనకుఁ దానిన్ను వలచిన దానవేకు
భార్యగ సకలసుఖముల నుడయవేల? 183

ద్వి. అను నామె తోడుగా, నన జూనె ప్రభుస
ఘనకోపమూ ర్తియైచని సీతకడకు 184

ఉ. ఏల నిరాకరింతువహ యింతిరొ? భర్తగ,రావణేకు నీ
వేల తిరస్క-రించె మహీస్థలియంచసమానశౌర్య ని
న్నేలఁదలంచెగా, సవతు లెల్లరు మిన్నగఁ జూచురీ గా
జూలఫరించి త్రావి మధువున్ సుఖమొందుము ర్భవై సదా 185

ఉ. ఆ దరహాసచంద్రికల నా సురనాథుని ప్రేమగొన్నయం
దోదరిఁ గూడవీడుచుఁ గడున్ నిను ప్రేముడిఁబొందువాఁడు వే
లాదిగ స్త్రీజనంబుగల యాతిపురంబుఁ ద్యజించి కూడ నీ
పాదము లాశ్రయించి మను వాఁడసురాగ్రణి గూడు భార్యవై 186

గీ. నాగగంధర్వదానవుల్ రాగ నతికి
నెవఁడు నిర్జించెనో వాఁడె యిపుడు, ప్రేమ
నాశ్రయించెడి నిన్ను, నీ పతని కేల
భార్యగా నుండనొల్లవు పాడుదాన! 187

గీ. రావణుఁడు మహోత్ముఁడు సరలముఁగలాఁడు
సర్వసంపత్కరుండు రాక్షసవిభుండు
నీ పతని భార్యవై యుండ నీసడింపఁ
దలఁతె యధమబుద్ధినిఁ గాల ఁదన్ని సిరిని 188

ఆ. అనుచు వికట బల్కి సంత దుర్ముఖి వచ్చి
సీత కంత హితము నెప్పఁ గడఁగె
ప్రీతి భయముఁ గొలుపు విధముగ నామెకు
దానవేశుఘనతఁ బూని పలికె 189

చం. ఎవనిభయంబుచే రవియు నెప్పుడు వేడి తపింపఁజేయఁడో
ఎవని భయంబుచే ననిలుఁ డెప్డు ప్రచండ గతిం జరింపఁడో
ఎవని భయంబునన్ వరుణుఁడిచ్చు సమృద్ధిగ మాత్రమే జలం
బెవని భయంబుచే తరువు లిచ్ఛాదవున్ సుమవృష్టి నెవ్వడీ
భువి నగు రాజరాజతని ఁబొందఁగ భార్యగ సంశయింతువే 190

గీ. చెప్పితిమిగా యథార్థంబు సీతఃనీకు
దేవిఁ మామాటవినుము సందేహమేలఁ
వేరు గతినెంతువేని జీ వింప వీపు
చిఱునగవుసీతఁ మామాటఁ జెవినిఁ బెట్టు 191

ఉ. అంతిపురంబు నందు సుఖమందగ శయ్యగలట్టిచోట, దే
వాఁకుఁడుంచ నెంచు నిను నందులకేల నసుగ్రహింపవో

యింతగ రాముమీఁద మనసేలనెఁ మానవుభార్యగాఁ దలం
పంతయు వీడుమింక గన వాతని మూర్తినిగూడ నీ వికన్ 192

గే. మూఁడు లోకాలగల సిరిఁ గూడియున్న
రావణేశ్వరు భార్యవై, రమణి!, వసుధ
సర్వసుఖముల విహరింపఁ జాలవొక్కొ-
వినుము మామాటఁ బెడచెవిఁ బెట్టవలదు 193

గీ. మహితమంగళరూపిణీ మానుషివయి
మనుజు, వాంఛితార్థంబులఁ గనఁగ లేని
రాజ్యహీనుని కోరెదో రావణుండు
వేఁడుచున్నను సుంతేని వినవదేల? 194

గీ. అనుచు నటనున్న రాక్షస వనితలెల్ల
భీకరాకృతి బెదిరించి భీతిఁ గొల్పి
చెప్పు మాటల నన్నించి సీత వినుచుఁ
గనులఁ దడిబెట్టి మాట్లాడఁ గడఁగెనంత 195

సీత మాట్లాడుట

గీ. లోకవిద్విష్టకార్యంబు నాకు చెప్పి
నారలె యొకటిగాఁ జేరి మీరలెల్ల
పాపమిటులాడ, గా వెరఁవదో? మనంబు
పాపపుంబని చేయు భావంబు లేదు 196

తే.గీ. మీర లందఱు నేకమై క్రమింగఁదలఁతు
రేని, నను క్రమింగివేయుఁడు కానిపనికిఁ
బూనవొల్ల నా రాముఁడు దీనుఁడె యగు
రాజ్య హీనుండె యగుఁ గాని రాము వీడ 197

తే. దైత్యభార్యగ, నరనారి తగదు తగదు
రాముపీడను ఛాయమ్మ రవినిగూడి
యెటులనుండునొ నేఁగూడ నటుల నుండు
నా కధికుఁ డాతఁడేయని నమ్మియుంటి 198

ఆ.వె. వేయికండ్లవాని వేల్పులజేఁనిని
గూడియుండు శచిగ గూడియుందు
రాము నాదుభర్త రాజీవలోచను
దీనుఁ డైన రాజ్య హీనుఁడైన

మాలిక

గీ. గ్రుడ్డివాని భర్తగ తండ్రి కూర్చియుండ
నా చ్యవనమహర్షి ని సుకన్యకొలుచుగతిఁ
పలుపు రిల్లాండ్ర గూడుచు జలిసొసంగు
శశిని గూడిన రోహిణీ చారువదన
వోలె నా రాము రఘురాము పొందు దాన
నడవి యందున్న, నేమిఁ యతఁడె ఘనుఁడు
రాఘవుని వీడనొల్ల దీ రామ వినుఁడు
చావు దరినున్నదని విని సత్యవంతు
పతిగఁ గైకొని సావిత్రి వరలినట్లు
యోగి కపిలుని శ్రీమతి రాగమూని
సేవఁ జేసిన గతి రాము సేవ నుందు
ఆ యగస్త్యు దరిద్రుని యవనినాథు
పుత్రియయ్యు లోపాముద్ర పూర్ణభక్తి
నతని వీడకుండినగతి నా రఘువరు
వీడఁబోవను రావణు నీడఁ బోను
ఆ వసిష్ఠశాపంబున నసురుఁడైన
భర్త, సౌధామ వీడని భార్యవోలె
నడవి యందున్న నేమిఁ నా యనఘు రాము
వీడనొల్లను, రావణు వాడఁ జేర
రాజ్యరమ జూదమందోడి రమణిఁగూడి
యడవి దిరుగాడు నలు, విగతాంబరు, సతి
మున్ను దమయంతి యిడుముల నెన్నో గాంచి
పతినిఁ గనినట్లు, నేను నా పతిని రాము
ధర్మవీరునిఁ జేరెద ధైర్యమొల్ల

గీ. ఆ కుసుమముల బెదిరింపు లన్ని వినుచు
శింశుపావృక్షమందు వసించి యున్న
హనుమ, సీతాసమాధాన మంత వినుచు
సర్వమును జూచుచుండెఁబ్రశాంతవృత్తి 201

రాక్షస స్త్రీలవిజృంభణము

ఉ. కాని నిశాచరీభయద కాంతలు భీకరమూర్తులై సమా
ధానము విన్నయంత వెస ధాత్రిజఁ జూచుచుఁజుట్టిముట్టి కో
పానలరక్తనేత్రలయి హస్తములంగొని గండ్రగొడ్డలుల్
జానకి పైఁ బయింబడుచుఁ జంపెదమంచనినార లెల్లరున్ 202

ద్వి. తగదీమె భార్యగా దైత్యనాథునకు
వగలేక జంపఁగాఁ దగినదే యనుచు 203

ద్వి. విలయకాండవమూని విఱ్ఱి వీగుచును
గలయఁ ద్రొక్కుచు గానఁ బలుకాడు వారి 204

ద్వి. నడుమ నుండిన సీత వడివడిఁ జేరె
కడుఁదరి శింశుపా కాండంబు కడకు 205

ఆ.వె.కనుల నిండు నీరు కమలాక్షి తుఁడుచుచు
శింశుపాద్రుమంబుఁ జేరి నిలిచె
నటనె కాఱునున్న హనుమంతుఁ డిదియెల్ల
గనుచునుండె గిన్క గనుచు హృదిని 206

తే.గీ.మరల దైత్యకురూపలు ధరణిజ చరి
వచ్చి చుట్టుముట్టుచు భీతి వడిన యామెఁ
గాంచి పలికిరి తొలిరీతిఁ గాగ నంత
వినరయనురక్కసి నయాన వినుతిఁ బలుకు 207

తే.గీ.భర్తమెఱఁగల స్నేహంబు పరమభక్తి
చెల్లడించితి వీవిటు విశద మయ్యె

కాని యేదేని మిక్కుటమైన కొలఁది
వ్యసన హేతువె యగు సుమ్మి వనజనేత్ర 208

ఉ. సీతరొ? నీవు మానవులు చెప్పు పతివ్రతధర్మమెల్ల వి
ఖ్యాతిగఁ జూపినావు ముద మందితి నంతియ చాలు నింక సం
ప్రీతిని నానుడిన్ జెవినిఁ బెట్టుము నీ హితురాల సుంతయుం.
జాతముగాదు ధర్మము రవంతయు దోషము లేదు నీ కిలన్ 209

ఉ. రాక్షసభర్తయై తనరు రావణు భర్తగ నింక గొమ్మ సం
రక్షణ మూనఁగాఁదగుఁ బరాక్రమవంతుఁడు రూపవంతుఁడున్
దక్షిణుఁడైన వాఁడుఁగడుఁ ద్యాగము శీలముగాఁగలాఁడు నీ
వక్షయసౌఖ్యసంపదల నందగ రావణు నాశ్రయింపుమీ 210

తే.గీ.అంగరాగంబులన్ బూని యతివమిన్న
దివ్యభూషల దాల్చి వై దేహి: కునుము
మనుజు రాముని విడనాడి మహితమూర్తి
రావణేశుని భార్యవై రాణిఁ గనుము 211

ఉ. ఇంతటినుంచి సర్వజగదీశ్వరివౌచు మనంగ నొప్పు నే
పంతము దైత్యులెల్లరును పెద్దలు పిన్నలు పూజ సల్పుచున్
గాంతరో:యగ్ని దేవునకు గాంతగ స్వాహ చెలంగునట్లు దే
వాంతకు గొల్వుమీ శచి సురాధిపు చెంత వసింపు రీతిగా 212

తే.గీ.వీడు మిక రాముఁ గృపణుని వీడు మింత
వాడు గతజీవి, రావణువైరి యగుచు
నింపుగా నాహితంబు జాటింపవేని
యిప్పుడే మేము నిన్ను భక్షింతు మబల! 213

తే,గీ.వికట యను నామె పిడికిలి బిగియఁబట్టి
సీతపై దూకి గర్జించి చెప్పఁగడఁగె
నోర్చతే మిక నిన్ను నీ వొప్పుకొనమి:
నీదుమేలును గోరియే నే వచింతు 214

తే.గీ.జలధి దాటించి తెచ్చె రాక్షసవిభుండు
సంద్రమును దాట, నరునకు సాధ్యమగునె?
పరులు చొరబడలేనట్టి పురమునందు
సంతిపురమున నుంటి వయ్యది యెఱుంగు 215

తే.గీ.దైత్యరాజింట, దాచిన దాని నిన్ను
మేము కాపల గాయఁగా మెలగు నిన్ను
సురవిభునకైన నఁ గొనిపోవఁ దరముగాదు
వినుము మామాట శుభమెంచి యనెడి మాట 216

తే.గీ.ఇటుల కన్నీరుఁ గార్చెద వేల చెపుమ
దుఃఖమును వీడు సుఖమునం దుండఁగలవు
యౌవనము సఫలంబయె సౌఖ్యంబుఁ గనుము
యౌవన మనిత్యమైపోవు ననియె ఱుంగు 217

తే.గీ.పర్వతోపవనంబులఁ బ్రమదమొందఁ
జూలదోఁటల విహరింపు పూవుఁబోడి
రాక్షసేశ్వరుకవ విహారంబు సలిపి
సుందరీ! సర్వసుఖములఁ బొందుమింక 218

ఆ.వె.ఏడువేలమంది యింపైన స్త్రీ లెప్డు
నిన్నుఁ గొల్చువారు నీరజాక్షి
ప్రభుఁడు రాక్షసేంద్రు భార్యగా రాణింప
విభవ మందగలవు విహితరీతి 219

ఆ.వె.నామమాట వినవొ నలినాయతాక్షిరొ
నీదుగుండె, పీకి నే దినెదను
చావొ సుఖమొ యేదొ సకలవిధంబులఁ
బలుకఁబడుగును వచ్చె తరుణి మిమ్మిదె 220

తే.గీ.అంత చండోదరి యనెడి యామె కూల
మూని చేసె ప్రభుని కోపమార్చికయయి
బలికె, నీవె రావణుపాలఁ బడినదాదిఁ
గాంచినకొలందిఁ, తినుకోర్కి గలుగుచుండె 221

తే.గీ. ఈమెఁ జంపి హృదయమాంస మెల్లఁ దినఁగఁ
దలను బ్రేగుల దిన మదిఁ దలఁపు గలదు
మెఱఁ బిసికి చంపి మానుషి విడిచె భువిన
టంచు జెనికిఁజెప్పగా సతఁడు తినఁగ 222

తే.గీ. నాజ్ఞ నిడునంచు మన మెల్లర మంత నీమె
తినఁగవచ్చు నటంచని తెలిపె బ్రభుస
ఖండములుగాఁగఁజేయుడీ కాంత నిపుడె
తగవు రాకుండ సమముగా తమిని దినఁగ 223

తే.గీ. తేనెయును మద్యమును దెండు వానిఁగలిపి
తృప్తి తీరగ భుజియించి త్రేన్చవచ్చు
ననుచుఁ బలికె యజాముఖి యసుర యొకతె
అదె తగునని శూర్పణఖయు నాడెనంత 224

తే.గీ. ఈమెమాంసమ్ము దిని మద్య మపుడె త్రాగి
శోకనాశన మౌగతి శోభతోడ
నృత్యము నికుంభిలాదేవి నెంచి చేయఁ
దగు ననుచు శూర్పణఖయు మోదంబుఁ దెలిపె 225

ఉ. ఈమెయిఁ బల్కు నయ్యసుర లెల్లరమాటల వించు భీతిమై
భూమిజ ధైర్యమున్ విడిచి పొక్కుచు, మానుషి దైత్యభార్యగా
నేమనియెంచు, మీరిపుడె యీనరమూర్తి భుజింపవచ్చునే
భూమిని వీడినన్ సరియె పొందను భార్యగ రాక్షసాధిపున్ 226

తే.గీ. తినఁదలంచిన, నను జంపి తినుడు మీరు
చచ్చుభీతిని నేను రాక్షసు వరింప
దైత్యపతిభార్యనై మన దలఁపఁబోను
వీడనొల్లను నా రాము వీడ నెపుడు 227

తే.గీ. అనుచు శింశుపాతరుశాఖ నది యెక్కి
శోకమయమూర్తి దీనయై క్షోభఁ గనుచు

స్వీయనాథుని రాముని జిత్తమందు
నిలిపి మననంబు సేయుచు నిలిచియుండె 228

సీత-ఉరిదీసుకొను యత్నము

ఆ.వె.అయిననేమి సీత యాదుఃఖవారిధిఁ
దరణ మొందలేకఁ దనువు వణఁకఁ
బుడమిఁ బడియ లేచి ముఖము తెల్లఁబడఁగ
దైత్యవనితల గను ధైర్యము విడి 229

ఆ.వె.చావఁబలఁచి యేడ్చు జానకీసతి యంత
శోకజలధి దాఁటు చొప్పుఁ గనక
రామరామ యనియు లక్ష్మణా యనియును
గొంతునెత్తి యేడ్చి క్రుంగిపోవు 230

తే.గీ.పిఱుదు లంటుచు వ్రేలాడు పెన్నెఱి జడఁ
గనుచు నవరించుకొంచు నా కమలనేత్ర
కనుగొనలనుండి నీటిని గార్చుచుండి
కడుపు కడవగ నేడ్చు బిగ్గరగ నామె 231

ద్వి. నారాము నానాథు నలినాయతాక్షుఁ
జేరఁగా నెనాకా జీవంబుతోడ 232

ద్వి. ఏనాడు జూతునో ఇందీవరాక్షుఁ
గానఁగాఁగలవారె కడు ధన్యులుగద 233

ద్వి. పెడితాత్మ మృగరాజ విక్రమతేజు
ముదముతో గననోచు పుణ్యంబు లేదా 234

ద్వి. ఏ జన్మమున గలయెట్టి పాపంబో
యీ జన్మమందు నన్నిరీతిఁ జేసె 235

ద్వి. రాక్షసక్రూరుల రక్షణనుండి
వీక్షించనెట్లగు వీరరాఘవుని 236

ద్వి. ఏవిధి మరణంబు నే నెంచఁగలను
జీవితేశుఁడు పతి నెలవు లేకుంక 237

ద్వి. పతియాజ్ఞ లేక, నే ప్రాణంబు విడుట
సతి ధర్మమగునొక్కొ, చావగా దలఁప 238

ద్వి. నరజన్మమెత్తుట, పరవశమగుట
భరియింపఁజాలని పరమదుఃఖంబు 239

తే.గీ.బ్రదికియుండిన ఫలమేమిఁ రాముఁ గనక
రాదుగా చావుగూడఁ దలంచు సంత
భగవదిచ్ఛయె యదిగూడ ప్రకృతియంచు
మరణ మొందంగఁజాల రెవ్వరును స్వేచ్ఛ 240

ఆ.వె.చెట్టుకొమ్మపట్టు చేజారిపడి భూమి
పొరలుచుండి యేడ్చు పొక్కిపొక్కి
ధరజేజాల యంత తల్లియొడిని జేరి
వ్యధనుబొందు కర్మవిధిఁ దలంచి 241

ఉ. రాముఁడు లేనికాలమున రాక్షసుఁ డీకఁడు కామరూపుఁడై
యీమహిఁ జేర్చె నన్ను గడు నేడ్చెడిదానను బల్మిఁబట్టినే
నా మహితాత్ముఁ గాన కిటు లార్తిని గుందుచు నుండజాల,నే
నేమి యొనర్చుదాన గతి యేమియుఁ దోచదు కర్మమెట్టిదో 242

ఆ.వె.పదియు నాల్గువేలు బలియులౌ వెలుకాండ్ర
నొకడె పోరి జంపి యున్న రాముఁ
బాసి, యార్తిబడియు బ్రదుకగా ఫలమేమిఁ
సొమ్మదేలఁ భూషణమ్ములేల. 243

ద్వి. అతిఘోరవాక్కుల నసురు లాడంగ
బ్రదుకేల ప్రాణాల దాయుట మేలు 244

ఉ. ఇంతటి ఘోరదుఃఖమును నే వెగఁబ్రింగి నజీవనౌచు నే,
చింతలుచుంటి నా హృదయసీమ శిలామయమాఁ:నరింపదే

వింతగదా! జరామరణభీతి యొకింతయులేమి నిత్యమా!
యెంతగఁ బ్రాణరక్షణము నే వహియించితి రాముఁ
బాసియున్ 245

తే.గీ.సాగరాంతంబు వసుధకు చక్రవర్తి
యైన రాముఁ బ్రియంవదు నాత్మసఖుని
బాసి, జీవితార్థము సుఖప్రాప్తికొఱకు
పెనగులాడఁగనేల యీ పృథ్వి బ్రదికి 246

ఉ. భంగులుగాగఁ గోసినను, గాయముఁ గోయుడు ముక్క-
ముక్కలన్
జెండిన జెండు డీతనుపు శీఘ్రముగా తినివేయు డింకనే
నుండఁ దలంప ప్రాణముల నోర్వఁగఁజాల వియోగమింక రా
ముండు ప్రియుండు, నావిభుఁడు నమోఘబలుండగు వాని
బొందమిన్ 247

ఆ.వె.తాఁక నొల్ల, దాఁక దైత్యేశు రావణు
నెడమకాలిచేతనేని వినుఁడు
ఎటుగఁజేసిన సరి యేదేనిఁ జేయుడు
మీర లిపుడు నన్ను మేరమీరి 248

ఉ. పూని వధింప రావణుని బూరుషసింహుఁడు రాఁ డుగా, జన
స్థానమునన్ వధించెగద దైత్యుల వేలకొలందిగాగ మున్
దానవనాథుఁ డల్పుఁడుగదా రఘునందనుతోడఁబోరఁగా
దీనజనావనుండయిన ఫేరుఁడు నన్నికఁ బ్రోవ రాడొకో 249

ద్వి. కాన వివాధుని గడతేర్చియున్న
నా నాథుఁ డిపు డేలఁ బూనకు రక్ష! 250

ఉ. లంకసముద్రమధ్యమున రాజిలుచుండుట రాకకష్టమా!
జంకొక యింతలేని రఘుచంద్రుని బాణపరంపరాగతిన్
బింకముతోడ నడ్డగల వీరు, దెవం డిల లేఁడుగా,ననున్
జంకను బెట్టికొంచుఁగొనఁ జాలుగా దృఢవిక్రముండుగా 251

మ. తనభార్యన్ హరియించి రావణుఁడు దైత్యాధీశు డీ లంకలో
నునిచెన్, దీని సహించి యూరకొనునే యుర్వీశుఁడౌ రాఘవుం
డనిలో వీని దహింప జేయకయె, రా నాలస్యమేలయ్యె నో!
వినలేదో, యిట నున్నవా ర్త యెవరీ విద్రోహముంజెప్పరే 252

గీ. అకట! జంపె జటాయువు నసురుఁ డపుడె
నన్ను హరియించె రావణుం డన్న నిజము
దెలుపఁగాఁగలవానిని, దెలియడొక్కొ
రామలక్ష్మణు లెఱిగిన రాకపోరు 253

చం. జలనిధి నింకసేయగల శక్తము లస్త్రములున్నరాముఁడే
యిలఁగుపితుండెయైననెడ నీ యసురాలయ మంత పీన్గుపెం
టలు గల వల్లకాడగు క్షణంబున, దైత్యులనెల్ల వారలన్
విలయ మొనర్చు, రావణుని వీటిని, నేఁగలవా ర్తవిన్నచో 254

ఉ. నేనిట నుండుటన్ వినుట నే యసురాంగన లెల్ల వారలున్
బీనుఁగులై న భ ర్తలనె వే గను వారలు దుఃఖితాత్మలై
నేనిపు డేడ్చుచున్నగతి నే, విలపింపవె రాక్షసీతతుల్
కానరె భ ర్తృకాయముల గ్రద్దలు వే, దినుచుండ లంకలో 255

గీ. కానఁగలదాన లంక శ్మశానమగుట
మీర లిపుడు దుర్మార్గులై మీరియుంట
లంకఁగల దైత్యులెల్లరు లయము గాంత్రు
పావనంబగు లంక మీపాప ముడిగి 256

తే.గీ.రావణుఁడు చచ్చు మేటులౌ రాక్షసాళి
మడియు, నీలంక యెల్ల దుమ్మగును గాదె
చీకటులు గ్రమ్మి రోదన చెవుల బడెడి
యెపుడొ రక్తాంతలోచనుం డిటకు రాగ 257

ఉ. క్రూరుఁడు రావణుండు నను గూల్పఁదలంచిన కాల మింతలో
దీరును, మంచిచెడ్డలగతిన్ గమనింపని సాహసుల్ నిశా

చారులు మాంసహారులు వెసన్ ననుఁ జంపిన జంపువారు,నే
వీరునిభార్యనై యటుల భీరువు కత్తికిఁ జిక్కి చత్తునా? 258

తే.గీ,గడువు రెండునెలలుగూడఁ గడువనుండె
వరలఁ భ్రాతరాశార్థమా సురవిభుండు
నన్నుఁ జంపించి శిక్షింప నున్నవాఁడు
జీవితేశుని గనలేనొ జీవముండ 259

చం. కటికట! జీవితేశు విడి కాయముతోడ సజీవఁగాగ, నుం
డుట సహియింపజాలను గడుంభరమాయెనుజన్మ,లేరె యి
ప్పటివిష మీయ నెవ్వరును చావును గోరుచుమ్మిగనెంచినన్
ఎటులర శౌర్యశాలి, రఘువర్యుఁ డెటుంగఁడొ
నాయుపాయమేన్ 260

గీ. కాక దివ్యసుందరమూర్తి కాన నెల్ల
వెపుకి ననుగాన లేమిని విసిగివిసిగి
ప్రాణముల జారవిడిచె నా రాఘవుండు?
లేనిమొన రాచొక్కో, ననుఁ గాన నిటకు 261

ఆ.వె.నన్ను గానలేక నలినాయతాక్షుఁడు
స్వర్గమేగ నటుల చారు, మునులు
గరుడ దేవ సిద్ధ గంధర్వులెల్లరుఁ
గూడ ధన్యతమయి జూడ రాము 262

గీ. అటుగగాక రాజ్యస్థుఁడై అడవియందె
ధర్మకాముఁడై వైరాగ్యధర్మనిరతి
ను డిరో, పరమాత్మఁడై యుండియుండు
రానిమి త్తంబు వారలు రానికలమొ 263

వ్వె. ఏడవాఁడు గనినంత యెడదఁ ద్రేమంబు
విడిపోవునో యేమొ విహితులమధ్య 264

వ్వె. వరరామునిచటువంటి నాథుకొఁకాఁడు
పరులమేలు మనుమవాఁడను గాఁడు 265

ద్వి. ప్రీతిఁగల్గిన వారి ప్రేమించువాడె
ఆత డెన్నడు వీడ డట్టి వారలను 266

ద్వి. ఆడుదాని నిటుల నగచాట్లఁ బడుచు
తోడునీడయు లేక దుఃఖించుచుండ 267

ద్వి. విడనాడ డెప్పుడు వీరరాముండు
తడవునేయక వచ్చుఁ దన్వి, నన్నావ 268

మ. మును నేఁ జేసిన పాపదుష్కలితమా మూర్తీభవించెంగదా
యెనలేకుండిన కష్టసంతతులు, నా యీజీవితంబందు,దా
దనబ్రాప్తించినదో యిటుల్ పుటుకనే దౌర్భాగ్యమేనాకు,లే
క.నరేశుం డరిసూదనుం డతులుడున్ గంజాక్షుడే, రా
డహో! 269

ద్వి. నారాము జలజాక్షు నాప్రియంవదుని
వీరాధివీరుని విడియుండి బ్రదుక 270

ద్వి. మునివృత్తి ఫలమూల భోజనంబునను
వని వీడినారలో వారిశస్త్రముల 271

ద్వి. అరిరావణుండంత నా నిరాయుధులఁ
బరిమార్చియుండెనా వారల వనిని 272

ద్వి. కాల మీరీతిగా గడుచుచునుండ
నేల సజీవనై యిలయందునుందు 273

ద్వి. ప్రియమప్రియమనెడి భేదంబు లేక
భయమును విడనాడి బ్రతికెడి మునులు 274

ద్వి. ఆమహాత్ము లనములాజితాత్మకులె
యీమహి ధన్యులై యిక్కట్లు బడరు 275

ద్వి. పొందరు సుఖదుఃఖముల నెప్పుడేని
గుందరుగా నెద్ది గోలుపోయినను 276

ద్వి. ప్రియము సుఖంబు, నప్రియము దుఃఖంబు
మయములు నటుగ సామాన్యులకగునొ 277

ద్వి. ఏఁబ్రియు రాముని నెడబాసి మనెడి
యీ బ్రదుకేల లయించుట మేలు 278

గీ. అనుచు రాక్షసేశునిపొందుఁ గనుటకంటె
మరణమే మేలుగా నెంచు ధరణిజాత
పల్కు లాలించి రాక్షసవనిత లపుడె
కుపితలై రాజునకు దెల్పిరిగోరి జనిరి 279

త్రిజట స్వప్నము

తే.గీ.కొంద ఱటుల నేగగ, మఱికొంద అంత
సీతదరి జేరి మామూలు రీతిగాగ
పరుషవాక్యంబులాడిరి బ్రదుకు సున్న
యంచు మాంసంబు భక్షింతుమంచు వారు 280

ఉ. ఇంతట మేల్కొనెం ద్రిజట, యెంతయొ తత్తరపాటుతోడ నీ
కాంతను గూర్చి యొక్క కల గంటిని పోవల దామెజోలి కం
చెంతయొ భీతిమై పలికె నీమెను భక్షణ సేయరాదు, దై
త్యాంతము జూడఁగాఁగలదు తథ్యము నా కల దెల్పె సత్యమున్ 281

ఆ.వె.తెల్ల వారువేళ తేటతెల్లముగాఁగఁ
గన్న కలలు త్వరితగతిని జరుగు
రాముజయ మసుర పరాజయంబుఁగూడ
దెలుపుచున్నది కలతీరు వినుఁడు 282

చం. జనకునిపుత్రి కోసలవిశాంపతికిన్ స్నుష పూత సీత, యీ
వనితను, క్రమింగజోవకుఁడు పల్కఁగరాదిక జెడ్డమాటలన్
నను దిను డామెకుంబదులు, నా నుడి నాలనసేయఁగాఁదగున్
ఏను డిక స్వప్నమెల్ల వినిపించెద, సీత శుభంబె గాంచెడిన్ 283

ఆ.వె.అని ముదుసలి త్రిజట యారాక్షసస్త్రీలఁ
గాంచి బలుక, నామె గన్న కలను
దెలుపఁగోరవారు త్రిజట చెప్పఁగడంగెఁ
దోటివారితోడఁ దొట్రుపడుచు 284

చం, అది యొక రమ్యమౌ శిబిక హంసలు వేయిటిబూన్చియున్న దా
మద గజ దంత నిర్మితము మాన్యుఁడు రాముఁడు లక్ష్మణాన్వితుం
డది వినువీథి రాగ ధవళాంబరమాల్యములన్ ధరించి యా
యుదధిని దాటి లంక కిట కొప్పుగ వచ్చెనుఁడుండి దానిపై 285

గీ. అపుడె స్వప్నమందుననె, సీతమ్మఁ గంటి
నబ్ధిమధ్యంబున గల శ్వేతాద్రిపైన
శుక్ల వస్త్రావృత మహాశోభ దనరి
ప్రభ రవిని గూడుగతిఁ జేరె రాము నీమె 286

శా, కంటిన్ నాలుగుచంతముల్ గల మహాకంఠీరవారూఢుఁడై
జంటన్ రాముఁడు లక్ష్మణుండు పురిలో సంచారముం జేయుచో
వెంటం దోడ్కొనిపోయె జానకిని, బృథ్వీజాతతో వారల
న్నింటన్ శ్వేత నగాగ్రమం దిభముపై నేఁ గంటి
స్వప్నంబునన్ 287

గీ. ఇభముపై వెనిమిటితోడ నెక్కి వరలు
చుండి దిగ్గున లేచి యా కొండనున్న
చంద్రసూర్యులఁ బట్ట హస్తములఁ జాచు
కమలలోచన సీతమ్మ గాననయ్యె 288

తే.గీ.రామలక్ష్మణు లాసీనులైన గజము
నీరజాక్షి సీతను గూడి నింగియందు
లంక, పైభాగమందున రాజిలంగఁ
గంటిఁ గలయందు, గంటి, రక్కసులు వినుఁడు 289

చం. ఎనిమిది తెల్లయెడ్లరథమెక్కి దివిన్ చరియించుచుండ లం
కను రఘురామలక్ష్మణుల గాంచితి. సత్యపరాక్రముండు తె

ల్లని వసనంబు దాల్చి సహా లక్ష్మణుఁడై గనుపించె స్వప్నమం
దున, శుభచిహ్న మియ్యదియు దోయజనేత్రకు సీత
కింతపై 290

ద్వి. అక్లిష్టకర్ముఁడౌ నా రామవిభుఁడు
లోకంబు లన్నింటి, లోఁగొనినట్లు 291

ద్వి. కనియుంటి నింకలో గలయంచు వినుఁడు
ఇన సద్భుతంబయ్యె. నాకుత్పన్నపరుని 292

ద్వి. పాలకడలి నీట పాయురాత్రిఁ గల
పాలవన్నెగజముఁ బాగుగ గంటి 293

ద్వి. దానిమూపున రామచాత్రీశు డుండె
వానియంకమునందు జానకి యుండె 294

ద్వి. రాగంబుతో సీత రాఘవుం డంతఁ
గౌఁగిలించినయట్లు కల యందుఁ గంటి 295

ద్వి. మఱియొక దృశ్యంబు మహితాద్భుతంబు
పరమపవిత్రుండు భద్రాసనమున 296

ద్వి. తూర్పుమొగంబున దోచుచునుండుఁ
గర్పూరహారతుల్ కరములఁ బట్టి 297

ద్వి. మునులును దేవకల్ కనిపించినారు
కొనితెచ్చి తీర్థాల వనముతో రాముఁ 298

ద్వి. నభిషేక మొనరించి రంతట వారు
శుభమూర్తి సీతమ్మ సొంపుగా నవట 299

ద్వి. చల్లని గంధంబు చక్కగా నలది
తెల్లచీరను దాల్చి తేజుతో వెలుఁగు 300

ద్వి. పూలను ధరియించి పూజ్యాగాగ
వీలగా వెలుగొందు శ్రీయన దోచి 301

ద్వి. వచ్చిన దేవతల్ బ్రహ్మతో గూడి
యచ్చపు భక్తిమై యాదాము మ్రొక్కి- 302

ద్వి. వెడలుట నే గంటి వేకునయందు
తడవుండ దీ కల తథ్యంబు గాగ 303

ద్వి. వేరొక్క దృశ్యంబు వేగనన్నైతి
శ్రీరామవిభు డంత శ్రీవిష్ణువగుచు 304

ద్వి. సహజరూపంబున సాక్షాత్కరించె
తహతహలాడుచు దమి గొల్వ మునులు 305

ద్వి. శ్రీశంఖచక్రాది చిహ్నసంయుతుని
శ్రీకుని దేవతల్ చేరి మ్రొక్కిడిరి 306

ద్వి. వైకుంఠవాసిని పరతత్త్వరూపు
లోకసమూహంబు లోనున్నవాని 307

ద్వి. శ్రీవత్సవక్షుని సింహాసనస్థు
నేవింప శ్రీ సదా శ్రీలిచ్చువాని 308

ద్వి. సర్వలోకేశుని సర్వకారకుని
సర్వకారణమూర్తి జగదేకవిభుని 309

ద్వి. పరమేశు గనుచు రంభాద్యప్సరసలు
వర నృత్య గానాల వరలిరి కంటి 310

ఉ. మానవనాథు లంతట విమానము పుష్పక మెక్కిపోయి రీ
జానకి గూడి యుత్తరదిశన్, పురుషోత్తము డౌరఘూద్వహున్
బూని రణంబునన్ గెలువ బోరుట వ్యర్థము దేవతాసురుల్
గాని మరెవ్వరేనియు, జగంబుల గెల్వగ నేర రాతనిన్ 311

ఉ. అంతియ కాదు రావణుని కంతయు, దోషము దెల్పు స్వప్నమున్
వింతగ గాంచియుంటి, మన వీరుడు గన్నెరుపూల దాల్చి మే
నంతయు నూనె బూసికొని యంతట తైలము ద్రావి తైపుమై
నుంతయు దెల్విలేకయె, వసుంధరపై బడె రక్తవస్త్రుడై 312

గీ. ముండనము గాగఁ తల దిరిపుక్రుఁ డంత
ఱుష్పకవిమానమున నుండి పుడమిఁ బడియె
కృష్ణవస్త్రంబులను దాల్చి క్రిందఁబడిన
దైత్యనాథుని స్త్రీ యొండు ధాత్రి నీడ్చు 3

ఆ. ఎఱ్ఱపూలమాల ఎఱ్ఱని గంధంబుఁ
దాల్చి రావణుండు ద్రావి మూసె
భ్రాంతచిత్తుఁ డగుచు చారుచుండుటఁ గంటి
ఖరము లూన్చియున్న యరద మెక్కి- 31

గీ. మరల గాడిదపై నెక్కి- మనవిభుండు
దక్షిణదిశ కరుగుచుండి దానినుండి
నేలపైఁ దలక్రిందుగాఁ గూలఁగంటి
విహ్వలత జెంది స్మృతి వీడి వెడలఁగంటి 311

గీ. భూమి పడి లేచి యమదిశ పోయిపోయి
పిచ్చి యెత్తినవానిగఁ ద్రేలుచుండి
నరకతుల్యంబు ఘోరతిమిరమయంబు
చున్నహా, మలపంకముఁ జొచ్చి దొర్లుచుండె 316

ఆ. బురద మేన, నెఱ్ఱిపుట్టంబు దాల్చిన
నలుపురంగు వనితఁ, గల,నొక ర్తు
త్రాడు మెడనుగట్టి దక్షిణదిశవైపు
నీడ్చుచుండె రావణేశు నంత 317

గీ. కుంభకర్ణుండు నిట్లుండఁ గూడఁగంటి
రాక్షసేంద్రుని సుతులు తై లాభిషేక
మానియుండుటఁ గంటిని యువిదలార!
అన్నియు నశుభచిహ్నలే యెన్నిచూడ 318

గీ. పండివాహనం బెక్కి- రావణుఁడు వెడలు
ఇంద్రజిత్తు పెన్మొసలపై నెక్కి-యుండె
కుంభకర్ణుండు నొంటెపై గూరుచుండె
ముప్పు రేగిరి దక్షిణముఖముగాఁగ 319

ఆ.వె. ఎఱుపుపూలచెండ్ల నెఱ్ఱని బట్టల
దాల్చి నూనె ద్రావి దైత్యతతులు
ఆడి పాడి లంకయందున దిరుగాడు
చుంటఁ గాంచియుంటి జుమ్మి కలను 320

చ. రమణీయంబగు లంకయెల్ల జలధిన్ రాలెన్‌గదా గుజ్జుమ్‌ల్
కమనీయంబగు ద్వారముల్, రథములున్ గంభీరమత్తేభముల్
సమతం జెందెను సింధుపుం గలిసి, రక్షశ్రీలు భస్మావశి
ష్టము లంకం దిరుగాడుచుండుటయు నే స్వప్నంబునం
గంటిగా 321

గీ. రావణుని రక్ష నుండిన లంక యెల్ల
వీర్యవంతుఁడు వానరవీరవరుఁడు
రాఘవునిదూత గాల్చుట రామలార
కంటిఁ గలయందుఁ, గంటిని కలను నిటుగ 322

గీ. రక్తవస్త్రంబులను దాల్చి రాక్షసాళి
కుంభకర్ణాది రాక్షసకూటమెల్ల
పేణగుంటలో బడి మున్ని వెలికి రారు
గాంచితినిఁ గల నీగతిఁ గాంతలార 323

ఉ. చూచితి శుక్ల మాల్యధరుఁ జూచితి తెల్లని వస్త్రధారునిన్
చూచితి నాల్గుదంతముల శుభ్రపుదేహముపై విభీషణున్
జూచితి మంత్రియుక్తుఁడయి శోభిలు వానిని సౌఖ్యగానముల్
జూచు విభీషణుండొకనిఁ జోద్యముగాఁ గల వాని
లంకలోన్ 324

చం. అవలికి బొందు మీర లిక అట్లొనరింపరయేని నాశమే
ధ్రువమగు మీకు, సీతయును దుఃఖసముద్రముదాటు నింక,రా
ఘవుఁ డరుదెంచు సీతఁగొనుఁ గంటిని రావణుఁ ద్రుంచివైచు నీ
యువిదను బాధపెట్ట మిము నొప్పుగనుంచదు వీనఁబోదుగా 325

ఉ. ప్రేయసి, తోడునీడగఁ జరింపగఁ గానక వచ్చె సీత, నా
ప్యాయముగాగఁ జూచుసతిఁ బార్థివసూనుఁడు గూచు సంతతో

జాయ యెచంద.గుంచ.నగ నబ్లోనరించినవారి నెల్లరన్
వాయగఁ జేయుబ్రాణములఁ బాకము నండిన దింక
వారికిన్ 326

ఉ. కావున నా హితంబు వినఁగాఁదగు, మీ రభయంబు వేడుడీ
చేవిని. నాదు స్వప్నమునఁ. దీరెడు చింత యొకింత యీమెకున్
నా విధి చేసి నిశ్చలముచంబున, మిమ్ము క్షమించు నీమె యా
భీవిభుఁడైన రాఘవుఁను దేవిని గూడి కృపామయుంతగున్ 327

చం. జనకనుపుత్రి సీక నతి సవ్వినయంతఁ గృపామయాత్మయౌ
కనునగు సద్గుణంబులనె, క్ష్మీసుతయం దవలక్షణంబులే
కనబచకుండె. నంగములఁ గాంచ.విపత్తిటు,హేతువేమొకో!
తను వొక యింత రంగుచెడె దాననజాములఁ బొందె
నీగతిన్ 328

గీ. రావణాసురసాశంబు రాముజయము
సీత. పతివెంట జనుటయు సిద్ధ మింక
అదిగో పద్మాక్షి యెడమ కన్నదురుచుండె
వామభుజమును దొడయుఁ గంపంబునొందె 329

గీ. చెట్టుకొమ్మను గూర్చుండి చెప్పుచుండె
ప్రమదముగఁ గూసి పింగళ పక్షిగూడ
గరుడపక్షియు, జుట్టును దిరిగి, శాఖఁ
జేరి, మధురనిస్వనమున జెప్పుచుండె 330

తే.గీ.రాముఁ డరుదెంచు జానకీరమణిగొనఁగ
ని న్ననెడిరీతిఁ బక్షుల నిస్వనంబు
మధురమై శుభసూచకమై దనర్చు
సీక సుఖియించు రాఘవుచెంతఁ జేరు 331

ద్వి. అనుమాటలాలించి యటఁగాయువారు
కునికిని విడనాడి జనకజ నంత 332

శుభ సూచకములు

తే.గీ.శింశుపావృక్షశాఖను చేతఁబట్టి
దైత్యహుంకారముల విని ధైర్యము విడి
దుఃఖశోకార్తయై, కడుఁ దొట్రుపడుచు
జీవితాశను విడనాడె సీత యంత 333

ఉ. పాయక ధర్మమార్గ ముపవాసము లూని పతివ్రతాగతిన్
కాయము డస్సిపోవ నిటు కష్టములం బడుచుంటి, రాముఁడే
మాయెనొ! లక్ష్మణుండు ననమానుఁడు నం దలపెట్టడేమొ? ఏ
లా యిటువంటి జన్మ మురిత్రాడయినన్ లభియింప దిచ్చటన్ 334

ఉ. రామ! సుమిత్రపట్టి! రఘురాముని గాంచిన కోసలాత్మజా!
యేమి తలంచుచుండిరొకొ యీ యబలన్ విడి, నేపతివ్రతన్
రాము ననువ్రతన్ నియమ రాజిఁ బ్రవర్తిలుచున్నదానగా,
నీమెయి ధర్మమార్గగతి నిష్ఫలమాయెను జూవె మేలుగా 335

ఉ. హారఘురామ! కోసలసుతా వరలక్ష్మణుఁడా సుమిత్ర యి
ట్లూరకయుండిరే విడిచి యుర్విసుతన్ నను మాయలేడికై
మారసమానుఁ బంపి యిటు మాయలమారికి జిక్కనేలరా యీ
క్రూరునిచెంత బాధఁ బడి కుందగనేలరా విధిప్రయుక్తమా? 336

గీ. రెండు మాసంబు లిక గడువుండె నాకు
గడువు గడిచినయంతనే విడువ డితఁడు
కండకండలుగాఁ గోయు గుఱికుకత్తి
నట్టి చావుకంటెను నాత్మహత్య మేలు 337

గీ. అనుపులను వీడుటయె, యాత్మ హత్యవలన
బ్రహ్మవిధియేమొ, యేమైన బ్రదుకఁజాల
రాఘవుని బాసి కనులార రాము గనక
బ్రదుకగానేల? బాములఁ బడయనేల? 338

గీ. అనుచు బొడవైన తనజడ నంటబట్టి
మెడకు బిగఁజుట్టి నురిబోసి విడఁగఁబలచెఁ

బ్రాణముల, నాత్మహత్యకుఁ బాపమయ్యుఁ
బూనఁదలపోసె సీత, యపూర్వగతిని 339

శా. హారామా! రఘునందనా! వనజనేత్రా! ధీర్ఘబాహుండ హా
హారామానుజ కోసలాత్మజ సుమి త్రాఁమిమ్మోఁజూడంగదా
హా, రామా! నిను వీడి యార్తిఁగను భార్యన్ గావ రావేలకో!
గారాబంబున నొక్కమాట పలుకంగా రావఁ నాకర్మమా! 340

తే.గీ.పుణ్యమో పాపమో యేది గణ్యమైనఁ
గానిఁ మన నిద్ర జాల, రాక్షసున కేను,
ద్రైత్యపతి కత్తిపే చావు తథ్యమగుట
నాత్మహత్యయె, తక్కువ యఘము కాదె 341

ఉ, వన్నెయు వాసియుం గనిన వంశమునన్ జనియించితేను, దీ
ర్ఘోన్నత బాహు రాఘవుని గూరిమిభార్యను, నాత్మహత్యనే
యెన్నగవచ్చె రామధరణీశున కియ్యది కీర్తిహేతువే
సన్నుతిగాంచునే యనుచు జానకి యేడ్చెడి నార్తయై కడున్ 342

గీ. అంత శుభసూచకంబుగ నదరసాగె
వామనేత్రంబు, వదకెను వామభుజము
ఎడమతొడగూడఁ గంపించె నెదుట నుండె
రాముడనురీతి నరసి యా లక్షణముల 343

గీ. ఇట్టి శుభచిహ్నములు మున్నె యెఱుకయౌట
జానకీదేవి,కనివాని సంతసిల్లె
ఆర్తి నెద వీడి రాఘవుఁ డండఁగాగ
వచ్చియుండిన గతి నొందె పరమముదము 344

ద్వి. దొండపండునుబోలు తోరంపుపెదవి
గండు మీనునుబోలు కనుగవ గలిగి 345

ద్వి. కలికింబవదన యీ చక్కని సీత
యళమునే గణియించు నారామపత్ని 346

ద్వి. నిండుచెండురు బోలు నెమ్మోము కాంతి
పండు వెన్నెల తీరు వరలు పల్వరుస 347

ద్వి. సకలాంగసుందర సర్వదేహంబు
వికసింప శాంతియై విశ్రాంతి బొంది 348

ద్వి. శ్రీరామశరణంబు శ్రీరామశరణు
నారామ రావయ్య నన్నుబ్రోవంగ 349

ద్వి. అని రామునన్నిధి యమరినరీతిఁ
గని; ఆత్మహత్యను బనివడి నిలిపె 350

హనుమంతుని స్వగతము

ద్వి. చెట్టుపై గూర్చుండి చెనఁటి రక్కసుల
కట్టడి నుడి విని కని సీతయార్తి 351

ద్వి. ఇదియెల్లఁ గనుచుండి యిప్పిత్తార్థంబు
మది నెంచినది లభ్య మాయె నటంచు 352

ద్వి. తనరాకఁ దెలుప నంతట సీత కెంచి
హనుమంతుఁ డాత్మ నయ్యదను దలఁచు 353

ద్వి. సూర్యోదయముగాక చుక్కలుండంగ
నార్యతో పలుకాడ నగునంచు నెంచి 354

కం. రాక్షసవనితలు విన నా
దీక్షయె చెడు తమవిభునకుఁ దెలుపరె వారల్
రక్షను ననుఁ బట్టగ నా
రాక్షసపతి యెంచు నాదు రాకయె విలయో 355

కం. వీరలు నిదురించెడితఱి
నారసి పలుకాడవలయు నా భూసుతతోన్
దీరుగ నను నమ్మునో లే
దో! రాక్షసమాయగఁ గనునేమో నన్నున్ 356

80 వసర్గ

కం. భాషింపగ, నే సంస్కృత
భాషను నమ్మక మొదవునె భయపడి నన్నున్
వేషము మార్చిన రాక్షస
దోషిగఁ జలపెట్టునేమొ? తొందర యేలా? 357

ఆ.వె.అదియు నిదియు నేల నామెతో మాటాడ
సహజ వాక్కు మధుర సరసగతిని
రాష్ట్రిభాషతోడనె రామయ్యకథ నెల్ల
వినఁగఁ బలుకఁదగును విహితరీతి 358

ఉ. చూచితి లంక రాక్షసులఁ జూచితి రాక్షసనాథు రావణున్
జూచితి వానిసేవిఁ గడుఁ జూచితి, జానకి రాఘవేశ్వరిన్
జూచితి, ఆమెపొందు వ్యధ జూచితి దైత్యులు పెట్టు కష్టముల్
జూచితి, శాంతి సీతఁ గన జూచెద నన్నెఱిగించియామెకున్ 359

ఆ.వె.ఇవుడు రామువార్త నే నెఱిగించియే
యూరడింపఁగొప్పు నుర్విసుతను
నటులఁ జేయకున్న నఘమె వాటిల్లును
నాగకుంద నాత్మహత్యఁ బూను 360

ద్వి. అని యెంచి మదిలోన హనుమంతుఁ డంత
తనరాక నెఱిగింప జనకజ కపుడు 361

ద్వి. చెట్టుపై గూర్చుండి చెనటిరక్కసుల
కిట్టడిమాటలు కఠినవర్తనము 362

ద్వి. మీన కని బయిరాడ జనకజతోడ
అనుపగు నదినుకై హనుమ చింతించె 363

ద్వి. నూర్వోపయముగాక మాక్ష్వ్యండంగ
నార్యతో మాటాడ నగునంచు నెంచె 364

ఆ.వె.నీల క్షేమవార్త చెవి వేసికొనకుంచ
మఱలిపోయి, యామె మాట, నేమి

చెపుదు రాఘవునకు క్షితితనూజ!
వార్త వినిన శాంతి వరలఁగలఁడు 365

తే.గీ.దితికులజులగు వీరికి దేవభాష
రాదు, నామాట విన,గాని రాముపత్ని
వానరుఁడు నేను సంస్కృతభాషఁ బలుక
నమ్మునే జానకీదేవి నమ్మలేదు 366

ఉ. మానవభాషయందె, నరుమాడ్కిని చెప్పినఁగూడ నమ్మునే
మానిని, నన్ను, రావణుఁడె మాఱుగ వేషము బూనివచ్చెనం
చానన మెత్తబోదు ననుఁ నాశయబోవము భీతి జెంది, రా
మా నను గావుమీ యనుచు మానక బిట్టుగ నేడ్చునేమొకో 367

ఆ.వె.త్రిజటస్వప్నము విని రేగంగ భయమంత
గాఢనిద్రవీరు గాంచినారు
సీత సవ్వడి వినఁ జెడి నిద్ర దైత్యులు
మేలుకొనరె! కార్యమే చెడుగద 368

ఆ.వె.సీతఁ గాయువారు చెరచెర వెడలరే
అసురపతికిఁ దెల్ప నంత దాను
తనదు వాడనున్న ననుఁబట్టి జూచఁడే
దానవేశుఁ డేమి బూనువాడొ? 369

తే.గీ.రాఘవునికథాలోలయై రాముపత్ని
భీతి విడనాడి సర్వంబు వినెడియంత
నమ్మకము గల్గు నాపైన వమ్ముగాదు
రామకార్యంబు పల్కెద లలితగతిని 370

ద్వి. ఇపుడె సమర్పింతు నిక్ష్వాకువరుని
విపులయథాస్పద విదిలవాక్కులను 371

గీ. అనుచు కొమ్మలమాటుగ నక్లి యుండి
మధురమగురీతి సాగించె మాటలాట

మెల్ల మెల్లఁగ మృదువుగ నెల్ల కథను
వినఁగ రాఘవానువ్రత విమలచరిత 372

ఉ. చంపిన చంపవచ్చు ననుఁ జంపకయున్నను యుద్ధమౌను, నన్
బంపిన రామకార్యమును బాడగుఁ బోర జయంబె యెప్డు సా
ధింపగనౌనె, తప్పి యుదధిన్ దుది దాఁటగలాఁడనొక్కొ, కా
మింపఁగరా దనిశ్చితము మీరగరానిది దూతకార్యమున్ 373

తే.గీ.దూత సరియగు పనిచేయ చేతగామి
చెడెడు ఘనకార్యమైనను బెడఁబడలేని
రీతి మాటాడదగు రాజ రీతి నెంచి
మాటలాడెద కోసల మాటరీతి 374

రామాయణము చెప్పుట

ద్వి. దశరథుఁడనురాజు ధార్మికుండుండె
యశముఁగడించిన యవనిపాలకుఁడు 375

ద్వి. యజ్ఞయాగాది మహాధ్వరరతుఁడు
ప్రజ్ఞతో ధర్మంబు పాలించువాఁడు 376

ద్వి. రాజర్షిగణమున రాజించువాఁడు
రాజరాజయిన పురందరసముఁడు 377

గీ. శంఖచక్రరేఖలు గల్గి చక్రవర్తి
లక్షణంబుల, సుఖియించు రా జతండు
నమితసంపద గలవాఁడు నతులబలుఁడు
నాల్గు జలధులమధ్య గుణాకరుండు 378

ద్వి. దశరథు తొలిపట్టి ధర్మపరుండు
విశదపరాక్రమవీరరాముండు 379

ద్వి. విలుకాండ్ర శ్రేష్ఠుండు విదితాత్ముఁ డతఁడు
లలితవంద్రాననలావణ్యమయుఁడు 380

ద్వి. క్షత్రియధర్మరక్షణనిరతుండు
క్షత్రవంతుండును సకలార్థదాత 381

ద్వి. నిజధర్మ రక్షణ నిజభక్తరక్ష
ణిజయుండు రాముండు వీడ డెప్పుడును 382

ద్వి. సకలజీవులరక్ష సత్యవిక్రమము
వికలమనంబున వీడ డెప్పుడును 383

ద్వి. అతఁడు పరంతపుం డగునట్టివాడు
సతతదీనావన సత్కర్మరతుఁడు 384

ద్వి. పరపురవిజయుండు వై రిభీకరుఁడు
శరణాగతత్రాణ సత్యవ్రతుండు 385

ద్వి. తన తండ్రియానచే తమ్మునిసతిని
వెను వెంట గొనిపోయి వెదవెగా వనికి 386

ద్వి. కామరూపులగు రాక్షసశూరవరుల
సామర్థ్యమున నొండె చంపెగా వనిని 387

ద్వి. ఖరదూషణాదుల కాలంబు దీర్చె
వరరాముడనుచు రావణుఁ దాలకించి 388

ద్వి. మాయలేడిగఁ బంపి మారీచు, రాము
జాయను గొనియె రాక్షసవిభుండు 389

ద్వి. వనిని పతివ్రత భార్యకై వెదుక
జనుచుండి సుగ్రీవు సఖ్యముఁగాంచె. 390

ద్వి వనచరరాజై న వాలినిం జంపి
తనమిత్రు సుగ్రీవు వనచరపతిగ 391

ద్వి. నొనరించి కిష్కింధ నొసగెఁ పాలింప
జనకజ వెదుకంగ వనచరకోటి 392

ద్వి. వనచరపతి పంపె వారి నే నొకడ
వననిధి దాటుచు వచ్చితి నిటకు 393

ద్వి. సంపాతి చెప్పిన జాడను బట్టి
పెంపొంద నమ్మిక వే వచ్చినాఁడ 394

ద్వి. ఏరూప మే వర్ణ మే లక్ష్మి గుఱుతు
లేరీతి చెప్పెనో యా రామవిభుఁడు 395

ద్వి. కనినాఁడ నే నట్టి కల్యాణి సీత
అనిపల్కి విరమించె హనుమంతుఁడంత 396

సీత కంగారుపడుట

ద్వి. శ్రీరామనామంబు చెవులార వింట
నా రామ విస్మయం బంబరమొంది 397

ద్వి. ఉరిదోసికొననున్న విరిసిన జుట్టు
సరిజేసికొని మోము సరిగ పైకెత్తి 398

ఆ.వె.పలుకువారి గనఁగ నలుమూలలకుఁ జూచి
మేలుమేలు రాము నెంచి హృదిని
పరమహృష్ట యగుచుఁ బరికించె చెట్టుపై
చిన్న కోతిపిల్ల సీత యపుడు. 399

ద్వి. తెల్లనిబట్టాని తేజంబువాని
చల్లనిదృష్టితో మెల్లగా బలుకు 400

ద్వి. ప్రియవాక్యములవాని వినయంబువాని
పయజాప్త హేమనేత్రంబులవాని 401

ద్వి. సుమనస్రములమధ్య సొరిగినవాని
సుమకాంతి వెలుగొందు చోద్యంపువాని 402

ద్వి. వానరు నొక్కని జానకిగాంచి
హా విస్మయమప్ప పులకింప మేను 403

వ్యా. అపశకునంబుగా నాక్మలో వలని
సుఫలంబు. కానని సుందరి యెంది 170

వ్యా. మూర్ఛిల్లె భయ మొంది మోవంబుబీడి
మూర్ఛ తెప్పరిలి.నమో నమో యనుచు 175

వ్యా. శ్రీరామలక్ష్మణుల్ చెంతనుండ్రుటుల
రామునే యెంచి ప్రణామంబుఁజెప్పి

ం. ఇది యసురాళి లంక యెన రింపఁ గలాఁటి రామునంస్పృహన్
మదిఁ దలపెట్టగన్ గం సుమా యిది కోతిని గంటి నే నిదే
విదితము దుఃఖహేతు వట వీకరుఁగాంచుట స్వప్నమంచునో
సదమలరామభద్రునకు స్వస్తియె, స్వస్తి సుమిత్రకట్టికో. 197

ం. జనకుఁడు నాదు, తండ్రికగు స్వస్తి; కలంగనుపెట్టు నిద్రయిం
దనుగద రాఘవేంద్రు విడి దైత్యుల బాధలఁ బొందనుంటినో
దనుజవిరోధిరాము సతతంబు హృదిన్ దలపోయుచుండి నా
మని కథయే వినంబడియె ముందు గనంబడు
రామమూర్తియే

తే.గీ.మనన మొనరించు విషయంబె వినఁగ నగును
ధ్యాన మొనరించు మూర్తినే గాన నగును
అటుల చెవిసోఁకె నేమొ నా యతుల గాఢ
కాదు కాదది కనులార గంటిఁ గోఁతి

తే.గీ.వానరుని కంఠనాదంబు నేను వింటి
నతఁడు పలుకంగఁ జెవులార నాలకించి
భ్రమగఁ దలపెట్టరాదిది భ్రమయ కాదు
వానరుం డెవ్వఁడో నన్నుఁ గాన బలెకే.

తే.గీ అని వితర్కించి హృదిని "నమోస్తు" యనుచు
నగ్ని గురు నింద్రు బ్రహ్మల నాత్మ వలఁచు
వానరుని పల్కు తథ్యమై వరలు గాత
మిథ్య గాకుండు గావుత మేలె యగుచు

తే.గీ.అనుచు శాంతించి శలపోయు నామె ముందు
చెట్టుపై నుండి దూఁకియు గుట్టుగాగ
హనుమ నిలబడి తోడించి హస్తయుగము
శిరస్సుపై నిడుకొని నతిఁ జేసి పలుకు 412

ఉ. ఎవ్వరి దానవీవు వన రక్షణ మాసిన పట్టుబట్టతో
నివ్వని శాఖఁబూని వ్యధ నీగతి నుంటి వహో పతివ్రతా!
ఎవ్వగఁ బద్మనేత్రముల నిట్టుగ నీరము నింపుచుంటివో
చివ్వు మనెన్ మనంబు గన శిష్టను శోకమయాత్మవౌనినున్ 413

తే.గీ.నాగ గంధర్వ రాక్షస నారి వొక్కొ-
యక్ష కిన్నర సుర నారి వౌదు వొక్కొ-
వాయు, వసు, రుద్ర, గణముల వనిత వొక్కొ-
దేవతవు గాగఁదోచెడి దేవి ! నాకు. 414

తే.గీ.చంద్రు విడనాడి దివి నుండి జారి నట్టి
రోహిణీతారవొక్కొ- యరుంధతి వొకొ
భర్తపై కోపమున భూమి పడితి వొక్కొ-
తెల్పుమీ యేరీతనవొ తెల్లముగను 415

ఆ.వె.నీదు తండ్రి యెవరు నీ సోదరుఁడెవండు
ఎవరు నీదుభర్త! యెవఁడు కొడుకు
రాజచిహ్నాలుంట రాజివిగాఁ దోచు
సీతవేమొ చెపుమి శీఘ్రగతిని 416

తే.గీ.రాఘవుని భార్యవా సీవు రాక్షసేశు
డా జనస్థానమందున నపహరింప
బడిన సీతమ్మవే కాదె పలుకు మింక
మంగళంబగు నీకు సుమంగళంబు 417

ఆ.వె.నిన్నుఁ జోల్చగంటి నీ యాకృతిని బట్టి
నన్నుఁ జాంగి, తపసి తెన్నుబట్టి
జానకి వనియె యతి మానుషాకారము
చెల్పుమండె రాము దేవి వీవ 418

ఆ.వె.రాము వార్త వినుట రాజీవముఖి యంత
శాంత చిత్త యగుచు సంతసిల్లి
వాయు సూనుఁ గాంచి పలుకాడ మొదలిడె
స్వీయ గాథ నెల్లఁ జెప్పఁ గడఁగె 419

సీత స్వీయగాథఁ జెప్పుట

ద్వి. అరి భయంకరుఁడైన యాదశరథుని
వరపుత్రుఁడౌ రాము భార్యను నేనె 420

ద్వి. ఆ విదేహనృపుని యాత్మజ నేనె
శ్రీ వీరరాముని సీతను నేనె 421

ద్వి. ద్వాదశవత్సర పర్యంత మేను
మోదాన బతిఁగూడి పొంది సౌఖ్యంబు 422

ద్వి. సకలకామసమృద్ధి సంసార మందు
వికలంబు గాకుండ వీట నే నుంటి 423

ద్వి. పదియు మూఁడవ యేట పట్టాభిషిక్తు
విదితాత్ము రాఘవు వేఁ జేయఁదండ్రి 424

ద్వి, గురుఁడు వసిష్ఠుని గూడి యోజించి
వర ముహూర్తంబొండు స్థిరముగాఁ బెట్టె 425

ద్వి. ఆమాట విని కైక యతి కోప మూని
భూమీశు భర్తను ముందిడియున్న 426

ద్వి. వరముల దెలుపుచు వనికంప రాము
స్థిరమతి జెప్పెను స్వీయనాథునకు 427

ద్వి, నీరముల్ ద్రావ నాహారంబు ముట్ట
నీ రాము వనికంప నిర్లక్ష్య మాన 428

ద్వి. అని కైక కోరంగ నవనీశుఁడంతఁ
దన సత్యధర్మ వర్తనమునే యెంచె 429

ద్వి. రాముని బిలిపించి రాజు రామంబు
భూమీశుఁ డడుగంగ బాషపుం దీనుఁడు 430

ద్వి. నార చీరలఁ గట్టి నన్ను లక్ష్మణుని
ఘోరాటవికిఁ దోడఁ గొనిపోయినాడు 431

ద్వి. వలచన్న వినకుండ భర్తతో వనికిఁ
చలవని తలఁపుగాఁ దరలి వచ్చితిని 432

ద్వి. సౌమిత్రి యన్నకు సహకరింపంగ
రాముతోఁ గవఁ గూడి రా వనియందు 433

ద్వి. పట్టాభిషేకంబుఁ గట్టఁగనుంచ
నెట్టకేలకు వనిఁ బట్టె రాముండు 434

ద్వి. ఎవ్వారు కోరిన యేది యేమైన
నవ్వారి కిడు దాత యారామ విభుఁడు 435

ద్వి. ప్రతిగ్రహీతగఁ గాఁడు ప్రాణభయమునను
అతిమృదువుగ పలు కాడు నెల్లరకు 436

ద్వి. సత్యపరాక్రమ సంగతివాడు
సత్యవంతుని గాగ చరియింపఁ బంట్రి 437

ద్వి. వనిఁ జేరె నా భర్త వనజనేత్రుండు
కని పౌరులెల్లరుఁ గంట నీరింగ 438

ద్వి. దండకాటవియందు నుండగా మేము
అండ లేకుండిన యబలను నన్ను 439

ద్వి. ఈ రావణాసురుఁ డీ దురాత్ముండు
మారువేషంబూని మాయగా నన్ను 440

ద్వి. అపహరించెను లంక యుండుట బెట్టి
రిపుభయంకర రాముఁ డపుడట లేడు 441

ద్వి. నెలలు రెండెగడువు నీకంచుఁ జంప
విలపించు నాకు దైత్యుల జేఁడు, చెప్పె 442

ద్వి. గడువంతయును దీర గా నను జంపు
విడువక దైత్యుండు చెడువాడు వీడు 443

ద్వి. అని పల్క సీతమ్మ హనుమంతు తోఁ
విని వాయు సూనుండు గనియె దుఃఖంబు 444

హనుమంతుఁడు-రాఘవుని-క్షేమము దెల్పుట

ఉ. వచ్చితి దూతగాఁగ రఘువర్యుని పంపున నిన్నుఁ జూచ, నా
సచ్చరితుండు, రాఘవుఁడు సాంతము వేదవిదుండు క్షేమమే
పొచ్చెము లేక నీ కుశలముం గని తెల్పఁగఁ బంపె దేవి నే
నిచ్చటి నుండి యేగి వచియించెదు నంతకు వేచి యుండెడిన్ 445

తే.గీ.ఆ పరాక్రమాఢ్యుఁ డతుల తేజుండును
రాఘవప్రియుఁడును లక్ష్మణుండు
పల్వె భక్తితోడ సాష్టాంగ వినతిని
దెల్పుచుంటి సీత దేవి వినుము 446

ఆ.వె.బ్రతికి యున్నయెడల బలుసాకు దినియైన
నూరువత్సరంబు లేరు గాని
యమితసుఖము బొంద నగు నన్న సామెత
తథ్యమాయె నాకు తథ్యమాయె 447

ద్వి. అని సంతసించె నా హనుమంతు నుడుల
వినినంత సీతమ్మ వీడి శోకంబు 448

ద్వి. హనుమపై సందేహమును వీడి సీత
జనకజయే యని హనుమ నమ్ముచును. 449

ద్వి. దఱిఁ జేరు హనుమను ధాత్రిజ గనుచు
వెఱపొందు మాయావి వేషంబు గాఁగ 450

తే.గీ.వానరుని రీతి రాక్షస వతియె వచ్చె
నాఁడ రానట్టి మాటలు నాడి నాను
వతికి వచ్చుచుండె నటంచు దాల్మి వీడి
లోకకంట్రగ మారె నశోకము వఱి 451

గీ. బుద్ధి మంతుండు హనుమయు భూమి పుత్రి
సంశయంబుఁ గనుచు, నమస్కార మిడెను
మాటలాడ నుండిన హను మంతుఁ గనక
భయము గదురుగ సీతమ్మ వలుక దొడఁగె 452

ఉ. కానఁగ వచ్చినావె యిటు గా నిజరూపము మార్చి, యా జన
స్థానమునందు మున్నిటుగ నల్పరె, దానన దుఃఖకన్ గదా
వానరరూపమాని నను వంచనఁ జేయఁగ వచ్చినావె, నేఁ
బూన ముపేంద్ర దుఃఖమును బొమ్మిక వీడుచు
మాయవేషమున్ 453

మ. కలయా నిక్కవమాఁ సురారినటనా! కాకున్న నేమౌను గ
స్మలకుం దోచెడి వానరుండె యిటదెంతో ప్రీతిమైఐల్కు మా
టలహో నమ్మితి! నింతకంటె వ్యధగాథంబౌనె! యేమైనఁ గా
గలదానినిం జవదాటగాఁ గలనె నా కర్మాను బంధమ్మునన్ 454

తే.గీ.పొరలడుచునుంటి నినుఁ గన్నఁ బరమ శాంతి
హృదయసీమను నెలకొనె విదిత మిద్ది
రాము దూతవు నీవైన రాము కృపను
మంగళంబుగ నీకు ను మంగళమ్ము 455

తే.గీ.స్వప్నమందైన రామలక్ష్మణులఁ గనిన
శాంతినొందెద శోకంబు సమయ నాకు
నే విపుడు స్వప్నమునఁ గోతిఁ గాన నైన
దుఃఖమే కూడు రాము సంతోష మిట్లు 456

తే.గీ.చిత్తవిభ్రాంతియా యిది! చేయవ నినుఁ
గాంచఁ గల్గుచు మాటాడఁ గల్గుచుంటి

నెండమావులఁ గను రీతి యేమొ యిదియు
ననుచు సంశయించెడి సీత హనుమ గనుచు 457

తే.గీ.రాఘవ గుణానుభవ మంత రమణి హృదికి
రంజకంబగు చొప్పున రాముఁ గూర్చి
పలుక మొదలిడె జానకి భయము దీరఁ
జెవుల కింపుగ వినుచుంచ సీత రహిని 458

సీ. రవిఁబోలు కాంతిమై రాజిల్లువాఁడును
కమనీయ చంద్ర ముఖంబు వాఁడు
అలకుబేరుఁడన రాజాధిరాజగు వాఁడు
విష్ణువుతో సరి వీర వరుఁడు
వాచస్పతిగ సత్య వాదిగ మనువాఁడు
ఆత్మ కింపుగ మాట లాడు వాఁడు
మన్మధాకారుండు మహిత దీప్తి యుతుండు
లోకాశ్రితుండు ముల్లోక నుతుఁడు

తే.గీ.ఆ మహాత్ముని కోపంబు వ్యర్థ మగునె
ఆ మహారధుఁ డాశ్రమ మందు నుండి
వెడల మాయఁ బూనుచు, దైత్య విభుఁడు నిన్ను
దొంగిలించిన ఫలముఁ జూతువు గదమ్మ 459

ఉ. పావకు రీతివెల్గు తన బాణపరంపరచే నెవండహో
రావణుఁ జంపువాఁడొ రణ రంగమునం దతఁడంప, భూతనై
నీవు గలట్టి లంక కెటు నే, జనుదెంచితి; నిన్ను వీడి దుఃఖావిలుఁడైన రాఘవుఁడు క్షేమ మెఱుంగఁ
గోరెడిన్ 460

తే.గీ.ఆ బలాఢ్యుండు లక్ష్మణుఁ డతుల గుణుఁడు
వీరవరుఁడు దేవికినమస్కార మిడుచు
క్షేమ మడిగెడు సుమ్మి సుగ్రీవ రాజుఁ
గూర్చి నీక్షేమమడిగెడు కూర్మి తోచ 461

ఉ. దేవికొ! నిస్తులంతరు పరింఁది రాముఁడు లక్ష్మణుఁడు ను
గ్రీవుఁడు దైత్యవారమిటు కీడొనరింపఁగ బాధకొడ్డుచున్
జీవముతోడ నుండుట విశేషము, భాగ్యవశంబునం గదా
నీవిక రాము లక్ష్మణు వనేచరరాజునుఁ జూతు వింతలో 462

ద్వి. హనుమంతుఁడను వాడ నంబుధి దాటి
నినుఁ గాంచ వచ్చితి నే లంక కిపుడు 463

ద్వి. మాయావిఁ గాను నే మాయావిఁ గాను
వాయుసూనుఁడ దేవి ప్రార్థింతు వినుము 464

ద్వి. పాపి రావణునెత్తి పాదంబు నుంచి
నీపంచఁ గని నాచ నే నమ్ముదేవి 465

ద్వి. విని వాయుసూనుని విన్నప మెల్ల
జనకజ ప్రశ్నించె హనుమంతు నపుడు 466

తే.గీ. వానరులకు నరులకు సంబంధ మెటుల
నెచట సమకూడె మైత్రి నీ కెచటఁ గలిగె
రామ రామానుజులతోడ రాము లక్ష్మ
ణు గుఱుతులఁ దెల్పుమీ విన, వగ, శమించు 467

ద్వి. హనుమంతుఁ డామాట వినునంతఁ దెల్పెఁ
గనియున్న వారిరేఖల రూపములను 468

హనుమంతుఁడు రామాభివర్ణనము

ఉ. ఓకమలాక్షీ! రాఘవు మహోన్నత సద్గుణ రూప రేఖలన్
నీకు వినంగఁ జెప్పుమన నేను కృతార్థుఁడనైతి, రాఘవా
లోకనమాని వాని గుణ లోకమెఱింగిన యంతవట్టు నే
వాకొనువాఁడ నమ్మ రఘువర్యుఁ డతుల్యుఁడుగా జగంబునన్ 469

ద్వి. శ్రీరాము సద్గుణ శ్రేణిఁ గీర్తింప
ఆ రూపురేఖల నభివర్ణనమున 470

ద్వి. ధన్యుండ నేనొడు ధన్యుండ నొడు
అన్యుండు గాడతఁ డాత్మీయుఁడె నుమ

ద్వి. లక్షించి తెల్పెద లక్ష్మణు రూపు
వీక్షించినదియెల్ల విడువక దేవి

ఉ. రాముఁడు రూపవంతుఁడు, విరాజిత దివ్యగుణాఢ్యుఁడు, సు
త్రాముని కంటె వీరుఁడగు రాముఁడు సర్వజగద్వనీయుఁడు న
సోమ నిభాననుండు మఱి సూర్యునిఁ బోలెడి కాంతిమంతుఁడు
శ్యామలవర్ణమూ ర్తి వనజాక్షుఁడునై యవతారమెత్తెగా

ద్వి. సౌందర్య దాక్షిణ్య సకల పూర్ణుండు
విందగు కనుదోయి వీక్షించు వాఁడు

ద్వి. సకల జీవంబుల సంరక్షకుండు
సకల ధర్మంబుల సాకెడి వాఁడు

ద్వి. భూమిని నోర్పునఁ బోలెడి వాఁడు
రాముఁడు గురురీతి రాజిల్లు బుద్ధి

ద్వి. మార్గదర్శకుఁడౌచు మనుజ కోటికిని
దీర్ఘదృష్టిని మను ధీశక్తి తోడ

ద్వి. స్వీయధర్మము వీడి చేయఁ డేదియును
న్యాయంబు కులధర్మ పథము నెన్నుండు

ద్వి. ఉపదేశమాత్రుఁడే యూరక కాఁడు
తపసి యనుష్ఠాన తత్పరుం డరుఁడు

ద్వి. ఆశ్రితావనమూ ర్తి యతుల గుణుండు
ఆశ్రమవర్తి సదాచారవర్తి

ద్వి. బ్రహ్మచర్యంబునె పాటించు వాఁడు
బ్రాహ్మీ ముహూర్తాన పనులాను వాఁడు

ద్వి. వేదవేదాంగాది విద్యాధికుండు
మోదంబుతో ధనుర్వేదంబు నేర్చె

ద్వి. శిష్టుల రక్షించు శ్రేష్ఠుఁ డాతండు
దుష్టుల శిక్షించు దోర్బలశాలి 483

ద్వి. ఆజానుబాహుఁడౌ నందగాఁ డతఁడు
వ్యాజంబు లేని కృపాపరుం డతఁడు 484

ద్వి. దాన వీరుండును ధర్మ వీరుండు
పూని యర్థినిఁ దృప్తిఁ బొందించు వాడు 485

ద్వి. యుద్ధ వీరుండు రణోద్ధతుం డతఁడు
నిద్ధచరితుఁడు మహేశ్వరుం డతఁడు 486

తే.గీ.శంఖమును బోలు మెడయు విశాలమైన
మూపులును దుందుభిస్వనమును సమాంగ
సమ విభక్తాంగముల నుండు, శ్యామలుండు
రామచంద్రుండు సౌందర్య రాశి గాఁగ 487

తే.గీ.ఎసఁగొనఁ నఖములు నఱ గాళ్లును నఱ
చేతులును నెఱ్ఱనై యుండు చెలువు వాడు
ఱొమ్ము మణికట్టు పిడికిలి యమ్మ! దిటవు
గాఁగఁ గనుబొమ్మలుఁ దీర్ఘములు గాగ 488

తే.గీ.కంఠమున నాభిమూఁడు రేఖలు ను గలవు
పొద వతని పెంట్రుకలు పాద ములఁ గలట్టి
రేఖలు ననుపుతై తగు రీతి వరల
నాతఁడు మనోహరుండయి యలరు వాఁడు 489

తే.గీ.పిక్కలును బిఱ్ఱలును గూడ నొక్క రీతి
హ్రస్వములు, తలయంచు నమరి యున్న
మరియ మూఁడు సుళ్ళం గుష్ఠ మందు నాల్గు
రేఖలున్నవి లక్షణ రీతిఁ గాగ 490

తే.గీ.వెడఁదయురమును నిడుదలౌ తొడలు గలవు
నుదుట నఱచేతులందునఁ బదయుగంబు
లందు నొక్కొక్క దానిలో నమరి యున్న
వాతనికి నాల్గురేఖలత్యధిత దీప్తి 491

తే.గీ.ఎనిమి దడుగుల పొడవునఁ దనువు గలదు
దంష్ట్రిలనఁబడు నాలుగు దంతములును
లక్షితములై నఁ గడు శుభలక్షణ యుతి
గలవు హనువులున్నతములై గ్రాలు వాఁడు 492

ఆ.వె.కండ్లు పండ్లు, గేశ కరములు ఐదములు
కాంతి మంతములయి గ్రాలు వాఁడు
యశము తేజు సిరుల ననమానమగు వాఁడు
చూపు, బుద్ధి మిగుల సూక్ష్మములును 493

తే.గీ.అతఁడు పూర్వాహ్ణమున ధర్మ మరయు వాఁడు
అతఁడు మధ్యాహ్నకాలాన నర్థ మరయు
ఆతఁ డపరాహ్ణమున కామ మరయుచుండు
వరుస కాలక్రమంబున సరయు విధుల 494

ఉ, రాముఁడు సత్యసంధుఁడు నిరంతర ధర్మపరుండు వీరుఁడున్
శ్రీమహితుండు దానగుణ సిద్ధుఁడు నర్థి జనాశ్రితుండునున్
గామముఁ గ్రోధముం గనని కర్మతుఁ డౌచు సకాలమంచనన్
నేమముతోడఁ ధర్మవిధి నేర్పున దీర్చెడి విజ్ఞుఁడున్ నడా 495

తే.గీ.సకలగుణమూర్తి రాముండు శ్యామలుండు
లక్ష్మణుఁడు స్వర్ణ కాంతి విలక్షణుండు
నన్నయును దమ్ముఁడును సకలార్థగతుల
సములు నిజ రూప సంపద సములు వారు 496

తే.గీ.అందగాడన రాముఁడే యంచ గాడు
పూరుషులె వాని మోహించు పురుషుఁ డతఁడు

వాని యందచందము లేను వాకొనంగఁ
జాల ననుభవవేద్యమే యాత్మ కెపుడు 497

మైత్రి విధానము

ఉ. జానకి జాడఁ దీయ రఘు చంద్రుఁడు లక్ష్మణుఁడుం జరించుచున్
గానను, ఋష్యమూక గిరిఁ గాంచిరి వారటనుండు వేళ, నా
వానరరాజు వాలిఁ గని వారల మైత్రిని, బొందె, మంత్రియై
నే నటనుంటి నప్పుడు వనీచరనాథుని నేవఁ జేయుచున్ 498

ఉ. లావును చేవయుం గలిగి రాజగు వాలి సహోదరుండు సు
గ్రీవుని బారఁ దోల వనికిన్ విడి భార్యను వీటి సంపదన్
జీవిగఁ ఋష్యమూకగిరిఁ జేరి వసించు నతండు శ్రేష్ఠులన్
భూవరు పుత్రులం గనుచు బొంది భయంబును భీతచిత్తుఁడై 499

ద్వి. వీరమూర్తులు ధర్మ ధారులు వారు
ధీరులై నడిచెడి తీరును జూచి 500

ద్వి. గజ సింహ శార్దూల గమనంబు కరణి
నిజపాదఘట్టన నేల యద్రువఁగఁ 501

ద్వి. నార చీరలఁ గట్టి వీరులౌ వారు
మారు వేషము తోడ మసలుటఁ గాంచి 502

ద్వి. వాలి పంపున వాపు వచ్చి రటంచు
లోలోన సుగ్రీవుఁ డాలోచనమున 503

తే.గీ.కొండ కొనయుండి కని వారి కోతిజేడు
మంత్రులను బిల్చి మదిఁ గల మాటఁ జెప్పి
వార లెవ్వారొ కన నన్ను వారి కడకుఁ
బంపె నే జని వారల ప్రాపుఁ గాంచి 504

తే.గీ.వారి యవయవములఁ గాంచి ప్రణతి సల్పి
వారల యదార్థతత్వమ్ము దాఁగుఁగఁ గని

మాఁపుపై వారి సుగ్రీవఁ చూపు కడకుఁ
దెచ్చి యుంటిని సంతుష్టిని మెచ్చ నతఁడు 505

తే.గీ.అతుల మైత్రిఁ గనిరి సమానార్థ లగుట
నొండొరుని బాధ విని వార లుండి యచటఁ
బ్లవఁగపతియు నరేశ్వర రాఘవుండు
నొకరి నొకరు సమాశ్వాస మూని రపుడు 506

తే.గీ.వాలిఁ బరిమార్చి సుగ్రీవుఁ బాలకునిగ
వరలఁ జేయుచు నిజసతి వాడు గూడ
రాముఁ డొనరించెఁ సుగ్రీవ రాజు మాఱు
గ మముఁబంపెఁజానకి జాడఁ గనఁగ నిటుగ 507

చం. విసిరితివీవు నీ నగలుఁ బృథ్వి పయింబడ మూటఁ గట్టి,ఆ
యసురుఁడు నిన్ హరించి కడు నాతురతం గొనిపోవుచుండ నీ
వ్యసనము వించు భూమిఁ బడ వైచిన మూటఁ గ్రహించి దాచి, యి
చ్చె సరిఁ గనంగఁ గీశపతి చేఁ గొని రాముఁడు మూట విప్పుచున్ 508

చం. నగలను గాంచు నంతటనె నాసతి భూషలె యివ్వి యంచు గు
ర్తుగఁ గని యేడ్చియేడ్చి కడు రోయుచు మార్చిలి తెప్పరిల్లె నా
సుగుణవరుండు లక్ష్మణుఁడుఁ జూచుచు భూషల దుఃఖమొందె నా
నగ లిపుడన్నియుం బ్లవగ నాథుఁడు జాగృతి తోడదాచెఁబో 509

తే.గీ.రాము సుగ్రీవు లిర్వురు రాజు లయ్యి
వీడి నిజవాసముల, వీడి విమల సతుల
రెండిటను సమానార్థులై యుండు కతన
సుస్థిరస్నేహపరులై రి సుమ్మి దేవిఁ 510

మ. సురరాజాత్మజుఁ జంపి, రాజ్యము సతిన్ సుగ్రీవుచేఁ బెట్టఁగా
వరరాముండు ప్రతిజ్ఞ నేసె ద్రఢువై పద్మాక్షి సీతన్ వనీ
చరనాథుండు కనుంగొనం దలఁచి బాసం జేసె దీప్తాగ్నితో
బరిమార్చెన్ రఘునందనుండటుగనే వాలిం ప్లవంగేశ్వరున్ 511

ద్వి. ముష్కరుఁడా వాలి పుడమిని వీడ
కిష్కింధ కధిపు సుగ్రీవునిఁ జేసె 512

ద్వి పరనారిఁ గొనియున్న దురితుండు వాలిఁ
బరిమార్చె సద్ధర్మ పరుఁడు నీ భర్త 513

తే.గీ.సూర్య సుతుఁడు కృతజ్ఞుఁడై సుదతి సీత
వెదుకఁ బంపెను నిజసైన్య వీరవరుల
దిక్కు లన్నింటికిని యామ్య దిశకు నంగ
దుండు రాగ నాతని వెంట నుండి నాఁడ 514

ఉ. వేనకు వేలుగాఁ బ్లవగ వీరవరుల్ గల రెందఱెందరో
జానకి జాడఁ దీయఁగ దిశాంతములం గననేగి నారలా
వానరులందు నంగదుని వర్గముఁ గూడుచు దక్షిణాపథం
బేను చరించుచుండ, గడు వెల్లయు దీరెను రెండు
మాసముల్ 515

ఆ.వె.రెండు నెలలు ముగియ కుండఁగ మరలిరా
గడు వొసంగె ఱేఁడు గడువు మీర
మరణ శిక్షయంచు మఱిమఱి దెల్పెను
వెదుకుచుండ దారి వెడలె గడువు 516

ఆ.వె.మరణశిక్ష భీతి మఱులి పోఁనొల్లక
యంగదుండు తానె యంతరింపఁ
బట్టుపట్టి పూనె ప్రాయోపవేశంబు
కోతిమూక యతని రీతిని జనె 517

ద్వి. ఇంతలో సంపాతి యిట కేగుదెంచి
వింతగా మము దిన వేడుకనుండి 518

తే.గీ.పక్షిరాజగు సంపాతి భ్రాతయై సుమ
ఆల జటాయువు రావణుఁ డపుడు నిన్ను
దెచ్చు చుండంగ రణమాని చచ్చె ననిన
మాటవినె యంగదుండాడు మాటలందు 519

ద్వి. ఆతఁడు సంపాతి కనుజుఁడే యగుటఁ
జేతంబు తపియింప సీతమ్మ జాడ 520

ద్వి. కోపంబు తోఁదెల్పె కొండంత యాశ
మా పుణ్యఫలమున మాకు జన్మించె 521

ద్వి. సుడి గాలివలె సీతఁ జూచెడి కోర్కి
వడివడి వచ్చెను బ్లవగు లందఱకు 522

ద్వి. ప్రాయోపవేశంబు వదలి నారంత
ధ్యేయమూ ర్తిగ నీవ దేవిరో యగుట 523

ద్వి. కాని కడలి దాటఁ గలవా డెవండు
పూని లంకకుఁ జేరి భూమిజఁ గనఁగ 524

ద్వి. అను ప్రశ్న యుదయించి హనుమంతు నన్ను
వనచరులెల్లరుఁ బంప వచ్చితిని 525

ద్వి. నినుఁ గని నీ క్షేమ మును దెల్పి వజకు
వనచరతతి వేచు వననిధి చెంత 526

ద్వి. సెలవిచ్చి పంపుమీ సీతమ్మ నన్ను
జలనిధి దాటుచుఁ జయ్యన వెడలి 527

ద్వి. జనకజ క్షేమంబు మనుజాధిపతికి
వనచర తతికిని మనవి నేయంగ 528

ద్వి. మాయావిఁగాను నే మాయావిఁ గాను
పాయుమీ నీశంకఁ బావన నమ్ము 529

ద్వి. శతయోజనంబుల జలనిధి దాటి
అతులపతివ్రతా: యమల: నిర్గంటి 530

ద్వి. రామ నామాంకిత రమణీయ ముద్ది
రాముండు సీకిడ భూసుత యిచ్చె 531

ద్వి. కొనుముంగరమ్ము శంకను దక్కి- యిదిగొ
అని తానుదెచ్చిన యంగుళీయకము 532

ద్వి. జనకజకిడె భక్తి వినతి సల్పుచును
గనుమిక నమ్మికఁ గనుమనె హనుమ 533

ద్వి. రాహు విముక్త చంద్రానన సీత
యా హనుమ యిడిన యంగుళీయకము 534

ద్వి. భర్తను గనినట్లె పరమ సంతుష్టి
నార్తిని విడనాడి యంతటఁ గాంచి 535

ఆ.వె.ననుపు పులకరింపఁ జమితోడ మఱిమఱి
యుంగరంబుఁ జూచి యువిద పొంగు
కొంత విస్మరించి చింతను సీతమ్మ
పలుకఁ గడఁగెఁ బ్రీతి వాయుజునకు 536

ఉ. నీవొకపుండవే హనుమ యీ యసురేశ్వరులంకఁ బొచ్చితే
ఈవె పరాక్రముండవు సుమీ కొనియాడఁగ నాకు శక్యమే
నీవహ బుద్ధిశాలివి, వనీచరవీరుఁడ! ధైర్యశాలివై
ఈవెటు లబ్ధిదాటితివొ! యీ శతయోజనముల్ సుధీనిధీ! 537

ఉ. వానరముఖ్య! నీబలము వాయుసమం బసమానముం గదా
కానఁగఁ బోవు నీవిటను గష్టములన్ విదితాత్ముఁడైన భూ
జాని రఘూద్వహుండని, సర్వము నీ మహనీయశక్తినిం
గానక విన్న నన్నుఁ గనఁ గాఁ బనుపండిటు, రాము
దూతవే 538

ఉ. రాముఁడు లక్ష్మణుండు కుశలంబనివింటి శుభప్రదంబుఁగా
నేమనుదాము లక్ష్మణుఁ డహీన పరాక్రముఁడైన వాఁడు నా
రాము పెఱింగియుంచెనొకొ; పార్థివసూను లెఱింగియున్నచో
నేమిటి లాభ్యులైన రఘు వీరులు స్తబ్ధులు గాగ నుందురే! 539

ఉ. రాముఁడు ఘోరరాక్షసవిరాముఁడు కోపము నొందకుండెనా?
భూమి దహింపఁ జేయఁగల భూరి బలుం డెటులూరకుండెనో!
ఏమనుదాన నాదువ్యధ కింక వినాశము లేదొ? కాని చో
నా మనుజేశ్వరుండు తన యాలి హరి చిన దైత్యుఁ
జంపఁడే 540

ఉ. ఆపురుషోత్తముల్ సురలనైన జయింప సమర్థులే వగం
గోపము నెందఁ జాలమి దిగుల్పడి వీడిరె సర్వ యత్నమున్
నాపయిఁ బ్రేముడిన్ విడిచెనా? రఘురాముఁడు; వీడకున్నచో
నోపఁ గలాడె; నన్విడిచి యుండఁగలాఁడె క్షణంబొకండయేన్ 541

చం. జనకజ క్షేమమేయనుము క్ష్మాసుత క్షేమమటంచు దెల్పుమీ
యినకులవంశ రాఘవనరేశుని భార్య సజీవి యంచు, రా
మునె మదినిల్పుచుండి తలపోయుచు భక్తిని, మ్రొక్కుచున్నదం
చును బెను బాములం బడుచు నార్తిఁ దపించెడి నంచుఁ
దెల్పుమీ 542

తే.గీ.నన్ను వీడిన శోకాన నా విభుండు
పరితపించుచు దీనుఁడై పరిభవంబు
మఱువఁ జాలునె? రణమూని యరుల జంపు
యత్న మొనరించుచుండడె యాంజనేయ! 543

తే.గీ.హితులయెడ సామ దానంబు లెపుడుఁ బూని
వారి లాలించుచుండునా? వైరియెడల
దాన భేద దండోపాయఁ తతులఁ బూని
సమయ మెంచుచు మెలఁగు నా విమలమూర్తి? 544

తే.గీ.రాముఁడే సఖుడంచుఁ దలంచివచ్చు
వారిసఖ్యము నొందుఁనా యేరిఁ గాని
విడువకుండునె? సద్గుణ వీరవరుఁడు
రాము స్నేహంబుఁ గోరుచు రారె విభులు? 545

తే.గీ.రాకుమారుండు కోసల రాణి సుతుఁడు
దేవతానుగ్రహంబూని ధృతినిఁ జేయు
నెట్టి పనినైన నాపతి యెటుగ వీడె
నాదు దుఃఖమ్ము మఱుఁగేనా నన్ను వీడి 546

తే.గీ.వినమె కౌసల్యయు సుమిత్ర వీరభరతు
క్షేమ వార్త లప్పుడపుడు శుభకరుండు
భ్రాతృ వత్సలుండైన నా భరతుఁడంప
కుండునె యొకయక్షౌహిణి దండు నైన 547

తే.గీ.వచ్చునాయేమి సుగ్రీవ వానరపతి!
దంతముల నఖాయుధముల దైత్యుఁ జంపు
వానరబలగంబుఁ గొనుచు వనధి దాటి
రావణు నెదిర్చి విజయుండె రాముఁడు గన 548

తే.గీ.అతులబాణాస్త్రవిదుఁడు రామానుజుండు
లంక లోఁగల రాక్షస రాజినెల్ల
దునుమునాయేమిఁ గనెదనా దనుజపతియు
నతని బాంధవులు మరణ మందు సపుడు 549

తే.గీ.ఎవఁడు ధర్మార్థమై వని కేగుచుండి
కాలి నడకను నడుగొనె కాన కపుడు
భయము దుఃఖంబుఁ గాంచని పద్మముఖము
నేడు వాడినదాఁ నన్ను వీడియుంటఁ 550

తే.గీ.రాఘవుని తల్లి దండ్రుల రాగ మెంచ
నాదు స్నేహంబునకు మించి నదియ కాదు
రాముఁ డీకనన్ను గానిపోవ రా గలండొ
లేదొ యెఱుగు నందాక నే వీనఁ దనువు 551

తే.గీ.మధురముగఁ బల్కనేర్చిన మంజువాణి
సీత హనుమంతుతో నిట్లు నెప్పి యూర

కున్నది హనుమ మారాడ నొప్పు గతిని
వాయుజుఁడంతఁ జేమోడ్చి ఫాలమందు 552

చం. జనకజ! నీ విభుండెఱుఁగఁ జాలమి నీవిటనుండియుంటఁ జే
జని తెలుపంగ నీయునికిఁ దయ్యన రాఁగలవాఁడు లంకకున్
నినుఁ గొనిపోవునంతట వనీచరచర్గము గూడి రావణున్
దునిమి సురారు లెల్లరును దూల భువిన్, వినుమీ పతివ్రతా! 553

ద్వి. నినుఁ గనఁ జాలక నీభర్త వ్యథను
మునిఁగి తేలుచునుండె వనజాక్షి! దేవి!! 554

ఉ. అందము చిందులాడు వద నాబ్జముఁ జూతువు; దొండపండనన్
విందొన గూర్చు మోవిగల వీనుల కుండలముల్ ధరించు హా
ర్ణేందు నిభాననుం గనుదు వీవిక, నీలతనూ విలాసునిన్
సుందరమూర్తి రాఘవుని జూతువు నిశ్చయ మిద్ది దేవిరో! 555

చం. ఫలములఁ గందమూలముల భక్షణ నేయుచునున్న రాఘవుం
దలఘుమతిన్ నినుం గలియు నాన, యిదేనుమ, నేఁ జరించు నా
మలయ గిరీంద్ర వింధ్యముల సుందర దుర్దుర మేరుభూధరం
బుల పయి, బూనుదున్ శపథముం దినుబండ్లపయిం
బతివ్రతా! 556

మ. నిను నేకాగ్రతనంబునం దలఁయమున్ నిన్నే స్మరించున్ సదా
కనఁ జాలండునుషస్తి నొకక్షణమేనిన్ గానంగ నిద్రన్ దిగా
లున లేచున్ వ్యసనంబుఁ జెందుచును నీ రూపంబె లోనెంచుచుం
దన మేనన్ వని మూగు నీగలను జేతం దోల డెన్నండునున్ 557

తే.గీ. ఫలము పుష్పంబు మొదలగు లలితవస్తు
చయముఁ గాంచిన యంతనే ప్రియ యటుంచు
విడుచుచును నిన్ను నిట్టూర్పు వీడుచుండు
సీత! నినుఁ బొందు యత్నంబె సేయుచుండె 558

ద్వి. రాముఁడు కొనిపోవ రాఁగలడంచుఁ
బ్రేముడిఁ దన్నెంచు రీతి నాలించి 559

ద్వి. మిగుల సంతృప్తిమై దిగులు వీడుచును
వగనుండెఁ బ్రియుఁడని వాయుజుం డనుట 560

ద్వి. తన భర్త తన్నెంచి కనె వ్యధనంచు
విని జానకియు దుఃఖ మును గాంచి పలికె 561

ఉ. సంతస మందఁగల్గి రఘు చంద్రుఁడు రాఁగలఁడంచు వింట నే
నెంతయొ దుఃఖితాత్మను సుమీ, ప్రియుఁడిప్పుడు నా నిమిత్తమై
చింతఁ గడంగె యుండెనని చెప్పుటచే నమృతంబునన్ విషం
బెంతయొ తేలియుండుగతి నే గనియుంటి ముదంబు
దుఃఖమున్ 562

తే.గీ. దారుణ వ్యసనంబున, మేర లేని
సిరి తటస్థించి నప్పుడుఁ బురుషుఁ డరయ
దైవ విధి తాఁడు మెడఁగట్టి తరలఁ జేయు
వాఁడె కాని స్వేచ్ఛఁ బొగడి వాడు కాడు 563

తే.గీ. ప్రాణులకు దైవ విధి దాట వశము గాదు
నిశ్చయంబిద్ది వాయుజా నిశ్చయ మిది
అమల రాముండు నేను రామానుజుండు
ముప్పురము గూడ వ్యసనంబుఁ బొందినాము 564

తే.గీ. అబ్ధిలో నోడ మునుఁగఁగాఁ నలనటఁ గని
యీదులాడుచుఁ గట్టున కేగు వాని
వలెఁ బరమదుఃఖితుఁడు రామపార్థివుండు
కడచునే దుఃఖ సింధువు గట్టుఁ జేర 565

తే.గీ. వత్సరంబొండె యిడియె రా వణుఁడు గడువు
గడువు దాటిన నను జంపఁ గలఁడు వాడు
గడువు మీరక మున్నె రాఘవుఁడు రాగ
విన్నవించితి ననుము నా విభున కీవు 566

తే.గీ.నాకుఁ దెలియు రాఘవుని గుణంబులన్ని
లక్ష్మణుఁడు తోడు లేకుండ రామ వీరుఁ
దా జనస్థానమందున నాసురతతిఁ
జంపెఁ బదినాల్గువేలను జంకు లేక 567

తే.గీ.భీతిలేనివాడు బీభత్సమొనరించు
శత్రుసైన్యమెల్ల క్షణికమందె
ఎపుడువచ్చి రాముఁ డీలంకచెరనుండి
వీడఁజేయువాడొ వేచియుంటి 568

ఉ. చెప్పె విభీషణుండు ననుఁజెచ్చెర రామున కప్పగించుచుం
దప్పును దిద్దుకొమ్మనుచు దైత్యవిభుండటునేయనొల్ల వా
డెప్పుడుగాడు దుష్టులు లయింపఁగ నుండిన వారికిన్ హితం
బొప్పునె యేరుచెప్పినను నొప్పదురావణుఁడెంతమాత్రమున్ 569

తే.గీ.చెవులకెక్కునె సజ్జనుల్ చెప్పుహితము
దుష్టులౌవారలటునేయ నిష్టపడరు
ననల యను విభీషణసుత నాకుఁజెప్పె
తల్లి పంపున ననుఁగనఁ దానెవచ్చి 570

ఉ. వేరు మార్గంబు లేదిక ఁబోరుఁ సలిపి
దైత్యరాజును వధియించి దాశరథియె
నన్నుఁ దోడ్కొని పోయెడి తెన్ను, దప్ప
రాముఁ డెప్పుడువచ్చు! వీరాంజనేయ! 571

హనుమ సీతను మూపుపై నెక్కి రమ్మనుట

ద్వి. అని కృశించిన సీత హనుమతో ననఁగ
వినుచుఁ బల్కెడి వీర హనుమంతుఁ డపుడు 572

తే.గీ.దివ్య మంగళ విగ్రహ దీప్తి వాడు
చేతనోద్ధారకుండు విశిష్ట గుణుఁడు

రామచంద్రుండు సీతమ్మ రాఁగలండు
నిన్ను రక్షింప నీతెన్ను విన్న యంత 573

మ. అనఘా! నింతిలకమ్మ రాముఁడు సునాయాసంబుఁగా నిన్నుఁ దో
డ్కొని పోవంగలవాడు విష్ణువనఁగాఁ గోదండపాణిన్ సురా
రినిఁ జంపంగలవాని రాఘవుని నారీరత్నమా జూతు వీ
వనియందుం ధృతిపేచియుండు మటు కాదంచుం దలంపూనుదే! 574

ఉ. మూపున నెక్కి రమ్ము రఘు పుంగవుఁ జేర్చెద నిన్ను దేవిరో
వీపున మోసికొంచు నిను వేగముగాఁ గడలిం దరింపఁగా
నోపుదు శక్తివంతుఁడ రఘూత్తము పావనపాదసన్నిధిం
జూపుదుఁ బాయఁగా గలవు శోకము నీ సుమనోహరుంగనన్ 575

శా. శంకం దక్కుము మూపుపైన గొనిపోశక్తుండఁ గానంచు నీ
లంకన్ రావణుతోఁ మోసికొని పో లావుంగలాడన్ సుమా
కొంకొక్కింతయులేక బ్రస్రవణమన్ గొండం బతింగూడుమీ
జంకేలా! బహుస్వల్పకాలముననే సంద్రంబు లంఘింపనే 576

తే.గీ.జాగు నేయక రావమ్మ జానకి యిక
గగనమార్గాన లంఘింతు ఁగడలి నెల్ల
చంద్రునిం గూడు రోహిణి చందముగను
రాముఁ జేర్తుఁ పతివ్రతఁ రాగదమ్మ 577

తే.గీ.రాక్షసులు నన్నుఁబట్టుచు లంఘనమ్ము
నేయ నడ్డెవ రంచని స్త్రీవిఁ గానఁ
దలతువేమో! అటుగ నీపు దలఁపరాదు
నాకు సములేరు చరియింప నాకసమున! 578

ఆ.వె.ఎటుగఁ గడలి దాటి యిటఁజేరి యుంటినో
అటుగ నిన్నుఁ గూడి యట్టి దాటఁ
గలుగు వాడ నుమ్మి కష్టమేమి పనక
శంక వీడి రమ్ము జానకి యిక 579

సీత సమాధానము

ఉ. వానరయోధుడైన హరి వాక్కులఁ హర్షముఁ బొంది విస్మృతిన్
జానకి వాయుజుం గనుచుఁ జయ్యనఁ బల్కెను గోతివీవ నీ
మే నతిస్వల్పమేఁ కడలి మీదను దాటుచు నాదు భారముం
బూనుదెఁ దూరమందుఁ గల భూపునిఁ జూపఁగ మోయ
నెంతువే 580

ఉ. వింతగు మాటచే పరిభవించినదే వనజాయతాక్షి కా
సంతయు నాప్రభావమును సత్వ మెఱుంగమిఁ బల్కె నాదు లా
వంత నిజస్వరూపము ధరాత్మజ కిప్పుడె చూపువాడ, న
న్నంత గ్రహించుఁ నంచు గపియామెకు ఁజూపె నిజస్వరూప
మున్ 581

ఉ. భీకర మేరుమంచర విభీషణ రూపుని దివ్యవజ్రదం
ష్ట్రాకర తామ్రవక్త్రుని మహాబలు భీమ నఖప్రదీప్తునిన్
నాకము నంటి పావకుఁడనన్ జ్వలియించెడి తేజువాని, తా
నాకులపాటు వీడి కనె నాధరణీసుత స్వీయ సన్నిధిన్ 582

ఉ. చూపుచు స్వస్వరూపము వసుంధరపుత్రికిఁ గొండ కోన లే
యేపగు కోటలుం గలిపి నీ యసురేశునితోడ లంకనే
మాపునఁ జేర్చి కొంచుఁ గొని పోవఁ గలాడను నమ్ము దేవిఁ నా
వీపున నెక్కువచ్చి రఘువీరుల యార్తినిఁ బాపు జానకీ 583

సీతనిరాకరణము

ద్వి. అను పర్వతాకారు హనుమంతుఁ జూచి
జనకజ పలుకాడె సంతోష మొంది 584

తే.గీ.రాఘవుని గోము వింటి నీ రాక వలన
నీదు దివ్యస్వరూపంబు నేనుగంటి
నేను దుఃఖాబ్ధి దరియింప నీవె నావ
వాఁచు నాచార్యగతిఁ జేర్పు మాత్మపతిని 585

తే.గీ.కాని పావని నీమూపు పైన నెక్కి
కడలి వేగాన లంఘింప నడల నొక్కి!
జారి పడుదాన నేమొ నే జలధి యందు
తిమిలు నక్రములును జంపి తినవె నన్ను 586

మ. హనుమా! శత్రువినాశనుండవేసుమా! యైనన్ ననుం గావ బూ
నిన నీకాపద సంభవింపనగు నెంతే స్వీయసంరక్షణం
గనుచున్ నన్నును గావ జూడవలెగా కష్టంబగున్ దాన, నీ
కును నాకున్ ధనుజాధిపుండు గనుచో గొంపోవుటన్
నన్నహో! 587

ఉ. పెక్కురు ఘోరరాక్షసులు వేగముగా నిను జుట్టిముట్టరే
నెక్కొని వారితో ననికి నీవెటు రక్షణనేతునన్ను! మా
పెక్కిన నేను గూలనొకొ యీభువి దైత్యులచేత జిక్కినన్
ముక్కలుగాగ గోసి తినబూనరె వారలు వానరోత్తమా! 588

ఉ. ఇంతకు యుద్ధమాన నెవడెట్లు జయాపజయంబు లొందునో
సుంతయు జెప్పజాల మొకచొప్పున నీకు జయంబు లేనిచో
బంతము బూని రాక్షసులు బల్మిని నన్గొనిపోయి చంపరే
యంతట రాము కార్యమది వ్యర్థమగుంగద!లోక దలంపుమీ 589

శా. నీవే దైత్యులనెల్లరన్ దునుముచున్ నీవే జయంబందుచున్
నీవే రామున కీయసన్ను బరువౌనే యద్ది హర్షించునే
నా వీరుండు రఘూత్తముం డతడె దా నా లక్ష్మణుంగూడి, ర
క్షోవారంబును దుస్మనెంచును సుమీ సుక్షత్రకీర్త్యర్థమై 590

మ. వినుమోయీ పరిశుద్ధవర్తనుడ నీ వీపేనియుం దాక న
న్యుని ముట్టన్ మును రావణుండిటకు నన్నుం గొంచురా దాకడే
యని వాకొందువొ! అప్పుడే నబలనై ఆర్తిం బడం దెచ్చె, రా
ముని చక్కన్ మఱి యేనిముట్ట ననఘా ముమ్మాటికిం
జెప్పితిన్ 591

ోయి రాఘవుని నీ పతిసూర్యతనూజు లక్ష్మణున్
ంటవచ్చు కపిసేతలఁ దోడ్కొని రాగ రాముఁడే
బంధుయుక్తు రణరంగమునం దునుమాడి నన్నుగొం
యు క్తమౌనుగద పొందు యశంబె రఘూత్తముండు
నున్ 592

హనుపు గుఱుతుఁ గోరుట

ట లాలించి యానంద మొంది
హరి బల్కు వినఁగ సీతమ్మ 593
వ్రతాగరిమ దెల్పిన మాటల సంతసించితిన్
ల్లవీరుల వసిచపులంగొని లక్ష్మణాన్వితుం
త్రశస్త్రయుతుఁడై చనుదెంచెడి లంక కింక నీ
జంపువాడు రణరంగమునన్ నిను స్వీకరింపఁగా
ప సర్వమిట నే విని, చూచిన దానినెల్లయున్ 594

బునన్ వినుట నిప్పుడె రావణుఁదేగుదెంచి తా
మున్న మాటలను వానికిఁ జెప్పిన నీజవాబులున్
యాకసున్ బెదరి క్షోభముఁ బొందుచు నాత్మహత్యనే
బూనియుండుటయుఁ జెప్పెదఁ దెచ్చెద రాము
లంకకున్ 595

యోజనాబ్ధిని దైత్యపతినిఁ
నుఁగాంచి లంకను గాంచినాడ
ండ నినుఁజేర్చ నీదుపతిని
దెల్పంగఁ గొనిపోదునంటి దేవి 596

యన్నేహమునఁ జేసి పల్కినాడ
కలంపకు మమ్మాఁ యనఘుఁ నీవ
సతీపతుల నేకంబు సేయఁ
తినిఁ దలంచియే పల్కి యుంటి 597

తే.గీ.దేవి నావెంటరా నమ్మతించవుగద
ఇంక నేనేగి రామున కెఱుకఁజేతు
నిన్ను నేగని మాటాడి యున్న నిజము
నమ్మ రాముండు గుఱుతీయవమ్మ నాకు 598

సీత గుఱుతు లిచ్చుట

ద్వి. సీతమ్మ, రాముండు చిత్రకూటాద్రి
ఘాతకుఁ గృపఁ గన్న కాకాసురకథ 599

ద్వి. వినిపించి హనుమకు, వీరరామునకు
మనవి నేయుము దీని వినినంత నమ్ము 600

ద్వి. శరణన్న రక్షించు సంప్రదాయమ్ము
మఱువ రాదనుచు నా మాటగా ననుము 601

ద్వి. ముక్కు-తో ననుఁ గాకి పొడిచిన యంత
దిక్కు-ల కెగబ్రాకి దిక్కే-మి గనక 602

ద్వి. గ్రక్కున నీపాద కమలంబు లంటి
మ్రొక్కు- కాకాసురు దిక్కొ-న నీవు 603

ద్వి. నాదిక్కు-గావేమి నళినాయతాక్ష
ఏది నీబ్రహ్మాస్త్ర మిప్పుడు లేదె 604

ఆ.వె.ముక్కు- తోడ కాకి పొడిచిన మాత్రాన
వీడవొక్కొ- పక్కి వెంటి బడఁగఁ
బరక దీసి యొందు బ్రహ్మాస్త్రముగఁ జేసి
నేతు దైత్యరాజు వీడి తేల 605

ఆ.వె.అపహరించి దైత్యు డపరాధియై యుండ
వీడినావ వాని వీరరామ!
నన్ను బొడిచి శరణ మన్న కాకిని బ్రోచి
దయను జూపియున్న దాశరథివి 606

ఆ.వె.దయను జూపి నీదు దాసినిఁ గరుణించి
పుటుక మొదలు నీకె ప్రొకుక్కు దానిఁ
గావ రావదేలఁ ప్రోవవాశరణార్థఁ
రా దయాసముద్ర రక్షనిమ్ము 607

ద్వి. నిన్నె నాధుని గాగ నెఱనమ్మి యున్న
నన్ననాధను జేయు తెన్నును విడము 608

చం. అసురుల బాధనోపను మహోగ్రచయుండవు రాక్షసాళిపై
విసరవదేల యస్త్రముల వీరుఁడ వీవు పరాక్రముండవున్
బస చెడకుండఁగా మెలఁగువాడవు కష్ట పరంపరాగతిన్
విసిగి యనర్ధముల్ గనుట వీడితి వొక్కొ యనంతశక్తులన్ 609

చం. నిను ననిగెల్వఁగాఁ గలుగు నేర్పరు లెవ్వరులేరు సృష్టిలోన్
ననుఁ గృపఁగాంచ నీమనసునంగలదేని, యలక్ష్యమూనుదే
దనుజుల నస్త్రశస్త్రముల దారుణరీతిని, జంప కుందువే
యినకులదీపకా! రఘుమహేశ్వర సత్యపరాక్రమా పతీ! 610

తే.గీ.వీరమూర్తియు శాత్రవ మారకుండు
అన్నయాదర్శమున లక్ష్మణార్యుఁ డేని
వచ్చి రక్షింపకుండెనే వైరి దునిమి
పాపఫల మిట్టిదే యొక్కొ పట్టి కుడుపు 611

తే.గీ.అగ్ని వాయుసమానులా యన్న దమ్ము
లిర్వురును మారకుండిరే హేతువేమొ!
ఒకరి నొక్కరు వీడక యుండు రేని
వార లిపుడైన నాయార్తి బాప రొక్కొ" 612

తే.గీ.అనుచు దుఃఖాశ్రుపూర్ణ యై యనిన ఆమె
మాట లాలించి వాయుకుమారుఁ డంత
ఆమె నోదార్చె దుఃఖింప నగునె దేవి
యనతి కాలంబులోన రామయ్య వచ్చు 613

తే.గీ.నీదు దుఃఖంబు వారించి నిన్నుఁ గొనును
అమలఁ నీదు వియోగా ర్తి విముఖుఁడయ్యె
రాఘవుండన్ని పనులను, రాఁ గలండు
వైరి దునుమాడి నినుఁ గొనువాఁ డతండు 614

తే.గీ.రాఘవుఁడు దుఃఖమొందిన లక్ష్మణుండు
నా ర్తిఁ గనుచుండు నేకమై యలరు వారు
కష్టపడి నిన్నుఁ గాంచితిఁ గనల వలదు
భస్మముగఁ జేతు రీలంక వారు వచ్చి 615

ఉ. క్రూరుని రాక్షసాధముని గూల్చి యయోధ్యకు నిన్ను గొంచు నీ
వారలు రామలక్ష్మణులు వారు మహాబలులేను వార ల
వ్వారికి వానరేశునకు వానర కోటికిఁ జెప్పనున్న దే
మో రహిఁ జెప్పుమమ్మ! యిక పోయెదఁ జూచెద రాము
పాదముల్ 616

ద్వి. అను హనుమంతుని యా సీత గనుచు
విసయంబుతోఁ బల్కె వీడుచు నా ర్తి 617

సీత-ఎల్లర క్షేమ మడుగుట

ఆ.వె.కనియె లోకనాథుఁ గౌసల్య సుతునిగ
అతని నేను సౌఖ్య మడిగితినని
సల్పుచుంటి ననుచు సాష్టాంగ వినతిని
భక్తురాలు సీత పలుకుఁ దెలుపు 618

ఉ. తల్లిని దండ్రినివ్విడిచి దార నయోధ్యను వీడి సౌఖ్యముల్
డుల్లగ నన్నవెంట వనిలో దిరుగాడుచు మమ్ము నిద్దరన్
దల్లిగఁ దండ్రిగా గని సతంబుఁ జరించెడి ప్రీతి లక్ష్మణుం
డెల్లపుడున్ రఘూత్తముని నే హృది నిల్పెడి వాఁడు మారుతీ 619

తే.గీ.అన్న యాన ముమ్మాటికి నాచరించు
వాఁడు, రామునకు ప్రియుండు వాని క్షేమ

మడిగితి ననుచు వాయుజా యతని కనుము
నాదు మాటగ నతనికి మోద మలర 620

ఉ. వానరముఖ్య! నాదు వ్యథఁ బాప సమర్థుఁడ వీవె కర్తవున్
దీనికి నీవె, రామునకు దీని నెఱుంగగఁ జెప్పి వెంటనే
పూనఁగఁ జేయుమీ కృషిని బూజ్యుఁడు వచ్చి ననుంగొనంగ వే
మానక చచ్చు సీత యొక మాసము దాటిన నంచు నెల్పుమీ 621

తే.గీ. వరసురేళు లక్ష్మి పాతాళమునఁ జేర
విష్ణు వంత నామె వెదకి దెచ్చి
నటుగ దైత్యనాథుఁ డపహరించిన భార్య
తన్నుఁ బ్రోవ గోరుచున్న దనుము 622

మ. అని చూడామణి విప్పి కొంగుముడి సీతమ్మంతటన్ వాయుపు
త్రునకిచ్చెన్ విభుఁడంత గుర్తుగని సంతోషించి, తన్ జ్ఞప్తికిం
గొనఁగా మారుతి సూక్ష్మరూపుఁడగుచున్ గొంపోవఁగానెంచి దా
నిని వ్రేలన్ బిగిఁబెట్టఁగా విఫలుఁడై నిర్గివ్వుఁడై భక్తియై 623

ఆ.వె. సీత కంత మ్రొక్కి చేమోడ్చి శిరమునై
తమిని జానకికి ప్రదక్షిణమ్ము
సలిపి దశరథు స్నుష సన్నిధి నిలిచియు
మనసుచేత రాము మహితుఁ జేరె 624

తే.గీ. మణి నొసంగుచు సీతమ్మ మారుతి కనె
దానఁ గననౌను, నాతల్లి దశరథుండు
రామునకు జ్ఞప్తివత్తురీ రత్నమిచ్చెఁ
గాన్కగాఁ దల్లి పరిణయ కాలమందు 625

మ. హనుమా! రాముఁడు వచ్చి నన్నుఁ గొనఁగా యత్నంబ
దేమున్నదో
గను భాఁపంచిక నీచియేసుమ! మహాకష్టాబ్ధి యందుంటి రా
మునిఁ బ్రోత్సాహము నేని యొడ్డుగనఁగా బూనంగ గర్తవ్యముం
గొనవే దాన శమించు దుఃఖమిక నాకుం దోడ్పడం గోరెదన్ 626

తే.గీ.అవనిజాత పల్కులు విని యటు లొనర్ప
బాసఁ జేసి పయనమూను బ్లవఁగవరుని
కనియె రాము లక్ష్మణు క్షేమ మరసితి నని
తెలుపు మంచు డగ్గుత్తిక పలుకు తోడ 627

ఉ. వానరరాజునుంట్ల వఁగ వర్యుల వృద్ధుల నెల్లకీచులన్
గానఁగనుండి క్షేమము వినం దలపోయుచునుంటి నంచునున్
నానుడిగాగ వారలకన న్నిను గోరెద ధర్మరీతిగాఁ
బూనిక నేయు మీవ నను బొందఁగ సత్యపరాక్రముండికన్ 628

కా. నిన్నుం జూచితి నీహితంబు విని శాంతింబొందితింగొంత రా
నున్నారంచు రఘూద్వహుల్ వినుచు సంతోషించితిం గాని ఆ
పన్నున్ నన్దరిఁ జేర్పఁ గల్గు గురుదేవా నీవుఁ నన్వీడుచో
మున్నున్నట్టిగతిం దపించెదను నీ వుంబోయి వే రానిచో 629

మ. హనుమా యిచ్చితిఁ బెండ్లికాలమున లభ్యంబై నఁ జూడామణిన్
గొనుచుం జూపుము రామభూవిభునకున్ గుర్తించు నిన్నున్ శిరం
బున నేదాల్చుచుఁ జూచుచుండియె సతంబుంబొందుదుం
గొంత శాం
తిని దీనిన్ విడనాడుచుంటినిసుమా! నీకోర్కి కార్యార్థమై 630

తే.గీ.ఇంత వఱకేరెఱుంగని వింతగాధ
దాని గాకాసురుని కథ దాచకుండ
నీకుఁ జెప్పితి రాముండు నిన్ను గుఱుతు
నేయఁ జెప్పము జానకి చెప్పినదని 631

ఆ.వె.మఱలి కడలిదాట మారుతీ రేపుండి
యలపుఁ దీర వెడల నౌను గాదె!
పడియుఁ బడుచు దైత్యబాధల నిసుఁ గాంచి
కొంత యోర్మిఁ బొంది శాంతిఁ గంటి 632

ద్వి. అని వాయుజుని రాక నాత్మలోఁ దలఁచి
జనకజ పలుకాడ హనుమంతుఁ డనియె 633

తే.గీ.రాముఁడు ప్లవగాధిపుఁడును లక్ష్మణుండు
వానరతతుల భల్లూక వారములను
వెంటఁ గొనివచ్చి లంకకుఁ మంటఁ బెట్టి
రావణునిఁ జంపి నినుగొనిఁ బోవ గలరు 634

తే.గీ.కనెద వీవమ్మ మన బలగంబు నెల్ల
లంక ద్వారంబుకడ నగ్ని రాజుచుండ
లంక భస్మంబుగాగ నా రావణుండు
మడియఁ గనఁ గల్గుదానవు మైథిలి విను 635

ద్వి. అని యూరడించెడి హనుమంతుఁ గనుచు
జనకజ వెలిబుచ్చె శంక నొకండు 636

జనకజశంక

ద్వి. ప్లవగులు భల్లూక వర్గసంతతులు
జవమున్న వారలె జలనిధి దాట 637

ద్వి. శతయోజనాబ్ధిని శక్యమా రాజ
సుతులకు దాటంగఁ జూడఁగా నన్ను 638

ఆ.వె.వాయు దేవుడరయ వై నతేయుండును
నీవు దక్క నితరు లీ వననిధి
దాటఁ గల్గువారె దాటుదురని
నమ్మఁ జాలకుంటి నుమ్మి హనుమ 639

తే.గీ.అయిన నీ వొక్కరుండవె యనురపతిని
జంపి నను రాఘవున కప్ప గింపఁ గలుగు
శక్తిఁ గలవాడవే కాని శత్రువిజయ
కీర్తి నీకె దక్కును నాకు కీర్తి చెడును 640

ఉ, రాముఁడు స్వీయబాణతతి రావణు నాహవమందు జంపుచున్
క్షేమము గాగ నన్నుఁ గొని చేర నయోధ్యకు గీర్తిదాయకం
బౌమహితాత్ముఁడైన రఘుపర్యునకున్ జనకాత్మజాతకున్
భీమబలుండు రామునకుఁ జేరిడఁగల్గిన మార్గమయ్యదే 641

చం. ప్లవగవరుండ సర్వగుణవంతుఁడు బాహుబలాధికుండు.రా
జవరుఁడు రాఘవుం డరులఁ జంపియె నన్నుఁ గొనంగ నొప్పు బా
ణవితతి యెల్లఁగుంటువడు నా అరిఁజంపఁగఁ జాలకుండునా
అవనిజఁ బొంది కీర్తిఁ గను యత్నమె రాముని బూనఁ
జేయుమీ 642

హనుమశంక-నివారించుట

ఉ. వానరరాజు సూర్యసుతవర్యుఁడు వాయుసమానవేగముం
బూని చరింపఁగాఁ గలుగు భూమిని నాకసమందుఁగూడ రా
మానుజుఁ బోలె నీపతికిఁ నండగ దండగ నున్నవాడు వే
నేనలఁగూడి రావణునిఁ జేర్పఁడఁ జేయఁగవచ్చు జానకీ 643

మ. ప్లవగాధీశ్వరువాహినీతతులలో వారాశి లంఘింపఁగా
జవముం గల్గి మనోగతిం బఱుగఁగా సామర్థ్యమున్నట్టి ధీ
రవరుల్ వేనకువేలుగాఁ గలరు వా రడ్డంబుగా నిల్వగా
దివియందుం జరియింపనోపెద రహో! దేవీ! ధరాపుత్రికా! 644

తే.గీ. అతుల సత్వసంపన్నుఁడా అర్క-సుతుఁడు
వచ్చి భల్లూకములతోడ వనధి దాటి
నీదు కార్యంబు సాధింప నిశ్చితుండు
అమ్మ వై దేహి! వీడుమీ యార్తి నింక 645

తే.గీ. కలరు సుగ్రీవనృప బలగమ్మ నందు
పెక్కు వారలు దిక్కుల ద్రొక్కియున్న
వీరభరులెందఱో నన్ను మీఱు వారు
నా సమానులు లొజ్జు వానరులు లేరు 646

శా. నాకంబెం గడు నుత్తమోర్ బలియులున్నారెంచ సుగ్రీవసే
నాకూటంబున నాయదృష్టమున ధన్యంబంద నాజన్మ నీ
తాకళ్యాణిని గాంచనోచితిని సంత్రాణంబెల్ల లంఘించి,రా
సాకల్యంబుగ వింటి నామె నుడి నే సామాన్యుఁడన్ మైథిలీ 647

ఉ. జానకికి! యార్తివీడు మిక చయ్యన వానరు లబ్ధిదాటి లం
కానగరంబు ద్వారమునఁ గాలిడఁజూతురు రాములక్ష్మణుం
బూనుచు నాదు మూపుపయి బొందుగ వచ్చిన నన్ను వారలం
గానఁగ నౌను నీకు రఘుకాంతుని బొందెడ వీవు నమ్ముమీ 648

కా. పురుషశ్రేష్ఠులు రామలక్ష్మణులనింబూనన్ మహాశంకృతిం
బరగంజేయఁగ బాణసంచయము దివ్యాస్త్రంబులన్, రావణా
సురుఁడున్ లంకయు, బంధుమిత్రసుతులన్ స్రుక్కంగ వే
జూచి, నీ
పురమున్ జేరఁగ లెక్కపెట్టుము దినంబుల్ గొన్నియే
సుమ్మికన్ 649

ద్వి. నేవెళ్లి వేవేగ నీనాథు తోడ
నీవార్త దెల్పుచు నేఁ గనియున్న 650

ద్వి. నీగతి వివరించి నీనుడి దెల్పి
వేగమే కొనివత్తు వీరరాఘవుని 651

ద్వి. అనతికాలము లోననని గన నీవు
జనకజా యోర్మిమై మననగు సుమ్మి 652

ద్వి. అనుచు వాయుజుఁడాడ జనకాత్మజాత
హనుమంతుఁ గని పల్కె నానంద గరిమ 653

హనుమవెడల-సీత-అనుమతి

ఉ. రాముఁడు గుర్తుఁబట్టఁగలఁ రాక్షస వాయసగాథఁ జెప్పి, చూ
డామణి నిచ్చితిన్ గుఱుతులన్ ద్వయముంగని విశ్వసించుఁ గా
దా మఱియొండు గుర్తు హనుమా! యిదుదాన, గ్రహింప దెల్పునా
రామునకీవు, భూధవ లలాముఁడు తోడనె సంతసించెడిన్ 654

తే. మున్ను నెమ్మోమునం గల బొట్టు చెదర
మణిశిలను బూని యమర్చె బొట్టు

నే రెఱుంగని గుఱుతిద్ది యెఱుక నేయ
నమ్మ, నీమాట లేవిధమ్ము నమ్మ గావ్య 655

తే.గీ.ఎదురు తెన్నులు జూచుచు మది సతంబు
రామలక్ష్మణసుగ్రీవ రాజవరుల
నిన్నుఁ దలఁచుచు మీరాక నెన్నుచుండు
వెళ్ళి రమ్మింక శుభమగు వీరహనుమ 656

తే.గీ.సీత మంగళాశీస్సులఁ జిత్తములర
నామెకుఁ బ్రణామ మొసరించి ధీమహితుడు
కొలఁది దవ్వేగి మైబెంచి తలఁపసాగె
వచ్చియుండిన పనిదీరఁ బ్రమదమొంది 657

ఆశ్వాసాంతపద్యములు

ఆ.వె.శ్రీకరుండవగుచు శ్రీశ నారాయణ
రామమూర్తిగా ధరణి జనించి
మహి నరోత్తమగతి మాయఁజే ఱూనుచు
శరణమం చనంగ సాకువాడ 658

ద్వి. రామ! యాపన్నివారణ రావదేమి!
వేమారు బిల్చిన వినవేమి దేవ! 695

ద్వి. మహిపుత్రి వీడుట మామాట వినవొ!
భూజపై దృష్టిని ఱూని యున్నావొ! 660

ద్వి. రక్షింపఁగా సిఫారసుఁ జేయ నీకు
దక్షుండు వేలేరు దశరథపుత్ర 661

ద్వి. క్షమియింపవే యపచార చయమ్ము
భ్రమియింపఁ జేయుమీ రామయ్యతండ్రి 662

ద్వి. కావుమీరామ నం గావఁగా రమ్ము
కావుమీ యని యేరిఁ గలనై నఁ గోర 663

ద్వి. నిను నమ్మి శరణన్న నీవారిఁ బ్రోవఁ
దీకిక లేదొక్కొ- దీవింప దేవ! 664

ద్వి. యాచించుచున్నాడ నాలింప వేమి!
బ్రోచుట కేవెగా బూనిన వాడ 665

శ్రీ గోవింద రామాయణమున, సుందరరాముడను కావ్యంబున
దర్శనాశ్వాసము సంపూర్ణము

.....
.....

శ్రీ గోవింద రామాయణము

ఉపదేశాశ్వాసము

కం. శ్రీవరుఁ రామా యనుచున్
భావించెడి భక్తుఁడెట్టి బాములనున్నన్
బ్రోవఁగఁ దహతహఁబడు భ
క్తావనుఁ భక్తప్రియుండ అవనీజాప్తా 1

అశోకవనధ్వంసము

ఉ. చక్కని జానకీ పరమసాధ్విని గాంచితి మాటలాడితిన్
రక్కసిజేనిఁ జూచితిని రాక్షసకోటిని గాంచినాఁడ స
ల్దిక్కుల లంకఁ గాంచితిని దేజము వీర్యము సాహసంబులం
దెక్కువవార లెవ్వరొ కపీశుఁడొ! రావణుఁడో! గ్రహింపనౌ 2

చం. అసురుఁడు కాన సామము, మహోధనవంతుఁడు కాన దానమున్
మెసవుచు ద్రాగుచుండుట నమేయబలాధికుఁడౌట భేదమున్
వెన జయియింప దైత్యు నివి వీలగునా! విఫలీకృతంబులౌ
పసగల దండనంబునె యుపాయముగాఁ గొనఁ గార్యసిద్ధియే 3

తే.గీ.కార్యసాధనమునఁ బరా క్రమము కన్న
వేఱుపాయంబు ఁగన, దైత్య వీరవరులఁ
గొందఱను నేనె చంపిన గొడవతీరు
కండ్లు క్రిందకుఁ దిగవె రాక్షసులకంత 4

తే.గీ.ఆజ్ఞగల కార్యమొనరింప నలవి యగునె
దాని కనువగు కార్యముల్ బూనని యెడ
నసలు పని కడ్డులేని కార్యంబు లెల్ల
జేయు నపుడు మాత్రము కార్యసిద్ధి గలుగు 5

తే.గీ.సీతఁ గనినాడ నంతట సిద్ధి యగునె
కార్యమెల్లయు ఁగార్యసంగతము గాఁగ
వివిధకార్యంబు లూను వివేకి యొకఁడె
కార్యసాధకుఁడగుఁ బొందుఁ గర్మఫలము 6

కం. నేనే రావణుని బలముఁ
గానందగు నెంచిచూడఁ గపివరబలమున్
వానరపతికిం దెల్పఁగ
దానవ వానరుల తారతమ్యము లెల్లన్ 7

తే.గీ.అపుడె సుగ్రీవు నాన నే ననుసరించు
వాఁడ సగుదును రణమూనువాఁడ దాన
నెఱుఁగఁగా నగు రావణు నింగితమ్ము
దర్పమును గూడ మఱివేరు దారిలేదు 8

కం. పూనక యుద్ధంబెటుగా
దానవనాథుం డెఱుంగు దైత్యుల శక్తిన్
వానరుఁడనగు నాబలమును
గానన్ యుద్ధంబుఁ బూనఁగావరె నిపుడే 9

ఉ. పోవఁగ నెంతు యుద్ధమును బూనుచు నేనె స్వమంత్రియుక్తుఁడై
నేనలతోడఁ గూడి రణసీమ నెదుర్కొను రావణాసురున్
వాని మనఃప్రవృత్తి నిజబంధుబలంబును నైన్యశక్తినిన్
మానుగ సంగ్రహించిన కపిమాన్యునకుం దెలుపన్
యథార్థమున్ 10

వ్వి. అటుపైన కిష్కింధ కరుగఁగా నెంతు
పటుతరశక్తిమై వరలఁగా జయము 11

గం. కనులకు నెమ్మనంబునకు గాంచ నశోకవనంబు సంతసం
బొనరుచు నందనంబనఁగ నొప్పుగఁ బుష్పలతానికుంజవృ
క్షనికరయుక్తమై, యిది వికావికలై చనునట్లు సేయఁగా
దనుజవరుండు పంపెడిగదా నిజనైన్యము నంతఁ బోరఁగా 12

ఉ. మక్కువ బెంచియున్నవన మంతయు ధ్వంసమొనర్చి బూనెదన్
గ్రక్కున రావణుం డనుపుగా బలమశ్వరథేభయుక్తమున్
క్రుక్కఁగఁ జేయఁగా ననుఁ ద్రిశూలము లాదిగ నాయుధాళితో
నెక్కొన, నంత వారి ననినే దునుమాడి జయంబు నొందనౌ 13

ఉ. కోరిక మీఱ యుద్ధమునకుం దిగనొప్పు నుపాయమేమి ఏ
చారినిఁ ద్రొక్కఁగా వలయు దైత్యబలంబు నశింపఁజేసి నే
పోరి మదీయసత్వము సమూలముగా నిక రావణాసురుం
డారయ వాని సైన్యబల మారసి సింధువు దాఁటి పోయెదన్ 14

తే.గీ. అసురనాథుని సొంపగు నతులవనము
దీనిఁ బాడొనరింపఁగ వాని కపుడు
కోప మొదవుట తప్పదు కోపగించి
నన్నుఁబట్టనెంచి నిజసైన్యమును బంపు 15

కం. ఇదియగు దగుపని రావణు
మదిఁని గలంప రణమున మానక వనముం
దుదముట్టించెద నంచని
యెద నెంచుచు మారుతి వని నెల్లయుఁ జెఱపెన్ 16

తే.గీ. చెట్టు చెట్టునఁ దూకుచుఁ గుట్టువీడి
వాని భువిఁగూల్చి వనమెల్ల ఁ జాడునేసె
వీరవాయుజుఁ డప్పుడు విచ్చలవిడి
నా యశోకవనంబు లయంబుఁజేసె 17

ఆ.వె. ఎండు కట్టె యగ్ని మండి కూలెడి రీతి
పెఱికి విఱిచి వృక్ష వితతి నెల్ల
సుమచయంబు లతలు సొంపఱి నేలపైఁ
బడినవి హనుమ వనిఁ బడి చెలంగ 18

శా. వృక్షాగ్రంబులనున్న పక్షివితతుల్ భీతిల్లి వేపాఱుచున్
రక్షోనాథు పురీనివాసులు వినన్ రావంబు నల్వైన వనీ
రక్షన్ హాయిగ నిద్రఁజెందు మృగవారంబెల్ల వేలేచుచుం
గక్షల్ దాటుచుఁ బర్వులెత్తి రొద నాకంబంటఁగాఁజేయుచున్ 19

తే.గీ.క్రీడలకుఁ గట్టియుండిన గిరియుఁ గూలె
వనవిహారార్థ మలరెడి వనచయంబు
నేలమట్టముగా భువిఁ గూలి పోయెఁ
గొలకులన్నియుఁ జెడిచెడె సలిలమెల్ల 20

ఆ.వె.భగ్నమాయెనుగద ప్రమదావనంబెల్ల
నింపు సొంపు లేక యించు కేని
దహనమైన దాని చందంబుఁ గానుండె
సకలవనము చెడియె వికలమగుచు 21

ఆ.వె.వనముఁ బాడు జేసి ద్వారంబు కడనిల్చెఁ
బ్రళయకాల రుద్రు భంగి హనుమ
మేరు పర్వతమన ధీరుఁడై నిలబడి
చూడ భయముఁ గొల్పు [1]సుందరుండు 22

తే.గీ.జానకీదేవి కాపలా బూని యుండి
యప్పుడే నిద్రఁ గాంచిన యసుర లెల్ల
పక్షిమృగసమూహంబు వేపారు రవము
వినుచు మేల్కొని వనియెల్ల వీక్షణుట కని 23

రక్కసులు-సీత

ఉ. ద్వారమున శ్మయంకరుని వాయుజు వానరుఁ గొండఁబోలు భీ
తారుణనేత్రునిం గనుచు నంతట గుంపులు గాగ నిట్టటుల్
పారిరి భీతచిత్తలయి పర్వనఁ గొందఱు జేని యొద్దకుం
జేరిరి కొందఱంత వెస సీతను డాసిరి ప్రశ్నఁ జేయుచున్ 24

ఉ. ఎవ్వఁడె సీత వీడు కపి యీవని నంతయుఁ బాడునేనె వీ
డివ్వని నెప్పునేరె మఱి యేరి నిమిత్తము వచ్చె వానరుం
డెవ్వడు పంపఁగావచ్చె నిను నిచ్చట గాంచుచు మాటలాడెగా
యవ్విధమంతయుం దెలుపుమా భయమేల వచింపు సుందరీ 25

---

1. సుందరుండు-హనుమంతుఁడు

ద్వి. అనఁగఁ బతివ్రత యవనిజ యిటకెఁ
దనకేమి తెలియని దానిగా నప్పు 26

ద్వి. మీమాయ మెల్లయు మీకెగాఁ దెలియు
సామాన్యమొక్కొ రాక్షసమాయ నెఱుఁగ 27

ఆ.వె.పాము పాదములను బామెగా యెఱుఁగును
దైత్యమాయ నెంచ దైత్యుఁడె కగు
నెవఁడొ యీవనచర మెటనుండి వచ్చెనో
యేలవచ్చెఁ జెప్పు చెల్ల మీరె 28

ఉ. ఇచ్చకు వచ్చు రూపము యథేచ్ఛగఁ దాల్చఁ గలట్టి దైత్యుఁడే
వచ్చెను గోతిగాగ యని భావమునం దలపోయుచుంటి నే
నచ్చెరు వొందితిన్ భయము నందితి వానినిఁ జూచి కోతి కొ
మ్మచ్చులఁ జూపి యీవనము నంతయు బాడొనరించినాఁడహో 29

ద్వి. అని సీత పలుకాడ వినుచు రక్కెసలు
జనకజ రక్షకై వనివీడ రపుడు 30

రక్కెసలు-రావణునకు-దెలుపుట

కం. కొందఱు తమ రాజును గని
కొందల మందుచు వనంబు గోతి యొకండే
చిందర వందర నేయుచు
నందంబెల్లయుఁ జెరిపె నటించని రంతన్ 31

కం. తరువుల విఱిచెను లతలను
ధరఁ బడవైచెఁ బొదరిండ్ల ధాత్రింగూల్చెన్
గిరియును గొలఁకులు రూపఱి
పరగంగాఁజేసె వనము వానరు డొండే 32

ఆ.వె.దండి మగఁడు వాఁడు కొండంత మేనితో
దీర్ఘ బాహుయుతుడు తేజు వాఁడు
చెట్టు చేమలన్ని చేతితోఁ బెఱికిన
బలయుతుండు ధైర్యవంతుఁ డతఁడు 33

ఆ.వె.వనము బాడు నేసి ద్వారంబు కడనిల్చె
భీతి గొల్పుచుండి భీకరుండు
కాని వాడు సీత కమలాక్షి యుండిన
చెట్టు దాక లేదు చెఱుప లేదు 34

ఆ.వె.సీత నడుగ నామె చెప్ప దొక్కింతయు
దైత్యమాయ గాగ దలచితి ననె
సీత కొఱకె వాడు చేరె నీపురి సీత
తోడ మాటలాడె వాడు రాజ 35

ఆ.వె.శ్రమ యనంగ నెఱుగ జాలని వాడయ్యె
సీత యున్న చెట్టు చెఱుప లేదు
శింశుపాతరువును జేరియుండెను సీత
దాని మాత్రముంచె దానవేంద్రుఁ 36

ఉ. నీవు హృదిన్ గ్రహించితివి నీరజనేత్రను దానితోడ నే
మో వచియించి యామెనుడి మోదముతో వినె పాడు జేయఁగా
నీ వనఁబూనె నీవు గ్రహియించిన యామెతొ మాటలాడె వీ
డీవిధి రెండు తప్పిదము లేర్పడఁ జేసెను శిక్షకర్హుఁడై 37

ఉ. వీడహో రాముదూతయె కుబేరుని దూతయె ఇంద్రు దూతయో
పోడిమి గల్గి ధీరుగతిఁ బోరికి సిద్ధముగాగ నుండె నీ
తోడుత వీని వానరుని దొందరగా బరిమార్చి వేయుమీ
చూడ నితండు భీకరుఁడు శూరుఁడుగా గనిపించుచుండెగా 38

కం. అని రక్కెస లాడిన మా
టను విని యుగ్రుండగుచుఁ బడయుతేలకొ వీ
నిని వెంటనె చంపించెద
వని విధ్వంసకు విడువను బట్టుచుఁ గొట్టన్ 39

హనుమ కింకరులు

తే.గీ.కోపమున మండిపడుచుండి కోతి యెవఁడొ
వచ్చి యంతఃపురవనంబుఁ బాడు చేసె

వాని నిగ్రహించుచు రండు వానరుండు
వాఁడనుచుఁ గింకరులను రావణుఁడు పంపె 40

ఉ. కత్తులు శూలముల్ మఱియుఁ గార్ముకముల్ గొని కింకరుల్ హరిన్
మొత్తగ వేగమే చనిరి భూపతి రావణు నాజ్ఞ చొప్పునన్
జిత్తము రామపాదసరసీరుహసన్నిధినుంచి పోరుకై
హత్తిన చిత్తవృత్తి ననిలాత్మజుఁడంతట వారి డీకొనెన్ 41

ఉ. వాలముఁ ద్రిప్పుచున్ హనుమ పట్టున నేలను గొట్టి భూమి గ
గ్గోలయి లంకనెల్లరును ఘోషిలునట్లు భుజంబుఁదట్టి వే
యాలము సల్పఁగా నఱచె నాభటు లెన్మిదివేలమంది యా
భీలముగా బయింబడుచు బిట్టుగఁ గొట్టఁగసాగి రంతటన్ 42

హనుమంతుడు ప్రకటనము

ఉ. శ్రీమహితుండు భూవిభుఁడు సీతవిభుండు సలక్ష్మణుండు నై
రాముఁడు సూర్యఁజుండుఁ గపిరాజు జయించెడివారు మిమ్ము నే
భీమబలుండ నేహనుమ పేరునఁ బర్వెడి వాయుసూనుఁడన్
గాముకులై న రక్కసుల కాలముదీరె నశింత్రు మీరికన్ 43

చం. జయము జయంబు రామునకు సత్యపరాక్రమ వీరమూర్తికిన్
జయము సుమిత్రపుత్రునకు శత్రువిదుండగు శౌర్యమూర్తికిన్
జయము ప్లవంగనాథునకు సాహసవర్తికి ధీరమూర్తికిన్
జయము పతివ్రతామణికి సాధ్వికిఁ బూతధరాత్మజాతకున్ 44

మ. హనుమంతుండను రామదాసుఁడసదా; ఆవాయుసూనుండ న
న్నునిఁ గెల్వంగ సమర్థులెవ్వరిలలోసన్ లేరుగా రావణు
ల్గనరే మృత్యువు వేయిమందియయినన్ లంకాపురం బిప్పుడే
చను నాశంబయి మీదు కంటియెదుటన్ సర్వంబహో
చూడుడీ 45

తే.గీ.లంక నాశనమై ఘోష సంకులంబు
గాగ సీతమ్మకే నమస్కార మిడుచు
బోయెదఁ గృతార్థతంగని పురుషవరుని
రాముఁ గానఁగఁ జనువాఁడ రాగమరల 46

తే.గీ.అనుచు భీకరధ్వానంబు హనుమ సలిపి
భయదగంభీరరూపంబుఁ బ్రబలఁ జేసి
రక్తవర్ణుండుగా నిల్చె రాక్షసేంద్రు
కింకరులు చుట్టిముట్టగఁ జంకులేక 47

తే.గీ.తోరణీశ్రిత పరిఘను దోడఁ గొనుచు
జుట్టుముట్టిన కింకర శూరవరుల
వరుసఁ బెట్టుచు భువి గూలఁబడఁగఁ జంపి
హుంకరించుచు గుమ్మంబు నొద్ద నిలిచె 48

తే.గీ.కింకరుల నెల్ల వారలఁ గొంకు లేక
జంపి యుండుట రాక్షస చక్రవర్తి
విని మహోగ్రుఁడై తోడనే వీరవరుఁ బ్ర
హస్తుఁ బుత్రుని బొమ్మనె హనుమఁ బోర 49

చైత్రప్రాసాద ధ్వంసము

తే.గీ.ఆ ప్రహస్తసుతుఁడు వచ్చు నంతలోన
నెదురుగానున్న గుడి మేడ నెల్ల హనుమ
పాడొనర్చుచు శిఖరంబు పైన నెక్కి
బాలభాస్కరుఁడోయను లీలఁదనరి 50

ద్వి. సోఁకుల గుండెలు క్షోభిల్లు నటుగ
భీకరార్భటిఁ జేసె వినఁగ రక్కసులు 51

ద్వి. గుడి రక్షకులు మూర్ఛఁ గూలిరి యంత
వడివడి పిట్టలు బడినవి నేల 52

ద్వి. అస్త్రవిజ్ఞుఁడు రాముఁ డతుల వీరుండు
శస్త్రకోవిదమూ ర్తి సౌమిత్రిఁ గూడి 53

ద్వి. రామ లక్ష్మణుండు ప్లవగాధిపతియు
రామకార్యార్థులై రాఁగల వారు 54

ద్వి. రాక్షసవాసంబు లంక నాశంబు
వీక్షింపఁ గలరింక వేవేగ వినుఁడు 55

ద్వి. హనుమంతుఁడనువాడ ననిలాత్మజుండఁ
గన వచ్చినాఁ సీతను రామసతిని 56

ద్వి. రామ దాసుండ నీలంకాపురంబుఁ
హోమమొనర్చెద రామార్పణముగ 57

ద్వి. మహీసుతకంత నమస్కారమిడుచు
నహివైరి చందాన నరుగఁగాఁ గలను 58

ద్వి. రావణుఁ వేయి రణరంగ మందుఁ
బోరాడ చునిమెడి వీరుండ నేను 59

ఆ.వె.అనుచు బొబ్బవెట్ట నాసురులందఱు
వినఁగ గుడిని గాయు వీరభటులు
నూరు మంది వచ్చి పోరాడసాగిరి
చుట్టుముట్టిరి కపి సుడి విధాన 60

ద్వి. వివిధాయుధంబుల వేవేగఁ బోర
రవిశిష్యుఁ డాఁకిరి రాక్షసభటులు 61

ద్వి. స్వర్ణపరిష్కృత స్తంభంబుఁ బెఱికి
పూర్ణాహుతిగఁజేసె బొలుపగు మేఁడ 62

ద్వి. గిరగిర ధ్వజమును గెరలుచుఁ ద్రిప్పఁ
బరగెను నిప్పండుఁ ప్రజ్వలించుచును 63

ఆ.వె.భటశతంబు మడిసెఁ బ్రాసాదమంతయు
గాల్చి వేసె దుమ్ము గాఁగ నగ్ని
అంతఁ జేరి హనుమ యంతరిక్షమునఁ
బలికె, లంకనెల్ల వారు వినఁగ 64

ఉ. వేనకు వేలుగాఁ బ్లవగవీరులు నన్ననిమించువార లీ
జానకి జాడఁ దీయ నలు చక్కి-యలం దిరుగాడుచుండి రా
వానరకోటియందుఁ గల వారు సహస్రమదేభతుల్యులే
మీ నగరంబు నిల్వదుసుమీ యెకిమీడును మీరు చావరే 65

ఉ. వేవురు రావణాసురులు వేయి విధంబులఁ బోరు సల్పినం
జావకయుండఁజాలరు నిశాచరులెల్లరుఁ జచ్చువారు సు
గ్రీవుఁడు నేరు నైన్యయుతిఁ జేరుచు లంకకు గోళ్ళఁ గోరలన్
మీ విభు మిమ్ము జంపెద రమేయబలుల్ ప్లవగేశనైనికుల్ 66

ఉ. వైరముఁ బూనినారు రఘువర్యుఁడు రామునితోడ మీర లా
వీరుఁడు నర్కసూనుఁగొని వేకపినైన్యము తోడ లంకకుం
జేరెడివాఁడు రావణుని జీల్చుచు లంక దహించు మిమ్ముఁ బో
కారుచు దైత్యనాథునికఁ గానరు గానరు లంక దైత్యులన్ 67

జంబుమాలి రాక

ద్వి. అని లంకఁ బౌరులు వినునటు పలికి
హనుమ యథారీతి నచ్చట నిలిచె 68

తే.గీ.రక్తమాల్యాంబరంబుల రక్తుఁడగుచుఁ
గుండలంబుల ధరియించి మండి పడుచు
గాడిదలు లాగు రథమునఁ గ్రాలుచుండి
విల్లుఁ గొని జంబుమాలి వేవేగ వచ్చె 69

తే.గీ.ఒక్క-పెట్టున గర్జించి దిక్కు-లదరఁ
బిడుగు పడినట్లు హనుమపై బడియె వాడు

భూమి నింగి దద్దరిలంగ బోయనంగ
రివ్వు రివ్వున నారి సారించె వాఁడు 70

చం. ధనువునఁ దూపుఁ గూర్చి తన దర్పముఁ జూపుచు హుంక
రించుచున్
హనుమనుగాంచి వీడ శర మాపవనాత్మజుఁ మోము గ్రుచ్చ నిం
డెను రుధిరంబు దాని గని తీవ్రగతిం గుపితుండు గాగఁ బ్ర
క్కఁనఁగల రాతిబండ వడిగా విసరెం గపి దైత్యు మేనిపై 71

ఆ.వె.దారిలోనఁ గొట్టె దైత్యుఁడా రాతిని
ముక్క ముక్క లౌచు భూమిఁ బడఁగ
తూపు వెంటఁ దూపు దొందరగా వీడి
యసురుఁ డంతఁ గొట్టె హనుమ నొవ్వ 72

తే.గీ.వెంటనే తాళవృక్షంబు పెఱికి హనుమ
గిరగిరగఁ త్రిప్పి, త్రిప్పి విసర నసురుఁడు
దానిఁ దునియలుగాఁ జేసి దారియండె
కడువడిగ తీవ్రశరములఁ గపినిఁ గొట్టె 73

ఆ.వె.అర్ధచంద్రుఁ బగిది నాకారమగు దాని
ముఖముమీదఁ జెవిని బోలు దాని
శిరముపైన నినుము శరముల పది
బాహుయుగ్మమందుఁ బడఁగ వైచె 74

ఆ.వె.శుభదరక్తవర్ణ సుందరవదనంబు
శరము దగిలి మిగుల సరుణమయ్యె
వికసితాబ్జ మనఁగ వెలసె రుధిరమంత
గారి హరిముఖంబు కాంతి మీఱి 75

చం. వడివడి జంబుమాలి బహు బాణములన్ హరినొవ్వఁ గొట్టగాఁ
దడయక ద్వారమందుగల దారుణమౌ పరిఘన్ గ్రహించిచేఁ

గడుఁగడుఁ ద్రిప్పి దైత్యుని ముఖంబుపయిన్ విసరంగ నంతదై
త్యుఁడు ముఖమెల్ల వ్రయ్యలయి తూలెను నేలకు వీడి
ప్రాణముల్ 76

ఉ. లే డిక జంబుమాలి యట లేదు రథంబును లేవు గాడిదల్
వాఁడు రథంబు గాడిదలు వయ్యలుగాఁజెడి రూపముల్ భువిం
దోడనె కూలె నాయినుప దూలము తాకున జంబుమాలినిన్
బూడిదపాలుజేసెఁ గపిపుంగవుఁ డెంతయు హృష్టచిత్తుఁడై 77

తే.గీ.కొళ్లు చేతులుఁ దలయును గాడిదలును
విల్లు శరములు రథమునే వేనిగాని
యచట గోచరింపవు చూర్ణ మగుచు మట్టిఁ
గలిసె నన్నియుఁ బరిఘసంఘాతవశత 78

మంత్రి పుత్రులరాక

చఁ. అరుణములైన గన్నుఁ గవ నగ్నికణంబులు రాల్చి కోఁతితోఁ
డ రణమొనర్పఁ జాలకఁ బడన్నవి వీరుఁడు జంబు మాలియాఁ
సురపతి ఖేదమొంది హృదిక్షోభిల న్యూనత నెంచి వెంటనే
పరుగునఁ బొండు పొండనుచుఁ బంపెను వీరుల మంత్రి
పుత్రులన్ 79

ఉ. రావణునాజ్ఞ మంత్రిసుతు లంతట నేడ్వురు నైన్యయుక్తులై
త్రోవనుబట్టినార లనిలోఁబడ మేలురథంబులెక్కి ఆ
కావరులైనవారు తురగంబు లిభంబుల తోడ నస్త్రసం
సేవితులై ధనుర్ధర విశిష్టులుగాఁ గనినారు మారుతిన్ 80

ఉ. తల్లులు దండ్రులున్ సుతులు దారలు బంధువులుం బురీజనం
బెల్లరు కింకరుల్ మడియరే మడిసెంగద జంబుమాలి వీ
రల్ల మహోకపి న్నెలుతురా యనిపల్కుచు భీతచిత్తులై
చల్లగరండు మీరసుచు సారెకు సారెకుఁ బల్కిరంతటన్ 81

ద్వి. నేనె పోయెద ముందు నేఁబోవువాడ
నేనె జయించెద వానరు నిపుడె 82

ద్వి. అను ప్రగల్భంబుల నాడుచు వార
లనిఁ బూన సిద్ధు నాహనుమంతుఁ గనిరి 83

ద్వి. పాడుఁజేసిన వన ద్వారంబు చెంత
వీడక నిలిచిన వీరునిం గనుచు 84

ఆ.వె.వర్షఋతువు నందు వర్షించు మేఘాళి
కొండఁ గప్పురీతి దండిగాగ
హనుమ జుట్టుముట్టె నాసురసైన్యంబు
తూపు వానమించె నేపు మీఱి 85

ఆ.వె.బాణ వర్షమంతఁ బాటించి మారుతి
వైరిబలము గుఱుతు వట్ట కుండఁ
గొండ కెగిరి మేఘమండలమును జేరి
బాణవితతి బారిఁ బడక యుండి 86

ఉ. కొందఱఁ గాలిగోళ్ళ మఱి కొందఱఁ జేతులగోళ్ళ చంపుచుం
గొందఱఁ తోకతో దునిమె కొందఱ బాహువు లన్విదల్చుచుం
గొందఱ నెత్తిమోది యిక గొందఱ నెత్తుల గాళ్ళ మోపి వా
ఱందఱఁ జంపె వేగ రుధిరంబొక వాహినిగాగఁ బాఱగన్ 87

కం. ఏనుగులును గుఱ్ఱములును
బీనుగ పెంటలు ధ్వజములు విఱిగెన్ రథముల్
గానఁగరా వెట నెల్ల శ్మ
శానముగా మాఱె దైత్య సైన్యము మడిసెన్ 88

కం. అందఱుఁ జచ్చుటఁ గనుచుం
గొందఱు పరుగెత్తిసనిరి కొందలపడి, సం
క్రందన వైరిని గని యా
క్రందనమునఁ జెప్పినారు కనవినభంగిన్ 89

ద్వి. సచివసుతుల దైత్య సైన్యంబుఁ జంపి
ఖచితంబుగాఁ దోఁట కడనుండె హనుమ 90

ఐదుగురు సైన్యాధిపతుల రాక

ద్వి. సచివ తనూజుల చావును వినుచు
వచియింపలేఁదు లో భయమెల్లఁ బైకి 91

ద్వి. భయవికారంబులు పైపైకి నుబుక
రయమున లోఁబట్టి రాకుండ వెలికి 92

తే.గీ. ప్రఘసు, యూపాక్షు దుర్ధరు భాసకర్ణు
నావిరూపాక్షు సైన్యనాయకులఁ బిలిచి
వానరుని నిగ్రహింపంగ వలయు ననుచు
నాన నిడె రావణుండంత నరుగ వారు 93

ఉ. ఆతఁడు వానరుండన మ దాత్మ కొకింతయుఁ దోచకుండె గా
నాతఁడొనర్చు కార్యముల నాత్మఁ దలంచిన వాడు గొప్పదౌ
భూతముగాఁగ దోచు సురపుంగవుఁ డీతని సృష్టినేనెనాఁ
పూతమహాతపస్యుగొని పొక్కఁగఁ జేయఁగ నాసురావళిన్ 94

తే.గీ. మును జయించితి సురలాది మునుల నెల్ల
తారు మాఱుగఁ జేయు నపకృతియె యిది
వానరుఁడు గాఁడు రాక్షస ప్రతతి నెల్లఁ
జంపఁ బంపిన యొక మహా శక్తి వాఁడు 95

మ. మును సుగ్రీవుని జాంబవంతు ద్వివిదున్ మున్నైన నీలుండు, వా
లిని నేగాంచితి వారలిట్టిగతివారే వాడికిన్ జోడు లే
డనియే లోఁదలపోసియే చనుడు, మీ రవ్వాని నిర్జింతు మం
చని గర్వింపఁగరాదు పట్టుకొని తెం డా వానరు న్బల్మిమై 96

ఉ. ఈతనివంటి వారు కల రే కపులందు మహాబలాన్వితుం
డీతఁడు తేజమాకృతుల నీతని కీతఁడె సాటి పూన్కితో

నీతనిఁ బట్టఁగావలయు నింద్రుఁడు దేవతలాది మానవ
వ్రాతము నేకమై కదియ వారల గెల్చెడి వారు మీరలే 97

ఉ. కాని జయంబు నిశ్చయము కాదు జయంబునె కోరువాడు మున్
దానె స్వకీయరక్షఁ గొని తాకఁగనౌ నరిపక్షమున్ సుమా
నే ననుదాని మీరు విని నేర్పునఁ బోరొనరింపఁ బూని యా
వానరుఁ బట్టితెండు బలవంతులు మీరలు నేనెఱుంగుదున్ 98

ఆ.వె.తేని యాన వినుచు నేనాధిపతులంత
రథము లెక్కి గజతురంగతతులు
సకల సైన్యవితతి సాగిరా వెనువెంట
నాయుధంబులఁ గొని హనుమఁ గనిరి 99

మ. రవితేజంబున నాయశోకవని ద్వారంబందు ధీరుండు వై
శ్యవిరోధింగని దుర్ధరుండు వడి వేయం బంచబాణంబుల
య్యవి యామారుతి నెత్తి దాడితముసేయం దోడనే నింగికిన్
జవమొప్పం జనె వాయుజుం డసురుఁడున్ సంగ్రామ
సంరంభుఁడై 100

తే.గీ.మింటికేగి రథంబున వెంటనంటి
బాణవర్షంబుఁ గురిపించె పావని పయి
నంతకంతకు బెంచుచు హనుమ తనువు
నెంతయో దూరముగ నింగి కేగి నిలిచి 101

తే.గీ.పర్వతముపైఁ బిడుగుపడు భంగి గాగ
దుర్ధరుని తేరుపై వడి దూకునంత
రథముతోఁగూడఁ గూలె దుర్ధరుఁడు నేలఁ
దేరు నష్టాశ్వములు పిప్పి తీరుగాగ 102

తే.గీ.ఆవిరూపాక్ష యూపాక్షు లంత నంతఁ
గనుచు దుర్ధరు చావును గగనసీమ
కెగిరి యినుప గుదియలచే బగవహించి
హనుమ తొమ్మిన మోదఁగ నాతడంత 103

తే.గీ. వేగముగ భూమికిం దిగి పెద్దమద్ది
చెట్టుఁ జేఁబూని వారల, బిట్టుగాగ
గొట్టె వారుచచ్చిరి కపి గట్టిదెబ్బ
నా విరూపాక్ష యూపాక్షు లంతరింపఁ 104

తే.గీ. గనుచు భాసకర్ణుండు బ్రభసులు హనుమ
పైకి దూకిరి శూలంబు ఁబదను క త్తిఁ
బూని వీరులై పోరాడి పొడిచిరి కపి
రుధిర వాహిని మున్గిన విధము దోప 105

తే.గీ. హనుమ యొడలెల్ల రుధిర మ యంబు గాగ
నంత వీరుండు వాయుజుం డతులబలుఁడు
సర్పమృగవృక్షఖగయుత శైలశృంగ
మునుఁ బెకల్చి కొట్టగ వారు జనిరి దివికి. 106

తే.గీ. సైన్యనాయకులందఱు సమసి పోవ
సైన్యమంతయు జంపి నాశమ్ముఁ జేసె
రథ గజ తురంగ భటరాజి రయము తోడ
నొండు మృగము నె త్తివై చుచుమఱి యొండుపైన 107

తే.గీ. సకలవిధ సైన్యమెల్లయు సమయఁ జేసి
ప్రళయకాలాంతకుఁడన ద్వారము కడ
నిలిచె శూరుండు ధీరుఁ డనిలసుతుండు
రామదాసుఁ డలసటయె రానిరీతి 108

అక్షకుమారుని రాక

మ. తన సైన్యాధిపులేవురున్ మడియ దైత్యాధీశుఁ డత్యుగ్రుఁడై
కనెఁ గయ్యానికిఁ గాలుఁజాచు సుతు వి ఖ్యాతుండు నక్షిఖ్యు ఁదో
డనె గు ర్తించుచుఁ దండ్రియానఁ గపి నా లంబందు నిర్జింపఁగాఁ
జనెదిం గాంచన చిత్రకార్ముకముతో సంరంభియై తేరుపై 109

తే.గీ.ఎనిమిది తురంగములచేఁ నిద్ధ బడుచు
వేల నింగియు నేకమౌ లీలఁ దిరుగు
హనిఁడి పెక్కిఁబులను గూడి స్వర్ణ దీప్తిఁ
దపనుచే లభ్యమైన రథమ్ము నెక్కి 110

ఆ.వె.అమ్ము పొదులఁ గూడి యష్టాసియుతముగ
సుర లసురులు తేఱి జూడలేని
అవసరమగునన్ని యాయుధంబులు గల
యతులరథము నెక్కి యక్షుఁ డపుడు 111

తే.గీ.శ్రమ దొలంగగఁ దోరణ సన్నిధిఁగల
ప్రళయకాలాంతకుండన ఁబరగువాని
వీరు హనుమంతుఁ గని యెంచి వైరిబలముఁ
దనబలము గౌరవమ్మున ఁ గనెను హరిని 112

ఆ.వె.అశ్వగజరథముల నార్భటులు నెలఁగి
గంటల గణగణలు గ్రాలుచుండ
నక్షుఁడు విడె వేగ నతులబాణంబుల
నెడ మొసంగకుండ ఁదడయకుండ 113

తే.గీ.మూడు తూపులఁ దలఁ గొట్టె మోముఁదనువు
రక్తసిక్తమాయెను వహ్ని రగులనంత
మేరు పర్వతరీతిగఁ మేనుఁబెంచి
హనుమ విహరింపసాగె సైన్యంబునందు 114

తే.గీ.ఇర్వు రాకాశమునకేగి యిల వడంక
ధీరు లొకరికొక్కరు వెను దీయకుండఁ
బోరు సల్పఁగఁ బూనిరి పొక్కె హనుమ
యక్షుఁడు విడుచు తూపు ల త్యధిక మగుట 115

తే.గీ.బాలుఁడగు నక్షు విలువిద్యఁ బావని కని
మేలు మేలని లోలోన మెచ్చుకొనుచు

చంపఁదగని వాడీతఁడు చంపనేల
యనుచుఁ గార్యార్థియై చంప హనుమ దలఁచి 116

తే.గీ.గగనతలమందుఁ దనతోడ నెగిరి వచ్చి
రథయుతంబుగ నని మహా రథికుఁడగుచుఁ
బూని నొప్పించు నక్షయుఁ బుడమిఁ ద్రోయు
విధము తలపోసి, తలపోసి వీరహనుమ 117

తే.గీ.తేరులాగెడి యెనిమిది వారుతములఁ
బ్రబలబలుఁ డఱచేతితోఁ బట్టికొట్ట
నవియు జచ్చిపడియెభూమి నంత రథము
ముక్కముక్కలై కూలెను బుడమిపైన 118

తే.గీ.రథము గూలిన యక్షుఁడు రణము వీడి
పారిపోవఁడు రోషించి పావనిపయి
పర్వతంబును గురినెడు వాన వోలె
బాణవర్షంబుఁ గురిపించె వాయుజాద్రి 119

తే.గీ.ఇతని విడువఁగరాదని యెంచి హనుమ
అక్షుని పదంబులనుబట్టి యతని నెత్తి
పట్టి తలక్రిందులుగ ద్రిప్పి తుట్టతుదకుఁ
బ్రాణములఁదీసి ముద్దగావైచెఁ బుడమి 120

తే.గీ.ఆ గరుత్మంతుఁడేవిధి నహిని బట్టి
చంపు నావిధి నక్షుని జంపె హనుమ
సురలు మునులును లోకంబు చోద్యమంద
దైత్యపతి గుండె ఝల్లని దద్దరిలఁగ 121

ఉ్వి. మడియంగ యక్షుఁడు మారుతి మఱల
వడినేగి ద్వారంబు కడ నిల్చియుండె 122

ఉ. బాలుఁడు బాహువీర్యబలవంతుఁడు శస్త్రవిశారదుండునుం
గాలముఁజేనెనంచు విని కార్ముకపీనని బుత్రునెంచి లో

జాలఁగ గుందె తావెలికిఁ జాటకు లోఁగలభీతిఁ గోతితో
నాలమొనర్చి సైన్యపతు లందఱు మంత్రిసుతుల్ గతించుటన్ 123

సీ. వానరచేష్టయే వని ఁబాడుసేయుట
యని కింకరులఁ బంపె నతనిఁబట్ట
కింకరావళి చావఁగొంకక ద్వంద్వ యు
ద్ధసమర్థు బ్రహ్మ స్త్ర తనయుఁ బంపె
చావఁగ నాతండు సచివాత్మజుల విలుఁ
బూను దిట్టల ననిఁ బూనఁ బనిచె
కార్మికవీరులు కడతేర ననిసల్పు
సైన్యాధిపులఁ బంపె సాహసికుల
సైన్యాధిపులు చావ శస్త్రాస్త్రచాపంబులఁ
బోరాడు బలవంతుఁ బుత్రుఁబంపె

తే.గీ. శస్త్రచాపయుద్ధముల ప్రసక్తి వీడి
యవియు నిష్ప్రయోజనమని యాత్మఁ దలఁచి
అస్త్రవేత్త యొకండె ఆ హరిని బట్ట
నెఱుఁగునని రావణుఁడు పంపె నింద్రజిత్తు 124

ఇంద్రజిత్తు రాక

ఉ. వచ్చిరి కింకరుల్ మడిసె సాహసవంతుఁడు జంబుమాలియున్
జచ్చిరి మంత్రిసూనులును జచ్చిరిగా దళవాయు లేవురున్
జచ్చెను నక్షుఁడున్ సకల సైన్యము నాశనమాయె నేమనన్
వచ్చును గోఁతినొక్కరుని బట్టఁగఁ జాలరు యోధులెల్లరున్ 125

తే.గీ. రామదాసుఁడట! యొకఁడె, భూమి మీద
గగనమున సంచరించు శాఖామృగంబు
చంపె మన యోధులను బహు సైనికులను
బట్ట నలవిగాకుండె వేపట్టు మతని 126

ఉ. నీవె మహాబలుండవును నీవె మహా స్త్రీవిశారదుండవున్
నీవె భయంకరుండవును నింగిని నేల సురాసురాళికిన్
నీవెగదా సురేశుని జయించిన వాడవు బెక్కు-మార్లు ము
న్నీవు తపంబు సల్ప విధి నీకొసగెంగద మెచ్చి యస్త్రముల్ 127

ఉ. బాహుపరాక్రమంబున విభాసురదివ్యతపస్సువల్ల నీ
దేహము రక్షితంబెపుడు దేశము గాలము గు ర్తెఱుంగుచున్
సాహసమూని కార్యముల సర్వసమర్థత జేయుదీవు నీ
వాహవమందున న్జయము నందుచు గోతినిదెమ్ము పుత్రకా 128

తే.గీ. యత్నము న నని నీ కశక్యంబు లేదు
తగిన యోజన నీ కసాధ్యంబు గాదు
అ స్త్రీబాహుబలముల నిన్నరయకుండ
మూడు లోకంబులందున లేడెవండు 129

ద్వి. అని నేయువేళ నేనిను నెంచి మదిని
కనువాడ ధైర్యంబు గదనరంగమున 130

కం. నీతో సరి యెవ్వారలు?
చేతోమోదంబుగల్గ జేయగ నాకున్
వాతాత్మజునిం బట్టుము
నాతో సరియైనవాడ నాప్రియపుత్రా! 131

ఉ. మానక రాక్షసాళి కవమానముగూర్చుచునున్నవాడహో
నైనికవారమందు వెస నైరవిహారము చేయుచుండి యా
వానరుడొక్కడుండె భటవర్గము జంపెను గుంపుగుంపుగా
వానిని బట్ట వ్యర్థములు ద్వంద్వరణమ్మును శస్త్రబాణముల్ 132

ఆ.వె. అస్త్రవిదుడు? యుక్తి నతనిం బట్టుము నీవ
ఆయుధంబులేక హస్తయుగళి
భూ నభస్సులందు బోరాడ గలవాడు
వాయువేగగామి వాడు సుమ్మి 133

ఆ.వె.పని యొకింతకాదు వజ్రాయుధంబున
నైన్యతతిఁ గొనఁ బని చక్క బడదు
అగ్నిహోత్రతుల్యఁ డాతని పిడికిటఁ
బొడిచి చంపవలను బడదు సుమ్మి 134

తే.గీ.జాగరూకుఁడవై యని సఁల్పు మీవ
వైరి బలమెంచి నీబల మారసియును
మన చమూతతి మడియక మనెడి యటుగఁ
బోరి జయమొంది రమ్మివు పోయి రమ్ము 135

ఉ. నానుడి విస్మరింపకుము నాయన! నీదు మహా స్త్రీజాలమున్
లోన స్మరించుచుం జనుము లోపము నేమఱుపాటు లేక ఆ
వానరుతోడ డీకొను ముపాయముగాగ నపాయమేమియుం
గానక యుండురీతి జయకాంక్ష మహా స్త్రీబలాన్వితుండవై 136

తే.గీ.యుద్ధభూమికి నిన్నంప నుత్తమమొకొ!
కాని రాజవిధిఁ దీర్పఁ గడఁగ వలయు
రాజనీతి ననుష్ఠించు రాజులకును
క్షత్రియులకును యుక్తంబు క్షాత్రనీతి 137

ఉ. బాలుఁడవీవు నిన్ననికిఁ బంపుట యుత్తమకార్యమేనె కా
జాల దటంచెఱింగియును క్షత్రియధర్మము నెంచి చూచి భూ
పాలకు ధర్మమారసి స్వబాధ్యతనే గమనించి వైరితో
నాలము నేయఁ గోరితి జయంబునె గాంచుము పోయిరా
సుతా! 138

ఆ.వె.అనెడి తండ్రి యానఁ దనయుండు తలఁ దాల్చి
వే బ్రదక్షిణంబు వినతిఁ జేసి
కడలి పొంగు రీతిఁ గడుఁ బొంగి రణమాన
నేగె నింద్రుఁడనఁగ నింద్రజిత్తు 139

తే.గీ.గరుడపక్షి సమాన వేగంబు గలిగి
కఱకు తెల్లని దంష్ట్రిలఁ గ్రాలుచున్న

నాలుగు మదేభములఁ బూన్చి నలిననేత్రుఁ
డింద్రజిత్తు రథము నెక్కి యేగునంత 140

ఉ. దిక్కులు నాల్గునున్ మలిన దీధితులం బ్రసరింపసాగె వే
పక్కగముల్ రొదన్సలిపి పాఱగసాగె దిశాశికంతఁ దే
రెక్కి గుణధ్వని న్ధనువు నెక్కిడి తారసి లెంగపీంద్రునిన్
జుక్కల వీధినిల్చి కనుచుండిరి వీరలఁ మౌనులున్ సురల్ 141

ఆ.వె.ఇంద్రజిత్తు; హనుమ నెడతెగకుంచగ
బాణతతులఁ గొట్టుఁ బవననుతుఁడు
దాటు వానిగుఱిని దగు స్వల్పరూపంబు
నొకటఁ బెద్ద రూప మొకటఁ దాల్చి 142

ఆ.వె.గగనతలముఁ జేరుఁ గపివరుం డొకయెడ
నొక్కయెడఁ బుడమికి నుఱుకుచుండి
ఇంద్రజిత్తు వేయు నీబెల గుఱినుండి
జారి పోవుచుండెఁ జావకుండ 143

ఆ.వె.విడిచి, విడిచి బాణ వితతులఁ బెక్కింటి
వినివి చంపలేక వీరునంతఁ
జంపు తలఁపు వీడి శాఖామృగంబును
బట్టుకొనఁ దలంబెఁ దుట్టతుదకు 144

ఆ.వె.ఇంద్రజిత్తు హనుమ యిర్వురు సములౌట
వేగమందు యుద్ధవిహితకర్మ
నుత్తమగతి నాల మూనిరి హర్షించి
సర్వభూతతతియు సంతసింప 145

ఆ.వె.జయముఁ బొందరెవరు, శక్యంబు గాకుంచె
నొకరి నొకరు గెలువ నొప్పవపుడు
వీరవరుఁడు గొప్ప విలుకాఁడు నయ్యును
ఇంద్రజిత్తు విడె జయించు తలఁపు 146

హనుమంతుఁడు పట్టువడుట

ఆ.వె. పట్టఁ దలఁచి హనుమ బ్రహ్మాస్త్రమును వీడె
ఇంద్రజిత్తు వేగ నేగి యదియ
వానరవరుఁ బట్టి బంధించె, నాతండు
భువినిఁ గూలెఁ జేష్ట పోయియంత 147

చం. గురుఁడగు వాయువుం దలఁచు గూర్మిని, బ్రహ్మవరంబు
నెంచి, యి
క్క-రణిని బంధనమ్మొకటఁ గల్గెడి నంచనియన్న మాటలో
నరయుఁ భయంబు లేదనుచు నాత్మఁ దలం చనిలుండు
బ్రహ్మయున్
సురవిభుఁడుం గృపం దనను జూడఁ గలారని
నిశ్చితాత్ముఁడై 148

చం. ఇదియును నొక్క-మేలె, దనుజేశుని నొద్దకు నన్నుఁగొంచుపో
వుడురొకొ రాక్షసప్రతతి పో, ననురేళు ముఖాముఖింగనే
యదను లభించు వాని హృదయంబు నెఱుంగఁగ నేనుమాటలన్
విదితము బమ్మ చెయ్యి విధి వీడునె యంచు విధిప్రయుక్తుఁడై 149

తే.గీ.ఏ యితరమహాస్త్రబలము నించుకేని
హానిఁ గలిగింపలేదను నజుని వరముఁ
దలఁచి, బ్రహ్మాస్త్రమునఁ గొంత తడవు కట్టు
బడుట విధియని యుండె నా బంధనమున 150

ఆ.వె.హనుమ చేష్టలుడిగి యవనిపైఁ బడియుండ
దైత్యతతులు గాంచి చరికిఁ జేరి
నారచీర జనప నారత్రాళ్లను బేని
కట్టి నారలతనిఁ గట్టిగాగ 151

ఆ.వె.తన్నుఁ జేరి త్రాళ్లఁ దనువెల్లఁ గట్టెడి
వారిఁ గాంచి యోర్చె వాయుజుండు

వడిగఁ గొట్టుచుండి పిడికిళ్లఁ బొడుచుచు
బాధఁ బెట్టుచుండఁ బడుచునుండె 152

ఆ.వె.త్రాళ్లఁ గట్టునంత దరలె బ్రహ్మాస్త్రంబు
హనుమవీడి, కాని యరయఁడతఁడు
ఇంద్రజిత్తు మాత్ర మెఱిగి రహస్యంబు
నాత్మ గుందసాగె నతులరీతి 153

చం. వడివడిఁ ద్రాళ్లఁగట్టుటను బావని, బ్రహ్మమహాస్త్రమంతతో
విడివడె నల్పుదగ్గరఁ బ్రవీణతముండు వసింపనట్లుగా
దడయక నస్త్రిబంధనము దప్పుట లోఁగని ఇంద్రజిత్తు తా
నొడయుఁ దలంచి భీతిలె మహోద్ధతుఁ డాతనిఁ జూడ
జంకుచున్ 154

తే.గీ.మొదట బ్రహ్మాస్త్రమును వేయ నదియె తప్ప
వేరగు మహాస్త్ర మేదియు వేయరాదు
నిరుపయోగంబె యగు నస్త్ర నిచయమెల్ల
ననుచు నింద్రజిత్తు తలంచె నాత్మయందు 155

రావణునకు–హనుమ హితోపదేశము

ఆ.వె.కట్టఁబడిన హనుమఁ గొట్టుచు దైత్యులు
లంకఱేని సభకు లాగినారు
వీడె వానరుండు వీక్షింపుమీ తండ్రి
యనుచు నింద్రజిత్తు వినిచి సభను 156

ద్వి. కను మదేభమువంటి కపి వీఁకటంచుఁ
దన తండ్రి కెఱిగించె ఁదనయుండు వాని 157

ద్వి. అచ్చటంగల రాక్షసావళి యెల్ల
హెచ్చగు కోపంబు రెచ్చగాఁ గనుచు 158

ద్వి. కొట్టుఁడు దిట్టుఁడు కోయుఁడు వీని
కట్టడి తీనదగు కపియని రెల్ల 159

చం. అటునిటు లాగి యీడ్చుచును నాసురనాథుని ముందునిల్పి రా
భటులు కపిన్ బ్లవంగుడు సభంబరివేష్టితుడైన రావణుం
బటుతరదీర్ఘకాయు బలవంతుని దేజుగలట్టి వానిన
చ్చట దశకంధునిన్ సచివ సంయుతు విస్మితుడౌచు
గాంచెడిన్ 160

ఉ. ఆసురరాజు కోపమున నాకపిఁ గాంచుచుఁ దామ్రదృష్టి, సిం
హాసనమందునుండి సభ యందున మంత్రులు శీలవృద్ధులున్
భాసిల వారితోఁ బలికె వానరు గూర్చి సమస్తగాధ, వ్య
త్యాసము లేనిరీతి నరయందగు నంచని వారలంతటన్ 161

చం. ఎవఁడవు నీవుఁ మాపురికి నే పని వచ్చినవాడ వీవు, ని
న్నెవఁ డిటుపంపినాడు వచియింపు క్రమంబుగనంచు మంత్రులా
డ, వనచరేశుఁ డర్కసుతుఁ డర్కవిభుండిట కంపె నన్నుఁ, దూ
తవలె నిశాచరేశుఁ గని ధర్మము దెల్ప యథార్థరీతిగన్ 162

సీ. మణిరత్నమయమైన మకుటంబుఁ దాల్చిన
నల్లకలువ మోము ప్రల్లదుడు
భుజముల బంగారు భుజకీర్తులను దాల్చు
బాహుబలుండగు ప్రల్లదుండు
వెడద యురమునఁ బసిడి హారమొప్పగ
భాసిల్లు వీరుండుఁ బ్రల్లదుండు
వింజామరులు బూని విసరంగ జవ్వనుల్
వసివాడ కుండిన బ్రల్లదుండు

తే.గీ. మేరుపర్వతశిఖరాన మేఘము వలె
నీలదేహంబుతో నున్న లీల వాఁడు
దశముఖంబులఁ దామ్ర నేత్రముల వాడు
స్వర్ణ సింహాసనస్థిత సచివ యుతుఁడు 163

తే.గీ.దేవతలు నింద్రుఁ గొల్చెడి తీరు దుర్ధ
రుఁడుఁ బ్రహస్తుమహాపార్శ్వ లును నికుంభుఁ
డును, నలువురు మంత్రులు సభ లోనఁ గొల్వఁ
బ్రబలకాంతిమయుండగుఁ బ్రల్లదుండు 164

తే.గీ.తన్నుఁ గట్టించి సభ దీర్చి తనదు ముందు
నిల్వఁ బెట్టిన రావణు నీతిహీను
హనుమ గాంచుచు గోపించి యటని మరలఁ
జూచుచుండియు, నేలకో చూడ లేఁడు 165

ఉ. మోహితుఁడౌచు రావణు సమోహబలంబును ధైర్యకాంతులన్
దేహముఁ గాంచి మారుతి హృదిం దలపోయఁ గడంగె వీఁడహో
దేహిగఁ చాపకార్యముల దేనికిఁ జేయుచు నున్నవాఁడొ? సం
దేహము గల్గుచుండె శివదేవుని గొల్చు వరప్రసాదుఁడే 166

కం. ఔరా! రూపము ధైర్యము
లౌరా! తేజంబు బలము లౌరా! వీఁడే
క్రూరుఁడు గాకుండినచో
వారక సురలోకమెల్ల ఁచాలన చేయున్ 167

తే.గీ.లోకకంటకకర్మ విలోలుఁ డితఁడు
సత మధర్మరతుండగు సాహసుండు
దాన వెఱుగొందుదురు దేవ దానవులును
భీకరాకారు, రావణు భీతివలన 168

ఆ.వె.అసురరాజుఁ గాంచి యాశ్చర్యమును బొందు
హనుమ జూచి యటని నటని సభను
దైత్యవిభుఁడు గూడఁ దామ్రాక్షులను జూచు
ముందు నున్న హనుమ మోము నెత్తి 169

తే.గీ.అతుల తేజోమయుండగు నమిత బలుని
వానరోత్తముఁ గనుచు రావణుఁడు గూడ

లోన దిగులొందు నీతఁడు వానరుండు
గాడనుచు నందికేశ్వరుఁగాగఁ దలఁచె 170

తే.గీ.మున్ను కైలాసగిరి నూపు చున్న తఱిని
శాప మిడినట్టి నందికేశ్వరుఁడ వీడు
కాక బాణుండు ప్లవగు నాకార మూని
వచ్చి యుండెనో! నాయెడఁ బగను బూని 171

తే.గీ.అనుచు లోలోనఁ దలపోసి యా ప్రహస్తు
నడుగఁగా గోరెఁ గపి విషయంబు నెల్ల
నంత మంత్రి ప్రహస్తాఖ్యుఁ డడిగెఁ గపిని
నంతయును సత్యమే యాడు మనుచు 172

ద్వి. భయము లేదు నీకు భద్రంబె యగుత
స్వయముగా వివరింపు సర్వంబు నీవ 173

ఉ. ఎచ్చటి వాడవీవు! కపి విచ్చటకేలకొవచ్చినావు! నీ
యిచ్చమెయిం బ్రమోదవన మేలకొ పాడొనరించినావు నీ
విచ్చట రాక్షసాంగనలకేల భయంబును గొల్పినావు బల్
కచ్చె వహించి పోరుటకు గారణమేమి వచింపు సర్వమున్ 174

చం. అమరవిభుండు పంపెనొకొ! ఆ యలకాధిపుఁడంపినాడొకో
వరుణుఁడు పంపెనా?యముఁడు పంపెనా చారునిగాగ నిన్నుమా
వరపురముం జయింప హరి పంపెనొ దూతగ, దెల్పు సర్వమున్
స్థిరమగు సత్యభాషణము సేయుము వానరరూప వీరుఁడా! 175

ఆ.వె.ఎవరు పంపియున్న నేకీడు జేయము
భయము వీడి నిజము బల్కి తేని
నిన్ను విడిచి పుత్తు మెన్నగా రూపాన
కపివి, తేజమందు ఘనుఁడ వీవు 176

తే.గీ.అన్యు మాడిన జీవింప నలవి గాదు
ప్రాణముల నుండి జాలవు వానర వినుఁ
వీరుఁ బంపక నీయంత నీవె వచ్చి
యున్న దత్కారణము దెల్పు మొప్పు గాగ 177

ద్వి. అని ప్రహస్తుఁడు పలుకొడిసి యంతఁ
గనుచుండి రావణు హనుమయ్య పలికె 178

ఉ. పంపినవారు గారు సుర వర్యుఁడు నాయముఁడుం గుబేరుఁడున్
బంపడు విష్ణుదేవుఁడును బంపఁడు నావరుణుండు, దూతగా
బంపరు నీవు లోఁదలచు వారలు వానర జాతివాఁడ నే
సొంపగు నీయశోకవని సొంపఱఁ జేసితి నిన్నుఁ జూడఁగా 179

తే.గీ.బలము గలవారు నీవారు పగ వహించి
యుద్ధమును బూన వచ్చుట నూరకుండు
రెట్లు! స్వీయసంరక్షణ మేనుఁ బూని
మరల వారలఁ గొట్టితి మహిప వినుము 180

తే.గీ,అస్త్రపాశాళి బంధింప నలవి గాని
వాడ, దేవాసురతతి కెవ్వారి కేని
నిట్టి వరమిచ్చె నాబ్రహ్మయే; నినుఁ గన
బద్ధునిగ నుంటి బ్రహ్మాస్త్ర బంధనమున 181

తే.గీ.అసురవర్గము బంధించు నంత వీడె
నన్ను బ్రహ్మాస్త్రమైనను నిన్నుఁ గనఁగ
బంధితునిగాగ వచ్చితిఁ బ్రభువరుండ
రాజకార్యార్థమొండె నా రాక కతము 182

ఉ. ధీవరు రాఘవో త్తముని దివ్యపరాక్రమరాము దూతగా
రావణరాజ వచ్చితిని గరంబు హితంబు వచింప నీకు సు
గ్రీవుఁడు పంపెఁ దోడువరె గేశవరేణుఁడు క్షేమమంబ నెన్
నీ విటక్షేమమా యనుచు నిన్నడిగెంగద దానవేశ్వరా 183

ఆ.వె.సోదరుండు వోలె సుగ్రీవుఁ డొకమాట
జెప్పు మనియె నీకుఁ జెప్పు వాఁడ

సకలలోకహితము సందేశ మయ్యది
ధర్మయుతముఁ దెలుపఁ దలఁచినాడ 184

తే.గీ.బహుళ రథ గజాశ్వయుతుఁడు బాహుబలుఁడు
కాంతిమంతుండు దశరథ క్ష్మావిభుండు
ధార్మికుఁడు నింద్రతుల్యుఁ డాతని సుతుండు
రాముఁ డనువాఁడు జ్యేష్ఠుండు రాజ వినుము 185

ఉ. రాముఁడు సర్వలోకనుత రాముఁడు సత్యపరాక్రముండునున్
భీమబలుండు తండ్రినుడి వెంబడి తమ్ముఁడు లక్ష్మణుండు సీ
తామణి భార్యయుం జనఁగ దండక వాసమునేయుచుండి యా
భూమిజఁ గోలుపోయి వని పొత్తు నొనర్చెను సూర్య
సూతితో 186

ఉ. జానకినిన్ విదేహసుతఁ జారుతరాంగిని బతివ్రతన్ వనిన్
గానమి ఋష్యమూకగిరిఁ గ్రాలెడి యర్కు-నినూనుఁ గూడె నా
వానరరాజ సోదరుఁడు వాలివధింపఁగఁ గోరె రాఘవుం
డానును సీత జాడఁ గన ధాత్రి సమస్తము రోయ వాకొనెన్ 187

తే.గీ.రాముఁడు ప్రతిజ్ఞమై కపిరాజుఁ జంపి
జేసెఱేని సుగ్రీవుఁ గిష్కింధ కంత
వాలి నెఱుగుదు వీవు నవ్వాని నొక్క-
బాణమునఁ జంపె రాముండు బాహుబలుఁడు 188

తే.గీ.దానికిన్ మారు నేతగా ధాత్రి నెల్ల
జానకీదేవి వెదుకంగ వానరులను
బంపె వేలకొలందిగ వారుభూమి
గగన పాతాళముల నామేఁ గాంచఁజనిరి 189

ఆ.వె.నేల దాఁకకుండ నింగిని వేవేగ
వైనతేయుగతిని వాయు గతిని
సంచరించు కపులు చాలమంది కలరు
అందు వాయుసుతుఁడ హనుమ నేను 190

ఆ.వె.జానకిఁ గన నేను శతయోజనమ్ముల
వార్ధిఁ దాటి యిటకు వచ్చినాడ
వెదకి వెదకి సీతఁ దుదకు నీవనమున
రాము భార్యఁ గంటి రావణ!విను 191

ఉ. నీవహ శాస్త్రవిజ్ఞుఁడవు నేర్చిన వాఁడవు ధర్మ రూపమున్
నీవహ పండితుండవు మునీశ్వరుఁ బోలు తపోబలుండవున్
నీవలె బుద్ధిమంతులగు నీతివిదుల్ పరదార నింటికోఁ
గావలిఁ బెట్టి దాచెదరొ కాఁగల కార్య మపాయమెంచకే 192

ఆ.వె.పూనఁ డెపుడు మూల హానికరంబగు
పనుల సజ్జనుండుఁ బండితుండు
రాము కోపముఁ గని లక్ష్మణుం డలుగుచుఁ
దూపు వీడ నిలువ నోప రెవరు 193

ఉ. రావణుఁడా త్రికాలహిత లక్షణ ధర్మము నెప్పు మంచు సు
గ్రీవుఁడు పల్కినాడు విను కీడొనరించుచు రామమూర్తికిన్
భూవలయంబునం దెవరు పొందఁ గలారలు సౌఖ్యమంచు లో
కావళి లేఁడులేఁడటు సుఖావహుఁడొక్కఁడు గూడ నెంచుమీ 194

తే.గీ.మేలు కలిగించు నీకుఁ ద్రిఁకాలములను
బరమ ధర్మంబుఁ బురుషార్థ కరము నగును
రామ నరదేవునకు సమర్పణము సేయు
మవనిపుత్రిక దేవి సీతమ్మ నింక 195

ఉ. ఈయమఁ జూడఁగా సులభమే యతిదుర్లభమైన యీసతిన్
ధ్యేయను సీతఁ జూచితి నిదే కడు సంకటమాయెగా నికఁ
జేయఁ గలట్టి కార్యమును జేసెడి వాఁడు రఘూద్వహుండె నే
నాయన యానతింగన సుమా యొనరింపఁగ
శేషకార్యమున్ 196

ఆ.వె.తెలియదాయె యయిదు తలలున్న పామును
బట్టి యుంట నీకుఁ బరమదుఃఖి

త యగు సీతఁ గంటి దైత్యులు సురలేక
మైనఁ జిక్కఁబోదు జానకిసుమ! 197

చం. తపమొనరించి పొందితి మహాయువు దానిని బాడు సేతువే
యిపుడది గర్వహేతువె సుమీ సురదానవులేరుచంపఁ బో
రెపుడుఁ గపీశ్వరుం డసురుఁ డీసురకోటికి గూడఁజెందఁడే
కపులవిభుండు నీమరణ కారకుఁడౌట నిషేధమెట్లగున్ 198

ఉ. కాఁడసురుండు దేవతయుఁ గాఁడలపన్నగ యక్షకోటిలో
వాఁడును గాడు దాశరథి వాడు నిను న్దునుమాడకుండ నె
వ్వాఁడు వరంబు నీకిడిన వాఁడొకరుండును లేఁడవధ్యతన్
వీడుము వానరేశ్వరుఁడు వీరుఁడు రాముని మిత్రుఁడౌటచే 199

ఉ. ధర్మ మధర్మముం గలిసి దాన నొకండు మరొండు దానిచే
గర్మ తెఱుంగునన్ లయము గాంచు నటంచుఁ దలంపరాదుగా
ధర్మఫలంబు నొందుచు నధర్మ ఫలంబును బొందఁగా వలెన్
మర్మము లేదు కర్మఫల మా యనుభుక్తి రాక తప్పునే 200

తే.గీ.తపము పెంపునఁ బొందిన ధర్మఫలము
ప్రాప్తిగా నీవు సుఖములఁ బడసినావు
కొంత నీ యధర్మగతిని గూలి పోయె
ధర్మఫలమెల్ల నిశ్శేష కర్మ మాయె 201

తే,గీ.రాము పత్నిని హరియింపఁ ప్రాప్తమైన
నీ యధర్మఫలంబెగా నిలిచి యుండె
ఇద్ది లయమొందు ధర్మంబదేమి లేదు
పాపఫల మింకఁ బొందవే త్వరిత గతిని 202

ఉ. కానవె నీవు రాఘవుఁ డొకండె వధించె నటంచు నా జన
స్థాన నివాసులై మను నిశాచరకోటిని నొక్క తూపునన్
వానరరాజుఁ జంపుటయు వాలి సహోదరుఁ డర్కసూనుఁడున్
బూనిక రాముతోడ ననిఁ బూను సటంచు హితం
బెఱుంగుమీ 203

ద్వి. వాజి కుంజర రథ చారంబు తోడ
నాజి నేలంక లయంబుగాఁ జేతు 204

ద్వి. కాని యద్దాని రాఘవుఁ డియ్యకొనఁడు
తానె స్వయముగ శాత్రవులను జంప 205

ద్వి. పూనె ప్రతిజ్ఞను వానరకోటి
వీనుల విని హర్ష మూనెడి యటుగ 206

మ. అపచారంబొనరించి రామునకు నాకాధీశ్వరుం జేనియుం
దపమున్ సల్పినఁ గూడ సౌఖ్యమును బొందంజాలఁడో రాజ నీ
విపుడే సీతను దెచ్చిదాచితివో యామే మృత్యువై వచ్చె నీ
దుపురిన్ నిన్నును గాళరాత్రివలెనే చుమ్మీ జనంజేయదే 207

తే.గీ. జానకీ రూప కాల పాశంబు నీవె
మెడకుఁ దగిలించుకొందువా? విడువ దగదె
బుద్ధిమంతుఁడ వీవ స్వబుద్ధి నెంచి
మంచి చెడ్డల నీదు క్షేమంబుఁ గనుము 208

ఆ.వె. సీత వహ్ని లంకఁ జెఱపెగా నిప్పుడె
రామబాణవితతి రాలి పోవు
మూల మట్టమగుచు భూమిలోఁ గలియదే
కోట బురుజులన్ని కూలి పోయి 209

ఉ. రావణ! భార్యలన్ సచివులన్ హితులన్ సిరి బంధుకోటినిం
బోవఁగఁ జేయు కార్యమును బూనకు దూతను రామదానుఁడన్
నే వచియింపఁ జెల్లునని నీ హితమే పలుకాడినాఁడ నా
భూవరు శక్తియుం దెలిపి పోదగు నంచని తెల్పుచుంటిఁగా 210

శా. లోకాతీతుఁడు సర్వలోకచయ నిర్మూలంబుఁగావించుచున్
వీకన్ సృష్టి నొనర్పఁగాఁ గలుగు నా విష్ణుండనన్ వీరుఁడై
నాకంబందున నబ్ధియందు భువి గానన్ లేడుగా జీవులం
దేకాలంబున రాము నాజి సరియౌ యెవ్వాఁడునున్ రావణా! 211

తే.గీ.సర్వ లోకేశ్వరున కీవు సల్పి తిట్టి
యపకృతిఁ బ్రతుకఁగాఁ జాల వరయ నీపు
నిన్ను రక్షింప నెవ్వారు నిలువ లేరు
రాము నెదిరించి యండగా రావణ! వినుము 212

తే.గీ.అజుఁడుఁ జతురాననుండు స్వయంభుపుండు
హరుఁడు ముక్కంటి త్రిపురాసురాంతకుండు
నింద్రుఁడు సురవిభుండును నీప్రతిమూర్తు
లేకమైగూడ రక్షింప లేరు నిన్ను 213

తే.గీ.రామసాయక వధ్యుఁడు రక్షితుండు
గాడు, రక్షింపఁ జాలఁ డెవ్వాడుఁ గాని
వాన రేశుని బల్కులు దానవేశ
యాడితిని మంచి చెడుగుల నరయు మీవ 214

ద్వి. అను హితవాక్యంబు హనుమంతుఁ డాడ
విని కోపముం గని కను లెఱ్ఱం జేసి 215

ద్వి. హనుమంతుఁ జంపఁగా నాజ్ఞ గావించె
దనుజేశుఁ డప్రియంబును వినలేక 216

విభీషణుఁడు-హితోపదేశము

ఉ. శ్రీయుతరాజ్యవైభవముచే నలరారుచు రాజధర్మముం
బాయుదువే! వధింపఁ దగు వాడొకొదూత యతండు నెప్పె నా
ప్యాయముగాగఁ జెప్పుమని యాతనిఁ బంపిన వాని మాటలన్
న్యాయము ధర్మము న్విడివనాటము దూతను జంపుదే ప్రభూ 217

తే.గీ.బహుశాస్త్రార్థ పండిత వరుఁడ వయ్యు
ధర్మము, నధర్మమెఱిగిన దార్మికుండ
వయ్యు నరిభయంకరమూర్తి వయ్యు నీవ
దోర్బలుఁడవయ్యుఁ జంపెదో దూత రాజ! 218

తే.గీ.రోష భీషణ బుద్ధిని ద్రోసిపుచ్చి
సుప్రసన్నుఁడవై ధర్మ సూక్తి వినుము
చంపినా దీతఁడరి వలె నైన్యతతుల
దాన దోషియె శిక్షింపఁ దగినవాడు 219

తే.గీ.లోక విధమెంచి నీకీర్తి లోఁ దలంచి
శిక్ష విధియింపఁ దగుఁ గాని కక్షఁ బూని
వధ్యుఁ డనగరా దద్దానఁ బడయఁగలుగు
కార్యసాఫల్య మేముండె గణన నేయ 220

ఉ. వీరుఁడ వౌచు నాజి నరి వీరులఁ ద్రుంచెడి సావకాశముం
బోరును బోవు కోతి యసువుల్ విడనాడగ వీని రాకకుం
గారకులైన శాత్రవులఁ గానిలఁ జేయుటయెట్లుఁ వీడె య
వ్వారల వెంటఁ బెట్టుకొని వారిధిఁ దాటుచు రావలెం గదా! 221

తే.గీ.మూలమౌ ప్రయోజనమెల్ల బుగ్గిఁ గలియు
వీనిఁ జంపినఁ గీర్తికి హాని కలుగుఁ
గాని నేరమొనర్చుటఁ గతినశిక్ష
కర్హుఁడగు దాన శాస్త్రార్థ మరయ దగును 222

తే.గీ.శాస్త్రముల నభ్యసించిన శ్రమయె మిగులు
వీనిఁ జంప ధర్మార్థంబు విడిచి వుచ్చి
యైహికాముష్మిక సుఖంబు లరసి నిర్ణ
యింపు కర్తవ్య మిప్పుడె యింగితమున 223

చం. ఇటులొనరించు దూత కిపుఁడెయ్యది శిక్ష విధింప నర్హమో
యటులగు శిక్ష వేయఁదగుఁ నాతని నంగవిహీను గాఁగఁ జే
యుటయుఁ [1]గశాభిఘాతమును నొక్కెడ ముద్రయు
ముండనంబు నొ
క్కటి దగ నంచుఁ బెద్దలనఁగా వినమో విధియింపు దీనినేన్ 224

1. కశ = కొరడా

ఉ. ఓడిరి మున్ను నీవలన యోధులు దేవతలాది రాజులే
ఓడరె రామలక్ష్మణు లయోధ్యకు రాజులు దండకాటవిం
జూడఁగ వారలం బనుపు కూరుల రాక్షసవీరులన్ వెసన్
జూడలఁ దీసి నిగ్రహము సల్పఁగ వారల రాక్షసేశ్వరా 225

కం. చెప్పితి నీహిత మెంచుచు
నొప్పో తప్పో గ్రహించి యొనరుప దగు నీ
విప్పుడు కోతికి దండన
మొప్పుగ విధియింపు ధర్మ మొప్పెడి రీతిన్ 226

ఆ.వె.అని విభీషణార్యుఁ డాధర్మవిజ్ఞుండు
సభను బలుక నన్న సర్వము విని
చలితహృదయుఁడంతఁ దలను బంకించుచు
గోపము విడి హృదిని గూడదీసి 227

తే.గీ.వానరుఁడె విష్ణు తేజాన వరలు వీఁడు
ధర్మగతి మీరి వధియింపఁ దగదు కాని
వీడఁగారాదు శిక్షను వేయకుండ
ననుచు మది నెంచి దైత్య కులాధిపుండు 228

తే.గీ.సోదరుఁడు విభీషణుఁడు విశుద్ధధర్మ
గతిని బలుకాడె వికలాంగుఁ గాగఁ దోక
తెగిన కోతిగఁ నొనరింపఁ దగును వీని
ననుచుఁ దోఁక దహింపంగ నాజ్ఞ నిడెను 229

తే.గీ.తోఁక దహియించుచుం గపి తోడ నుండి
వీథివీథుల ద్రిప్పుడు వీని మీరు
తోటి కపితతిఁ గూడుచుఁ దోక లేక
సిగ్గుఁ బడి వంతఁ గుందంగఁ జేయు డితని 230

హనుమ-తలంపు

ఉ. పట్టిరి దైత్యులంతఁ గపిఁ బట్టల దెచ్చిరి తోకచుట్టునుం
జుట్టిరి నూనెఁ బోసి సభ చూచుచునుండగ నగ్నిహోత్రముం

బెట్టిరి మంటలుంబొగయు బిట్టుగఁ బై కెగయంగ వీథులం
గొట్టుచుఁ ద్రిప్పసాగి రతి కోపమునం బురవీథులన్నియున్ 231

ద్వి. వడివడి మండెడి వాలంబు తోఁ
దఱుతడఁ గొట్టెను దైత్యుల నంత 232

ఆ.వె.తన్ను బట్టి తోక దగులబెట్టగ నున్న
నసురులఁ గని హనుమ యాత్మ దల చె
రాత్రివేళఁ గంటి లంక నే నిప్పుడు
పగటియందు గాంచ వచ్చును గద 233

ఆ.వె.వీథివీథియందు విస్తారముగఁ ద్రిప్ప
సూర్యరశ్మియందుఁ జూడ వచ్చు
లంక లక్షణంబు రక్షించు విధమెల్లఁ
బరిగణింపవచ్చు తిరిగి తిరిగి 234

ఉ. రామసురక్షితుండ రఘురాముని కార్యము సేయువాఁ డ నా
కేమిభయంబు వహ్ని దహియింపఁగఁ జాలదు దైత్యబంధనం
బీమెయినే విదల్చుకొని యీ దనుజావళి నెల్ల జంప నే
నే మఱిచాలు రాఘవుఁడు నేనటు సేయఁగ నిచ్చగించునా? 235

ఉ. తా నొకరుండె రావణుని దైత్యులనెల్లరఁ జంపు దీక్ష లోఁ
బూనినవాఁడు రామనరపుంగవుఁ డాయన కార్యదీక్షకున్
హాని నొనర్పఁ జాల నసురావళిచే నవమానమొందుచున్
దీని సహింపనెంచెద యథేచ్ఛను బాధలఁ బెట్ట రక్కసుల్ 236

ఆ.వె.తన్నుఁ బట్టి తోకఁ దగులబెట్టుచుఁ ద్రిప్ప
నసురగణము వెంట హనుమ వెడలు
శంఖ మూది భేరి శబ్దంబు ఘోషిల్ల
హనుమఁ ద్రిప్పుచుండి రసురగణము 237

తే.గీ.సింహనాదంబు ననురులు నేయుచుండి
త్రిప్పగా లంకలోఁ గల తెఱువు లన్ని

ఆయుధంబులు గల రహస్యస్థలములు
రావణాసురు బలగంబు రక్షణ గతి 238

తే.గీ.వీథి వీథులఁ గనుచుండి వెడలుచుండె
నర్కు డుదయాద్రిఁ బొడసూపు నంత హనుమ
రావణుని రక్షణ విధంబు రామమూ ర్తి
కెఱుక సేయంగ రథ్యల నెంచి చూచు 239

ఉ. బాలురు స్త్రీలు వృద్ధులును వానరు మండెడి తోకఁ జూచుచుం
జాల హసించుచున్ గడప చక్కి-యలన్ గృహ గోపురంబులన్
లీలగ నిల్చి యుండిరి చలింపక మారుతి మంటమండు నా
వాలముతోడ వెంబడిన వారలఁ గొట్టెను ద్రెళ్ళు రీతిగా 240

తే.గీ.అంతఁ గుంచించెఁ దనువుఁ గ ట్లన్ని జారి
పడగ గంతుమై పశ్చిమ ద్వారమెక్కి-
మేరు పర్వత రీతిగ మేను బెంచి
నిలిచి తలఁచెఁ బూన గలట్టి నియతకర్మ 241

సీతాశపథము

ఆ.వె.ఎండు కట్టెల గమి మండెడి గతి వాల
మునకు నిప్పుఁ బెట్టి పురము నెల్ల
కపినిద్రిప్పుచున్న కరణిని రాక్షసి
సరమ వివరించి మాటాడు జానకి విన 242

ఆ.వె.సీత యంత వగచి చేతులఁ జోడించి
దివ్యభక్తి వహ్ని దేవు నెంచి
ప్రార్థనంబు సలిపె పావని రక్షింప
శీతలంబు గాగ చెలఁగి వహ్ని 243

ఉ. నేనె పతివ్రతామహిత నిశ్చల బుద్ధిఁ గలట్టి దాననే
యైన మదీయనాథుఁడు ,దయన్ ననుఁ నించుకయేని లోఁ దలం
పూనుచు నుండెనేని యిక బొందెడి భాగ్యము శేషముండినన్
వానరముఖ్యు శీతలతఁ బాలన సేయుము హవ్యవాహనా 244

ఉ. జీవము వీశకుండఁ బతిఁ జేసి తపంబున నుంటినేని ధా
త్రీవరుఁడైన రాముఁడు పతివ్రత నేనని యెంచునేని సు
శ్రీవుఁడు ధర్మతత్పరుఁడు క్లేశము వాపఁగ నుండెనేని ఓ
దేవ! హుతాశనా! ప్లవగు దేహము చల్లగఁ జేయగాఁ
దగున్ 245

ఉ. సీతయె రాముఁ జేరుటకె చిత్తమునం దపియించునేని యి
ట్లాతఁడు రామచంద్రుఁడుఁ దలంచుచునుండినయేని దూత వి
ఖ్యాత కపీంద్రుఁ డిప్పుడు మదర్థము లంకకు వచ్చెనేని వే
శీతలుఁడౌ హుతాశనుఁడు శ్రీరఘువర్యుని రాము దూతకున్ 246

హనుమంతుని ఆశ్చర్యము

కం. అని సీతాసతి ప్రార్థన
మొనరింపఁ జ్వలించు నగ్ని హోత్రుండామెన్
గని ప్రదక్షిణ మొనరించుచు
హనుమఁ తుఁడు క్షేమ మనియె నతులిత భక్తిన్ 247

ఆ.వె.అగ్ని తోడు గాగ ననిలుండు వీచుచు
హనుమ తోకవెంట నలరు చుండి
సీత నేదఁ దేర శీతల వాయువు
వీచె నంత హనుమ వేడ్కఁ గనఁగ 248

కం. జనకజ తపమున వహ్నాయు
హనుమంతుని గాల్చదాయె నది గని రపియున్
మనమున నాశ్చర్యముఁ గను
ననలుం డేలకొ దహింపఁ దనుచుం దన్నున్ 249

ఆ.వె.చందనంబు భాతిఁ జల్లగా నుండెను
దోక చుట్టు మంట ప్రాకు చుండి
జలధి దాటు వేళఁనహకరింపదె గిని:
ప్రథిత రాఘవుని ప్రభావమునను 250

తే.గీ.సాగరుఁడల మైనాకుండు సహకరింప
వచ్చిరిగదఁ రామ హితమ్ముఁ బాటి నేసి
ఆగ్నిహోత్రుండుఁ గూడ రా మార్థ మెంచి
నన్ను దహియింపకుండె నీ తెన్నుఁ జూడ 251

తే.గీ.వాయుదేవుండు నాతండ్రి పావకునకు
హితుఁ డగుట దహియింపఁగా నెంచఁ డితఁడు
రాము తేజంబు జానకీ రామ కృపయు
గలిగి యుండిన నను వహ్ని గాల్చు నొక్కొ? 252

ద్వి. అనుచు లోనెంచుచు హనుమంతుఁ డంత
దనకింకఁ బనిగల దని లోఁ దలంచి 253

ఉ. చేరెను సింహనాదమునఁ జెచ్చెర గంతిడి కోతి పశ్చిమ
ద్వారము లేరుదైత్యులట ధైర్యయుతుండను మేరుపర్వతా
కారుఁడు నైన యాహనుమ ఆకృతిఁ జిన్నదిగాఁగఁ జేసి శా
రీరపు కట్లుజార విపరీతముగా మెయిఁబెంచి వెంటనే 254

ద్వి. గట్టిగా గట్టిన కట్లన్ని విడఁగ
దిట్టరిగా కోతి గట్టిదౌ పరిఘ 255

ద్వి గుమ్మ మందుండి కై కొని దాని తోడ
వమ్ముగా రాక్షస భటతతిఁ జంపె 256

ద్వి. జ్వలితాగ్నిశిఖలచే వానరు ముఖము
లలి కిరణావృత రవివోలె వెలుఁగు 257

తే.గీ.తోరణాసేనుఁడై లంకఁ బారఁ జూచి
చేయఁగాఁ దగుపని నింకఁ జేయ వలయు
విఱచితి యశోకవనమెల్ల విఱ్ఱవీగు
నసుర సైన్యంబు సని జంప నయ్యెఁ గొంత 258

తే.గీ.జలధి లంఘనశ్రమ కగు సఫలతఁ గన
లంక నశియింపఁ జేసెద జంకు లేక
తోక యందున్న యగ్ని కేదుర్గ మెల్ల
నాహుతి యొనర్పఁ దగు నంచు హనుమ దలచి 259

లంకాదహనము

ద్వి. కుప్పించి కుప్పించి కొంపల పైన
చప్పరంబుల పైన సావిళ్ళ పైన 260

ద్వి. మేడ మేడల పైనఁ దోడుఁరా గాలి
వాడ వాడల నెల్ల వీడ కెయ్యదియు 261

ద్వి. తన తోక వెలుగొందు ననలు ముట్టించె
హనుమంతుఁ డాలంక నగ్ని కాహుతిగ 262

ద్వి. మెఱపుల నురుముల మేఘంబు వోలె
తిరుగాడె నిండ్లపైఁ బరుగిడుచుండి 263

తే.గీ.రాజభవనంబు లన్నింట రాజుచుండె
నగ్ని హోత్రుండు వేవేగ ననిలు సుతుఁడు
వాయు వేగంబునం బోయి వహ్నిఁ బెట్ట
రావణాసురు లంక జ్వాలలమయంబు 264

తే.గీ.ఆ ప్రహస్తు మహాపార్శ్వ నా సుమాలి
ఇంద్రజిత్తు నరాంతకు నిండ్లు జంబు
మాలి మొదలగు సచివుల మహితసౌధ
రాజి జ్వలితాగ్ని దేవు పాలాయె నంత 265

తే.గీ.రాజ భవనంబు రాక్షస రాజ గృహము
నగ్ని పాల్జేసె హనుమంతుఁ చంత తోడ
లంక పురమెల్ల నగ్ని హోత్రంబు చుట్టె
కాని, యా విభీషణు వాడ కాలలేదు 266

శా. జ్వాలామాలలు నింగిపై కెగయఁగా సౌధాళి భస్మంబుగా
నేలంగూలఁగ నిల్వనీడఁగన రా నిర్భాగ్యులౌ రాక్షసుల్
స్త్రీలుం బాలురు వృద్ధులున్ విడిచి నిక్షేపంబులన్ రత్నులన్
గోలం బెట్టుచు నిల్చియుండిరహ సంక్షోభంబు మిన్నంటగా 267

కం. కొందఱు చచ్చిరి మంటలఁ
గొందఱు సౌధాల నుండి కూలిరి భువిపై
కొందఱు భీతిలి మడిసిరి
కొందలమందుచు విహంగ కోటియుఁ గూలెన్ 268

తే.గీ.రత్న మణిమయ వైడూర్య రాజి నొప్పు
గృహగృహాంగణ మెల్లయు దహనమయ్యె
చెట్లు చేమలు మసియయ్యె నెట్ల నున్న
పక్షి సంతతి యెల్లయుఁ బడెను మంట 269

తే.గీ.గజ తురంగ రథ తతియుఁ గాలిపోయెఁ
బ్రళయ కాలాగ్ని వలె లంకఁ బ్రబలె వహ్ని
భస్మ మగుచున్న లంకను బావని గను
నా త్రికూటాద్రిపై నుండి యాత్మ తృప్తి 270

శా. అయ్యో! మాతరో! తాత! పుత్రక! సతీ యంచున్ విలాపించు నా
కుయ్యల్ మింటిని ముట్టుచున్నయవి రక్షోవారముల్ చావఁగా
నయ్యయ్యోయని బంధుమిత్రులకుగా నార్తింబడన్ రక్కసుల్
వ్రయ్య స్వర్గము సర్వ మగ్నివశమై లంకా వినాశంబుగా 271

రావణసంతాపము

తే.గీ.[1]పురము పురమెల్ల దగ్ధమై పొక్కు చుండ
మంట లెగయుచు వేవేగ మింటి నంట
రాజభవనంబున న్మంటి రాజుచుండ
రావణుఁడు గాంచి సంతాపరాశి యయ్యె 272

తే.గీ.[2]ఒక్కరుఁడుఁ గూడ లేడొకో యొక్క కుండ
నీరుఁ గొనితెచ్చి యగ్నిఁ జల్లార జేయఁ
గుంభకర్ణుండు గుంభ నికుంభు లాది
వారు నామమాత్రులె యైరి ధీరు లయ్యు 273

1, 2, (యాజ్ఞవల్క్య రామాయణము నుండి)

తే.గీ.[3]స్త్రీల బాలుర గృహముల శీఘ్రగతిని
రక్ష నేయంగ వలయు నీ లంక నెల్ల
బుగ్గి యగుచుండె భటులార పొండు వేగ
ననెడి బిక్క-మొగంబున ననుర రాజు

ద్వి. [4]అనునంతలో సర్వ మగ్ని పాలాయె
హనుమంతుఁ డొక తృటి నా లంకఁ గాల్చె

సన్మార్గుల తలంపు

తే.గీ.ప్రాణికోటియు గృహ వృక్ష వారములును
నిమిష మాత్రాన దగ్ధమై నేలఁ గూలఁ
గనుచు సన్మార్గులగు దైత్య కాండ మపుడు
గుంపు గుంపులుగా జేరి కోతి జూచి

తే.గీ.ఇతఁడు వజ్రాయుధుండగు నింద్రుఁడె యగు
యముఁడొ? వరుణుఁడో? వాయువో, యగ్నియె యగు
సూర్యుఁడో చంద్రుఁడో కాకఁ జూడ వీడు
రుద్రుడే యగు జుమి వానరుండు కాడు

తే.గీ.ఆ పి తామహుండలిఁగి యీ అసురనాశ
నార్థమై వానరుని రూప మందె నేమొ
కాక విష్ణువే యిటుగ శాఖామృగంబు
రూప మే త్తెనొ! దైత్యుల రూపు మాప

తే.గీ.ఆ యచింత్య మన న్త మవ్యక్త మేక
మైన, విష్ణు తేజంబె స్వీయమగు మాయ
వానరాకారముం దాల్చి వచ్చె నేమొ!
కాడు వానరుఁ డీతండు కాఁడు కాఁడు

ద్వి, అని తలపోసి రా యసుర వారంబు
కని లంక మంటలో గనలి పోవుటను

3, 4 (యాజ్ఞవల్క్య రామాయణము నుండి)

హనుమంతుని సంతాపము

తే.గీ.మునులు సకల దేవతలును మోదమంది
గాంచిరా, నిశాచరపురి కాల్చఁ బడుట
అగ్నిదగ్ధంబుగా లంక నబ్ధి యందు
వాలమును ముంచి చల్లార్చె వహ్ని హనుమ 281

తే.గీ.అంత దేవతాగణమెల్ల నాంజనేయుఁ
బ్లవఁగముఖ్యుని వీరునిఁ బవన పుత్రు
మారుత సమాన వేగాన మసలఁ గలుగు
నతుల బలశాలి ధీమంతు నభినుతించె 282

తే.గీ.కాని చేటు మూడినదని కాంచె భీతిఁ
గోపవశుఁడైన మంచిని గోలు పోవు
గురువులను గూడఁ జంపును గోపవశత,
కోపమున జేయు నెవడైనఁ బాపమరయ 283

తే.గీ.సత్పురుష వాక్యములఁ దిర స్కార మూనుఁ
గ్రుద్ధుఁడౌ వాడు మఱపొంది కోలు పోవు
మంచి చెడ్డలఁ దానాడు మాట లందు
ఎట్టి పనినైనఁ గావించు ఁగట్టడియయి 284

తే.గీ.జలముచే నగ్నిఁ జల్లార్చు సరణి బుద్ధి
కోపము నడంచుకొనఁగల్గు కోవిదుండు
పురుషవర్యుండు, నాతఁడే పుణ్యవంతుఁ
డౌ మహాత్ముండు, క్రుద్ధుఁడో యఘముఁ బొందు 285

తే.గీ.పాము కుబుసంబు వీడెడి పగిది నెవఁడు
కోపముఁ ద్యజించునో వాఁడె కోవిదుండు
క్రూరుఁడగు వాడు సహజంబు కుపితుఁ డగుట
పురుషుఁడణచు గోపము క్షమఁ బూను చుండి 286

ఉ. లంకను సీతయుండుటఁ దలంపకఁ గాల్చితి లంకనెల్ల నే
కొంకును జంకులేకఁ గడుఁ గ్రూరుఁడనై కుపితుండనౌచు ఆ
పంకజనేత్ర రాము సతి ప్రాణముల న్విడనాడెనేమొ యా
లంక దహించి నట్టి యసలంబున కాహతి యయ్యెనేమొకో! 287

తే.గీ. దైత్య పురి తోడ సీతయు దగ్ధ మైనఁ
బ్రభుని కార్యంబు సర్వంబుఁ బాడు కాదె
లంకఁ గాల్చక మున్నె యిలాతనూజ
రక్షణముఁ బూననై తిఁ బరాకుఁ జెంది 288

చం. జలనిధి దాటి వచ్చితిని జానకినిం గనియుంటి లంకలో
పల రఘురామమూ ర్తికి శుభప్రద వా ర్త నెఱుంగఁ జెప్పఁ బో
వలసిన వాడనయ్యుఁ బురి వహ్నికిఁ బాల్పడఁ జేసినాడ ఏ
యిలసుతఁ గూర్చి చేసితినొ యీపని యీమెయె
నాశమొందెనా? 289

ఆ.వె. మూలభూతమైన భూసుతయే మంటఁ
బడఁగఁ జేసితినొకొ పాపి నగుచుఁ
బట్టణము నశించెఁ బ్రాణికోటియుఁ జచ్చె
నేడ సీత నిలువ నీడ గలదు? 290

ద్వి. చెట్టు చెట్టును గాలె సీత యేమాయె
పుట్ట పుట్టయుఁ గూడ భూమిలోఁ గలిసె 291

ద్వి. అగ్నిలో లీనమై యవతారము విడి
బుగ్గియై మింటికిఁ బోయెనా సీత 292

తే. కార్యమెల్లయుఁ జెడఁ గొట్టి కపుల యెట్లు
రాజు సుగ్రీవు నారామ లక్ష్మణులను
సీతయే ప్రాణములపీఁచఁ జెంటి నగుచుఁ
బాసి ధర్మార్థముల రెండుఁ బ్రతుక నేల 293

ద్వి. వానర చాంచల్య భావంబుఁ గంటిఁ
బూనుచుఁ గోపంబు బుద్ధి నశింప 294

ద్వి. విఫల కార్యార్థిగా విపరీత చేష్ట
చపల స్వభావాన సలిపిన వాడ 295

ద్వి. నా రాజసం బొండె నన్నింత నేనె
బోరాట మూనఁగా బూన్కిఁ బుట్టించె 296

ద్వి. అతిగ స్వాతంత్ర్యంబు నవలంబనంబు
మతిఁ జెడఁ గొట్టెగా మరణింపఁ దగదె 297

ఉ. జానకి లంకఁగాల్చుటను జచ్చెను మంటలఁ జిక్కియంచు నా
జానకి నాథుడే వినిన జావఁడె లక్ష్మణుఁగూడి యంతనా
వానరరాజసైన్యపరివారిత దుఃఖమయుండు గాగ వే
బూనడె బంధుయుక్తుఁడయి భూమిని వీడగ నెంతఁ జేసితిన్ 298

తే.గీ.రాము సోదరులంత వి రాగు లగుచు
మరణమొందరె రామలక్ష్మణుల వార్త
వినినతోడనె: యిక్ష్వాకు వీరవంశ
మంత మొందంగఁ జేసితి నింత పనిని 299

తే గీ.అని తలంచుచుఁ జింతించు హనుమ కపుడు
తోచె శుభచిహ్నములు వానిఁ జూచి సీత
బ్రతికియే యుండె నంచను భావ మొదవె
వహ్ని దహియింపఁ జాలదు వహ్ని నంచు 300

ఉ. వారిధి దాటుచున్నతఱి వచ్చె సహాయ మొకండు కొండ సీ
తారమణుం డనుగ్రహముఁ దాల్చుట నాయెడ వాల మిప్పుడే
దారుణ వహ్నిఁ గాలక యథావిధి నుండెను రామరక్షయున్
ధారుణికన్య సత్కృప నెదన్ వహియించుట కారణంబులౌ 301

తే.గీ.సత్కృపామూర్తి సీతమ్మ జనక సుతయె
నన్ను దీవించి యుండిన తెన్నె యిదియు
నన్ను రక్షింప నేర్చిన సన్నుతాంగి
తనకు దా రక్ష బూనఁగఁ దలఁప దొక్కొ 302

తే.గీ.అగ్ని నా తోక దహియింప నలవి గాక
వీడియుండెను సీతమ్మ వీడ డొక్కొ-
ఆమె దఱఁజేర నోపునే యతుల సతిని
దహన మొనరించునొక్కొ- హుతాశనుండు 303

తే.గీ.ఆ తపము మహిమయును సత్యాతి బలము
ఆ పతివ్రతాధర్మ మహాగుణంబు
వహ్నినే కాల్చఁగాఁ దగు బలము గలవి
అగ్ని హోత్రుండు సీతమ్మ నంట లేఁడు 304

కం. అనుచున్ హనుమంతుండా
జనకజఁ దలపోయుచుండఁ జారణులంటన్
హనుమను గని కొనియాడుట
విని సంతోషమ్ముఁ గాంచు వీరుఁడు మదిలో 305

కం. బురుజులుఁ గోటయుఁ గూలఁగఁ
బురమంతయు లంకఁగాల్చెఁ బొక్కఁగ దైత్యుల్
పురుషులు స్త్రీలును బిల్లలు
దిరుగాడఁగ వీథి వీథి దీరని భీతిన్ 306

ద్వి. రక్షస ఘోషకు లంకా పురంబు
దక్షత చెడి యేడ్చు దాని రూపొందె 307

ద్వి. తహతహ లాడుచు దైత్యులు పాఱ
గుహలు ప్రతిధ్వనిన్ ఘూర్ణించుచుండె 308

కం. ఒరు లేరును జేయఁగఁ జా
లరుగా యీపని హనుమయె రాఘవు కార్యం
బరయుచుఁ జేసెను గాలియుఁ
బురమెల్లన్ సీత జీవములతో నుండెన్ 309

ద్వి. జనకజ మంటలఁ జావక బ్రతికె
నను చారణుల మాట నాలించి హనుమ 310

ద్వి. మనమున ముదమంది మానిని మఱలఁ
గని నెలవొందఁగాఁ జనె సీత కడకు 311

ఉ. సీతను జూచి యా హనుమ శీఘ్రముగా నతి సల్పి భక్తిమై
చేతమున న్దిగుల్ విడిచి చేరగ రాఘవు పోయి వచ్చెదన్
భూతచరిత్ర! వహ్ని నినుఁ బొల్పుగ వీడెను గాల్చ కుండ వి
ఖ్యాత పతివ్రతా మహిమనంచని పల్కెను హృష్ట చిత్తుఁడై 312

ఉ. మాటికి మాటికిం గనుచు మారుతినిన్ జనకాత్మజాత నీ
మాట యదార్థమంచు హను మంతుఁడ నమ్మితి నీవొకండ వీ
బోటిని, రావణుం దునిమి పొందఁగఁ జేతువు రాము కాని ఆ
పోటుమగండె రావణుని బోరునఁ జంపి గ్రహించు టర్హమౌ 313

కం. హనుమా? యెటులై నను రా
మునిఁ గొనితెమ్మిటకు దైత్యుఁ బోకార్చి ననుం
గొని పోవఁగ నీవే యీ
పని ఘటియింపం గలట్టి వాడవు సుమ్మీ 314

ఆ.వె.అర్ధ యుక్తమైన ఆ సీత నుడి విని
యెలుగు బంట్లు గపివరేశులఁ గొని
వీరవరుఁడు రామ విభుఁడు రాఁ గలవాఁడు
శీఘ్రగతిని వచ్చి సీతఁ గొనును 315

తే.గీ.అపుడు మాయామృగంబున హరణ మొనరె
నేడు శాఖామృగంబున నీ హృదీశుఁ
జేరఁ నపకీర్తియే రెంటఁ జెందఁ గలవు
రాఘవుఁడె నిన్నుఁ గొనుట మర్యాద నిజము 316

తే.గీ.కాల్చి వేసితి నేను లంక సకలంబు
మరల నిర్మించు దీని నాసురవరుండు
దానిఁ గాల్చెడి రాముండు తథ్య మమ్మ
రాఁ గలఁడు లంక కింతలో రామవిభుడు 317

తే.గీ.అనుచు నాశ్వాసనముఁ జేసి యామె కంతఁ
బ్రణతి సల్పుచు నెలవొంది పయన మాయె
రాము సన్నిధానంబున రహిఁ జెలంగ
వార్ధిఁ దాట నరిష్టాద్రి పైన నిలిచె 318

తే.గీ.ఆ విభీషణుని గృహంబు నవనిజాత
కాలబడకుండుటను లంక కాలుటయును
గనుటఁ బ్రభునానఁ దీర్చితి ననుచు హనుమ
హర్షమగ్నుండుగా నరిష్టాద్రి నిలిచె 319

ఆశ్వాసాంత పద్యములు

ఉ. యోగుల రాజయోగ హత యోగము లెంచ గృహస్థ ధర్మముం
ద్యాగ మొనర్చ కుండఁ బరమాత్మను జేర్చవు సన్యసించియే
యోగ విధానమూనవలె నొప్పునె లోకుల కాచరింపఁగా
సాగునె భక్తియోగమున సర్వజనంబుఁ దరింప వీలగున్ 320

ఉ. భక్తి విహీనయోగ గతి పట్ట హరిన్దఱిఁ జేర్పఁజాల దా
సక్తిఁ బరాత్మసంస్మరణ సల్పిన ముక్తి లభించు భక్తి సం
సక్తులుగాగ నెల్లరకు సాధ్యము కేల్ మొగిడించుచున్ సదా
భక్తిని రామ రామ యన భద్రగిరీశ తరింపఁ జేయవే 321

శ్రీ గోవింద రామాయణ సుందర రామకావ్యంబునందు
ఉపదేశాశ్వాసము సంపూర్ణము



శ్రీ గోవింద రామాయణము

ప్రథమాశ్వాసము

కం. శ్రీకర! నిన్నెద నెంచుచు
లోకమునం దెట్టి పనిని లోఁ దలపెట్టన్
సోకులు సురలును, గ్రహములు
నేకంబై యడ్డుపడిన నేనియు జరుగున్ 1

హనుమపోక

ఉ. ఆరఘురాముఁ జిత్తమునఁ జేరిచి సింధువు దాఁటి లంకకుం
జేరి ధరాసుతం గనుచుఁ జెండి సురారి బలంబుఁ గొంత నే
వైరికిఁ జెప్పి రాఘవుని పంపున దూతగ రాక రీతి లం
కారమణీయ పట్టణము ఁగాల్చి పురోన్ముఖుడై ప్రహృష్టుడై 2

ద్వి. కొండపై మారుతి కుప్పించు నంత
బండన్నియుఁ గూలి పర్వతం బెల్ల 3

ద్వి. మూల ముట్టుగఁ బడి భూమిలోఁ గలిసె
లీల నరిష్టంబు లేశంబు లేక 4

ద్వి. నిలువ నరిష్టాద్రి నింగి పై కరుగ
విలవిల నది భూమిఁ దలక్రిందులాయె 5

ఉ. మేరు ధరాధరంబు వలె మేను దలిర్పఁగ నుత్తరాశలోఁ
దీరముఁ జేర గారుడగతిన్ గగనంబునఁ బెద్ద యోడయో
తీరున దాటుచుండె జల ధిన్ హనుమంతుఁడు మేఘ పంక్తితో
బారుచుఁ బై కివచ్చుచు నవారితుఁడై రఘురాముఁ జేరఁగాన్ 6

ఉ. పోకను దారిలోఁ గలిసె మున్ సహకారిగ వచ్చియున్న మై
నాకునిఁదట్టిహస్తమున నాకము నిండెడి సింహగర్జనన్
వీఁక సముద్రలంఘనము వేనొనరించుచుఁ గాంచి పారమున్
దోకను బెంచి సంతసముతోహరి సల్పెడి హర్షనాదమున్ 7

ద్వి. దవ్వులఁ గని మహేంద్రగిరిని హనుమ
ఉవ్వెత్తుగా ముద మొందుచు నుండె 8

తే.గీ.హనుమ వాయుమార్గాన నద్రి దాట
నూరువుల నుధ్ధవించుచు నున్న ధ్వనిని
వాని సింహగర్జలను ప్లవగ వరులు
వినుచు నికనేమి విందుమో యనుచు నుండ 9

తే.గీ.అంత జాంబవంతుఁడు కని యంగదాది
కపుల సంతోషమూర్తియై, కపి వరుండు
హనుమ, కృతకృత్యుఁడాయె కా దనెద నేని,
అతని కంఠనాద మింతగ నలర దనియె 10

ద్వి. వలగొను ముదమున వానరు లంత
కిలకిల ధ్వనులతోఁ గెరలిరి తోడ 11

ద్వి. కుప్పించి కుప్పించి కోతులు చెట్లఁ
గొప్పగా నెగురుచుఁ గోలాహలాన 12

ద్వి. గుట్ట గుట్టలఁ గొండఁ గొండల నెక్కి
చెట్టుచేమల దూకి చెలగి నారంత 13

ద్వి. హనుమ గర్జన విని యా కోతి మూక
కని వాని మునుముందుఁ గాంచిరి ముదము 14

ద్వి. తిరిగి వచ్చిన వాని మఱిమఱిఁ జూచి
పఱగిరి ముదమున ప్లవఁగు లెల్ల రును 15

ద్వి. తన వారిఁ జేరి సంతసమంది హనుమ
వినతి సల్పుచు వృద్ధ వనచరతతికి 16

ద్వి. అంగదుఁ గౌఁగిలి యందుంచి మ్రొక్కి
పొందుచు ప్లవగుల ముచమునఁ గూడె 17

ద్వి. ఫలములు మూలముల్ బహుమాన మిడిరి
కిలకిల మనుచు గోతులు వానికపుడు 18

ద్వి. వానరగతి వారు వాలంబు లెత్తి
పూనిరి భూమిని మోదాన గొట్ట 19

ద్వి. కొందఱు హనుమను గూర్చిమిఁ దాఁకి
మందస్మితంబున నందిరి వేళ్ళ 20

ద్వి. తన చుట్టుమూగిన తనతోటి వారి
వనచరతతిఁ గాంచి యనె వీరహనుమ 21

కం. చూచితి సీతాసతినిన్
జూచితి రఘువీర పత్ని సుందరమూర్తిన్
జూచితి జానకి సాధ్విని
జూచితి రక్కొసల మధ్య స్రుక్కొడి దానిన్ 22

ద్వి. అనుచున్న హనుమంతు నాక్రోశితతులు
వినుచు సల్పిరి నతులను బ్రేమమీర 23

మ. హనుమన్ బ్రస్తుతి సేయసాగిరి మహోల్లాదంబు మిన్నుట్టఁగాఁ
గని సీతమ్మను బ్రోచితీవుమము లంకం జేరఁగాఁ గల్గి రా
ముని సుగ్రీవుని జూడనోచితిమి నీ పుణ్యంబునన్ మారుతీ
యెన లేరెవ్వరు నీకు వానరులలో నెంతో పనిం జేసితే 24

తే.గీ.జాంబవన్ముఖ్య కపిపూజ సరగున గొని
ప్లవఁగ పరివేష్టితుండయి ప్రమద మొసఁగు
తావున, హనుమ, కూర్చుండె తగిన రీతి
వాయుజుని కొనియాడి రా ప్లవగవరులు 25

తే.గీ.జాంబవంతుడు వృద్ధుండు సంతసించి
హనుమఁ బ్రశ్నించె, జానకిఁ గనిన రీతి
సర్వమును దెల్ప ఆహామ చంద్రుని కడఁ
జెప్పఁ దగినయంశంబు సుస్థిర మొనర్ప 26

ద్వి. అని జాంబవంతుడు హనుమఁ బ్రశ్నింప
జనకజ మది నెంచి సాష్టాంగ వినతి 27

ద్వి. హనుమంతుఁ డంతట నతిభక్తి నలిపి
వినఁగ వారలు పల్కఁ విశదంబు గాగ 28

హనుమంతుఁడు-ప్రయాణవృత్తాంతముఁ దెలుపుట

దండకము

1 మైనాకుఁడు

సంద్రంబు లంఘింపఁ గాఁబూని మీయానమై దారి మైనాకుఁ డం బర్వ తంబడ్డమై నిల్వ నద్దాని వాలంబుతోఁ గొట్టితిన్, ముక్కలౌ రీతిఁగా మాను షాకార ముందాల్చి మైనాకుఁ డెంతో ప్రియంబొప్ప వాక్రుచ్చె, నాతండ్రి మిత్రుండుగా సాగరంబందు దాఁగుచున్ రామకార్యార్థినౌ నాకు దోడ్పాటు గావచ్చె నంచున్ హితంబొప్పగా విశ్రమింపంగ గోరంగ నాశ్వాసముంజేసి యాశీస్సు లంబొంది నేనేగిఁ తిన్.

2 సురస

నేగొంత దవ్వేగగం గాంచితిన్ నాగమాతన్ మహావక్త్రియైమ్రింగ గా నన్‌సమీపించె దన్మీరఁగాఁజాల రెవ్వారలంచున్ వరంబుండెనంచున్ సురల్ నన్నుభక్షింపఁ గాఁబంపిరంచాడుచుం బెద్దగా విప్పగా నోరు రామాజ్ఞ మై సీత గాంచంగ నేఁబోవు చున్నాఁడఁ దత్కార్యమున్ సల్పి పుత్తెంతు నీవప్డ నన్ మ్రింగుమీ యంచు నేమ్రొక్కినన్ వీడనంచాడ సూక్ష్మంబుగా రూపుఁ గుంచించి యాపెద్ద నోటంబ వేశించి వేవచ్చి నాఁడన్‌జుమీ,యంత నన్నామె దీవించి నీకే జయంబంచుఁ బోనిచ్చె గా.

3 సింహిక

ఆకాశమార్గంబునం బోవఁగా నీడఁ దాఁబట్టుచున్ జీవులన్ మ్రింగు పెన్‌రక్కసిన్ సింహికందాకితిన్ నన్ను భక్షింప నానీడ బట్టంగ నేమేను గొం డంతగాఁబెంచఁ దానున్ శరీరంబు నాఁకొనుంబెంచి తానోరు విప్పంగ నేనంత సూక్ష్మంబుగా మేను గుంచించి యానోటిలో జూరి గుండెన్ వడిందీసి లోనుండి రా, నామె చచ్చెంసుమా.

4 ఒడ్డుఁజేఁకుట

వేవేగఁ సంద్రంబు లంఘించి యామ్యాళకుం జేరితిన్ సిద్ధులుం జారణుల్‌నన్ను దీవించి రారాక్షసిం జంపుటన్ వార్దినిన్ దాఁటితిన్.

5 లంకాపురి లఁకిణి

ఆదిత్యుఁడస్తాద్రిఁ జేరంగ నేలంక లోసంబ్రవేశింప యత్నించుచుండన్ మహాభీకరాకారయై యెట్టగా మందు నేత్రంబులన్‌నన్నుఁ జంపంగ రాలంకిణిన్ వామహస్తంబునంగుద్ది జొక్కించగా నామె నీవింక బొమ్మంచు దైత్యాళి నిర్జింపగానోపుదీపంచుఁ బల్కఁగ నేలంకలోఁ జేరితిన్ రాత్రి యండెల్ల నేలంకలోసీతఁ జూడంగ శోధించితిన్‌గాని సీతమ్మఁ గానంగ లేనైతి దుఃఖించి ప్రాకారమధ్యంబు నందున్న యుద్యాన ముంగాంచి లోఁజేరుచున్ శింశుపావృక్ష మూలంబునందున్న సీతామహాదేవినిం గాంచి తిన్.

6 సీత

తా భర్తనే యార్మలో నెంచుచున్ జీర్ణవస్త్రంబు మైదాల్చి దైత్యేశుఁ డాసీతఁ గొంపోవు నాడెట్టి వస్త్రంబు గట్టంగ మీరెల్లరుం జూచియున్నారొ ఆబట్టనే కట్టి దీనంబుగా ధూళితోడన్ శిరోజంబు లుండన్ నిరాహార యౌచుం గృశించెన్ బతిన్‌సంతతంబెంచుచున్ రామ హారామ కంజాక్ష కారుణ్య మూర్తీ నన్నుంజూడరావా యటంచున్ విలాపంబునన్ జానకీసాధ్వి పద్మాక్షి యారాక్షసస్త్రీలు దుర్భాష లాడంగ దేహంబు వైవర్ణ్యమంబొంద భూదేవిపై పవ్వళించుంగ దా.

7 రావణుని రాక

భూజంబుపై కొమ్మ పైనుండి నేజూచుచున్నంతలో దైత్యనాథుండు భార్యాసమేతుండునై సుందరాకారలౌ స్త్రీలు వెంటాడగా దుందుభిధ్వానముల్ తాళమేళాది గానంబులంగూడుచున్ సొట్టహాసంబుగా సీతఁ జూడంగ వచ్చెన్ దలంగ్రించికిన్ వంచి పృథ్విన్ విలోకించుచున్ సీత మోకాళ్ళతో,మోమునన్ బొమ్మునుం గప్పుచున్ దుఃఖితాత్మన్ మహాభీతియైనుండె లంకాధినాథుండు ప్రేమం బ్రవర్శించుచుం గోరె మన్నింప గాఁదన్ను దైత్యేశు పట్టం దిరస్కార

ముంజూపి పల్కాడ సీతమ్మ ఆ రావణుండంత కోపించి గర్వంబునం సీత కుంబల్కె నీవింక మాసద్వయంచే సజీవంబుగానుందు వీలోపుగా నన్ను మన్నింప వేనిన్ వడిన్ నిన్నుఁ జంపించి నీరక్తముం ద్రావు వాఁడన్, సుమీయంచు మాటాడ, నామాటలన్ విన్న నారీశిరోరత్నమంతన్,మహాకోప ముంబూనుచున్ రాక్షసా సత్య రాముండు ధీరుండు వీరుండు నాభర్త రాముండు నిక్ష్వాకు నాథుండు నామామ, తుచ్ఛంబుగాఁ బల్కు నీనాలుకీ భూమిపైఁ గూల దేలా మహాపాపి; దుష్టాత్మ; నన్నొంటిమై చేసి నాథుండు లేనట్టి వేళన్ ననున్ దొంగవై తెచ్చి యున్నావుగా,నీదు ధైర్యంబు తేలెంగదా నాడె నాభర్త తో నీవు తుల్యుండవాఁ రామదాసుండవై యుండఁ గాఁగూడ నర్హుండ వీ వెంత మాత్రంబునుం గావుగా, దుష్ట చిత్తుండ పొమ్మంచనెన్, దాన నేక్రంబులం దగ్గి రాలన్ మహాకోప ముంబూని యామెన్ వధింపన్మహాముష్టినిం బూని స్త్రీలెల్ల రామెన్ వధింపంగ రాదంచు ఘోషింప మండోదరంతన్ విభుంజేరి వారించి తోడ్కొంచు వెంటన్గృహంబేగగన్.

8 రక్కసులు

దుఃఖార్తిచే గ్రుంగు నా జానకీదేవినిన్ రక్కసుల్ జుట్టునున్ ముట్టి దుర్భాషలన్ భీతి గల్గించుచున్ బ్రీతిగాఁజెప్పుచున్ రావణుంబొందు మంచాడ గావారు, సీతమ్మ నవ్వారి మాటల్ దృఢీకారముంజేయ వారేగి దొవారికిం జెప్పి సీతమ్మ నొప్పింప దుస్సాధ మంచెంచి యందంద నిద్రించి నారెల్లరున్

9 త్రిజట స్వప్నము

సీతామహాసాధ్వి హారామ: హారామ యం చేడ్చుచుండన్ త్రిజాటాఖ్య మేల్కాంచిభక్తింపరా దీమె, నన్ బ్రింగుతీ బ్రింగగా నెంచుచో నీమె శీఘ్రంబు గాభర్తఁ నుంజేరి సౌఖ్యంబు బొందున్‌గదా

10 త్రిజట హితము

దైత్యాధిపుండీల్గు రాముండు లంకంబ్రవేశించుమున్ గెల్చు నంచేను స్వప్నంబునం జూచితిన్,మైథిలీదేవి నాశంబు గాదెన్నఁడున్ రాముతో జెప్పి యీదేవి మిమ్మెల్లరన్‌గూడ రక్షించు మీరిప్పుడామెన్ క్షమింపంగ గోరన్‌సు మ్మా దయాశీల దానోహ మన్నంత దుఃఖంబులంబాపు నంచాడగాఁ గావ

లాయున్న ఆస్త్రీలు రక్షింపమంచామె గోరన్ సరే యంచనెన్ సత్కృ పామూర్తియై

ఆమెన్మహాదీన నాజానకిన్ రాముపత్నిం గనంగల్గి భాషింపఁగా నామె తో నెంచితిన్

11 హనుమ మాటాడుట

ఇక్ష్వాకు వంశస్తవంబూనితిన్ సీత నామాట లాలించి నంజూచి సంతోష ముంజెంది ప్రశ్నింప సర్వంబుఁ దెల్పంగ నేనంత రాముండు సుగ్రీవుఁ డున్ సఖ్య ముల్గాంచి యున్నట్టి రీతుల్ వినన్ జెప్పి రామాంగుళీయంబు నేనిచ్చితిన్ నన్ను మన్నించుచున్

12 సీతాసందేశము

దైత్యేశు మన్నింపకున్నన్ ననుంజంపు నా రాక్షసుండెంచ రెండే నెలల్కాలముంజెప్పెగా జంపగా నింక నంచున్ ననున్ నమ్ముచుం దా శిరోరత్న ముందీసి రాముండు గుర్తింపగా రెండు వృత్తాంతముల్ జెప్పి నాథుండు వెన్వెంట రాకున్నచో రెండు మాసంబులే నేను జీవింతుఁగా రావణుండంతఁ జంపించు నన్నంచునుం జెప్పుచున్ క్షేమసందేశమందిచ్చి నేనామె బాధం గనంజాల మిన్ మూపు నన్నిల్పి నేతోడితేఁజూచితింగాని రాముండె తావచ్చి దైత్యేశు నింజంపి స్వీయప్ర భావంబు నందన్ను జేఁబూనఁ గా.జెల్లు నంచాడెఁగా

13 హనుమ-యుద్ధము

అంతన్ నమస్కార ముంజేసి నంద్రంబు లంఘింపఁ వేలంక వీడంగ లోనెంచియున్ దుఃఖమున్వీడఁగా లేక శ్రీరామ సుగ్రీవ సైన్యంబు శక్తిన్సు రారిం గనంజేయగా యుద్ధ ముంబూన సిద్ధుండ నై యామహోద్యానముం బాడు సేయంగఁ దోడ్తోడ నంజంపఁగా నెన్మిదొవేలమందిన్ భటానీకముం బంపె దైత్యేశుఁ డవ్వారు నాతోడ యుద్ధంబు సేయంగ నవ్వారి నేనెల్లరం జంపి తింబిమ్మటన్ దేవతాగోపురంబున్ భువింగూల్చి యద్దాని రక్షించు నామూర్వ రన్ స్తంభముం గొంచు జంపంగఁ గ్రుద్ధుండునై రావణుండంత వే జంబు మాలిం బ్రయోగించె నవ్వాని సైన్యంబు తోఁగూడ నే జంపితిన్ దుష్టుఁడై దైత్య నాథుండ మాత్యాత్మ జుల్శూర లంబంపె వారేడ్వు రుంగూడ సైన్యంబు తోద్రెళ్ళ గా వెంటనే పంపె సేనాధినాథుల్ మహావీరులన్ బోర వారేవురున్ సైన్య

యు క్తంబుగా వీరులై పోరినన్ వారినింజంపితిన్ రాక్షసేంద్రుండు స్వీయాత్మ జున్ యశునిన్ వీరునింబంపె నవ్వానినింగూడ నేజంపితిన్ యుద్ధమున్ సల్పి వీరాధి వీరుండు శస్త్రాస్త్రయుక్తుం డ హోఇంద్ర జిత్తున్ నియోగించె నన్ బట్ట గానాతఁ డున్ ఘోర సంగ్రామమున్ సల్పి శస్త్రప్రయోగంబుచేతం గృతార్థుండు కాజాలమిన్ వేసె బ్రహ్మాస్త్రమున్ దానికింజిక్కితిన్ రక్కసుల్ వేగ మేత్రాళ్ళ తోనన్ను బంధించి పేరోలగంబందు నన్నుంచి రా రావణాస్థాని పాపుండు వాడుగ్రుఁ డై నన్నుఁ బ్రశ్నింప నెవ్వాడ నీవంచు సర్వంబునుంజెప్పి నేనంత నాపేరు వ్రాక్కుచ్చి శ్రీరామ దూతన్ సుమాయంచు సుగ్రీవు డున్ రాముఁ డున్మిత్రు లైవచ్చు చున్నారు నిం జంప గానంచు నాదుస్థితింబొంద కుండంగ శ్రీరాము సేవించుచున్ వేడు మంతన్ శరణ్యంబు నర్పించుచున్ సీతనంచున్ నివేదించితిన్

14 హనుమ తోకఁగాల్చుట

దైత్యాధిపుండంత నుగ్రుండు నైనన్ను జంపంగ శిక్షన్ విధింపంగ దైత్యేశు తమ్ముండు ధర్మాత్ముఁ డాయాన దోషంబటంచాడె శాస్త్రజ్ఞు డౌ వాఁడ వై దూతనుంజంపుదే శిక్ష వేకొండు చెప్పంచగుంగాదె యీదూత తన్ బంపి యున్నట్టి వారన్న మాటల్ నివేదించె కానీ యితండున్ విరోధంబు సాధింప గా దైత్యులంజంపె నద్దాన శిక్షార్హుఁడౌ నంగవైకల్యముంజేయగా నొప్పు శాస్త్రార్థసారంబుగా నంచనన్ వల్లె యంచా సురేశుండు నావాలమున్ మంట చేగాల్పనాజ్ఞప్తి నిచ్చెన్ భటుల్ గుడ్డలన్ జుట్టి తైలంబునుం బోసి నిప్పంత ముట్టింప వాలంబు మండంగ లంకాపురీవీధులం దిట్టుచుం గొట్టుచున్ ద్రిప్పి నారాపురిన్ నేను సూర్యోదయంబందు నాపట్టణంబెల్ల గాంచంగ లోనెంచి బంధంబు నందుండితిన్ గొంత కాలంబు బ్రహ్మాస్త్ర బంధంబు ననీడినంగూడ నాతోక నాఅగ్నిహోత్రుండు కాల్పండు కాల్పండుగా చల్లగా మండె సీతామ హాలక్ష్మియున్ రాముడున్ నన్ను దీవించుటం జేసియుం బెద్దలొ మీర లాశీస్సు లంబంపుటన్

15 లంకఁగాల్చుట

నామేను గుంచించుటన్ బంధముల్ వీడగానంతఁ గొండంతగాఁ బెంచి నామేను వాలంబు నందున్న యగ్నింబురంబెల్లయుం గాల్చి ఘోషింప

గాదైత్య లాబాల గోపాలమున్ సంద్రముం జేరి నాతోక నా నీటిలోమించి చల్లార్చి యగ్నిన్మనోబాధకుం జిక్కితిన్

18 సీతను-మఱలఁజూచుట

ఏమయ్యెనో సీత యంచున్ బురంబెల్లయుం గాలిపోవంగ నంతన్ సురల్ జైనినాదంబునన్ నన్ను దీవించుచున్ సీత క్షేమంబు దెల్పంగ సంతోషముంబొంది నేనామె చర్చించి సాష్టాంగ దండప్రమాణంబు గావించి సంద్రంబు లంఘించి మిమ్మెల్లఁ(రం జేరితిన్ జుమ్మి రామాజ్ఞ సుగ్రీవు నానం దలందాల్చి సేవించితిన్ సీత కర్తవ్యమున్ శేషమున్ నిర్ణయింపంగనౌ పెద్దలౌ మీరలే. 29

కం. సీతామాన్యకు భక్తుఁడ
నైతినిఁ గనినంత నామె [1]యపురూపంబున్
భూతచరిత శీలము నా
చేతము గ్రహియించె వినతి నేనెడి రీతిన్ 30

తే.గీ. రాము యత్నంబు సుగ్రీవ రాజు కృషియు
విజయ పంతంబులౌ వారు వేగ నేగి
రావణు వధించి రాముని రాణిఁ గొనుచు
రాఁగలుగువారు దైత్యబఁలంబుఁగంటి 31

చం. దనుజుల రేడునున్దపసు దారుణలీల నొనర్చియుండెఁగా
కనలిన సర్వలోకములఁ గాల్చఁ గలాడు తపోబలంబునన్
జనకజఁ దాకియుం దపము శక్తి నశింపక నున్నవాడు భూ
తనయ శపించుచో నతఁడు ధారుణి గూలునుతత్క్షణంబునన్ 32

ఉ. సీత మహాపతివ్రత నశింపఁగ రావణుఁ దిట్టఁగల్గినన్
ఖ్యాతివహించు రాఘవుఁడె కాంతను జేకొన యుక్తమంచు సం
ప్రీతిఁ దదేకచిత్తమునఁ బెన్మృతి లోఁదలపోయుచుండు భూ
జాత శపింప నొల్లమియె చావక యుండెసురారి సాసువై 33

---

1 అపురూపము = మున్నెప్పుడు చూడనట్టి రూపము

ఉ. చేసిన దంతఁజెప్పితిని శీఘ్రముగాఁ గొని మిమ్ము, లంకలో
నాసురుఁ జంపి సీతగొని యాబిడ తోడుతఁ బోవ నొప్పు, నా
భాసుర రామలక్ష్మణుల పాదములం గని రామమూర్తికిన్
భూసుత నప్పగించుటయె పో తగుకార్యముగాగ నెంచెదన్ 34

ఉ. నే నొకరుండఁ జాలుదు ననిన్ దనుజాళిని రావణాసురున్
వే నశియింపఁజేయ నిక వీరులు, ధీరులు, శూరులైన యీ
వానరకోటితోఁ జన రవంత శ్రమంబు వహింప కుండ లం
కానగరంబునం దసుర కాంతునిఁ జంప సుసాధ్యమే సుమీ 35

ఆ.వె.ఇంద్రజిత్తు వేయునే యష్టమైనను
వమ్ముఁజేసి యతని దుమ్ము నేతు
మీర లాన నిడినఁ బోరున జయియింతు
నతనిఁ గూడఁ బూని యతులశక్తి 36

తే.గీ.అమృతమును ద్రావు నమరులు నవనిఁ బడరె
శైలవర్షంబు గురిపింప సంగరమున
ఇంక దైత్యుల మాటేల? యీల్గ రొక్కొ-
యుండునెడ మీరు ప్రోద్బల మండగాగ 37

చం. చెవియలికట్ట దాటినను సింధువు దాటగవచ్చు గాని, సం
చలనము మందరాద్రియును జయ్యనఁ బొందినఁ బొందుఁగానివై
రుల గని జాంబవంతుఁడనిలో దుముకుం గడువృద్ధుఁడయ్యుఁ బెన్
బలమును వీర్యసంపదయుఁ బాదుకొనన్ జయమొందు వాడునై 38

ద్వి. అసురవీరుల మన యంగదుం డొకఁడె
కసిఁ బూనిఁ జంపఁగాఁ గలవాఁడు సుండి 39

ద్వి. పనస సీలుఁడు వీరు బహూపరాక్రములు
దనుజుల బరిమార్పఁ దగినట్టి వారు 40

తే.గీ.అశ్వినీ దేవతల పుత్రులైన మైందుఁ
డును ద్వివిదులకు నెనలేరు కనఁగఁగపుల

వారి సాటి యెవ్వారగు బ్రహ్మవరము
నందిరి మరణంబుఁ గనని యటుల మున్ను 41

ఆ.వె.వరబలంబునఁ బరిమార్చి సురల నేన
అమృతమును ద్రావి యుండిరీ యతుల బలులు
వీర లిర్వురె చాలరే వైరిఁ జంపి
లంక నాశమ్ముఁ గావింప జంకు లేక 42

సీ. దశరథపుత్రుండు ధార్మిక వీరుండు
సకలుండు రాముండు జయము జయము
సర్వశస్త్రాస్త్ర విశారద శ్రేష్ఠుండు
నయమూర్తి సౌమిత్రి జయము జయము
రాఘవరక్షిత ప్లవగాధినాథుండు
సత్యార్థి కపినేత జయము జయము
అనఘ పతివ్రత అతుల రాముని పత్ని
జానకి పృథ్వీజ జయము జయము

తే.గీ.అనుచు వీథులు మార్మోగ నసుర పురిని
బ్రకటనముఁ జేసియుంటి నరాతి వినఁగ
అనిల సూనుండ హనుమంతుఁ డనెడి వాడ
రామ దాసుండ వచ్చితి లంక కంటి 43

కం. లంకను గాల్చితిఁ బూర్తిగఁ
బొంకము చెడి భస్మమాయె పురవర మెల్లన్
గొంకును విడి రామార్థము
జంకక నేనింతవఱకు సల్పితి సుండీ 44

సీ. మలిన వస్త్రంబునే మైదాల్చి హారంబు
వీడి కృశించెడి వీర వనిత
అసుర పురమ్మున నా యశోకవనిని
శింశుపాతరు శాఖఁ జేరె ననఘ

సోకుమూఁకల మధ్య ఱుష్కించి తపియించి
క్షోభించుచున్నదా సుదతి సీత
రామరామాయంచు రామాను వర్తిని
పతిని ధ్యానించుఁ బఱఁగు నామె

తే.గీ.మనసునందైన రావణు మాట లేక
పతికి పరతంత్రయై పతివ్రతగ మనెడి
ఆమె వడు బాములంగని యార్తిఁ బడితి
నాత్మ హత్యకై పూనిన యామెఁ గంటి 45

ఉ. కన్నులఁ గారు నీరు వడి గాలువలై ప్రవహింప మ్రొమ్మునై
తిన్నగ నిద్రఁ బోవదు మదిం దలపోయుచుఁ గష్టకాలమున్
మన్నయియుండె కేశములు మంజుల దేహము కాంతివీడె, నా
పన్నను దుఃఖితాత్మఁగని పట్టగఁ జాలని దుఃఖ మొందితిన్ 46

తే.గీ.రాక్షసేశుని తపమెల్ల రాలి పోయె
నమల సీతను బంధించు నంత నింక
రాముఁడు, నిమిత్తమాత్రుఁడే రాక్షసేంద్రుఁ
జంపఁగానగు, వాడె తాఁజచ్చె సగము 47

తే.గీ.పరమ దుఃఖితయై సీత బ్రదుకు మీద
నాశ విడనాడి యుండె నా యసురనేత
యిడిన గడువు రెండు నెలలు వెడల కుండ
నామె రక్షింపఁ గర్తవ్య మరయు డింక 48

ప్లవగముల సమాలోచనము

చం. అని హనుమంతుఁ డాడ వినియంగదు డంతట సీతఁ జూచి యా
మెను మన వెంటఁ బెట్టుకొని మేదిని నాథుని రామచంద్రునిన్
గనుటయె యుక్తమౌ మనమె గైకొని పోవఁగలేమె జానకిన్,
వనచరకోటి తుల్యులగు వారిల లేరు పరాక్రమంబునన్ 49

ద్వి. హనుమంతుఁడే జంపె నసుర వీరులను
మనకింకఁ గొలదియే పనియుండె మిగిలి 50

చం. అన నటురావణుం దునుమ, నంగదుఁ డొక్కఁడె చాలు నెల్ల వా
రును జనఁ జెప్పనేలఁ యసురుల్ తుదముట్టుట నిశ్చయంబు సీ
తను గొనితెచ్చి రాముని ముదంబునఁ గాంచుట యుక్తమయ్యురా
ముని నుడి గౌరవింపఁదగుఁ బొమ్మనె రమ్మనెజూచి జానకిన్ 51

తే.గీ.రాము నాజ్ఞను బాలించి రాజు నాన
సీతఁ గాంచిన రీతినిఁ జెప్పఁదగును
అంత రాముఁడే కర్తవ్య మరసి చెప్పు
దాని శిరసావహించుట ధర్మ మగును 52

తే.గీ.అనుచు జాంబవంతుఁడు పలుకొడు నంత
వల్లె యని రంగదాది ప్లవంగ వరులు
వీడుచు మహేంద్రగిరి వారు వేగఁజనిరి
రామదర్శన కాంక్షులై వ్యోమవీథి 53

మధువనము పాడుచేయుట

ద్వి. వినువీథి పారుచు వీరాంజనేయుఁ
గను చుండి స్తుతియించి గ్రాలుచు కపులు 54

ద్వి. దధిముఖ రక్షిత స్థానమై వరలు
మధువనంబును జూచి మార్గ మధ్యమున 55

ద్వి. నందన వనిఁబోలు సుందరోద్యాన
మందుఁ జొరబడి రానంద వశులయి 56

ఉ. అంగదరాజు మారుతియు నావనిఁ దేనెను గ్రోలు డంచనన్
బొంగుచు గ్రోతిమూక మధువుం గొనసాగిరి చెట్టు చెట్టునన్
ఖంగున దూకుచున్ ముదము గ్రాలగ వృక్షములన్ని గూల వే
ళంగుల సంచరించిరి జవంబునఁ గావలి వారి మీఱుచున్ 57

మానిని.

అందఱు వానరు లప్పుడు మోదము నందిరి తేనెను ద్రావఁగవా
రందఱు గంతులు వేయుచుఁ బట్టుల కంతట నేగిరి త్రావుచువే
చిందఱ వందఱ నేసిరి చెట్లను శీఘ్రముగా మధువుం గొనుచున్
బొందిరి మత్తును గేకలు వేసిరి పొంగుచు గూయుచు నాడుచునున్

తే.గీ.వానరేశుఁడు సుగ్రీవు మేన మామ
దధిముఖుఁడు రక్ష నేయు నుద్యానవనిని
అంగదుని యాన మారుతి యాజ్ఞఁ బొంది
తేనెఁ ద్రావుచు ఫలముల దినిరి కపులు 59

కం. సీతను గాంచిన తృప్తిన్
గ్రోతులు మధువనము సొచ్చి కొండలు కోనల్
వీత భయంబున దిరిగిన
శీతాతప బాధ తీరఁ జెలఁగిరి వేడ్కన్ 60

సీ. ఇకిలించు నొకకోతి సకిలి చు వేఱొండు
తేనె తెట్టులఁ బూని చేతి తోడ
తేనెను ద్రావిన తేనె తెట్టుల తోడ
నొక కోతిగొట్టు వే ఱొండు దాని
గొట్టుచు నెగురుచు గూలెడి నొండుపై
వేఱొండు; దానిపై వేగము పడ
పడుచు నొండొంటి పై వనమెల్ల మధు వాని
మత్తున దిరిగెడు మర్కటములు

తే.గీ.ఒకటి గానము నేయ వే ఱొకటి నవ్వు
ఒకటి రోదనసేయ నిం కొకటి యరచు
ఒకటి కొమ్మల నుయ్యాల లూగు చుండు
ఒకటి తలక్రిందుగా నూగు వికటముగను 61

ఉ. కన్నుల పండువై మధువు గ్రోలుచుఁ బుష్ప లతా నికుంజ సం
పన్నత నొప్పు నావనిని వాసవు నందన వాటియో యనం

జెన్నలారు దానిఁ గపి సేన జరించుచు, జానకీ సతిం
గన్న జయోద్ధతిన్ ముదము గాంచుచుఁ బాడొనరించి
రంతటన్ 62

కా. తేనెం ద్రావి ఫలంబులన్ మెసవి యెంతే ప్రీతిఁ గుప్పించి యు
ద్యానంబందున భూజముల్ విఱుగఁ జేయం గోతితండంబు న
ద్దానిం భూపతి మేనమామ గని బాధం బొంది వారింపఁగాఁ
బూనెం, గ్రోతులఁ దిట్టి కొట్ట, విఫలంబుం గాంచె నిర్వీర్యుఁడై 63

తే.గీ.మధువు పానంబు నేసి ప్రమత్తు లైన
ప్లవఁగ బృందంబు, తను జుట్టి బాధవెట్టు
చుండ, గీఱి, కఱచి మోదుచుండ దధిము
ఖుండును భటులు కడుఁగడు కుపితు లైరి 64

తే.గీ.చెట్టుఁ జేఁ బూని కపులను గొట్ట ధాత్రిఁ బడఁగఁ
దదిముఖుని యంగదుఁడు గొట్టె ధాత్రిఁ బడఁగఁ
దాత యని గూడఁ దలఁపక, నాతఁ డపుడు
కొంత కాలంబు మూర్ఛిల్లి కోలు కొనుచు 65

తే.గీ.రామునకు రాజునకు యువ రాజు చేష్టఁ
దెలుపఁ దలపోసి వెంట భృత్యులను రాగ
క్షణము మాత్రాన వారున్న స్థలముఁ జేరి
కేలు శిరమున మోడ్చి సుగ్రీవుఁ గనియె. 66

తే.గీ.నందనోద్యానమన నొప్పు చంద మెల్ల
పాడు నేసిరి వానర వార మంచు
నృపుఁడు సుగ్రీవు డీవార్త నెఱుగు నంత
వీరి కురిశిక్షయే గతి వీఁక దంచు 67

తే.గీ.జేని పదములఁ బడియున్న దీన వదను
మేనమామను సుగ్రీవ వానర పతిఁ
గాంచి యేమిటు భీతిని గాంచి నావు
తెల్పుమీ యనియె భయంబు తీరువినఁగ 68

తే.గీ.దధిముఖుండంత, దెల్వో బిత్తర్జితంబు
నందనోద్యాన, తుల్య వనంబు, జేరి
హనుమ దంగద ణాంబవదాది కపులు
మధువు గ్రోలిరి చెరిపిరి మధువనంబు 69

చం. వలదని రక్షకుల్ దెలిపి వానర కోటిని నడ్డగింప వా
రల, దలక్రిందు, జేయుచు, గరంబు హసించుచు గ్రుమ్మినారలా
వల, గని దీని నే వెడలి వారణ సేయ, గ, జూడ నంగదుం
డల యువరాజు గొట్టె ననునా హనుమంతుడు
చూచుచుండగన్ 70

ఉ. అందఱు ద్రావినారు మధు వంతయు, జెట్లును బాడు సేయుచుం
గొందఱు తేనెద్రావి యట, గొమ్మల నుయ్యెల లూగు వారలున్
గొందఱు త్రావిత్రావి కడు గూర్కును బొందిరి నృత్యగానముల్
గొందఱు సల్పుచుండి వని, గూల, గ, జేసిరి మూల ముట్టుగా 71

శా. కూడం దీసిన తేనె నంతయు మహా కోలాహలం బొప్ప నీ
వాడే నంగదు ప్రోద్బలంబుననె ద్రా వంజాలి రావానరుల్
పాడాయెన్ మధుపూర్ణమౌ వనము కా పాడంగ వృద్ధుండనై
మోడుల్ జూచుచు దుఃఖితాత్మ, దెలుపన్ భూపా యిటున్
వచ్చితిన్ 72

ద్వి. అనునంత సుగ్రీవు, డతని యోదార్చి
మనమున మోదంబు, గనుచుండు నంత 73

ద్వి. మర్కట భాషలో మామ దెల్పంగ
నర్కజు, డాలించి యానంద మొందె 74

ద్వి. అది యేమొ తెలియక నంత సౌమిత్రి
విదిత మొనర్ప గ వేడె సుగ్రీవు 75

ద్వి. సౌమిత్రి దధిముఖు చందంబు నడుగ
రామానుజునకు సూర్యసుతుండు దెలిపె 76

17 సుగ్రీవుడు-శుభము వచించుట

తే.గీ.దక్షిణాశి ముఖంబుగ నదరి నట్టి
అంగద హనుమ దాదు లుద్యానవనము
జేసి, మధువెల్ల ద్రావినవార లనుచు
దధిముఖుండనియె, శుభమెదానఁ గనెద 77

ఉ. వీరు కృతార్థులై మఱలి వీటికి వచ్చుచు నుండిరంచు లో
నారయ నౌను కాని యెడ నా మధువెల్లయుఁ గ్రోలఁ జూతురే
వారలు సీతఁ జూచిన యపార ముదంబున సాహసించుచుం
జేరిరి నావనం బనుట సిద్ధము మారుతి కారకుం డగున్ 78

ఉ. మారుతి కార్యసాధన సమర్థుఁడు బుద్ధిని శక్తియుక్తులన్
ధీరుఁడు వానరోత్తముఁడు తేజమునం దతులుండు నైన నా
వీరుఁడె చూచియుండుఁ పృథివీసుత, నంగద జాంబవంతులీ
శూరుని గూడి చేయుపని చొప్పడ కుండునె యెట్టి దైననున్ 79

ఉ. చూచిరి సీత, జానకిని జూచిరి, రాఘవ ధర్మపత్నినిం
జూచిరి చూడకుండ వనిఁ జొత్తురె బ్రహ్మవరప్రసాదమై
పూచుచుఁ బుష్పసంచయము పొల్పుగ, దేనె నొసంగు నా వనిం
జేరరు పాడునేయరు వనీచరులెంచఁ గృతార్థుఁడన్ సుమీ 80

తే.గీ.సూర్యతనయుండు చెప్పిన చొప్పు నరసి
రామ లక్ష్మణు లాహ్లాద రాశులై రి
దధిముఖునిఁ గాంచి సుగ్రీవ ధరణీ నాథుఁ
డనియె విడఁగఁ గోపము సీతఁ గనుట వారు 81

తే.గీ.గౌరవము తోడఁ గని వారి గణన సేసి
వేగ రండని నా యాన గాఁగఁ జెపుమ
రామ లక్ష్మణు లవ్వారి రాక వినుచు
జనకజను, గన్న చందంబు వినఁ దలంత్రు 82

తే.గీ.రామ లక్ష్మణ సుగ్రీవ రాజవరుల
కా దధిముఖుఁడు సలిపి సాష్టాంగవినతి
తోడనే చని యంగదుఁ దోడ నుడివె
నంజలి ఘటించి సుగ్రీవు నాజ్ఞనంత 83

దధిముఖుఁడు—అంగదుని క్షమింపఁగోరుట

చం. వని మధువెల్ల ఁగ్రోలుటయుఁ బాదొనరించుట రాజుతోడనే
మనవి యొనర్ప గోపమను మాటయె లేక ముదంబుఁ జెంది సీ
తనుఁ గనియున్న మీవిభము దానను రాముఁడు లక్ష్మణుండునున్
వినఁ దలపోయుచుండుటను వేగమె రమ్మని యానతిచ్చెగా 84

ఉ. అంగద నన్ క్షమింపుము మహాయువరాజవు గావె నీవు రా
జ్యాంగమునందు భృత్యుఁడనె యౌట విధిన్ నెరవేర్చి యుంటి నె
బ్భంగిని వైరి గాను మిము వారణ మూనితిఁదేనెఁ ద్రావ నా
[1]అంగునకున్ వనంబునకు నారయ నాకు, విభుండ వీవెగా 85

18 హనుమ—రామునికడ కేగుట

తే.గీ.అనుచు దధిముఖుఁ డాడంగ హర్ష మొంది
యంగదుఁడు జాంబవంతుండు హనుమ, తక్కు-
కపుల నెల్లరఁ గూడుచు గగన వీథి
రివ్వుమని యేగినారు సుగ్రీవు కడకు 86

తే.గీ.అంగదుఁడు మున్ను మింటిపై కరిగె నంత
హనుమ జాంబవంతుండు వెన్నాడి నారు
తక్కు- కపులెల్ల కిలకిల ధ్వనుల తోడ
రాచ బిడ్డను వెంటాడి రాకసమున 87

ద్వి. కిలకిల ధ్వనులతో కిష్కింధ గనిరి
పలు తెఱంగుల దృప్తి ప్రకటించుచుండి 88

---

1 (అంగు = బలగము)

తే.గీ.కొలఁది దూరాన నున్న వాఁడను గాంచి
సింహ నాదంబుఁ జెలరేగ జేసె హనుమ
ఆ ధ్వని వినుచు సుగ్రీవుఁ డతుల రీతి
వాలమును బెంచి యాడించు లీల దాని 89

ఉ. చూచితి సీత సీత ననుచున్ ధ్వని మింటను మారుమ్రోగఁగా
రాచకుమారు లిర్వురను రాజు విసం, దమ రాకకై కడున్
వేచిన వారి సన్నిధిని వే దిగి వారికి మ్రొక్కి మ్రొక్కుచుం
గీచులనాదమున్ సలుపు గీశచయం బతి సంతసంబునన్ 90

ఉ. తోకలఁ బెంచి సంతసముతో వినువీథిని వచ్చుచుండి యా
యాకసమందునుండికని యా రఘువర్యుల నర్కజున్ వెసన్
దూకిరి వారిముంగలకు దోర్బల వంతులు కీశనైనికుల్
పోకయు రాకఁ దెల్ప మునుముంచున కేగగఁ జూచి
రెల్లరున్ 91

ఉ. చూచితి సీత సీత ననుచున్ గగనంబున నుండి రివ్వునం
జూచి కరద్వయంబు రఘు చంద్రుని పాదములందు వ్రాలుచుం
బూచెను బూర్వపుణ్యలత పూలను నేటికి సీతఁగంటి నం
చా చరితార్థుఁ డెంచి విన యంబునఁ దెల్పెను
రామమూర్తికిన్ 92

19 హనుమంతుఁడు-సీత వృత్తాంతముఁ దెల్పుట

ద్వి. హనుమంతుఁ డాడిన యా శుభవార్త
విని రాముఁ డాదర మునఁగాంచె హనుమ 93

ద్వి. రవి సుత లక్ష్మణుల్ ప్రమదంబు తోడ
అవనీజ వార్తఁ గొండాడిరి హనుమ 94

ఉ. రాముఁడు సర్వలోకనుత రాముఁడు మారుతిఁ గోరెఁ దెల్ప సీ
తామణి, జానకీ రమణి దైత్యుల వాటి వసించురీతి, నా
ధీ మహితుండు వాయుజు డు దెల్పఁ గడంగె; నమస్కరించి, సీ
తామహితాత్మయున్న దిశ దక్షిణ దిక్కును గాంచి భక్తితో 95

తే.గీ.దక్షిణపు దిశ చెడుగను తలఁపు గలదు
కాని సీతమ్మ నాదిశ ఁగనుట కతన
నది పవిత్రమ్ముగా మారె హనుమ దాన
దక్షిణాశకు మఱలి వందనము సల్పె 96

ఉ. చూచితి సీత జానకిని జూచితి రాఘవ ధర్మపత్నినిన్,
జూచితి భర్తనే తలఁచి స్రుక్కుచునున్న పతివ్రతామణిన్.
జూచితి దివ్యసుందరిని జూచితి నేల బరుండు దానినిన్
జూచితి భర్త వీడి మనుజుం బతిచింతఁ దపించు దీననున్ 97

చం. జలనిధి దాటి దక్షిణ దిశంగల రావణు లంకఁజేరి కో
పల దనుజేశ్వరాంతిపురి పట్టున నాప్రమదావనంబునన్
విలపన మూని రక్కసులు పెట్టెడి బాధల మధ్య గుండుచుం
గల కడుదీన నశ్రువులఁ గార్చు పతివ్రతఁ గంటి రాఘవా 98

చం. పుటఁగల వీథులన్ని నిశఁబున్నమ వెన్నెలయందు రోయచుం
ద్వరితగతిం జరించితిని దైత్యులు గానఁగ లేమి రీతిగన్
బరిపరి కార్యసాధనము భావన నేయుచు నెట్టకేల కా
సురుని యశోక వాటిఁగనుచుంబలుకాడిన వాడ రాఘవా 99

ఉ. ముట్టక హారమున్ దరువు మూలమునందల యేకవేణియై
కట్టిన చీర మాసియును గాయము డస్సి కళావిహీనమై
నెట్టుచు రక్కెసల్ బలుకు నిష్ఠుర భీతికర ప్రలాపముల్
పట్టుచు ప్రాణముల్ దనువు బాయని జానకి గంటి రాఘవా 100

మ. తమి "రామా"యని రామ నామమను సంధానించుచున్నట్టి ఆ
విమలాత్మన్, సురవైరినిం దృణగతిన్ వీక్షించి మాటాడు నా
కమలాక్షిన్ గరుణామయన్ రఘువరుం గాంక్షించుచున్ రాము జూ
డమి, చావం దలపోయు జానకిని జూ చంగల్గితిన్ రాఘవా 101

తే.గీ.ఎట్టలో కష్టమున సీతఁ గట్టకడకుఁ
గాంచి యామె కెఱుకపడ నెంచి యెంచి

ప్రస్తుతించితి నిక్ష్వాకు వంశమెల్ల
ఆమె ననునమ్మ యొరులెవ్వ రరయ కుండ 102

ద్వి. రవినంచనునిఁ దోడ రాముని మైత్రి
వివరింప సీతమ్మ విని సంతసించె 103

ద్వి. అంగుళీయకమీయ యాయమ్మ నమ్మి
పొంగెను రాముఁడే పొడచూపి నటుగ 104

ద్వి. కాకాసురుని గాధ లోకైక నాథ
నీకభిజ్ఞగఁ దెల్ప నాకామె చెప్పె 105

తే.గీ,విన్నయది చూచినది య థా విధము గాగ
రామునకుఁ దెల్పుమీ యని యామె పలికి
కొంగు ముడి విప్పి మణియొండు గుఱుతు గాగ
శుభద చూడామణి నొసంగె శుద్ధచరిత 106

చం. పదిలము చేసియుంచిన శుభప్రదమౌ మణి యిద్ది నీకు గా
నిదికని యార్తినూరడిల నెంతయొ యత్నము నేయుచుందు నీ
కిది గుఱుతింపఁ బంపితిని నింక సజీవగ నొక్క మాసముం
డెద గడువంతియే రఘు కులీనుఁడ వెంటనె వచ్చిప్రోవవే 107

కం. అని సుగ్రీవుఁడు విన రా
మున కెఱిగింపుమని భూమి పుత్రిక పల్కెన్
జనకజ మాటలఁ జెప్పితిఁ
గననగు మార్గంబు జలధిఁ గడచు విధంబున్ 108

ద్వి. అనుచుఁ జూడామణి హనుమ రామునకు
వినయంబుతో భక్తి విరియంగ నిచ్చె 109

రాముని పరితాపము

ఆ.వె.ధీర రాఘవుండు దేవి పంపిన మణి
గుండెపైన నదుముకొనుచు నేడ్చె

భానుపుత్రుఁ గాంచి పరమదుఃఖితుఁడయి
మణి తెఱంగుఁ దెల్పె మమత తోడ 110

తే.గీ.వత్సమును జూచి ధేనువు వత్సలతను
జేపు రీతిఁ జూడామణి చేత నాదు
మనసు స్రవియించుచున్నది జనక సుతకుఁ
బెండ్లి కాలానఁ దండ్రియే ప్రేమ నొసఁగె 111

చం. జలమున, బుట్టినట్టి మణి సజ్జన పూజితమైన దిద్ధి ము
న్నల సురనాథుఁడిచ్చె వర యజ్ఞమునన్ జనకక్షితీశుకున్
దలఁతును దండ్రినిన్ జనక ధాత్రిసుతన్ సతినిన్ మణిం గనన్
దలనిది సీతదాల్చుఁ గన ధాత్రిజఁ జూచిన యట్లె యుండెగా 112

ఆ.వె.దప్పి గొనినవాడు తనివొందు జలమిడ
సీత వాక్యజలము చేత సన్ను,
దడుపఁ జెప్పె నెద్ది నుడువుమీ యెల్లయుఁ
జూడఁ జాల సీతఁ జూతు మణిని 113

తే.గీ.నన్నుఁ జూడక యొక నెల సన్నుతాంగి
జీవమును నిల్ప బహుకాల జీవిని యగు
నిశ్చయమ్ము క్షణమిక నే నిలువఁ జాల
లక్ష్మణా! సీతఁ జూడక బ్రదుకఁ జాల 114

ఆ.వె.సీత కడకు నన్నుఁ జేర్పుమీ లక్ష్మణా
ఆమెఁ జూడలేక యామె శిరోమణి
గాంచుచుంటి నింత కంటెను దుఃఖమ్ము
వేరుగలదె! సీత వేగఁ జూతు 115

తే.గీ.సుందరీమణి నా సీత స్రుక్కి స్రుక్కి
రాక్షసుల మధ్య భీకరారావతతుల
నడుమ నెటులున్నదో కద! యిడుమలఁ బడి
భయముఁ జెందెడి సహజస్వభావ మరయ 116

తే.గీ.హనుమ! పలుకాడుమీ సీత యనిన దెల్ల
మందుచే రోగి జీవించి మనెడి రీతి
సీత నుడువు లన్నియు నీవు చెప్ప వినుచు
జీవములనుండ నెంచెదఁ జెప్పు మెల్ల 117

సీత నుడువులు

ద్వి. అను రామునకు వాయు తనయుండు, దెలిపె
జనకజ నుడువుల వినయంబు తోడ 118

ఆ.వె.చిత్రకూటమందు సీతను గాకంబు
పొడిచి పొడిచి రుధిరము స్రవియింప
జేసె నిద్రలేచి సీతను గని నీవు
పొడిచి నట్టి కాకి ముందునఁ గని 119

తే.గీ.శాపవశమున రాక్షస రూప మెత్తి
కొండ కోనలఁ దిరుగాడు చుండ నితఁడు
వానపుని సూనుఁడయ్యును వాయసంబు
గాగ మన నేఁచ వచ్చె రక్కసుఁడు వీడు 120

మ. అని దర్భాసనవర్ప నొండు గొని బ్రహ్మాస్త్రంబుఁ గా వాయసం
బును దాకన్ విడ, నద్ది మండిపడుచున్ ముల్లోకముల్ త్రిప్పఁ గా
కిని రక్షించెడి వారి గానకది నీ కే మ్రొక్కి రక్షింపఁగా,
ఘనశస్త్రాస్త్రవిదుండ! పద్మనయనా! కాకానురుం గావవే 121

ఉ. అట్టి మహాస్త్రవే త్తయగు నంచిత శీలుఁడు దోర్బలుండు నే
డిట్టుగ నూరకుండ కతమేమొ? మహాస్త్రము వీడఁడాయె నీ
కట్టడి రక్కసుల్ మడియఁగా దనుజుల్ సురలున్ మరెవ్వరేన్
గిట్టక యుందురే యనిని గీడ్పడ కుందురె రాము డీకొనన్ 122

తే.గీ.కొంచె మేనియు నాయంపుఁ గూర్మియున్న
రావణునిఁ జంపగా రాఁడె రామ విభుఁడు
వీర్యవంతుండు విబుధాస్త్ర విదుఁడు శత్రు
సూదనుండగు రఘువంశజుండు నేడు 123

ఆ.వె.రావణుఁ జంపి రక్షింపఁగా నన్ను
లక్ష్మణుండు గూడ రాఁ దేలఁ
అన్న యాజ్ఞ యైన యాపురుషుండు తా
క్షణములోన దైత్యు సంహరించు 124

ఆ.వె.ఆడుదాన నగుట నాడ గూఁడని యట్లు
మాటలంటి వనినిఁ జేటు మూఁడె
వాని మరచి పొమ్ము దీనను లక్ష్మణా
గావ రమ్ము దైత్య కాంతు దునుమ 125

ఆ.వె.అన్నదమ్ములొక్క తెన్నున నున్నారె
వారి నడఁగ నేలఁ బాపకర్మ
మెప్పుడో యొనర్చి యెద్దియో యిటులుంటి
సంశయంబు లేదు సత్య మిదియె 126

ద్వి. అని సీత వచియించె నార్తియందుండి
అనఘుఁ పల్కిన మాట నాలించి నేను 127

ద్వి. వినతిమై యోదార్చి విన్న వించితిని
జనకజా నినుఁ గంటిఁ జాలకష్టమున 128

హనుమ సమాధానపఱచుట

ఉ. రాముఁడు నిన్నెడం దలచి రాత్రిఁ బవళ్ళను దుఃఖితుండగున్
రాముని గాంచి యార్తిఁబడు లక్ష్మణు డున్ సతతంబు నిన్నె సీ
తామహితా దలంచుచును దాల్మిని వీడుచు నుండు రాఘవుం
డా మహనీయ లక్ష్మణుఁడు నాయుర జంపగ వత్తు రమ్మరో 129

ఉ. రావణుఁ జంపి యుద్ధమున లంకను భస్మము గాఁజేయను
గ్రేవుచు రామలక్ష్మణులు కేశవరేణ్యుల తోడ గూడఁ నిన్
బ్రోవఁగ వచ్చువార లిక భూసుత క్లేశము వీడఁగా దగున్
దేవి యయోధ్య కేగెదవు దేవరఁ గూడుచు నిశ్చయంబిదే 130

ద్వి. అనుచు నేఁ బల్కఁగనాలించి యొసఁగఁ
గొని తెచ్చినాడ నీ గుఱుతుగా మణిని 131

చం. పయనము సేయుచున్న లఘిబద్మదళాక్షి మరొక్క మాఱనెన్
రయమున రాముఁ డిచ్చటకు రాఁదగుయత్నము సేయువాఁడ వీ
వయని తలంచుచుంటి నటు వారలఁదోడ్కొని వత్తువంచు నా
భయమును వాపగాఁగలుగు వాడపు నీవయటంచు నమ్మితిన్ 132

ఉ. రాముఁడు వీరరాఘవుఁడు లంక, రణంబొనరించి చంపి యా
కాముకు నన్ను వెంటఁ గొనగాఁదగు నయ్యెదె కీర్తిహేతువౌ
రాముఁడు లేని కాలమున రావణ రాజు హరించి తెచ్చె న
న్నా మహితాత్ముఁడాజి విజ యంబునఁ గొంట యశస్కరంబగున్

మ. హనుమా! తెల్పుము రామలక్ష్మణుల కా ఆదిత్యసంభూతి కా
తని వారెల్లరకున్ సుమంత్రులకు సీతాదీన క్షేమంబుఁ గో
రిన దంచున్ దనుజేశునిన్ దునుమ వారిన్ లంకలో వెంటనే
కను విశ్వాసముతోడ నున్నదనుచుం గానున్న దేమైన నౌ 134

మ. అయితే వత్తురె రామలక్ష్మణులు? దీర్ఘాబ్ధిన్ వెసన్ దాటుచున్
రయమొప్పన్ రవిసూనుఁడున్ గపులునున్ లంఘింతురే వారిధిన్
భయమొక్కింత మనంబునంగలదహో! వారాశి లంఘించు వా
రయి యుండన్ వలె మీబలంబు, హనుమా రక్షింపనన్ లంకలో

ద్వి. అను నామె కేనంటి వినతి సల్పుచును
జనకజ భీతి సంశయములు దీర 136

తే.గీ.అమ్మ! వినుమమ్మ నాకంటె నధిక బలురె
గలరు సుగ్రీవ కపి వీర బలమునందు
స్వల్పుఁడను నేనె వానర సైన్యమందు
జలధి లంఘించి వత్తురు జయము మనదె 137

తే.గీ రామ లక్ష్మణు లేరీతి రాఁగలార
లనుచు శంకింతువేమొ వారలను దెత్తు
మూపుపై నిల్పి శ్రమలేక మోసికొనుచు
లంక కేతెంచువాఁడఁ గార్యము ఫలింప 138

తే.గీ.గగనమార్గంబునఁ జరింపఁ గలుగువారు
మూఁడు లోకాల నొకరీతిఁ బోవువారు
వానర శ్రేష్ఠులున్నారు వారిఁగూడఁ
గాంచ గలదానవీవు లంకను నిజంబు 139

మ. ధనువుం బూనుచు వీరరాముఁడు గుణ ధ్వానంబునన్ ద్వారమం
దున లంకాపురి నిల్వఁజూడగల వీదుర్మార్గునిన్ రావణున్
దునుమం జూచి యయోధ్యకేగి పతితోఁ దుష్టిన్ స్వరాజ్యంబు బొం
దను, గాలంబికవచ్చె మంగళమగున్ ధాత్రీసుతా శీఘ్రమే 140

ద్వి. కానన వాసంబు కడతేరు నంత
జానకీ రాములు చనెద రయోధ్య 141

ఉ. సీతను బాసి రాఘవుఁడు సెందె మహో ర్తి నటంచుఁ దెల్పఁగా
పూతచరిత్ర దుఃఖమును బొంది తపింపఁగ సాగె నంతఁ బ్రే
మాతిశయంబు సంఘటిల నంచిత వాక్కుల నూరడించి సం
ప్రీతినిగూర్చి శోకమును వీడఁగఁ జేసితి శాంతిఁ గూర్చితిన్ 142

తే.గీ.నీదు సంకల్పమున ధర్మ నెగడె మున్ను
మహిత శక్తివంతంబుగా మా విభుండ
చేతనుఁడ నీకృప లభింపఁ జేయఁ జాల
నట్టి పని యేదియుండునో యవని నాథ 143

ద్వి. తమిఁ బ్రణామమ్ములీతమ్మకు సల్పి
విమలాత్మ నినుఁ జేర వే వచ్చినాడ 144

ఉ. మంగళమాదిదేవునకు మంగళమా రఘునాథ మూర్తికిన్
మంగళమా కృపానిధికి మంగళమా రఘురాము పత్నికిన్
మంగళమా ప్రసన్ననకు మారుతికిన్ గపికోటి నేతకున్
మంగళమౌత శ్రోతలకు మంగళమౌత పఠించువారికిన్ 145

ఫలశ్రుతి

ఉ. సుందరకాండమెవ్వరు విశుద్ధమనంబున విన్న వ్రాసినన్
బొందఁ గలాఁడు సర్వసుఖముల్, భవి జీవిత యాత్రకష్టముల్

జెందరు రామభక్తుఁడగు ఆ హనుమంతుఁడు తోడు నీడయై
ముందుగ మార్గదర్శి యగు మోక్షము ప్రాప్తిల జన్మనాశమై 146

ఉ. యోగులు యోగసిద్ధులయి యొప్పి పరాత్మకృపావిశేషసం
యోగముఁ బొందఁగల్గుదు, రయోగులు జీవులు నిత్యసౌఖ్యసం
యోగము నొందు చుందురు యథోచిత రీతి, సదృష్టహీనులౌ
రోగులు రోగముల్ జనఁ బురోగమునం బొనరింతు రెల్లరున్ 147

కం. బీజాక్షర సంయుతమై
రాజిల్లెడి కాండమిద్ది ప్రాయం జదువన్
దేజంబిడుచున్ హరి య
వ్యాజంబుగఁ గృప వహించు భక్తులయెడలన్ 148

కం. సీతాదుఃఖ వినాశన
పూతుం డరికర్మనుండు మోక్షప్రదు డా
సీతాపతి భక్తుండిడుఁ
జేతనులగు పాఠకులకు స్థిరసౌఖ్యంబుల్ 149

ఆశ్వాసాంత పద్యములు

ఉ. రాముని గొల్చుచుంచె రఘు రాముని దాసజనంబుఁ గొల్వ ఆ
రాముఁడు సత్కృపంగను సరాసరియంచని పెద్దలాడఁగా
నే మును విన్నవాఁడ నది నేటికి సంభవమయ్యె నేను ని
ష్కాముఁడనై రచించి తుదిఁ గాంచితి సుందరకాండ నీ కృపన్

సీ. శతయోజనంబుల సంచ్రంబు దాటిన
పటుయోగ శక్తి లవంబ యేని
రావణాంతఃపురి రమణులఁ గని చలిం
పని శుద్ధబుద్ధి రవంత యేని
కనలేక సీతమ్మఁ గన రోయ వితువక
శ్రమఁ గన్న దీక్ష లేశంబ యేని
కమలాక్షీఁ గని పల్కి కార్యసాధనయుక్తి
జయరామ భక్తి కా సంత యేని

తే.గీ.ప్రాపిలవె భక్తి నీకథ వ్రాసి చినిన
సుందరము సప్తకాండల సుందరంబె
కాక మహిమాన్వితంబుఁగా గ్రాలునిద్ది
మ్రొక్కెద హనుమ దీవించి దిక్కుగమ్ము 151

ఉ. అండగఁ జూచి రామవిభు నాతని దాసుని, రోగినయ్యు నీ
కాండము వ్రాయఁ బూనితి నఖండముదంబునఁ గాని మధ్య ను
ద్దండగతిన్ రుజంగనితి దాటగ గండము ప్రేమమీర రా
ముండె ధరాత్మజాప్రియుఁడె పూర్తిగ వ్రాయఁగఁ జేసె
సత్కృపన్ 152

తే.గీ.భక్త భక్తుండు రామయ్య భక్త సీత
హనుమలను గూర్చియుండిన ఆత్మకథను
వ్రాయఁగాఁ జేయఁడే యింక వ్రాయవలయు
నతని పట్టాభిషేకంబు నమిత భక్తి 153

ఉ. ఆయువొసంగి రామకథ నంతయు ఁబూర్తిగవ్రాయఁ జేయడే
ప్రేయసిఁ గూడి రాజ్యరమఁ బ్రీతివహించెడి యుద్ధకాండ మా
ప్యాయముతోడ వ్రాయఁగల పాటవముం గృపసేయు,వాడె రా
మాయనమో యటంచు సత మాత్మఁ దలంచెడి వాని కండయై 154

ఆ.వె.అవధి లేదొకండు నారోగ్యమొక్కటే
కొదువయయ్యె వేరు కోర్కిలేదు
అబ్బ! ముసలివాఁడ డెబ్బది వచ్చెను
రామకార్య మెంచి బ్రదుకఁ దలఁతు 155

తే.గీ.రామ! సద్భక్తజనవత్సలా! నమామి
ధాత్రిజాదేవి! జనకసుతా! నమామి
అఖిల గుణవిలక్షణలక్ష్మణా! నమామి
రామదాసుండ వాయుపుత్రా! నమామి! 156

తే.గీ.నా కనారోగ్యముం దాపి సాకు మీవ
నీకు పట్టాభిషేకంబు నే నొనర్ప

సీత కవఁ గూడి పట్టాభి షిక్తుగరాము
కనుల విందుగ ననుఁజూడఁ గలుగ నిమ్ము 157

తే.గీ.యుద్ధకాండంబు వ్రాతుఁ బ్రసిద్ధిఁ గనఁగ
త్రిపురసుందరి కవితను దీర్చిదిద్ద
మంగళము జానకీరామ మంగళమని
పాడ నీరాజనమ్మిడి భక్త తతులు 158

సమాప్తము

ఇది

శ్రీవసిష్ట - శక్తి - పరాశర - త్ర్యార్షేయ-పరాశరగోత్ర పవిత్ర సుభద్రా వేంకట కృష్ణమాచార్య పుత్రుండును మహాత్మగాంధి చరిత్ర-భారతదేశ ఆర్థికచరిత్ర - భారతీయ రాజ్యాంగచరిత్ర-పాహిమాంశతక-ఇత్యాది గ్రంథకర్త ఆత్మకూరి గోవిందాచార్య విరచిత శ్రీ గోవింద రామాయణ కావ్యంబున, సుందరరాముఁడను, సుందరకాండము సర్వము సంపూర్ణము.

శ్రీ సీతా రామార్పణమస్తు

మంగళమ్. మహత్.

శ్రీ శ్రీ శ్రీ

రామాయణ కాలక్రమము

		సం.మా.ది.
అరణ్యకాండ మొత్తం కాలం	...	13–1–0
దుందుభి సం॥ చైత్ర శుద్ధ 5 మొదలు, ధాత్ర సం॥ చైత్ర శుద్ధ 5 వరకు		
వైశాఖశుద్ధ 14 వఱకు చిత్రకూట వాసము		
వైశాఖ శుద్ధ 14 ఉదయం అత్ర్యాశ్రమమునకు బోవుట		
వైశాఖ శుద్ధ 15 దండకారణ్య ప్రవేశము	...	0–1–10
వనవాసమునందయోధ్యకాండలో జరిగిన దినములు, చిత్రకూటము నుండి దండకారణ్యము ప్రవేశించు వఱకు		
దుందుభి సంవత్సర వైశాఖ శుద్ధ 15 లు	...	0–1–10
రుధిరోద్గారి సం॥ మార్గశిర శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	1–6–20
అక్షయ సంవత్సర చైత్ర శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	1–4–0
విభవ సం॥ ఆశ్వయుజ శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	2–6–0
శుక్ల సం॥ కార్తిక శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	1–1–0
ప్రజోత్పత్తి సం॥ వైశాఖ శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	1–6–0
ప్రజోత్పత్తి సం॥ శ్రావణ శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	0–3–0
అంగీరస సం॥ చైత్ర శుద్ధ 5 వఱకు అచ్చటచ్చట	...	0–8–0
భావ సంవత్సర చైత్ర శుద్ధ 5 వఱకు సుతీక్ష్ణాశ్రమము	...	2–0–0
భావ సంవత్సర చైత్ర శుద్ధ 6 వఱకు అగస్త్యాశ్రమము	...	0–0–1
భావ సంవత్సర చైత్ర శుద్ధ 7 మొదలు యువ సం॥ వైశాఖ బహుళ 30 అంతము పంచవటీ తీరవాసము	...	1–1–23
యువ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ 1 సీతాపహరణం జ్యేష్ఠ శుద్ధ 15 శబరీ దర్శనము	...	0–0–15
యువ సంవత్సర జ్యేష్ఠ బ 1 హనుమద్దర్శనము వనవాసము గతించిన కాలము	...	13–2–10

కిష్కింధా కాండము కాలక్రమము

		సం.మా.ది. 0–8–27
యువ సం॥ జ్యేష్ఠ బ 1 మొదలు జ్యేష్ఠ బ 30 వఱకు సుగ్రీవ సఖ్యము-సాలఖండనాదులు	...	0–0–15
ఆషాఢ శుద్ధ 15 వాలివధ	...	0–0–15
ఆషాఢ శుద్ధ 30 వఱకు-సుగ్రీవుని పట్టాభిషేకము- అంగదునియౌవరాజ్య పట్టాభిషేకము	...	0–0–5
యువ సం॥ శ్రావణము మొదలు, కార్తీక మాసాంతము గుహావాసము	...	0–4–0
మార్గశిరమున లక్ష్మణుని కోపము-సర్వవానర సమ్మేళనము-సీతాన్వేషణమునకు వానరులను పంపుట	...	0–1–0
దక్షిణ దిశకు బోయిన వానరులకు జరిగిన కాలవివరము అచటనచట	...	0–0–12
వింధ్యపర్వతమున	...	0–1–0
బిలమున	...	0–1–0
మొత్తము	...	10–2–12
యువ సంవత్సర ఫాల్గుణ శుద్ధ 12 దినమున సముద్రతీర గమనము-సంపాతి దర్శనము మొదలగునవి ఇప్పటికి వనవాసమున గతించిన కాలము	...	0–8–27 13–11–7

సుందరకాండము కాలక్రమము

		సం.మా.ది.గ. 0–0–1½–0
యువ సంవత్సర ఫాల్గున శుద్ధ త్రయోదశి ఉదయమున మహేంద్రాగ్రము నుండి హనుమ సముద్రలంఘనము- అస్తమయాత్పూర్వము లంకాగమనము-అస్తమయ పర్యంతము లంకకు	...	0–0–0–30

వెలుపలి నుండుట-ప్రదోష కాలమునలంకలో ప్రవేశించి లంకిణిని మర్దించుట	...	0_0_0_4
రావణ ప్రహస్తాది గృహములు వెదకుట శింశుపా వృక్ష సమీపమునకు వచ్చుట తెల్ల వారుయామము	...	0_0_0_18
సీత తో సంభాషణ-వనమును, కింకరులను కొల్చుట-ప్రాసాదభంజన సమయము-చతుర్దశి ఉదయము	...	0_0_0_7½
జంబు అక్షయకుమారులవధ-ఉదయానంతరం	...	0_0_0_7½
ఇంద్రజిత్తుచే హనుమంతుడు పట్టబడుట రావణ సౌధమున సంభాషణ	...	0_0_0_2
లంకాదహన కాలము-సుమారు	...	0_0_0_2
సముద్రమును దాటుట-వానరులతో గలియుట	...	0_0_0_4
వానరులందఱు గలియుట-కిష్కింధ చేరుట-చతుర్దశి సాయంకాలము	...	0_0_0_15
		0_0_1_30

శ్రీ గోవిందరామాయణము

"సుందర రాముడు" తప్పొప్పుల పట్టిక

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
2	6	1	దరింబి	దరించి
17	98	3	శత్రుకర్మన	కర్మన
21	4	4	నేనొకో?	నొనొకో!
23	22	1	కలవియేను	కలవియొను
25	33	4	దీనమై	దీనయై
25	34	1	బల్మియై	బల్మిమై
197వ పద్యము 198 పద్యముగ సరిదిద్దుకోవలెను అట్లైన 197 పద్యము నుండి 210 పద్యము వరకు.				
53	23	3	నిరహ	నర్హ
61	71	1	కరాకృతులు	భీకరాకృతులు
63	84	పద్యము	మాలిని	మానిని
66	98	2	లేకయే	లేకయె
68	110	2	గానేల	గానేల శ్రీ
69	114	2	సజీవియై	సజీని
69	119	4	దుఃఖము	దుఃఖము
74	149	4	వృత్యి	వృత్రు
75	154	2	హయిముల	హయముల
76	గీతక్రింద	3	8,9 శ్లోములకు	శ్లోకములకు
77	166	3	మత్తజ	మత్తగజ
80	189	3	రీగా	రీతిగా
80	185	4	ర్యవై	భార్యవై
81	190	4	బొదగ	బొందగ
81	192	2	(దే)వాతక	(దే)వాంతక
125	545	3	సగ్గుణ	సద్గుణ
135	608	2	విడము	విడుము
136	116	4	జెప్పుమమ్మా	జెప్పుమాను
142	661	2	వేలేరు	వేరేరు
144	3	4	సిద్ధియే	సిద్ధియో
161	118	1	వారుతముల	వారువముల
164	138	1	కార్యమేనె	కార్యమొనె
166	149	2	వుడురొకొ	వునురొకొ
168	160	4	దశకంధునిన్	దశకంఠునిన్
50	204	3,9	నిల్వువాడునుగూడ	నిల్పుచుండెడివాడు
50	204	4	పొందుచు	పొందక